SPECIAL DHOTIS FOR KRISHNA JAYANTHI
RAMRAJ
LITTLE STARS®
KIDS PANCHAKACHAM DHOTIS
Available at Ramraj Showrooms & All Leading Textile Shops

ఈనాడు

Epratibha
Bank Online Grand Test
Exam Date 23-08-2025
• IBPS Clerk • IBPS SO • SBI JA
8008001640
www.epratibha.net
Scan Here

విజయవాడ 10-8-2025 ఆదివారం సీటీ సంపుటి 52 . సంచిక 1

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 8-00 పేజీలు 18+28

www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

రైళ్లలో రాయితీ

పండుగ వేళల్లో తిరుగు ప్రయాణంపై 20% తగ్గింపు

దిల్లీ: పండుగ సమయంలో తిరుగు ప్రయాణంలో 20% రాయితీ వర్తింపజేయాలని రైల్వే మంత్రిత్వశాఖ నిర్ణయించింది. అక్టోబరు 13-26 మధ్య మొదలయ్యే ప్రయాణాలకు ఇది వర్తిస్తుంది. ముందస్తు రిజర్వేషన్ వ్యవధి (ఏఆర్‌పీ) 60 రోజులుగా ఉండటంతో ఈ నెల 14 నుంచి వీరికి టికెట్ల జారీ మొదలవుతుంది. తిరుగు ప్రయాణాలు నవంబరు 17- డిసెంబరు 1 మధ్య అదే రైల్లో, అదే తరగతిలో, అవే గమ్యస్థానాల మధ్య ఉండాలి. (మిగతా 6లో)

మనం నిద్రలోకి వెళ్లిపోగానే, శరీరం 'జనతా గ్యారేజ్'లా మారిపోతుంది. తనకు తాను మరమ్మతులూ, సర్వీసింగ్‌లూ చేసుకుంటుంది. కండరాల్ని పునర్నిర్మించుకుంటుంది. బుర్రలోని చెత్తను వదిలించు కుంటుంది. కాబట్టి, కంటినిండా నిద్రపోవడం, తాజాగా మేల్కోవడం ఎంతో ముఖ్యం.

మీ నిద్ర భద్రమేనా?

ఆదివారం అనుబంధంలో

అల్లుకున్న ఆత్మీయ బంధం

రక్షా బంధన్ సందర్భంగా దిల్లీలో ప్రధానికి విద్యార్థులు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా బుజ్జాయిలతో మోదీ సరదాగా ముచ్చటించారు.

మరో జన్మంటూ ఉంటే.. ఏజెన్సీలో పుడతా

సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయాలి

మూడు రెట్లు పెరగనున్న గిరిజనుల ఆదాయం

పీ4 కోసం బయటి నుంచి మార్గదర్శులను తీసుకొస్తా

వంజంగి ప్రజావేదికలో సీఎం చంద్రబాబు

ఈనాడు, పాడేరు: 'ఏజెన్సీ అంటే దేవుడు సృష్టించిన అద్భుతం. ఆహ్లాదకరమైన, అందమైన కొండలే కాదు.. మంచి మనసున్న ప్రజలుండే ప్రాంతం. హెలికాప్టర్‌లో వస్తూ ఆ కొండలు చూస్తుంటే.. మళ్లీ జన్మంటూ ఉంటే ఇక్కడే పుట్టాలని, ఇక్కడే ఉండాలని అనిపించింది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వంజంగిలో నిర్వహించిన 'ప్రజావేదిక'లో సీఎం మాట్లాడారు. "అరకు కాఫీ.. నేను ప్రమోట్ చేసిన బ్రాండ్. ఆ రుచిని ప్రపంచానికి పరిచయం చేసేందుకు నేను దిల్లీ వెళ్లినా, ప్రపంచం నలుమూలల నుంచి నా దగ్గరకు ఎవరొచ్చినా వారి చేతిలో అరకు కాఫీ పెడుతున్నా. పాడేరు ఏజెన్సీలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగవుతోంది. దీనిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. ఇక్కడ సేంద్రియ వ్యవసాయం చేసి, దానికి అవసరమైన ప్రొవీకరణ ఇప్పించి, ఆ ఉత్పత్తులను వివిధ దేశాలకు ఎగుమతి చేయాలి. కాఫీ, మిరియాలు, మామిడి, సపోటా, జీడిపప్పు, పనస, నేరేడు, నిమ్మ, సీతాఫలం, కుంకుమ వంటివి మెరుగ్గా సాగుచేస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది. గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం కొన్ని కేంద్రాలు పెడుతున్నాం. కాఫీ, తేనె, రాగుల్లాంటి ఉత్పత్తులను అంతర్జాతీయ విపణిలోకి తీసుకెళ్లడానికి ప్రైవేటు వ్యక్తులతో జీసీసీ అవగాహన ఒప్పందం చేసుకుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే (మిగతా 6లో)

వంజంగి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి

అరకు కాఫీ మార్కెటింగ్‌కు టాటాతో ఎంఓయూ

గిరిజనుల అభివృద్ధికి కుదిరిన 21 ఒప్పందాలు

3లో

2029 నాటికి పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

నెల్లూరులో 633 మందికి పట్టాల పంపిణీలో వర్చువల్‌గా పాల్గొన్న సీఎం

'సిందూర్'లో 6 పాక్ విమానాలు కూల్చాం

ఎయిర్ చీఫ్ మార్షల్ ప్రకటన

సదస్సులో మాట్లాడుతున్న ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: "ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారతీయ వాయుసేన పాకిస్థాన్‌కు చెందిన ఐదు యుద్ధ విమానాలను, మరో పెద్ద విమానాన్ని నేలకూల్చిందని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ శనివారం ప్రకటించారు. ఇది గగనతల యుద్ధంలో భారత్ ఇప్పటివరకూ సాధించిన అతిపెద్ద విజయమని ఆయన పేర్కొన్నారు. మూడు నెలల క్రితం జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో (మిగతా 6లో)

8,458 బస్సుల్లో ఉచిత ప్రయాణం

- మొత్తం బస్సుల్లోని 74 శాతం వాటిలో అవకాశం
- అంతరాష్ట్ర సర్వీసుల్లో అనుమతి లేదు
- ఆన్‌కాల్ డ్రైవర్లను పెంచేలా చర్యలు
- రద్దీకి తగ్గట్లుగా అధికారుల ఏర్పాట్లు

ఈనాడు, అమరావతి: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి అమలు కానుంది. ఏపీఎస్ ఆర్టీసీకి చెందిన మొత్తం బస్సుల్లో 74 శాతం వాటిలో ఈ పథకం వర్తిస్తుంది. సంస్థలో 11,449 బస్సులు ఉంటే.. ఉచిత ప్రయాణం అమలు చేసే ఐదు రకాల బస్సుల సంఖ్య 8,458గా ఉంది. వీటిలో మహిళా ప్రయాణికుల సంఖ్య కూడా గణనీయంగా పెరగనుంది. దీంతో రద్దీకి తగినట్లుగా ఏర్పాట్లు చేయడంలో ఆర్టీసీ అధికారులు నిమగ్నమయ్యారు. ఉచిత ప్రయాణ పథకానికి సంబంధించి సమగ్ర వివరాలతో ప్రభుత్వం రెండు రోజుల్లో ఉత్తర్వు జారీ చేయనుంది. అందులో ఏయే బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుంది, గుర్తింపు కార్డులుగా వేటిని అనుమతిస్తారు తదితర వివరాలన్నీ ఉండనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగస్టు 15న ఈ పథకాన్ని మంగళగిరిలో ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఉదయం స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొనే ఆయన.. మధ్యాహ్నం తర్వాత ఈ పథకాన్ని ప్రారంభిస్తారని సమాచారం. అయితే అధికారికంగా ఖరారు కావాల్సి ఉంది.

వీటిలో ఉచిత ప్రయాణం ఉండదు..

- ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కొన్ని ఇంటర్‌స్టేట్ సర్వీసులుగా రాష్ట్రం నుంచి కర్ణాటక, తమిళనాడు, తెలంగాణల్లోని వివిధ ప్రాంతాలకు తిరుగుతున్నాయి. వీటిలో ఉచిత ప్రయాణం ఉండదు.
- అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు, నంద్యాల జిల్లాలోని శ్రీశైలం (మిగతా 6లో)

ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాలో కనీస నిల్వ ₹50,000

లేనిపక్షంలో అపరాధ రుసుము

కొత్త ఖాతాదార్లకే ఈ నిబంధన

దిల్లీ: పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేని పక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు ఎత్తివేస్తుండగా, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. పొదుపు ఖాతా(సేవింగ్స్ ఎకౌంట్)ల్లో కనీస నిల్వ మొత్తాన్ని పెంచేసింది. ఈ నిబంధన 2025 ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే వర్తించనుంది. ఇప్పటికే ఉన్న ఖాతాదార్లకు వర్తించదు. మారిన నిబంధనల ప్రకారం.. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీసం రూ.50,000 నిల్వ ఉంచాలి. గతంలో ఇది రూ.10,000 ఉండేది. ఇప్పుడు ఏకంగా 5 రెట్లు పెంచేసింది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5,000 నుంచి రూ.25,000కు, గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి (మిగతా 6లో)

15న ట్రంప్, పుతిన్ భేటీ!

యుద్ధం ముగింపుపై చర్చిస్తామని అమెరికా అధ్యక్షుడి వెల్లడి

లోపలి పేజీల్లో

ఆక్వా రంగంపై అమెరికా బాదుడు!

16.52% నుంచి 34.73%కి సుంకాల భారం

ఆగస్టు 27 నుంచి మరో 25% మోత

మరోపక్క ఈక్వెడార్ నుంచి పోటీ

నేటి నుంచి భారీ వర్షాలు

13న బంగాళాఖాతంలో అల్పపీడనం

ఈనాడు, విశాఖపట్నం: రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఎండ ఎక్కువగా ఉండగా.. మరికొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. శనివారం గన్నవరం, బాపట్ల, ఒంగోలు, కావలి, నెల్లూరు తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 36 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. వైఎస్సార్ కడప, కాకినాడ, ఎన్టీఆర్, చిత్తూరు, డా. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కర్నూలు, విజయనగరం తదితర జిల్లాల్లో వర్షాలు పడ్డాయి. అత్యధికంగా సాయంత్రం (మిగతా 6లో)

ఇదీ సంగతి!



ఎటూ తేలని ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

- స్థానిక, స్థానికేతర కోటాపై హైకోర్టులో కేసు
- పరిష్కారం ఎప్పటికో తెలియక విద్యార్థుల ఆందోళన
- తొలివిడతలో సీట్లు పొందినవారు చేరాలంటున్న యాజమాన్యాలు

ఈనాడు, అమరావతి: స్థానిక, స్థానికేతర సమస్యపై ఇంజినీరింగ్ రెండోవిడత కౌన్సెలింగ్ వాయిదా పడడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. తొలివిడతలో సీట్లు పొంది, కళాశాలల్లో రిపోర్టు చేసినవారు వెంటనే చేరాలని యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కొన్నిచోట్ల హాస్టల్ సదుపాయం కావాలంటే ముందుగానే డబ్బులు చెల్లించాలని, లేదంటే వసతి ఉండదని పేర్కొంటున్నాయి. దీంతో విద్యార్థులు ఏంచేయాలో తేల్చుకోలేకపోతున్నారు. విశాఖపట్నంలోని ఓ ప్రముఖ కళాశాల యాజమాన్యం హాస్టల్ బుకింగ్ చేసుకోవాలని ఒత్తిడి చేస్తోంది. ఇక్కడ హాస్టల్ కావాలంటే రూ.60 వేలు చెల్లించాలి. రెండోవిడతలో ఆ కళాశాలలో చేరకపోతే డబ్బులు వృథాగా పోతాయి. తొలివిడతలో సీటు పొందినవారిలో చాలామంది మెరుగైన బ్రాంచి, కళాశాల కోసం రెండోవిడత కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు. (మిగతా 6లో)

(c) eenadu

భూమికి తిరిగొచ్చిన నలుగురు వ్యోమగాములు

వాషింగ్టన్: భూకక్ష్యలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో ఐదు నెలల పాటు విధులు నిర్వర్తించిన నలుగురు వ్యోమగాములు శనివారం క్షేమంగా భూమికి తిరిగొచ్చారు. స్పేస్ఎక్స్ క్యాప్సూల్ ద్వారా వారు భూమిని చేరుకున్నారు. అమెరికాకు చెందిన యాన్ మెక్క్లెయిన్, నికోల్ అయర్స్, జపాన్ వ్యోమగామి టకుయా ఒనిషి, రష్యాకు చెందిన కిరిల్ పెస్కోవ్‌లు ఇందులో ఉన్నారు. వ్యోమనౌకలో సాంకేతిక ఇబ్బందుల వల్ల 9 నెలల పాటు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో ఆస్ట్రోనాట్ బుచ్ విల్మోర్‌ల స్థానంలో విధులు నిర్వర్తించడానికి ఈ ఏడాది మార్చిలో ఈ నలుగురు అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లారు.

CR RAO ADVANCED INSTITUTE OF MATHEMATICS, STATISTICS AND COMPUTER SCIENCE (AIMSCS)
University of Hyderabad Campus, Hyderabad - 500046.
In collaboration with
JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY, HYDERABAD (JNTUH)

SPOT ADMISSIONS UNDER TS Govt GUIDELINES

SPOT ADMISSIONS for INTERMEDIATE qualified from all over India, for leftover seats in the following AICTE Approved B.Tech Courses, as per the MoU with JNTUH and TS Govt guidelines - Ph : 7331155319

1. Computer Science and Engineering (Data Science) 2. Computer Science and Engineering 3. Computer Science and Engineering (AI & ML) 4. Computer Science and Applied Mathematics 5. Computer Science and Engineering (Networks)	Admissions based on Intermediate or equivalent qualification

For further details visit: https://crraoaimscs.res.in/btech/btech-notification-2025.php

Sd/- DIRECTOR
CR Rao AIMSCS

BSNL BHARAT SANCHAR NIGAM LIMITED
(A Govt. of India Enterprise)

REQUEST FOR PROPOSAL
RFP NO. BSNL-CO/LM/AUCTION/2025-26/01 to 25

BSNL invites bids for sale of twenty five spare land parcels through e-tender followed by e-auction, at various locations in **Andhra Pradesh**, Chhattisgarh, Gujarat, Kerala, Himachal Pradesh, Madhya Pradesh, Punjab, Tamil Nadu, Puducherry, Uttar Pradesh and West Bengal.
The detailed RFP and other documents are available on the website of MSTC **https://www.mstcecommerce.com/auctionhome/propertysale/index.jsp** (Under 'Notifications' link).
The RFP and other documents can also be seen on website regarding BSNL asset monetization at link **https://assetmonetization.bsnl.co.in** The last date of submission of online bids is up to 15:00 hrs on 22.09.2025.

Executive Engineer (Civil),
BSNL, Civil Division,Rajahmundry
Ph: 9490149002, Email: cecivilapeermy@gmail.com

ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ

డో.నెం.60-5-1, వై టవర్, సిద్ధార్థ నగర్ 1వ లైన్, పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్, విజయవాడ - 520010 ఇ-మెయిల్ :- helpdesk-rera@ap.gov.in

నోటీసు

కొంతమంది డెవలపర్లు/ ప్రమోటర్లు/ బిల్డర్లు APRERA ఆమోదం పొందే ముందు వారి రాబోయే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు సంబంధించి "ప్రీ-లాంచ్" కార్యకలాపాలలో భాగంగా కొనుగోలుదారుల నుండి డిపాజిట్లు సేకరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ దృష్టికి వచ్చింది.

అదే విధముగా, కొంతమంది రియల్ ఎస్టేట్ ఏజెంట్లు "ప్రీ-లాంచ్" కార్యకలాపాలలో భాగంగా మార్కెటింగ్ చేస్తున్నట్లు గమనించబడింది. రియల్ ఎస్టేట్ (నియంత్రణ & అభివృద్ధి) చట్టం, 2016లోని సెక్షన్ 3 ప్రకారం, ఏ ప్రమోటర్ కూడా RERA లో రిజిస్ట్రేషన్‌కి నమోదు చేసుకునే ముందు ఏదైనా రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లోని ఏదైనా ప్లాట్/అపార్ట్‌మెంట్/భవనాన్ని ఏ విధంగానైనా ప్రకటన/ మార్కెటింగ్/ బుకింగ్ కాని చేయకూడదు లేదా విక్రయించకూడదు మరియు అమ్మకానికి ఆఫర్ చేయకూడదు లేదా కొనుగోలు చేయడానికి వ్యక్తులను ఆహ్వానించకూడదు. అలాగే, పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం, RERA లో నమోదు కాని రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లోని ఏదైనా ప్లాట్/అపార్ట్‌మెంట్/భవనం యొక్క అమ్మకం/ కొనుగోలును ఏ రియల్ ఎస్టేట్ ఏజెంట్ కూడా చేయకూడదు.

అందువలన, డెవలపర్లు/ ప్రమోటర్లు/ బిల్డర్లు/ రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల "ప్రీ-లాంచ్" పేరుతో పైన వివరించిన విధంగా కొనుగోలుదారులతో లావాదేవీలు చేయకూడదు. ఏ విధమైన ఉల్లంఘనలైన అథారిటీ దృష్టికి వచ్చిన యెడల, ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

కొనుగోలుదారులు కూడా APRERAలో నమోదు కాని ఎటువంటి రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లోని ప్లాట్/అపార్ట్‌మెంట్/భవనాన్ని కొనుగోలు చేయరాదు. ప్రాజెక్ట్‌లో జాప్యాలు, నిర్మాణ నాణ్యత సమస్యలు లేదా ఏదైనా ప్రాజెక్ట్ సంబంధిత సమస్యలు యొక్క నిర్దిష్ట రియల్ ఎస్టేట్ మార్గదర్శకాలు మరియు శీఘ్ర పరిష్కార ప్రక్రియ వివరాల కొరకు APRERA హెల్ప్ డెస్క్ (Helpdesk) ను సంప్రదించగలరు.

Sd/- చైర్ పర్సన్

హ్యాపీ బర్త్‌డే 'ఈనాడు'

ఈ బామ్మ.. 51 ఏళ్లుగా పాఠకురాలు

మూడు పదుల వయసుకే ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న రోజులివి. ఉయకులపరుగుల యుగంలో సమాజంలో ఏం జరుగుతోందో తెలుసుకునేందుకు పెద్దగా ప్రయత్నించని కాలమిది. అలాంటిది 92 ఏళ్ల వయసులోనూ తన పనులన్నీ తానే చేసుకుంటూ, రోజూ దినపత్రిక చదువుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు కాకినాడకు చెందిన భమిడిపాటి సూర్య భాస్కరం. కాకినాడ రామారావు పేటకు చెందిన ఆమె 8వ ఏట నుంచే పత్రిక చదవడం ప్రారంభించారు. భర్త వెంకటరత్నం న్యాయవాది, అప్పటి భారతీయ జనసంఘ్ పార్టీలో చురుగ్గా ఉండేవారు. ఈ క్రమంలో ఆమె దినచర్యలో పత్రికా పఠనం ఓ భాగమైంది. నేడు 52వ వసంతంలోకి అడుగు పెడుతున్న 'ఈనాడు'తో భాస్కరానికి సుదీర్ఘ అనుబంధముంది. ఈనాడు పుట్టిన పుటి నుంచి నేటి వరకు 51 ఏళ్లుగా క్రమం తప్పకుండా చదువుతున్నానని ఆమె చెప్పారు. 'ఈనాడు' వార్తల శైలి ఎంతో ప్రత్యేకమని ప్రశంసించారు. పత్రిక చదవడమే కాదు.. సమకాలీన రాజకీయాల గురించి కుటుంబసభ్యులతో చర్చిస్తానన్నారు. క్రమశిక్షణ, కుటుంబసభ్యులతో కలిసి ఉండటం, ధ్యానం, మంచి ఆహారం తీసుకోవటం లాంటి చర్యలతోనే ఆరోగ్యంగా ఉన్నట్లు చెప్పారు.

– ఈనాడు, కాకినాడ

వానలు లేకున్నా భూగర్భజలాలు భేష్!

● కిందటి ఏడాది కన్నా కొద్దిగా పైకే..

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ వర్షపాతమూ లేకున్నా భూగర్భజలాలు కొంత భేషుగ్గా ఉన్నాయి. కిందటి ఏడాది జులై నెలాఖరుకు ఉన్న పరిస్థితి కన్నా కూడా ఇప్పుడు మెరుగైన స్థితిలో జలమట్టాలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు జలాశయాలు నింపడం, చెరువుల్లోనూ నీళ్ల నిల్వ ఉండేలా చూడటం, కిందటి ఏడాది వర్షపాతం సాధారణం కన్నా అధికంగా ఉండటం వంటి కారణాల వల్ల ఆ ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని భూగర్భజల విభాగం అధికారులు, శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. రాష్ట్రం మొత్తం మీద ఈ ఏడాది జూన్, జులై నెలల్లో 25% మేర వర్షపాతం తక్కువగా ఉంది. అలాంటిది కిందటి ఏడాది జులై నెలాఖరుతో పోలిస్తే ఈ ఏడాది జులై నెలాఖరు నాటికి భూగర్భజలాలు సగటున 25 సెంటీమీటర్లు పైకే ఉన్నాయి.

సీమలో మెరుగ్గా..

రాయలసీమలోని కొన్ని జిల్లాల్లో వర్షాలు కరవయ్యాయి. అలాంటి చోట కూడా భూగర్భ జలమట్టాలు కిందటి ఏడాది కన్నా కూడా 2 మీటర్ల నుంచి 4 మీటర్లు పెరిగాయి. అన్నమయ్య జిల్లాలో 40%, వైఎస్సార్ కడప జిల్లాలో 52.3%, శ్రీ సత్యసాయి జిల్లాలో 50.3% అనంతపురం జిల్లాలో 34.2% మేర గడిచిన రెండు నెలల్లో లోటు వర్షపాతం ఉంది. అదే సమయంలో వైఎస్సార్ కడప జిల్లాలో కిందటి ఏడాదితో పోలిస్తే ఇప్పుడు 1.12 మీటర్ల ఎగువకు భూగర్భ జలాలు ఉన్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో ఏకంగా 4.36 మీటర్లు, అనంతపురం జిల్లాలో అయితే 1.76 మీటర్ల ఎగువనే భూగర్భ జలం ఉంది.

● కోస్తా జిల్లాల్లో భూగర్భ జలమట్టాలు పెద్దగా పెరగలేదు. కోస్తాంధ్రలోని 18 జిల్లాల్లో సగటున రెండు నెలల్లో 18% మాత్రమే వర్షపాతం లోటు ఉంది. ఈ పరిస్థితిని దాదాపు సాధారణ వర్షాలు కురిసినట్లుగా పరిగణిస్తారు. అలాంటిది భూగర్భ జలాల్లో కేవలం 25 సెంటీమీటర్లు మాత్రమే పెరుగుదల ఉంది. ఇందుకు భిన్నంగా రాయలసీమ చిత్రం ఉండడం గమనార్హం. ఒక్క రాయలసీమ 8 జిల్లాల్లోనే వర్షపాతం ఏకంగా 28% మేర లోటు ఉన్నా భూగర్భజల మట్టాలు దాదాపు 78 సెంటీమీటర్లు పైకి ఉండడం విశేషం.

రిజర్వాయర్లు నింపినందునే..

ఈ ఏడాది జూన్ ఒకటి నాటికి రాష్ట్రంలో ఉన్న జలాశయాల్లో 41% మేర జలాలు ఉన్నాయి. మొత్తం 110 జలాశయాల్లో కలిపి 1,004.34 టీఎంసీల నిల్వ సామర్థ్యం ఉంది. 2024 జూన్ ఒకటి నాటికి ఈ జలాశయాల్లో కేవలం 229 టీఎంసీలు నిల్వ ఉంది. అంటే 22% మాత్రమే. అదే 2025 జూన్ ఒకటి నాటికి అంటే వేసవి అనంతరం కూడా 405 టీఎంసీల నిల్వ ఉంది. ఆ లెక్కన 41.17% మేర జలాశయాల్లో నిల్వలు ఉన్నాయి. వర్షాలు లేకపోయినా జలాశయాలు నింపడం వల్ల భూగర్భజలాలు పడిపోలేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

దేశవ్యాప్తంగా 334 పార్టీల రద్దు

● ఈ జాబితాలో తెలంగాణ నుంచి 13, ఏపీ నుంచి 5 పార్టీలు

ఈనాడు, దిల్లీ: చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘించినందుకు దేశవ్యాప్తంగా 334 పార్టీలను రద్దు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో తెలంగాణ నుంచి 13, ఏపీ నుంచి ఐదు పార్టీలు ఉన్నాయి. ఈ పార్టీలేవీ రిజిస్టర్డ్ అడ్రస్‌లో లేకపోవడం, ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకపోవడంతో వీటిని నమోదిత రాజకీయ పార్టీల జాబితా నుంచి తొలగిస్తున్నట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు వీటి చిరునామాలను ప్రత్యక్షంగా తనిఖీ చేసి నిర్ధారించుకున్న తర్వాతే ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపింది. ఈ పార్టీలేవీ గత ఆరేళ్లుగా ఏ ఎన్నికలోనూ పోటీ చేయలేదంది. దీనివల్ల ఇకపై ఈ పార్టీలేవీ ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29సీ, 29బీ ఆదాయపన్ను చట్టం-1961, ఎన్నికల గుర్తులు (రిజర్వేషన్ అండ్ ఎలాట్‌మెంట్) ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని స్పష్టంచేసింది.

రద్దయిన తెలంగాణ పార్టీలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ, బహుజన సమాజ్‌పార్టీ (అంబేడ్కర్-పులే), ఇండియన్ మైనార్టీస్ పొలిటికల్ పార్టీ, జాగో పార్టీ, జాతీయ మహిళా పార్టీ, నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్, తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ, తెలంగాణ లోక్‌సత్తా పార్టీ, తెలంగాణ మైనార్టీస్ ఓబీసీ రాజ్యం, తెలంగాణ ప్రజా సమితి (కిశోర్‌రావు అండ్ కిషన్), తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ, యువ పార్టీ, యువ తెలంగాణ పార్టీ.

ఏపీ పార్టీలు: భారతీయ బహుజన ప్రజారాజ్యం, హిందుస్థాన్ రాష్ట్రీయ పార్టీ, జైభరత్ జనసేన పార్టీ, తెలుగు బహుజన పార్టీ, తెలుగు రాష్ట్ర శక్తి పార్టీ.

కేంద్ర ఎన్నికల సంఘం తాజా ప్రకటన ప్రకారం.. దేశంలో జాతీయ పార్టీలు ఆరు, రాష్ట్రస్థాయి గుర్తింపు పొందిన పార్టీలు 67 ఉన్నాయి. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి ఎంఐఎం, బీఆర్ఎస్, జనసేన, తెలుగు దేశం పార్టీ, వైకాపా ఉన్నాయి.

ఇప్పటి ఎంపికలను బట్టే మీ భవిష్యత్తు

ఐదు పదులు దాటిన తర్వాత వచ్చే గుండె పోటుకు కారణం, యుక్త వయసు నుంచి కొనసాగించిన అనారోగ్యకర జీవనశైలే. 70 ఏళ్ల వయసులోనూ ఆర్థిక స్వాతంత్ర్యం లేక మరొకరిపై ఆధారపడటానికి కారణం, సంపాదన మొదలైనప్పటి నుంచి ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోవడమే. ఇప్పటి మీ ఎంపికలే మీ భవిష్యత్తును నిర్దేశిస్తాయి. కాబట్టి వివేకంతో ఆలోచించి జాగ్రత్తపడండి.

– కాల్ న్యూపోర్ట్, రచయిత

స్థలం ఆక్రమించి బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్న వైకాపా నేత

● తెదేపా కేంద్ర కార్యాలయంలో స్థానికురాలి ఫిర్యాదు

ఈనాడు, అమరావతి: తన ఇంటిని ఆనుకొని ఉన్న స్థలాన్ని ఆక్రమించిన వైకాపా నేత నాగార్జున.. అందులో రేకులషెడ్డు నిర్మించి బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్నాడని కృష్ణా జిల్లా బాపులపాడు మండలం పెరికీడుకు చెందిన పడవల పావని అనే మహిళ వాపోయారు. దీంతో తన కుటుంబంతో పాటు ఇరుగుపొరుగు వాళ్లు ఇబ్బంది పడుతున్నారని, ఇదేంటని ప్రశ్నిస్తే రూ.ఐదు లక్షలు ఇస్తేనే ఖాళీ చేస్తానని బెదిరిస్తున్నాడని తెలిపారు. ఈ మేరకు మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శనివారం ఫిర్యాదు చేశారు. వివిధ సమస్యలతో తరలివచ్చిన బాధితుల నుంచి ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ రాజశేఖర్, టైలర్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆకాశపు స్వామి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ కింద మంజూరైన ఇంటికి సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన సయ్యద్ మస్తాన్ బాషా కోరారు.

గ్రహం అనుగ్రహం

10-8-2025 ఆదివారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం; దక్షిణాయనం; వర్ష రుతువు, శ్రావణ మాసం, బహుళపక్షం
పాడ్యమి: మ. 12-49 తదుపరి విదియ
ధనిష్ఠ: మ. 3-31 తదుపరి శతభిష
వర్జ్యం: రా. 10-35 నుంచి 12-09 వరకు
అమృత ఘడియలు: ఉ. 6-43 వరకు
దుర్ముహూర్తం: సా. 4-44 నుంచి 5-35 వరకు
రాహుకాలం: సా. 4-30 నుంచి 6-00 వరకు
సూర్యోదయం: ఉ.5.45; సూర్యాస్తమయం: సా.6.26

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
రాజమహేంద్రవరం	38.0	24.5
తాడేపల్లిగూడెం	37.6	26.8
ఒంగోలు	37.1	26.6
నెల్లూరు	36.4	26.3
విజయవాడ	36.0	27.4
విజయనగరం	35.0	26.0
నరసాపురం	34.8	27.0
విశాఖపట్నం	34.8	25.8
గుంటూరు	34.0	28.0
తిరుపతి	33.4	24.6
కడప	33.0	25.0
అనంతపురం	32.6	23.5
శ్రీకాకుళం	32.0	26.0
కర్నూలు	31.7	22.8

(c) eenadu

సీఎంకు రాఖీ కట్టిన మంత్రి సంధ్యారాణి

సాలూరు, పాడేరు, న్యూస్‌టుడే: రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి సంధ్యారాణి శనివారం సీఎం చంద్రబాబుకు రాఖీ కట్టారు. అల్లూరి జిల్లాలో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమానికి హాజరైన సీఎంకు సంధ్యారాణి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

వంజంగిలో వంతాల కొండమ్మ కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

కాఫీ రైతులు పూజారి సత్యారావు, కృష్ణవేణి దంపతులతో మాట్లాడుతున్న చంద్రబాబు

వంజంగి గ్రామంలో సంకుదేవతకు పూజలు చేస్తున్న సీఎం చంద్రబాబు

గిరిజనుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

- కాఫీ రైతులకు మరింత ప్రోత్సాహం
- పాడేరు పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఈనాడు డిజిటల్, పాడేరు - న్యూస్‌టుడే, పాడేరు: కాఫీ పంటను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తానని, ఈ రైతులకు మరింత ఆదాయం చేకూర్చడం, గిరిజనుల ఆర్థికాభివృద్ధే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వంజంగి గ్రామాన్ని సీఎం సందర్శించారు. ముందుగా గ్రామంలో వనదేవతల ఆలయాన్ని దర్శించుకొని పూజలు చేశారు. గ్రామ సావడి వద్ద గిరిజన సంప్రదాయాలు, పండగలు, ఆచార వ్యవహారాలు తెలుపుతూ ఏర్పాటుచేసిన ప్రదర్శనను చూశారు. ఆదివాసీ మహిళ వంతాల కొండమ్మ ఇంటికి వెళ్లి వారి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కొండమ్మ, ఈశ్వర్‌నాయుడు దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ముగ్గురూ చదువుతున్నారా, తల్లికి వందనం డబ్బులు పడ్డాయా అని అడిగారు. ఇద్దరు పిల్లలకు పడ్డాయని, మరో కుమారుడు 8వ తరగతి చదివి మధ్యలో మానేశాడని చెప్పారు. కలెక్టర్ దినేష్‌కుమార్‌ను పిలిచి ఈ విద్యార్థిని వెంటనే పాఠశాలలో చేర్పించి తర్వాత తల్లికి వందనం డబ్బులు ఇవ్వాలని ఆదేశించారు. ఏం కావాలని అడగగా.. తమకు ఆర్థికంగా ఇబ్బందిగా ఉందని, కిరాణా దుకాణం పెట్టించాలని, ఇల్లు మంజూరుచేసి కట్టించి ఇవ్వాలని సీఎంను కోరారు. వెంటనే ఇల్లు మంజూరు చేస్తానని, పాడేరులో కిరాణా దుకాణం ఏర్పాటుచేయిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

రెండు గంటలు స్టడీ చేశా

పంచాయతీ కార్యాలయం ఎదురుగా పూజారి సత్యారావు, కృష్ణవేణి దంపతులు పండిస్తున్న కాఫీ, మిరియాల తోటలను పరిశీలించారు. ఎంత ఆదాయం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. అక్కడే కాఫీ తాగారు. కాఫీ, మిరియాలతో ఆదాయం పెంచేందుకు ఏం చేయాలని అడిగారు. కాఫీ, మిరియాల రైతులకు మరింత ఆదాయం చేకూర్చడం ఎలాగో అవగాహన కోసం రెండు గంటలు స్టడీ చేశానని సీఎం సభలో ప్రస్తావించారు.

★ ముఖ్యమంత్రే.. తమ గ్రామానికి వచ్చి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం ఆనందంగా ఉందని వంతాల కొండమ్మ, ఈశ్వర్‌నాయుడు, పూజారి సత్యారావు, కృష్ణవేణి పేర్కొన్నారు.

మార్కెటింగ్ పెంచండి

జీసీసీ ఉత్పత్తులకు పూర్తిస్థాయిలో మార్కెటింగ్ పెంచాలని, ఈ-కామర్స్‌లో చురుగ్గా ఉండాలని, ముఖ్యంగా భాగస్వామ్య సంస్థలతో కాఫీ వాణిజ్యాన్ని విస్తరించాలని సీఎం సూచించారు. అరకు కాఫీకి కొత్తగా తీసుకొచ్చిన ప్యాకింగ్‌ను జీసీసీ ఎండీ కల్పనాకుమారి ముఖ్యమంత్రికి చూపించారు. ప్రస్తుతం జీసీసీ ద్వారా ఏటా రూ.20 కోట్ల వ్యాపారం జరుగుతోందని, దానిని రూ.25 కోట్లకు పెంచుతామని చెప్పారు. జీసీసీ కొత్తగా రూపొందించిన వెబ్‌సైట్‌ను సీఎం ప్రారంభించారు. అదే ప్రాంగణంలో అరకు కాఫీ విక్రయిస్తున్న డ్వాక్రా మహిళతో సీఎం ముచ్చటించారు.

★ గంజాయి నిర్మూలనపై పోలీసులు రూపొందించిన వీడియోను సీఎం తిలకించారు. అల్లూరి జిల్లాలో కొన్నిచోట్ల నేల స్వభావం వల్ల నాణ్యమైన గంజాయి పండుతుందని ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ పేర్కొన్నారు. గతంలో 9 మండలాల్లోని 375 గ్రామాల్లో ఈ ప్రభావం ఉండేదని.. దానిని తగ్గిస్తున్నామని చెప్పారు. డ్రోన్ సర్వేతో పాటు జియో ఫెన్సింగ్ చేసి గంజాయి పండించకుండా చూడాలని సీఎం పోలీసులకు సూచించారు.

పర్యాటకంతో గిరిజనులకు జీవనోపాధి

పర్యాటకంతో గిరిజనుల జీవనోపాధులు మెరుగవుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో పర్యటించిన ఆయన గిరిజన సంక్షేమ, పర్యాటక శాఖలు, గిరిజన సహకార సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలను తిలకించి అక్కడి వారితో ముచ్చటించారు.

2029 నాటికి పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

నెల్లూరులో 633 మందికి పట్టాల పంపిణీలో వర్చువల్‌గా పాల్గొన్న సీఎం

సీఎంకు ఇళ్ల స్థలాల పట్టాలు చూపుతున్న మహిళలు

ఈనాడు-నెల్లూరు, న్యూస్‌టుడే- స్టోన్‌హౌస్‌పేట: 'పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. 2029 నాటికి అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను నెరవేరుస్తాం. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల ఇళ్ల స్థలాలిస్తాం. దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో ఉన్న నివాసాలను క్రమబద్ధీకరిస్తున్నాం. రాఖీ పండగ రోజు ఆడబిడ్డలకు పట్టాలు పంపిణీ చేయడం సంతృప్తినిచ్చింది' అని సీఎం చంద్రబాబు అన్నారు. నెల్లూరులోని 54వ డివిజన్ భగత్‌సింగ్ కాలనీలో శనివారం 633 మంది పేదలకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో సీఎం వర్చువల్‌గా పాల్గొన్నారు. లబ్ధిదారులైన మస్తానమ్మ, సయ్యద్ సబీహాలు సీఎంతో మాట్లాడారు. ప్రభుత్వ చొరవ వల్ల తమకు పట్టాలొచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. పట్టాలను సీఎంకు చూపిస్తూ 'థాంక్యూ సీఎం' అంటూ లబ్ధిదారులు నినాదాలు చేశారు. సీఎంకు మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూపకుమార్ పాల్గొన్నారు.

అరకు కాఫీ మార్కెటింగ్‌కు టాటాతో ఎంఓయూ

- ఐటీడీఏలతో రబ్బర్, కాఫీ బోర్డుల ఒప్పందాలు

పాడేరు, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ఆదివాసీలకు జీవనోపాధి అవకాశాలు, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం లాంటి అంశాల్లో ఏపీ ప్రభుత్వం పలు ఒప్పందాలు కుదుర్చుకుంది. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. రంపచోడవరం ప్రాంతంలో రబ్బరు సాగును ప్రోత్సహించేందుకు ఐటీడీఏతో కేంద్రీయ రబ్బరుబోర్డు ఒప్పందం కుదుర్చుకుంది. డ్వాక్రా మహిళలు రూపొందించిన ఉత్పత్తుల విక్రయాలు, అరకు కాఫీకి ప్రోత్సాహం కల్పించేందుకు జీసీసీతో ఒప్పందం కుదిరింది. రాష్ట్రవ్యాప్తంగా మెప్మా ద్వారా అరకు కాఫీ కియోస్క్‌ల ఏర్పాటుకు మరో ఒప్పందం కుదిరింది. జీసీసీ ఉత్పత్తులను విదేశాల్లో విక్రయించేందుకు హాటీ సర్వీసెస్ ఎల్‌ఎల్‌సీ కంపెనీతో జీసీసీ ఒప్పందం చేసుకుంది. గిరిజన ఉత్పత్తులను దేశవ్యాప్తంగా విక్రయించేందుకు.. సంయుక్తంగా రీటైల్ షోరూమ్‌ల ఏర్పాటుకు ట్రైఫెడ్ ఏపీ, జీసీసీ మధ్య అంగీకారం కుదిరింది. టాటా సంస్థ అరకు కాఫీ బ్రాండింగ్, మార్కెట్ చేసేందుకు జీసీసీతో ఒప్పందం చేసుకుంది. చింతపల్లిలో రెడ్‌చెర్రీ పండ్ల ప్రైపెనింగ్, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సబ్‌కో సంస్థ ఎంఓయూ కుదుర్చుకుంది.

★ మన్యంలో 1,600 హెక్టార్లలో కాఫీ తోటల విస్తరణకు ఐటీసీ సంస్థ పాడేరు ఐటీడీఏతో ఒప్పందం చేసుకుంది. గిరి మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ చేయడంపై ఫ్రాంటియర్ మార్కెటింగ్, ఈజీమార్ట్ సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాన్ని చేసుకున్నాయి. పసుపు ఉత్పత్తులకు మార్కెటింగ్ అనుసంధానం, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కోసం ఎక్సెల్ సంస్థ ఐటీడీఏతో ఎంఓయూ కుదుర్చుకుంది. అటవీ ఉత్పత్తులను గిరిజన మహిళాసంఘాల ద్వారా విక్రయించేందుకు వీలుగా అవగాహన కల్పించేందుకు ఐఎస్‌బీ సంస్థ మరో ఒప్పందం చేసుకుంది. గిరిజన ప్రాంతాల్లో హోంస్టేల ఏర్పాటుకు ఓయో హోమ్స్, హూమీ హట్స్ సంస్థలు అంగీకారం తెలిపాయి. గిరిజన విద్యార్థుల్లో నైతిక విలువల పెంపు కోసం మార్పు సొసైటీ ఎంఓయూ చేసుకుంది. గిరిజన పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ఏపీ టూరిజం ఫోరం ముందుకొచ్చింది.

సీఎం చంద్రబాబు సమక్షంలో హాటీ సర్వీసెస్ ఎల్‌ఎల్‌సీ ప్రతినిధితో జీసీసీ ఒప్పందం. చిత్రంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జీసీసీ ఎండీ కల్పన, జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్

15న ట్రంప్, పుతిన్ భేటీ!

- యుద్ధం ముగింపుపై చర్చిస్తామని అమెరికా అధ్యక్షుడి వెల్లడి
- భూభాగాల మార్పిడి ప్రస్తావన
- కుదరదన్న జెలెన్‌స్కీ
- చర్చలను స్వాగతించిన భారత్

వాషింగ్టన్: రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా ఈ నెల 15వ తేదీన అమెరికాలోని అలాస్కాలో దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల భేటీ జరగనుంది. ఈ విషయాన్ని స్వయంగా తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్' ద్వారా ట్రంప్ వెల్లడించారు. అయితే రష్యా నుంచి ఇంకా ఎటువంటి అధికారిక స్పందన రాలేదు. కానీ త్వరలో ఈ భేటీ ఉంటుందని ఇటీవలే ఆ దేశం వెల్లడించింది. పుతిన్‌తో సమావేశంలో ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధాన్ని ముగించడంపై చర్చలు జరపనున్నామని ట్రంప్ తెలిపారు. శాంతి ఒప్పందంలో భాగంగా భూభాగాల మార్పిడి ఉంటుందని ఆయన వెల్లడించారు. అయితే దీనికి అంగీకరించేది లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. వాస్తవానికి అలాస్కాలో పుతిన్, జెలెన్‌స్కీతో త్రైపాక్షిక భేటీ నిర్వహించాలని ట్రంప్ భావించారు. ఇటీవల అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ మాస్కో పర్యటన సమయంలోనూ ఇదే విషయాన్ని ప్రతిపాదించారు. కానీ దీనిపై క్రెమ్లిన్ నుంచి ఎటువంటి స్పందనా రాలేదని సమాచారం. దీంతో తొలుత పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీ జరిపి కాల్పుల విరమణ ఒప్పందానికి ఒప్పించాలని ట్రంప్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ట్రంప్, పుతిన్‌ల భేటీని భారత్ స్వాగతించింది. ఇది యుద్ధాల కాలం కాదన్న ప్రధాని నరేంద్ర మోదీ వాదనకు ఈ ప్రయత్నాలు దోహదం చేస్తాయని శనివారం విదేశీ వ్యవహారాలశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వ్యాఖ్యానించారు.

భూభాగాల మార్పిడి ప్రతిపాదనపై వివాదం

శాంతి ఒప్పందం కోసం కొన్ని భూభాగాలను వెనక్కి తీసుకోవడం, మార్చుకోవడం జరుగుతుందని, ఇరుపక్షాలకు మేలు జరిగేలా ఈ భూభాగాల మార్పిడి ఉంటుందని ట్రంప్ వెల్లడించారు. దీన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తోసిపుచ్చారు. 'ఉక్రెయిన్ ప్రాదేశిక సమగ్రతను దెబ్బతీసే చర్చలను ఆమోదించబోం. శాంతి స్థాపన కోసం నిర్వహించే సమావేశాల్లో మా గళాన్ని వినిపించాల్సిందే. అంతేగానీ ఆక్రమణదారులకు ఉదారంగా మా భూభాగాన్ని వదులుకోలేం. ఉక్రెయిన్ లేకుండా జరిపే చర్చల్లో ఏ పరిష్కారాలు నిర్ణయించినా అవన్నీ శాంతికి వ్యతిరేకమే. వాటితో సమస్య తీరదు. ఆ నిర్దేశ పరిష్కారాలు ఏమాత్రం పని చేయవు' అని జెలెన్‌స్కీ మండిపడ్డారు.

అలాస్కా ఎందుకు?

ట్రంప్, పుతిన్ సమావేశం ఎక్కడ జరుగుతుందన్న దానిపై గత కొన్ని వారాలుగా చర్చ సాగింది. కారణం ఏంటంటే.. పుతిన్‌పై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ).. యుద్ధ నేరాల ఆరోపణలతో అరెస్టు వారెంట్ జారీచేసింది. ఐసీసీ సభ్య దేశంలో పుతిన్ అడుగుపెడితే ఆయనను అదుపులోకి తీసుకోవాల్సిన చట్టపరమైన బాధ్యత ఆ దేశానికి ఉంటుంది. అమెరికా ఐసీసీలో సభ్యదేశం కాదు. కాబట్టి అమెరికా భూభాగమైన అలాస్కాకు పుతిన్ రావడంలో చట్టపరమైన అడ్డంకి ఉండదు. భౌగోళికంగా చూసుకున్నా రష్యా ప్రధాన భూభాగానికి అలాస్కా కేవలం 88 కి.మీ. దూరంలో ఉంటుంది. దీంతో రష్యా సరిహద్దు నుంచి సులభంగా చేరుకోవచ్చు.

కొన్ని దేశాల అడ్డుపుల్ల: రష్యా

ట్రంప్, పుతిన్‌ల భేటీకి అంతరాయం కలిగించేందుకు కొన్ని దేశాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని రష్యా పేర్కొంది. ఇందుకోసం రెచ్చగొట్టే ప్రకటనలు, తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నాయని ఆరోపించింది.



పేలుడు ఘటన మృతుల కుటుంబాలకు పరిహారం

ముత్యాలు భార్య ప్రమీలకు చెక్కు అందజేస్తున్న అనిత. చిత్రంలో వంశీకృష్ణ శ్రీనివాస్, సుధాకర్, హరేంధిరప్రసాద్ తదితరులు

విశాఖపట్నం(పన్‌టౌన్), న్యూస్‌టుడే: విశాఖ చేపలరేవు సమీప బుక్కావీధిలోని వెల్డింగ్ దుకాణంలో ఇటీవల సిలిండర్ పేలి ముగ్గురు మృతి చెందగా.. వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందజేసింది. హోంమంత్రి వంగలపూడి అనిత శనివారం ఆయా బాధితుల ఇళ్లకు వెళ్లి రూ.10 లక్షల చొప్పున చెక్కులు అందించి, మృతుల కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం హోంమంత్రి మాట్లాడుతూ.. "పేలుడు ఘటనపై దర్యాప్తు జరుగుతోంది. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేలా ఆదేశాలిచ్చాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, కలెక్టర్ హరేంధిరప్రసాద్, మేయర్ పీలా శ్రీనివాసరావు, దక్షిణం తెదేపా ఇన్‌ఛార్జ్ సీతంరాజు సుధాకర్ పాల్గొన్నారు.

రాఖీ కట్టించుకునేందుకు వెళుతూ.. రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

- ఆ సమాచారం తెలిసి గుండెపోటుతో తండ్రి కన్నుమూత
- ఇదే ఘటనలో తీవ్రంగా గాయపడిన మరొకరి మృతి

గుండేపల్లి శంకరం

గుండేపల్లి శ్రీనివాసు

మరపట్ల సువర్ణరాజు

తాళ్లపూడి, గోపాలపురం, న్యూస్‌టుడే: బాబాయి కుమార్తెతో రాఖీ కట్టించుకునేందుకు వెళ్తున్న యువకుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆ విషయం తెలిసి తండ్రి గుండెపోటుకు గురై తనువు చాలించారు. ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో ద్విచక్ర వాహన చోదకుడు ఆసుపత్రిలో మృతి చెందారు. ఈ ఘటన తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం చిట్యాల-చెంకటాయపాలెం రహదారిలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం పెద్దేవానికి చెందిన గుండేపల్లి వీరవెంకటమణి శంకరం (25) తన బాబాయి కుమార్తెతో రాఖీ కట్టించుకునేందుకు ద్విచక్ర వాహనంపై దేవరపల్లి మండలం యాదవోలు వెళుతున్నారు. ఇదే జిల్లా గోపాలపురం మండలం వాదాలకుంటకు చెందిన మరపట్ల సువర్ణరాజు (52) తాళ్లపూడి మండలం బల్లిపాడులో ఓ వివాహానికి హాజరై ద్విచక్ర వాహనంపై తిరిగొస్తున్నారు. వీరిద్దరి వాహనాలు వెంకటాయపాలెం సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయమై శంకరం అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తీవ్రంగా గాయపడిన సువర్ణరాజును రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అక్కడ మృతి చెందారు.

కుమారుడి మరణాన్ని తట్టుకోలేక: కుమారుడు మృతి చెందినట్లు తెలియగానే శంకరం తండ్రి శ్రీనివాసు (50) గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందారు. ఈయన ఆకుకూరలు సాగుచేస్తూ.. ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తారు. భార్య రుక్మిణి, కుమారుడు శంకరం, కుమార్తె ప్రశాంతి ఉన్నారు. శంకరం తండ్రికి చేదోడు వాదోడుగా ఉండేవారు. శ్రీనివాసు కొంతకాలం కిందట అనారోగ్యానికి గురై ఇటీవలే కోలుకున్నారు. కుమారుడు, భర్త ఒకరి తర్వాత మరొకరు మృతి చెందడంతో రుక్మిణి తీవ్రంగా రోదించి సొమ్మసిల్లిపోయారు.

(c) eenadu

ఈనాడు

మంచి అన్నది పెంచుమన్న...

'సురటికి గాని శ్రుతి కుదరలేదు' అనేది సంగీతప్రియులకు బాగా తెలిసిన సామెత. సురటి- ఒక రాగం పేరు. రెండు మూడు గంటలపాటు సాగే శాస్త్రీయ సంగీత కచేరీల్లోని ముగింపు రాగాల్లో అదొకటి. అంటే కచేరీ పూర్తికావస్తున్నా, గాయకుడికి శ్రుతి- శుద్ధంగా స్థిరపడలేదని అర్థం. మనిషి జీవితమూ అంతే. తుది దశకు చేరువవుతున్నా బతుకంటే ఏంటో పూర్తిగా తెలిసిచావదు. తప్పు చేయడం- దిద్దుకోవడం, ఒలకబోసుకోవడం- ఎత్తుకోవడంతోనే బతుకు తెల్లారిపోతుంది. ఆనందం ఆనందమంటూ పలవరిస్తాం కానీ, ఏమీ తెలియని వయసులో ఆనందాన్ని, అన్నీ తెలిసిన దశలో కన్నీళ్లను ప్రసాదించడమే జీవితం చేసేపని. ఆనంద సమయాల్లోనూ దుఃఖం ఎక్కడో దాక్కునే ఉంటుంది. పూర్తిగా విడిచిపోదు. 'అమ్మా! దేహమనన్ విచిత్రమగు దుఃఖ ఆరామము అన్పించు- ఒక్కొక జీవి ఒక్కొక్క విధంబై పొందు దుఃఖమ్ము' అంటాడు విశ్వనాథవారి రాముడు. దీని సారాంశం మనసులోకి ఇంకితే మనిషి సంస్కారాలు మారిపోతాయి. 'ఈ పన్ను ఊడదు, సలుపు మానదు, కుడిచేతి చూపుడు వేలితో నొక్కితే ఎక్కడలేని సుఖం- ఆ బాధలో' అన్న ప్రసిద్ధ రచయిత త్రిపుర చీకటిగదులు కథలోని తత్వం బోధపడుతుంది.

తత్వం తలకెక్కేసరికి సత్యం దర్శనం ఇస్తుంది. 'అంతములేని ఈ భువనమంత పురాతన పాంథశాల.. ఈ భూమండలమంతా ఒక సత్రం.. మనమందరం బాటసారులం' అన్నారు 'పానశాల' కావ్యంలో దువ్వూరి రామిరెడ్డి. ఇది అందరి సంగతి. వస్తాం.. మెతుకులపై పేరున్నంతకాలం ఉంటాం.. వెళ్లిపోతాం. ఇది సత్యం! 'ఆవిరి ఓడలో జలధి యానమొనర్చు బాటసారులు, రేవులందు దిగిపోవుచు నుందురు ఇంచుక వెన్క ముందుగా' అని జాషువా చెప్పనే చెప్పారు. ఆ ప్రయాణంలోని విశేషాలను భాగవతం వివరించింది. 'పాంచ భౌతికమైన భవనంబు దేహంబు, దీనిలో పురుషుడు(జీవి) పూర్వకర్మ వశమున ఒకవేళ వర్తించు, దీపించు' అంది సప్తమస్కంధంలో. అలా దీపించే వేళల్లో, అంటే ప్రభ గొప్పగా వెలిగిపోయే రోజుల్లో మనిషి విర్రవీగుతాడు. అదీ సమస్య! లోకానికి అతిథిననే మాట మర్చిపోయి యజమానిలా ప్రవర్తిస్తాడు. గతంలో అలా ఎందరెందరో తలలెగరేశారు, చెలరేగారు, నూకలు చెల్లే వేళకు సత్రం ఖాళీ చేశారు. కాలగర్భంలో కలిసిపోయారు.

జీవనరాగంతో శ్రుతి కుదరాలన్నా, సత్యదర్శనం కావాలన్నా మనిషిలో వివేకమనే మూడోకన్ను తెరుచుకోవాలి. వివేకవంతుడికే జీవితానందం సొంతం అవుతుంది. దుఃఖం నుంచి తేరుకోవడం తేలిక అవుతుంది. అలాగే సత్యదర్శనంతో స్వధర్మం బోధపడుతుంది. సత్కార్యాలు చేయాలన్న ఉత్సాహం వస్తుంది. దానికి లోకంలో సజ్జనసాంగత్యం, సద్గ్రంథ పఠనం అద్భుతమైన ప్రోత్సాహాన్ని అందిస్తాయి. మనం చేయాల్సిందల్లా వాటిని ఆశ్రయించడమే. సామాన్య జనానికి సైతం వాటి ఆశ్రయం కల్పించాలని, రుచి చూపించాలని చెన్నై నగర పాలక సంస్థ యోచించింది. నగరం నడిబొడ్డున ఓ గడియార స్తంభాన్ని నిర్మించి, గంటకోసారి తిరువళ్లువర్ ప్రసిద్ధ గ్రంథం 'తిరుక్కురళ్'లోని సూక్తులు వినిపించే ఏర్పాటు చేసింది. 'తినగ తినగ వేము తియ్యనౌను' అని వేమన చెప్పినట్లు- అదే పనిగా వినిపిస్తుంటే సూక్తుల పట్ల రక్తి ఏర్పడుతుంది. జనం చెడిపోతుంటే చూస్తూ ఊరుకోరాదంది భారతం. 'దక్షులు ఎవ్వారలు ఉపేక్ష చేతురో- అది వారల చేటగును' అని హెచ్చరించింది. అక్కడ నిర్మితమైంది గడియార స్తంభం కాదు- తమిళ సంస్కృతి! మనం స్ఫూర్తిగా తీసుకోవాల్సింది- దాన్నే!

చైతన్యవంతులైన ప్రజలు అధికారం నుంచి తప్పిస్తారన్న భయం ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఉండాలి. అప్పుడే తనని తాను ప్రభావశీలంగా మలచుకోగలుగుతుంది.

– వి.వి.గిరి

కన్నయ్య లీలలు

భగవంతుడి లీలలు అనేకం. అవి ప్రకటితం- అంటే వైకి కనిపించేవి, అప్రకటితం- అంటే వైకి కనిపించనివి... అనుకోవచ్చు. సామాన్యులకు మొదటివే తెలుస్తాయి. జ్ఞానులకు రెండూ గోచరిస్తాయి. భాగవతంలో అలాంటి ఎన్నో సందర్భాలు కనిపిస్తాయి.

భార్య ఇచ్చిన అటుకులను, బాల్య స్నేహితుడైన కృష్ణుడికి ఆప్యాయంగా సమర్పిస్తాడు సుదాముడు. శ్రీకృష్ణుడు వాటిని ఇష్టంగా ఆరగిస్తాడు. అటుకుల రూపంలో ఉన్న అపూర్వమైన భక్తి, ప్రపత్తులను భగవంతుడు స్వీకరించాడని అంతరార్థం. 'గోకులం' అంటే ఆవుల మంద అని అర్థం. రేపల్లెలో పెరిగిన శ్రీకృష్ణుడు బాల్యంలో మన్ను తినడానికి కారణం... గోవులుగా పుట్టిన అనేకమంది రుషుల పాదధూళి సోకి పవిత్రమైన మన్నుతో తనలో ఇమిడి ఉన్న సమస్త జీవకోటి జవసత్వాలు అద్దుకుంటుంది; అలాగే తల్లికి సమస్త భువన భాండాలు గోచరింపచేయడానికి. పెంచిన తల్లి యశోదకు లౌకిక విషయాల మీద మోహం పోగొట్టాలనుకున్నాడు పరమాత్మ. ఒక రోజు ఆమె మజ్జిగ చిలుకుతూ పరమేశ్వరుని నామస్మరణ చేస్తుండగా, బాలకృష్ణుడు స్తన్యం కోసం ఏడుపు లంకించుకున్నాడు. తల్లి తన దగ్గరికి రాగానే అవతల పొయ్యి మీద పాలు పొంగించాడు. యశోద అటు పరుగెత్తింది. అప్పుడే ఇటు పక్కన స్వయంగా పెరుగు కుండని పగలకొట్టాడు. ఆ అల్లరికి యశోదకు పట్టలేని కోపం వచ్చింది. గర్వానికి ప్రతీక అయిన కర్ర పట్టుకుని అతని వెంటబడింది. కొడుకును తాడుతో బంధించాలని ప్రయత్నించింది. కానీ తాడు సరిగ్గా రెండు అంగుళాలు తగ్గింది. ఆ రెండు అంగుళాలే అహంకార, మమకారాలు. ఆ రెండు మనలో ఉన్నంత కాలం పరమాత్మున్ని చేరుకోలేం.

శకటాసుర భంజనంలో అంతరార్థం మన సంసారమనే బండికి భగవంతుణ్ని రథసారథిగా చేసుకోవాలని. అప్పుడే ఆయన మన కోరికలనే అశ్వాలను అదుపు చేసి, సన్మార్గంలో నడిపించి, మనల్ని లౌకిక బంధ విముక్తులను చేస్తాడని. భగవంతుడు, తనని ఆశ్రయించిన వారి దోషాలను హరించి వేస్తాడని పూతన వధ ఘట్టం తెలియజేస్తోంది.

శ్రీకృష్ణుడికి వెన్న అంటే ఇష్టం. మజ్జిగ లాంటి మన లౌకిక సంబంధాలను వదులుకుని, వెన్నలా వేరై శరణు కోరితే అక్కున చేర్చుకుంటానన్నది ఆయన ఉపదేశం. శాపగ్రస్తులై, వృక్షరూపంలో తన పాదాలను తాకిన యక్షులకు శాపవిమోచనం కలిగించడం ద్వారా, భక్తితో తనని వేడుకుంటే లౌకిక బంధాల నుంచి తప్పిస్తానన్నాడు భగవానుడు. గోపికా వస్త్రాపహరణం సమయానికి శ్రీకృష్ణుడు బాలుడు. కామమనే ప్రశ్నే ఉదయించదు. 'మీరు మాయ అనే తెరలను(వస్త్రాలను) తొలగించుకుని రండి. మీ మోహ తెరలు(దేహంపై అభిమానం) నేను తొలగిస్తాను' అన్నాడు పరమాత్ముడు. జీవాత్మ, పరమాత్మ మధ్య ఉండే మోహపు తెరలు తొలగిపోతేనే భగవానుడి అనుగ్రహం పొందగలం. ఇదే గోపికా వస్త్రాపహరణంలోని అంతర్లీన రహస్యం. తరచి చూడాలే కానీ ఇలాంటి ఎన్నో విషయాలను భాగవతం మనకు బోధిస్తుంది.

– ఎం.వి.ఎస్.ఎస్.ప్రసాద్

మెరుగైన నైపుణ్యాలు... ఉపాధికి అవకాశాలు!

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనానికి తోడు అనేక దేశాల మధ్య యుద్ధాలు, ఘర్షణల మూలంగా ఉద్యోగ మార్కెట్ కుదేలవుతోంది. ఉపాధి అవకాశాలు కోసుకుపోవడం, చదువుకు తగ్గ కొలువులు దక్కకపోవడం యువతను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో దేశ యువతకు నమ్మకమైన భవిష్యత్తును అందించడం భారత్‌కు పెను సవాలుగా మారింది.

వ్యాపార తీరుతెన్నుల్లో మార్పులు, ఆధునిక సాంకేతికతల వల్ల అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పాతతరం ఉద్యోగాల స్థానంలో కొత్త కొలువులు వస్తున్నాయి. కానీ, మన దేశంలో చదువులు మాత్రం మూస పద్ధతులను వీడటంలేదు. పాఠ్యాంశాలు, బోధన రీతులు మార్కెట్ అవసరాలను తీర్చేలా ఉండటంలేదు. దీనికితోడు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే చాలన్న ధోరణి విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. దేశంలో ఏటా సుమారు కోటి మందికి పైగా యువతీ యువకులు డిగ్రీలు చేతపట్టుకుని మార్కెట్లోకి అడుగు పెడుతున్నా వారికి తగిన ఉద్యోగాలు దొరకడం లేదు. ఇంజినీరింగ్ పట్టభద్రుల్లో 83శాతం, బిజినెస్ గ్రాడ్యుయేట్లలో 46శాతం మందికి కొలువులు లభించడం కష్టంగా ఉందని మొన్న మార్చిలో చేపట్టిన లింక్డ్ ఇన్ అధ్యయనంలో తేలింది. ఉద్యోగాలు సంపాదించినవారిలోనూ కేవలం 8.25 శాతం మందికే చదువుకు తగ్గ పనులు దక్కుతున్నాయనేది గతేడాది ఎకనామిక్ సర్వే సారాంశం. నైపుణ్యాల లేమి కారణంగా సగం మంది గ్రాడ్యుయేట్లు, 44 శాతం మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు చిన్నా చితకా ఉద్యోగాల్లో కుదిరిపోవాల్సి వస్తోందన్నది చేదు నిజం. ఫుడ్ డెలివరీ వంటి గిగ్ వర్కర్లలో ముప్పై శాతం గ్రాడ్యుయేట్లే ఉన్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించినా తమకు ఉద్యోగాలు రావడంలేదన్న ఆవేదనతో పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతుండటం మరో విషాదం. దేశంలో ఏటా సంభవిస్తున్న బలవన్మరణాల్లో విద్యార్థులు, నిరుద్యోగులు ఎనిమిది శాతం ఉంటున్నారని ఎన్‌సీఆర్‌బీ నివేదికలే చెబుతున్నాయి. మరి ఇలాంటి దారుణావస్థను మార్చేందుకు గట్టి ప్రయత్నాలేమైనా జరుగుతున్నాయా మన దేశంలో?

ఉద్యోగాల సృష్టి జరుగుతోందా?

ఏ దేశంలోనైనా పనిచేసే వయోవర్గం(15-64సంవత్సరాలు) జనాభా అత్యధికంగా ఉండటాన్ని 'డెమోగ్రాఫిక్ ప్రైమ్' అంటారు. వారందరినీ ఉత్పత్తి, ఆర్థిక కార్యకలాపాల్లో నిమగ్నం చేయడం ద్వారా అత్యధిక వృద్ధి సాధించడానికి బంగారు అవకాశం లభిస్తుందన్న మాట. ప్రస్తుతం భారత్ చేతిలో ఉన్నది అలాంటి మహదావకాశమే! నేడు దేశ జనాభాలో 15-59 ఏళ్ల వయస్కులు 62.5శాతం ఉన్నారు. మరో అయిదేళ్లకు అది గరిష్ఠంగా 68.9శాతాన్ని అందుకుంటుందని అంచనా. ఇలాంటి డెమోగ్రాఫిక్ ప్రైమ్‌ను సమర్థంగా అందిపుచ్చుకోలేకపోతే, అదొక చారిత్రక వైఫల్యంగానే మిగిలిపోతుంది. దేశ భవిష్యత్తుకూ మాయని మచ్చే అవుతుంది. కాబట్టి- యువతకు సరైన దిశానిర్దేశం చేసి ఉద్యోగ, ఉపాధుల్లో వారిని నిమగ్నం చేయడంపై కేంద్రం, రాష్ట్రాలు మరింతగా శ్రద్ధ వహించాలి. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం జాతీయ యువజన విధానం, పీఎం కౌశల్ వికాస్ యోజన, స్టార్టప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్రా యోజన, యువ మెంటార్‌షిప్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తోంది. కానీ చాలామంది యువతకు, ముఖ్యంగా గ్రామీణులకు అవేమీ పెద్దగా అందిరావడం లేదు. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన ఇండియా... మొన్న జనవరి-మార్చి త్రైమాసికంలో అనూహ్యంగా 7.4శాతం వృద్ధిరేటును సాధించింది. అయితే, దేశంలో తక్కువ వేతనాలుండే పనులు తప్పితే అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాల సృష్టి పెద్దగా ఏమీ జరగడంలేదన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

మరో అయిదేళ్లలో ప్రపంచ కృత్రిమ మేధా మార్కెట్ పరిమాణం లక్ష కోట్ల డాలర్లు మించనుందని అంచనా. అప్పటికి దాదాపు అన్ని రంగాల్లోనూ ఏఐ పరికరాలు, సాంకేతికత వినియోగం తప్పనిసరి కానుంది. నేడు ప్రపంచంలోనే అత్యధికంగా ఏఐ నిపుణులను అందించగల రెండో అతిపెద్ద దేశంగా ఇండియా ఉన్నప్పటికీ, 51శాతం మానవ వనరుల్లో ఆ నైపుణ్యాలు కొరవడుతుండటమే విచారకరం. దీన్ని దృష్టిలో పెట్టుకుని యువతకు అధునాతన నైపుణ్యాలను మప్పేందుకూ, ఈ సాంకేతిక వికాసానికి అనువైన వాతావరణాన్ని సృష్టించేందుకూ కేంద్రం జాతీయ ఏఐ మిషన్ వంటి కార్యక్రమాలను చేపట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం.

అవరోధాలను అధిగమించాలంటే...

నాణ్యమైన చదువులు, మంచి కొలువులు, ఆరోగ్యకరమైన జీవనం కోసమని చాలామంది మధ్యతరగతి తల్లిదండ్రులు సైతం తమ

పిల్లలను విదేశాలకు పంపడం కొంతకాలంగా పెరుగుతోంది. 2022లో సుమారు 7.5లక్షల మంది ఉన్నత విద్య కోసం కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్ వంటి దేశాలకు వెళ్లగా, నిరుడు ఆ సంఖ్య 13లక్షలు దాటిపోయింది. అక్కడకు వెళ్లినా కోర్సు పూర్తిచేసుకున్న వెంటనే చాలామందికి ఉద్యోగాలు లభించడం లేదు. దాంతో వారు మరికొంతకాలం అక్కడే ఉండి ఉద్యోగ ప్రయత్నాలు చేయడం కోసం మరో కోర్సులో చేరుతున్నారు. దేశీయంగా నిరుడు ఐఐటీ, ఎన్ఐటీ గ్రాడ్యుయేట్లలోనూ 33శాతం మంది ప్రాంగణ నియామకాల్లో కొలువులు సాధించలేకపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో అంతర్జాతీయ అవకాశాలను అందిపుచ్చుకునేలా దేశ యువతను తీర్చిదిద్దడం కత్తిమీద సామే! ఈ అవరోధాలను అధిగమించాలంటే- కళాశాల స్థాయిలోనే విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక అంశాలను బోధించడంతో పాటు సమస్యలను పరిష్కరించడంలో వాటినెలా ఉపయోగించాలో శిక్షణ ఇవ్వాలి. పరిశ్రమలో పని అనుభవమున్న నిపుణులతో వారికి గైడెన్స్ ఇప్పించాలి. అందుకు అవసరమైన వసతులనూ టెక్నాలజీనీ పూర్తిస్థాయిలో సమకూర్చడం ముఖ్యం. సాంకేతిక అంశాలే కాకుండా ఆంగ్ల భాషా నైపుణ్యాలను మెరుగుపరచడం ద్వారా ఎక్కడైనా పనిచేయడానికి వీలుగా యువతను సన్నద్ధం చేయాలి. ఆహ్లాదకరమైన పని వాతావరణం, భద్రత కల్పించడం ద్వారా ఉద్యోగ ఉపాధుల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచుకోవడమూ అత్యవసరం. ఆ దిశగా విద్యాసంస్థలు, నిపుణులు, పరిశ్రమలు, ప్రభుత్వాలు కలిసి కట్టుగా కృషిచేస్తేనే యువ భారతానికి బంగారు భవిష్యత్తు అందివస్తుంది. దేశార్థికమూ పరిపుష్టమవుతుంది.

– తమ్మిశెట్టి రఘుబాబు

ప్రతిఘటన

సైన్యాధికారి తన బృందంతో మేయర్ ఇంట్లో సోదాలు మొదలెడతాడు. చేతిలో ఓ కాగితం పట్టుకుని దాని ప్రకారం ఆయుధాలు వెతికి తీస్తుంటే ఆ జాబితా ఎక్కడిదని అడుగుతాడు మేయర్. అప్పటివరకూ తమలో ఒకడుగా ఉంటూ యువకులకు తుపాకీ పేల్చడం నేర్పుతున్న వ్యక్తి ముందుకు వస్తాడు. అతడి నమ్మకద్రోహం, కళ్లముందే ఊరి యువకుల హత్య, శత్రువుల ఆక్రమణ... కొద్దినిమిషాల్లో చోటు చేసుకున్న ఈ సంఘటనలన్నీ కలిసి ఆ ఊరి ప్రజల అంతరంగాల్ని అగ్నిపర్వతాల్లా మార్చేస్తాయి. సైన్యం ఒత్తిళ్లను ఎదుర్కొంటూనే మేయర్ ప్రజల పక్షం వహిస్తాడు. ఊరివాళ్లతో బొగ్గు తవ్వించి యుద్ధరంగానికి పంపాలన్నది ఆక్రమణదారుల ఆలోచన. ఆ పనిలో వాళ్లకు సహకరించకపోయినా, ఎదురుతిరిగినా చంపేస్తారు. అలాగని అక్రమంగా, అన్యాయంగా తమ స్వేచ్ఛను కోల్పోయి శత్రువులకు అణగిమణగి ఉండటం ఆ ఊరివాళ్లకు ఇష్టంలేదు. పనిచేస్తూనే ఉంటారు కానీ ఫలితం బయటికి రాదు. రోజూ ఏదో ఒక యంత్రం పాడైపోతుంది. బొగ్గు రవాణా చేసే రైలు పట్టాలు విరిగిపోతుంటాయి. అధికారులు చెప్పింది మౌనంగా చేస్తారు, కానీ పని ఉపయోగపడదు. సైనికులను కళ్లెత్తి చూడరు, మాట్లాడరు. మొత్తంగా శత్రువులందరినీ సంఘ బహిష్కరణ చేసినట్లు ప్రవర్తిస్తారు. నెలల తరబడి అదే పరిస్థితి. ఊరివాళ్ల సహాయనిరాకరణతో శత్రుసైన్యానికి పిచ్చెక్కిపోతుంది. చివరికి ఆ ఊరి ప్రజలను చూసి సైన్యమే భయపడే పరిస్థితి వస్తుంది.

రెండో ప్రపంచయుద్ధ నేపథ్యంలో జాన్ స్టీన్‌బెక్ రాసిన 'ద మూన్ ఈజ్ డౌన్' నవల ఇది. మనుషులను అధికారంతో, ఆయుధాలతో బెదిరించి భౌతికంగా లొంగదీసుకోవచ్చు కానీ వారి మనోబలాన్ని మాత్రం హరించలేరని గుండెకు హత్తుకునేలా చెబుతారు రచయిత. దురాక్రమణ అటు విజేతలనైన, ఇటు పరాజితులనైన మానసికంగా చూపే ప్రభావాన్ని అద్భుతంగా చిత్రిస్తారు. ప్రజాస్వామ్యం, నియంతృత్వం, మనిషిలోని రెసిలియన్స్, సమష్టి ప్రతిఘటన... లాంటి అంశాలను చర్చిస్తారు. దేశదిమ్మరిలా తిరుగుతూ రకరకాల పనులు చేస్తూ ఆ అనుభవాలను తన రచనలకు ముడిసరకుగా వాడుకున్న స్టీన్‌బెక్ నోబెల్ గ్రహీత. ఆయన నవలల్లోని సాధారణ పాత్రలే విపత్కర పరిస్థితుల్లో అపూర్వమైన మానవతావిలువలను చాటుతూ ఆకాశమంత ఎత్తుకు ఎదుగుతాయి. మ్యాక్‌బెత్ నుంచి తీసుకున్న 'ద మూన్ ఈజ్ డౌన్' అన్న పదబంధాన్ని ప్రతీకాత్మకంగా వాడుకున్న రచయిత ఈ నవలను స్వయంగా నాటకంగా మలచారు. ఆ తరవాత సినిమాగానూ వచ్చింది.

– మిహిర

బదులు చెబుతారా... దాటవేస్తారా?

పుణ్యభూమి

ఫార్వర్డీ కాని పత్రమంటూ ఈ గడ్డ మీద ఏడైనా ఉందా... బిహార్‌లో ఓటర్ జాబితాల సవరణపై దాఖలైన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్య ఇది! కాదేదీ నకిలీకనర్హం అన్న రీతిలో అన్ని రకాల గుర్తింపు కార్డులకూ క్షణాల్లో బోగస్‌వి తయారు చేయగలిగిన కేడీలకు మన దేశంలో లోటులేదు. వాళ్లందరూ ఎక్కడో మూలన దాక్కుని ఇలాంటి నేరాలకు పాల్పడుతుంటారు. కానీ, ఖద్దరు బట్టల మనుషుల్లో చాలామంది పొద్దస్తమానం జనానికి శ్రీరంగనీతులు చెబుతూనే పాపిష్ఠి పనులెన్నో చేసేస్తుంటారు. దొంగ ఓట్లు రాయించడం, అర్హులవి తీసిపారేయించడం వంటి పాతకాలతో ప్రజాస్వామ్యం పీకనులిమేస్తుంటారు. ఏ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఇలాంటి బాగోతాలెన్నో బయటపడుతుంటాయి. మహారాష్ట్ర, కర్ణాటకల్లో ఇలాగే అక్రమాలు జరిగాయని రాహుల్‌గాంధీ ఆరోపించిన దరిమిలా ఓటర్ల జాబితాల రూపకల్పనలో ఎలక్షన్ కమిషన్ సమర్థత ఏపాటిదన్న చర్చలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. అడిగితే చిరాకు, అడగకపోతే పరాకు అన్నట్లుగా వ్యవహరించే ఈసీ వర్గాలు యథామామూలుగా విమర్శలను కొట్టిపారేస్తున్నాయి. కానీ, ఎన్నికల ప్రక్రియ పవిత్రత ప్రశ్నార్థకమైన చోట ప్రజాస్వామ్యం నిర్జీవమవుతుంది. కాబట్టి, ఓటర్ల జాబితాల్లోని తప్పొప్పుల ప్రస్తావన వచ్చినప్పుడు ఎలక్షన్ కమిషన్ సరైన వివరణ ఇచ్చితీరాలి. ప్రజల పట్ల జవాబుదారీతనంతో పారదర్శకంగా పనిచేయడం రాజ్యాంగబద్ధ సంస్థగా ఈసీ కర్తవ్యం!

ఎండిన మానుకు ఎర్రపూలు చుట్టి అంతా బాగుందంటే కుదురుతుందా? స్వార్థ రాజకీయ నేతల వికృత విన్యాసాల ఛాటికి మన ప్రజాస్వామ్యం పరిస్థితి కూడా అలాగే తయారైంది. ప్రపంచంలోనే మనది అతిపెద్ద ప్రజాతంత్ర దేశమని; 99 కోట్లకు పైబడిన ఓటర్లతో మన దగ్గర జనస్వామ్యం మహోద్భుతంగా వర్ధిల్లుతోందని నాయకులు ఊరికే ఉపన్యాసాలిస్తుంటారు. కానీ, దేశవ్యాప్తంగా అర్హులైన ప్రతిఒక్కరికీ ఓటు వేసే భాగ్యం లభిస్తోందా? లేనేలేదు. ఓటర్ల జాబితాల్లో తమ పేర్లు గల్లంతయ్యాయని పోలింగ్ రోజున గగ్గోలు పెట్టే జనసమూహాలను

ఎన్నిసార్లు చూడలేదు? అలాంటి దృశ్యాలు పునరావృతం కాకుండా చూసే శక్తిసామర్థ్యాలు మన వ్యవస్థలకు లేవా? 'సామాజిక ఆర్థిక అన్యాయాలను ఛేదించడానికి, కులమతాల అడ్డుగోడలను బద్దలుకొట్టడానికి మానవుడు రూపొందించుకున్న అతిశక్తిమంతమైన ఆయుధం వయోజన ఓటుహక్కు. ఎన్నికలు అనే ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకునే అధికారాన్ని అది ప్రజలకు అందించింది' అంటారు మాజీ రాష్ట్రపతి ఆర్.వెంకట్రామన్. ఆ ఓటుహక్కును ప్రజల నుంచి లాగేసుకోవడమంటే- ప్రజాస్వామ్యపు సమాధి మీద నిరంకుశాధికారాల కోటను నిలబెట్టడమే. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ జమానాలో ఇలాంటి దుర్మార్గాలే లెక్కలేనన్ని జరిగాయి. 2021లో తిరుపతి ఉపఎన్నికల సమయంలో 35వేలకు పైగా ఓటర్ల గుర్తింపు కార్డులను అక్రమంగా డౌన్‌లోడ్ చేయించి, వాటితో దొంగ ఓట్లు వేయించారు. ఈసీ ఉత్తర్వులతో నిమిత్తం లేకుండానే నాటి తిరుపతి నగరపాలక సంస్థ ఉపకమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి తనకుతానే ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిగా అవతారమెత్తారు.

రాష్ట్రపతి ఎన్నికలో కొత్త ఓట్ల నమోదుకు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో వైకాపా నేతలు ఇచ్చిన ఫారం-6 దరఖాస్తులకు ఆమోదముద్ర వేశారు. తిరుపతి శాసనసభ నియోజకవర్గంలో 38వేలకు పైగా బోగస్ ఓట్లు ఉన్నాయని బీజేపీ నాయకులే నిరుడు ఏప్రిల్‌లో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఓటర్లను పార్టీల వారీగా విభజించి, ప్రత్యర్థి పక్షాలకు చెందినవారివి తొలగింపజేసే కుట్రలనూ జగన్ పార్టీ ప్రబుద్ధనేతలు అమలు చేశారు. ఒకే ఇంటి నంబరుతో వందల ఓట్లను జాబితాలకు ఎక్కించడం, '0-0' లాంటి డోర్ నంబర్లతో అనేక నియోజకవర్గాల్లో ఓట్లు పుట్టించడం లాంటివీ జగన్ ఏలుబడిలో వెలుగుచూశాయి. ఇలాంటి కుతంత్రాలతో ప్రజాతీర్పులను మార్చి రాయాలనుకునే రాజకీయ నాయకులు- ప్రజాస్వామ్యానికి వేరుపురుగుల వంటివారు. వాళ్లను అడ్డుకోవడంలో ఈసీ తన సమర్థతను ఎప్పటికప్పుడు నిరూపించుకుని తీరాల్సిందే!

ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైన ఎన్నికల ప్రక్రియకు పునాదుల వంటి ఓటర్ల జాబితాలను అత్యంత జాగ్రత్తగా రూపొందించాలన్నది బి.ఆర్.అంబేడ్కర్ హెచ్చరిక. ఆ పట్టికల తయారీ, ఎన్నికల నిర్వహణ బాధ్యతల్లో ఉన్నవారు రాజకీయ రాగద్వేషాలకు లోబడకుండా నిష్పాక్షికంగా ప్రవర్తించాలన్నది రాజ్యాంగ సభ సభ్యుడు హెచ్.ఎన్.కుంజ్రు హితవచనం. ఎలక్షన్ కమిషన్ ఎప్పుడూ గుర్తుంచుకోవాల్సిన అంశాలివే. ఒక్క ఓటు తేడాతో ఫలితాలు మారిపోయే మన ఎన్నికల వ్యవస్థలో నకిలీ ఓట్లు గంపగుత్తగా పోగుపడటం ఎన్ని అనర్థాలకు దారితీస్తుందో ఈసీకి తెలియని విషయమా? ఆధునిక సాంకేతికతలెన్నో అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో ఓటర్ల జాబితాలను ఒక్కచోటికి చేర్చి, వాటిని సరిచేయడం కుదరని పనా? రాజకీయ పార్టీలతో అంటకాగుతూ ఓటర్ల జాబితాలతో ఇష్టమొచ్చినట్లుగా ఆడుకునే స్థానిక అధికారగణాలను గుర్తించి వేటేయడం అసాధ్యమా? చేయాలనుకుంటే ఏదీ కష్టం కాదు. ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పాక్షికంగా నిర్వహించడానికి కావాల్సిన సర్వాధికారాలను ఈసీకి రాజ్యాంగమిచ్చింది. ప్రజాస్వామ్యాన్ని బతికించాలన్న సంకల్పం ఈసీలో ఉంటే- ఓటర్ల జాబితాల్లో అవకతవకలకే కాదు, మరే ఎన్నికల భ్రష్టాచారానికీ అవకాశముండదు! ప్రజాతంత్ర రథాన్ని తమకు నచ్చిన దారుల్లో నడపాలనుకునే కుటిల రాజకీయపక్షాల ఆటలూ సాగవు!

– శైలేష్ నిమ్మగడ్డ

చూసింది.. నేర్చేసుకుంది!

చదరంగంలో 64 గడులు, 32 కాయిన్స్ ఉంటాయి.. ఈ నంబర్స్ వింటేనే.. 'అమ్మో! మనకెందుకులే ఆ ఆట గురించి. వేరే ఏవైనా ప్రయత్నిద్దాం' అనుకుంటారు కొంతమంది నేస్తాలు. కానీ అసలు మొదలు పెడితేనే కదా! ఆట ఎలా ఉంటుందో తెలిసేది.. ఈ నేస్తమైతే సులభంగా ఆడేయొచ్చనే ధైర్యాన్నిస్తుంది అందరికీ!

పంజాబ్‌లోని బఠిండాకు చెందిన తనిష్క గార్గ్‌కి ఎనిమిది సంవత్సరాలు. అమ్మానాన్నలు మీనూ గార్గ్, భూషణ్. తనిష్క ప్రస్తుతం మూడో తరగతి చదువుతోంది. వాళ్ల అన్నయ్య చదరంగం ఆడుతుంటే చూసి తనూ ఆడటానికి ప్రయత్నించిందట. అలా నాలుగేళ్ల వయసు నుంచే చెస్ నేర్చుకోవడం ప్రారంభించింది. సంవత్సరంలోనే

ఆటలో మంచి పట్టు సాధించిన ఈ చిన్నారి.. అయిదేళ్ల వయసులోనే మొదటి టోర్నమెంట్ ఆడింది. ఆరేళ్ల వయసులో అండర్-9 విభాగంలో పాల్గొని రెండో స్థానంలో నిలిచింది. అప్పుడు ఆట మీద తనకున్న ఆసక్తిని, ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు.. ప్రొఫెషనల్ కోచింగ్ ఇప్పించడం మొదలుపెట్టారు. జూన్‌లో గురుగ్రామ్‌లో జరిగిన జాతీయ చెస్ టోర్నమెంట్ తరవాత తన ఫిడే రేటింగ్ 1452 పాయింట్లకు చేరింది. 'పంజాబ్ యంగెస్ట్ ఫిమేల్ ఫిడే రేటెడ్ ప్లేయర్'గా నిలిచింది. ఇప్పటి వరకు మూడుసార్లు రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌ని గెలుచుకుంది. చిన్న వయసులోనే పెద్దవాళ్లతోనూ చెస్ ఆడి.. ఔరా అనిపించింది. ఈ నేస్తం తన ప్రతిభతో ఏడుసార్లు యంగెస్ట్ ప్లేయర్ అవార్డును కూడా అందుకుంది. ఇలాగే మరిన్ని అవార్డులు అందుకోవాలని మనమూ ఆల్ ది బెస్ట్ చెప్ప

విజయ్ సేల్స్

నమ్మకం ముఖ్యం

www.vijaysales.com

HDFC BANK INSTANT DISCOUNT UPTO ₹7,500* WITH EASYEMI ON HDFC BANK DEBIT / CREDIT CARDS

AMERICAN EXPRESS INSTANT DISCOUNT UPTO ₹7,500* ON AMERICAN EXPRESS EMI TRANSACTIONS

UP TO ₹30,000/- INSTANT DISCOUNT & CASHBACK ON CREDIT CARD / DEBIT CARD & PAPER FINANCE

RBL BANK | one | IDFC FIRST Bank | YES BANK | DBS | pnb | VISA HDFC BANK | HDB FINANCIAL SERVICES | kotak | IDFC FIRST Bank CONSUMER DURABLE LOAN | BAJAJ FINSERV | AU

WE ACCEPT EMI CARDS

IDFC FIRST Bank CONSUMER DURABLE LOAN CASHBACK ₹1,200*

OFFER PRICE ₹12,000 | EFFECTIVE PRICE ₹10,800 (After above Cashback) | ZERO DOWN PAYMENT EMI ₹1,500 x 8 Months

CASHBACK UPTO ₹1,000

PRICE ₹53,990 | OFFER PRICE ₹26,990 | DOWN PAYMENT ₹8,996 EMI ₹2,249 x 8 Months

CASHBACK UPTO ₹3,500 | EMI STARTING AT ₹2,999

DELL Technologies

INSPIRON, INSPIRON GAMING, XPS ALIENWARE

- Cashback Upto ₹10,000/-*
- Dell Stereo Headset @ ₹999/-*
- Canon Printer @ ₹1,999/-*

PRICE ₹54,990 | OFFER PRICE ₹30,990 | DOWN PAYMENT ₹6,198 EMI ₹3,099 x 8 Months

CASHBACK UPTO ₹7,500 | EMI STARTING AT ₹1,999

CASHBACK UPTO ₹5,000 | EMI STARTING AT ₹6,500

ASUS

ROG, STRIX, ZENBOOK, TUF GAMING, ZEPHYRUS DUO

- Cashback Upto ₹3,000/-*
- Gaming Warranty Srarting @ ₹699/-*
- Asus Wireless Mouse @ ₹99/-*

MacBook Air

Sky high performance with

M4 Starting from ₹79,900*

M2 Starting from ₹69,300*

STUDENTS AND TEACHERS GET UPTO 12% OFF*

Upto ₹10,000* Instant cashback & No Cost EMI on credit cards of SBI card | ICICI Bank + Exchange bonus Up to ₹10,000*

iPhone 16 Pro (128 GB)

DISCOUNT ₹14,000*

CASHBACK ₹3,000*

PRICE ₹1,02,900

EMI Starting at ₹4,413

REFRIGERATORS

RANGE AVAILABLE FROM 190 LTRS TO 800 LTRS

Latest Models - Convertible and Inverter Technology

ON SIDE BY SIDE UPTO 15% CASHBACK* UPTO ₹20,000

ON FROST FREE UPTO 20% CASHBACK* UPTO ₹10,000

ON DIRECT COOL UPTO 5% CASHBACK* UPTO ₹2,500

WASHING MACHINES

RANGE AVAILABLE FROM 6.5 KG TO 14 KG

Latest Models with AI & Turbo Wash, Hygiene Steam, Refresh and many more multi tasking features at your finger tips!!

ON FRONT LOAD UPTO 20% CASHBACK* UPTO ₹10,000

ON TOP LOAD UPTO 10% CASHBACK* UPTO ₹5,000

ON SEMI AUTOMATIC UPTO 7.5% CASHBACK* UPTO ₹1,500

For special discounts on corporate and builder enquiries, please email us at b2b@vijaysales.com

LED TVs | Large Appliances | Air Conditioners

VISE | Haier | LG | Panasonic | SAMSUNG | GENERAL | SANSUI | MI | TCL | SONY | PHILIPS | SIEMENS | VOLTAS beko | Carrier | Mitsubishi Electric | IFB | Godrej | VOLTAS | Whirlpool | BOSCH | LIEBHERR | HITACHI | DAIKIN | LLOYD | Electrolux | BLUE STAR

Mobiles | Laptops | Desktops | Printers | Accessories

vivo | realme | SAMSUNG | oppo | Google | ONEPLUS | MI | Apple | TECNO | hp | JBL | acer | ASUS | Lenovo | DELL | Nikon | GVM | NOTHING | BOSE | boAt | noise | Marshall | SONY | PORTRONICS | ambrane

Kitchen Appliances

FABER | HAFELE | BAJAJ | MorphyRichards | Godrej | elica | Whirlpool | KAFF | dyson | EUREKA FORBES | AO Smith | pureit | Racold | PHILIPS | Preethi | KENT | Prestige | WONDERCHEF | Nutri Pro | BOSCH | VEGA | orient

విజయ్ సేల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

SCAN FOR STORES

ఆంధ్ర ప్రదేశ్ | హైదరాబాద్ | వరంగల్ | ముంబయి | పూణే | అహ్మదాబాద్ | సూరత్ | వడోదర | ఢిల్లీ | గురుగ్రామ్ | నోయిడా | ఇందిరాపురం | ఫరీదాబాద్ | ఘజియాబాద్

విజయవాడ - ఎం జి రోడ్
రజనీ కుమార్ - 96665 03755
ప్రసన్న - 70362 15153

విజయవాడ - ఎన్‌టిఆర్ సర్కిల్
ఈశ్వర్ - 88866 53042
చక్రపాణి - 91333 16947

రాజమండ్రి - జె ఎల్ ఎన్ రోడ్
గౌతం - 91549 03693
కిరణ్ - 87120 32657

రాజమండ్రి - ఇన్నిస్‌పేట్
సతీష్ - 88866 74548
నారాయణ - 73373 76253

తిరుపతి - ఎం ఆర్ పల్లి
కిరణ్ - 99482 28111
విజయ్ కుమార్ - 87126 35822

తిరుపతి - లీలా మహల్
వేణు - 73373 76215
వెంకటేష్ - 91543 85029

కాకినాడ - అపోలో హాస్పిటల్ ప్రక్కన
శివ గంగాధర్ - 91543 16627
నాగశ్రీ - 73373 76220

వైజాగ్ - దొండపర్తి
రమేష్ - 99482 41112
కిరణ్ కుమార్ - 91549 03528

Scan to Shop Online
www.vijaysales.com

*Conditions apply. This offer includes all other discounts also. No other offer can be clubbed with this offer. Images shown are for illustrative purpose only. Offer till stocks last. Finance offer applicable at the sole discretion of Financier. #Processing Fees and other charges is applicable as per Financier Bank. For Paper Finance: Please bring Aadhaar Card, Pan Card, Electric Bill & Cancelled Cheque. Offer is based on minimum transactions slabs defined by Finance company. Kindly speak to our store sales staff for the "Terms and Conditions" of all the bank offers, and for the respective Instant Discount/Cashback amounts applicable on each Bank. *Cashback Applicable Select Banks & Cards

(c) eenadu

అరటి బెరడు నుంచి చేనేత వస్త్రాలు

హ్యాండీక్రాఫ్ట్స్ తయారీ

వృథాగా పడేసే కాండాన్ని తొలచి ఫైబర్ యార్న్‌గా మార్పు

ఆకర్షణీయమైన రంగుల్లో కోరిన డిజైన్లు చీరలు, హస్తకళాకృతులు

పట్టుతో నేసే చీరలు తెలుసు.. అగ్గిపెట్టెలో పట్టే చీరా తెలుసు.. కానీ అరటి చీర తెలుసా? అంతేకాదు.. దాని బెరడు నుంచి అందమైన హస్తకళ లకూ ప్రాణం పోయొచ్చు..! తమిళనాడులోని చెన్నై.. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం ఈ సృజనాత్మకతకు వేదికయ్యాయి!

అరటి బెరడు నుంచి చేనేత వస్త్రాన్ని తయారు చేయొచ్చు. అదేలా సాధ్యమనుకుంటున్నారా? కోత తర్వాత వృథాగా పడేసే కాండాన్ని తొలచి బెరడును సన్నని దారాలుగా మలచి సహజ సిద్ధమైన ఫైబర్ యార్న్(బనానా ఫైబర్)గా మారుస్తున్నారు. దీని నుంచి చీరలు, చొక్కాలు, డ్రస్ మెటీరియల్స్, ఫర్నిషింగ్ మెటీరియల్స్, ఇతరత్రా వంటివి తయారు చేస్తున్నారు. అరటి ఫైబర్‌ను ఉపయోగించి టోపీలు, బుట్టలు, సంచులు, డోర్ మ్యాట్‌లు, కార్పెట్‌లు, కర్టెన్లు, రోప్‌లవంటివీ రూపొందిస్తున్నారు. తమిళనాడులోని చెన్నైలో అరటి బెరడు నుంచి యార్న్ తయారు చేసి చూడచక్కని చీరలు, నేస్తున్నారు. మన రాష్ట్రంలో అనంతపురంలోని రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఫైబర్‌తో హస్తకళాకృతులు తయారు చేస్తోంది.

అంతా చేతితోనే...

- అరటి బెరడు నుంచి ఫైబర్‌ను తీయడం మొదలు దాన్ని యార్న్‌గా మలచడం వరకు అంతా చేతితోనే చేస్తారు.
- బెరడు నుంచి ఫైబర్‌ను తీసిన తర్వాత చల్లని సాధారణ నీటిలో శుభ్రం చేస్తారు.
- ఆపై ఒక్కో ఫైబర్‌ను జాయింట్ చేసి కాటన్ యార్న్ మాదిరిగా పొడువుగా మారుస్తారు.
- ఆ తదుపరి ఏ రంగు కావాలో... ఆ రంగు వచ్చేలా డయింగ్ చేస్తారు.
- ఈ ప్రక్రియలో రసాయనాలు వాడకుండా ఇక్కడ సహజ సిద్ధ రంగులనే వినియోగిస్తారు. తర్వాత దారాన్ని చీర నేతకు వాడతారు.
- 100 శాతం అరటి నారతో చీర నేయడం సాధ్యపడదు. అందుకే పడుగు(వార్పు)గా కాటన్ దారాన్ని, పేక(వెఫ్ట్)గా అరటి నారను వినియోగించి చీరను కొలువుదీరుస్తున్నారు.

చీర తయారీకి నాలుగు రోజులు

- ఒక చీర నేయడానికిగాను 200 గ్రాముల అరటి నార అవసరమవుతుంది. ఇది రెండు అరటి చెట్ల కాండం నుంచి లభ్యమవుతుంది.
- కాండం నుంచి ఫైబర్‌ను తీసి దారంగా మలిచి డయింగ్ వరకు రెండు రోజులు సమయం పడుతుంది.
- ఆ తర్వాత చీర నేయడానికి మరో రెండు రోజులు సమయం తీసుకుంటారు. మొత్తంగా నాలుగు రోజుల్లో చీర తయారవుతుంది. డిజైన్ కోసం బంగారు జరీని వాడతారు.
- ఒక్కో చీర రూ.2 వేల నుంచి గరిష్ఠంగా రూ.15 వేలకు దొరుకుతోంది.
- అరటి నార సహజ సిద్ధమైనది. ఇది ఆరోగ్యానికి మేలుదాయకం. శరీరాన్ని చల్లగా ఉంచడం తోపాటు చెమటనూ పీల్చుకుంటుంది.

అందిపుచ్చుకుంటే స్థానికంగా ఉపాధి మెరుగు...

- రాష్ట్రంలో 1.18 లక్షల హెక్టార్లలో అరటి సాగు చేస్తున్నారు. చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లో ఎక్కువగా పండిస్తున్నారు.
- ఎకరాకు 1000-1500 మొక్కలు నాటుతున్నారు. పంట పూర్తయ్యాక ఎకరాకు 24 టన్నుల అరటి బోదెలు ఉత్పత్తి అవుతాయని అధికారుల అంచనా.
- రాష్ట్రం మొత్తం మీద ఏటా సుమారు 70 లక్షల టన్నుల అరటి బోదెలు ఉత్పత్తి అవుతున్నాయి.
- ఒక టన్ను అరటి బోదెల నుంచి 15 నుంచి 20 కిలోల ఫైబర్ తయారుచేయవచ్చు.
- ప్రస్తుతం కిలో ఫైబర్ రూ.150 వరకు పలుకుతోంది. ఈ లెక్కన రాష్ట్రంలోని అరటి వ్యర్థాలను ఫైబర్‌గా మార్చడం ద్వారా కనీసం రూ.200 కోట్ల ఆదాయం పొందవచ్చని అంచనా.
- ఈ దిశగా యువత, మహిళలను ప్రోత్సహిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. రైతులకూ అదనపు ఆదాయం దక్కే అవకాశముంది. చేనేత కార్మికులకు ఉపాధి మెరుగవుతుంది.

20 ఏళ్లుగా అరటి నారతో చీరలు నేస్తున్నా

– చెంచయ్య శేఖర్, అనకాపుత్తూరు, చెన్నై

20 ఏళ్లుగా అరటి నారా నుంచి చీరలు, హస్తకళారూపాలను తయారు చేస్తున్నా. 20 మగ్గాలున్నాయి. 50 మంది డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నా. రైతుల దగ్గర నుంచి ఒక్కో అరటి కాండాన్ని రూ.5లకు కొనుగోలు చేస్తా. నెలకు 200 చీరలను నేస్తున్నాం. అమెరికా, సింగపూర్, మలేషియా, తదితర దేశాలతోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణలో దాదాపు 100 మంది వరకు రెగ్యులర్ కస్టమర్లు ఉన్నారు. బయటి మార్కెట్‌కు విక్రయిస్తున్నా. ఇటీవల అనంతపురం వేదికగా జరిగిన కార్యక్రమంలో అరటి ఫైబర్ నుంచి హస్తకళారూపాల తయారీకిగాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నా. ప్రభుత్వం సహకరిస్తే అక్కడ క్లస్టర్‌ను ఏర్పాటు చేసి కార్మికులకు అరటి నారతో చీరల నేతపై శిక్షణ ఇస్తా.

– ఈనాడు, అమరావతి, అనంతపురం

పంజంగిలో కాఫీ తోటలను పరిశీలిస్తున్న సీఎం

మరో జన్మంటూ ఉంటే.. ఏజెన్సీలో పుడతా

(మొదటి పేజీ తరువాయి)

గిరిజనుల ఆదాయం మూడు రెట్లు పెరుగుతుంది. వెదురు ద్వారా 5వేల మంది డ్వాక్రా మహిళలకు ఏడాదికి రూ.లక్ష వచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం' అని ప్రకటించారు.

జీఓ నం.3పై త్వరలో నిర్ణయం: వైకాపా హయాంలో రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారు. ఎన్ని కష్టాలున్నా 'సూపర్ సిక్స్' అమలుచేస్తున్నాం. ఏజెన్సీలో గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు గతంలో తెదేపా హయాంలో తీసుకొచ్చిన జీఓ నం.3 కాంగ్రెస్, వైకాపా ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రద్దయింది. అల్లూరి సీతారామరాజు కాలంలో బ్రిటిషువారి గుండెల్లో నిద్రపోయిన గిరిజనులు.. వైకాపా ప్రభుత్వంలో దీనిపై మాట్లాడటానికి భయపడ్డారు. గిరిజనులకు మేలుచేసే జీవో నం.3కి ప్రత్యామ్నాయంపై నిపుణులతో చర్చిస్తున్నాం. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటాం. పీ4 కోసం గిరిజన ప్రాంతాలకు బయట నుంచి మార్గదర్శులను తీసుకొచ్చి మీకు సహాయం చేసే బాధ్యత తీసుకుంటా' అని పేర్కొన్నారు.

మరోసారి మోసపోను: 'బాబాయిని చంపి వేరే వారిపై నేరం మోపినట్లు, వైకాపా నాయకులు తప్పు చేసి నాపై నేరం వేయాలనుకుంటున్నారు. నేను చాలా మొండివాడిని. ఇలాంటివారిని వదిలిపెట్టను. వై.ఎస్.వివేకానందరెడ్డిని ప్రత్యర్థులే చంపారని చెప్పి ఆయన కుమార్తె సునీతనూ నమ్మించారు. రౌడీయిజం, అబద్ధాలు రాజకీయాలకు అవసరమా? ఇప్పటికే రౌడీయిజం చేయాలని చూస్తున్నారు. ఒకసారి మోసపోయాను. రెండోసారి మోసపోను. ఏజెన్సీలో గంజాయి పెంచి, పిల్లల జీవితాలు నాశనం చేయాలనుకున్న వ్యక్తులు కపట నాటకాలతో వస్తే క్షమించాలా? నేరస్థులు రాజకీయ ముసుగులో ఉంటే.. ముసుగు తీసి వారిని ఎక్కడ పెట్టాలో అక్కడ పెట్టి, మీకు రక్షణ ఇచ్చే బాధ్యత నాది' అని ముఖ్యమంత్రి భరోసా కల్పించారు. తమ పాలనలో ఏజెన్సీలోనే కాదు.. రాష్ట్రంలో ఎక్కడా గంజాయి పండించడం లేదని ధైర్యంగా చెప్పగలనని ప్రకటించారు. ప్రజావేదిక వద్ద గిరిజన ప్రాంతాల్లో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు.

డోలి మోతలు లేని గిరిజన గ్రామాలను సృష్టిస్తాం: పవన్‌కల్యాణ్

'డోలి మోతలు లేని గిరిజన గ్రామాలను కూటమి ప్రభుత్వం సృష్టిస్తుంది. అడవి బిడ్డలకు సకల సౌకర్యాలు అందాలి. ఆ లక్ష్యం దిశగా సర్కారు కృషిచేస్తోంది' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆదివాసీల సంక్షేమానికి రూ.7,557 కోట్లు ఖర్చు చేశాం: లోకేశ్

ఆదివాసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో రూ.7,557 కోట్లు ఖర్చు చేసిందని మంత్రి లోకేశ్ తెలిపారు. గిరిజనులకు అండగా ఉంటామని, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని ఎక్స్ వేదికగా హామీ ఇచ్చారు.

పాడేరు మండలం పంజంగి ప్రజావేదిక కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

వాగుల దగ్గరే చేపల రేవులు!

- ఖర్చు ఆదా కోసం.. ప్రత్యామ్నాయ ప్రణాళిక
- ఒక్కో ప్రాజెక్టులో రూ.150 కోట్ల ఆదా
- ప్రతిపాదనలు కేంద్రానికి పంపిన మారిటైం బోర్డు

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో రెండోదశలో ప్రతిపాదించిన 5 చేపల రేవులను తక్కువ వ్యయంతో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోస్టల్ ఇంజినీరింగ్ ఫర్ ఫిషరీస్ (సీఐసీఈఎఫ్), ఏపీ మారిటైం బోర్డు ఇప్పటికే సర్వే పూర్తిచేశాయి. డీపీఆర్‌ల తయారీ బాధ్యతలను చెన్నైకి చెందిన ఇండోమార్ కన్సల్టెన్సీకి అప్పగించగా, మూడు ప్రాజెక్టుల డీపీఆర్‌లు సిద్ధమయ్యాయి. నిర్మాణ వ్యయాన్ని కనీసం 50% తగ్గించాలన్నది ప్రభుత్వ ఆలోచన. వాటికి ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన (పీఎంఎంఎస్‌వై) కింద కేంద్ర ఆర్థిక సహకారానికి ప్రయత్నిస్తున్నారు. దీంతోపాటు మొదటిదశలో చేపట్టిన చేపల రేవుల్లో అదనపు మౌలిక సదుపాయాలు కల్పించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

■ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెం, ప్రకాశం జిల్లా కొత్తపట్నం, విశాఖలోని పూడిమడక, పశ్చిమగోదావరి జిల్లా బియ్యపుతిప్ప, వాడరేవు దగ్గర ప్రతిపాదించిన రేవుల నిర్మాణ వ్యయాన్ని సగానికి తగ్గించేలా డీపీఆర్‌లను సిద్ధం చేస్తున్నారు. బుడగట్లపాలెం, కొత్తపట్నం, పూడిమడక డీపీఆర్‌లు పూర్తయ్యాయి. వాటికి సాగరమాల పథకం కింద నిధులిచ్చేందుకు కేంద్రం అంగీకరించింది. పీఎంఎంఎస్‌వై కింద ఒక్కో ప్రాజెక్టుకు మరో రూ.40కోట్లు తెచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

నిర్మాణ వ్యయం తగ్గించేందుకు..

■ రెండోదశలో ఓపెన్‌కాస్ట్ విధానానికి బదులు.. సమీపంలోని వాగుల దగ్గర వాటిని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల బ్రేక్‌వాటర్స్ కోసం ఒక్కో ప్రాజెక్టులో చేసే ఖర్చు రూ.100-150 కోట్లు ఆదా అవుతుందని అంచనా.

■ ఫిషింగ్ హార్బర్లను మైనర్ పోర్టులుగా వినియోగించుకునేందుకు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం అదనపు సేవలు కల్పించేందుకు వీలుగా డీపీఆర్‌లను సిద్ధం చేసి కేంద్రానికి పంపనుంది.

మొదటిదశ ప్రాజెక్టులకూ ఆర్థిక సహకారానికి యత్నం

మొదటిదశలో చేపట్టిన జువ్వలదిన్నె చేపలరేవు తప్పించి.. మిగిలిన మూడు ప్రాజెక్టులను పూర్తిగా రాష్ట్రప్రభుత్వ నిధులతో చేపట్టారు. వాటికి సాగరమాల/పీఎంఎంఎస్‌వై కింద కేంద్ర ఆర్థిక సహకారం కోసం అధికారులు ప్రతిపాదన పంపారు.

కేంద్ర సహకారానికి యత్నం

– ప్రవీణ్ ఆదిత్య, సీఈఓ, ఏపీ మారిటైం బోర్డు

రెండోదశ ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం తగ్గించేందుకు ప్రత్యేకసర్వే ఇప్పటికే పూర్తయింది. ఆ వివరాలు కేంద్రానికి పంపాం. తొలిదశలో చేపట్టిన ప్రాజెక్టుల్లో శీతలీకరణ సదుపాయాల కల్పనకు ప్రయత్నిస్తున్నాం.

రెండోదశలో చేపట్టనున్న ప్రాజెక్టులు

చేపలరేవు ప్రాజెక్టు	ప్రాజెక్టు వ్యయం (రూ.కోట్లలో)	కేంద్రం వాటా (రూ.కోట్లలో)
బుడగట్లపాలెం	386.20	40.00
కొత్తపట్నం	364.00	40.00
పూడిమడక	387.00	40.00
బియ్యపుతిప్ప	150.00	-----
వాడరేవు	150.00	-----
	1,437.20	

మొదటిదశ ప్రాజెక్టుల పురోగతి

ప్రాజెక్టు వివరాలు	వ్యయం (రూ.కోట్లలో)	పురోగతి (శాతం)	పూర్తికి గడువు
జువ్వలదిన్నె	288.80	97.98	2025 ఆగస్టు
నిజాంపట్నం	451.00	81.61	2026 మార్చి
మచిలీపట్నం	422.00	69.75	2026 మార్చి
ఉప్పాడ	361.00	81.61	2025 సెప్టెంబరు

నేటి నుంచి భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆరు గంటల వరకు వైఎస్సార్ కడప జిల్లా దిగువ కల్వట్ల (పెద్దముడియం మండలం)లో 16.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మరోవైపు సోమవారం మినహా ఆదివారం నుంచి శుక్రవారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలకు అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఆదివారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చని పేర్కొన్నారు. అలాగే వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఈ నెల 13న (బుధవారం) అల్పపీడనం ఏర్పడుతుందని ఐఎండీ అంచనా వేసింది.

జమ్మూకశ్మీర్‌లో ఎదురుకాల్పులు

- ఇద్దరు సైనికుల మృతి

శ్రీనగర్: ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా జమ్మూకశ్మీర్‌లోని ప్రాంతంలో సైనిక 'ఆపరేషన్ అఖల్' కొనసాగుతోంది. శుక్రవారం అర్ధరాత్రి కుల్గాం జిల్లాలో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇక్కడి దట్టమైన అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు రహస్య స్థావరాలను ఏర్పరుచుకొని ఉంటున్నట్లు నిఘా సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి కాల్పులు జరిపాయి. ఈ క్రమంలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు సైనికులు లాన్స్‌నాయక్ ప్రీత్‌పాల్ సింగ్, సిపాయి హర్మిందర్‌సింగ్‌లు మరణించారు. మరో ఇద్దరు సైనికులు గాయపడ్డారు.

రైళ్లలో రాయితీ

(మొదటి పేజీ తరువాయి)

వీరికి మాత్రం 60 రోజుల నిబంధనతో సంబంధం లేకుండానే టికెట్లు జారీ అవుతాయని రైల్వేశాఖ స్పష్టం చేసింది. వెళ్లడానికి, రావడానికి ప్రయాణికులు ఒకరే అయి ఉండాలి. రెండువైపులా ఖాయమైన బెర్తులు దొరికినప్పుడు మాత్రమే బుకింగును అనుమతిస్తారు. ఈ టికెట్లను రద్దు చేసుకునేందుకు వీలుండదు. రాజధాని, శతాబ్ది, దురంతో వంటి రైళ్లకు ఈ పథకం వర్తించదు.

వైభవంగా శ్రావణ పౌర్ణమి గరుడసేవ

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో శనివారం రాత్రి శ్రావణ పౌర్ణమి గరుడ సేవ వైభవంగా జరిగింది. రాత్రి ఏడు గంటలకు సర్వాలంకార భూషితుడైన మలయప్ప స్వామివారు గరుడ వాహనంపై ఆలయ మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై మలయప్పస్వామి

ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాలో కనీస నిల్వ ₹50,000

(మొదటి పేజీ తరువాయి)

రూ.10,000కు సవరించింది. ఖాతాదార్లు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని, కనీస నిల్వ లేనిపక్షంలో ఛార్జీలు (కనీస నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటుందో దానిపై 6 శాతం లేదా రూ.500 ఏది తక్కువైతే అది) చెల్లించాల్సి ఉంటుందని ఐసీఐసీఐ బ్యాంక్ వెల్లడించింది. వేతన ఖాతాదార్లు/పీఎం జన్‌ధన్ ఖాతాదార్లు, ప్రాథమిక సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాదార్లు జీరో బ్యాలెన్స్ ఎకౌంట్లను నిర్వహించుకోవచ్చని తెలిపింది.

8,458 బస్సుల్లో ఉచిత ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి)

ఘాట్లలో తిరిగే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేయకూడదని భావిస్తున్నారు. వీటిలో ఉచిత ప్రయాణానికి అవకాశమిస్తే.. ఆ బస్సుల్లో రద్దీ ఎక్కువై, ఘాట్‌లో నడపటం కష్టమవుతుందని భావిస్తున్నారు.

■ నాన్‌స్టాప్ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం ఉండదు.

డ్రైవర్లు, కండక్టర్ల కొరత తీర్చేలా..

■ డ్రైవర్ల కొరత ఉండటంతో.. ప్రతి డిపోలో ఏ రోజుకు ఆ రోజు తీసుకునే తాత్కాలిక డ్రైవర్లు (ఆన్‌కాల్ డ్రైవర్ల) సంఖ్యను పెంచనున్నారు. ఆయా జిల్లాల ప్రజా రవాణాశాఖ అధికారులు ఈ మేరకు ఆన్‌కాల్ డ్రైవర్లను తీసుకుంటున్నారు.

■ కొన్ని డిపోల పరిధిలో కండక్టర్లు తక్కువగా ఉన్నారు. అక్కడ ఇతర విధులు (ఓడీ) నిర్వహిస్తున్న కండక్టర్లకు ఓడీ రద్దు చేయనున్నారు.

■ కొన్ని బస్టాండ్లలో నాన్‌స్టాప్ బస్సులకు టికెట్లు జారీచేసే గ్రౌండ్ బుకింగ్ కేంద్రాల్లో కండక్టర్లు ఉన్నారు. వీరికీ బస్సుల్లో డ్యూటీలు వేయనున్నారు.

■ కొద్దిరోజులు డబుల్ డ్యూటీలు చేయాలని డిపో మేనేజర్లు కండక్టర్లను కోరుతున్నారు.

తగ్గనున్న పురుష ప్రయాణికులు

■ మహిళలకు ఉచిత ప్రయాణం కారణంగా బస్సుల్లో పురుష ప్రయాణికులు తగ్గే అవకాశం ఉంటుందని అధికారుల అంచనా. రద్దీ ఉండే బస్సులో నిల్చొని ప్రయాణించే బదులు, ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించేందుకు పురుషులు మొగ్గుచూపుతారని భావిస్తున్నారు.

■ ప్రస్తుత ప్రయాణికుల్లో 60 శాతం పురుషులు, 40 శాతం మహిళలు ఉంటున్నారు. ఉచిత ప్రయాణ పథకం అమలుతో.. ఐదు రకాల బస్సుల్లో పురుషుల సంఖ్య 33 శాతానికి తగ్గి, మహిళల సంఖ్య 67 శాతానికి పెరుగుతుందని భావిస్తున్నారు.

■ పురుష ప్రయాణికులు తగ్గడంతో ఆర్టీసీకి ఏడాదికి రూ.288 కోట్లు రాబడి తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.

■ మహిళా ప్రయాణికులకయ్యే ఛార్జీల విలువ ఏడాదికి రూ.1,453 కోట్లుగా లెక్కించారు.

■ ఈ పథకం అమలుతో నిర్వహణ ఖర్చులు అదనంగా రూ.201 కోట్ల వరకు పెరగనున్నాయి.

■ మొత్తంగా కొత్త పథకం వల్ల ఆర్టీసీపై నెలకు దాదాపు రూ.162 కోట్ల చొప్పున ఏడాదికి రూ.1,942 కోట్ల భారం పడుతుంది.

ఉచిత ప్రయాణానికి అనుమతించే బస్సులు

బస్సు రకం	సంఖ్య
పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు	5,851
ఎక్స్‌ప్రెస్‌లు	1,610
సిటీ ఆర్డినరీ	710
సిటీ మెట్రో ఎక్స్‌ప్రెస్	287
మొత్తం	8,458

ఉచిత ప్రయాణం లేని దూరప్రాంత బస్సులు

బస్సు రకం	సంఖ్య
అల్ట్రా డీలక్స్	643
సూపర్‌లగ్జరీ	1,486
నాన్ ఏసీ స్లీపర్ స్టార్‌లైనర్	59
ఏసీ బస్సులు	459
తిరుమల ఘాట్ బస్సులు	344
మొత్తం	2,991

ఎటూ తేలని ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపును వాయిదా వేసిన సాంకేతిక విద్యాశాఖ.. 'హైకోర్టు ఆదేశాలతో కేటాయింపులు ఆలస్యమవుతాయి. కోర్టు నిర్దేశించినట్లు కచ్చితమైన తేదీని తెలియజేస్తాం' అని వెబ్‌సైట్‌లో సమాచారం ఉంచింది. ఈ కేసు ఎప్పటికి తేలుతుందో, సీట్లు ఎప్పటికి కేటాయిస్తారో స్పష్టత లేదు. తొలివిడతలో సీట్లు పొందిన అభ్యర్థులకు ఈ నెల 4 నుంచి తరగతులు ప్రారంభించాలని ఉన్నత విద్యాశాఖ ఆదేశాలు ఇచ్చింది. దీంతో ప్రైవేటు, డీమ్డ్, ఇంజినీరింగ్ కళాశాలల్లో చేరిన వారికి తరగతులు కొనసాగుతున్నాయి. దీంతో రెండోవిడతపై ఆశలు పెట్టుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

వేరిన తర్వాత మార్పు

ఏపీ పునర్విభజన జరిగి పదేళ్లు పూర్తవడంతో రాష్ట్రప్రభుత్వం స్థానిక, స్థానికేతర రిజర్వేషన్‌కు మే నెల 12న ఉత్తర్వులు జారీచేసింది. దీని ప్రకారం బీటెక్ కంటే ముందు నాలుగేళ్లలో ఒక్క ఏడాది బయట రాష్ట్రాల్లో చదివినా స్థానికేతరులే అవుతారు. తల్లిదండ్రులు పదేళ్లు సొంత రాష్ట్రంలో ఉన్నట్లు సర్టిఫికెట్టు సైతం సమర్పించాలి. ఏపీలో పదోతరగతి వరకు చదివి, ఇంటర్మీడియట్ తెలంగాణలో చదివినా స్థానికేతరులుగా పరిగణిస్తారు. ఈ జీఓ కంటే ముందే 2023-24లోనే చాలామంది తెలంగాణలో ఇంటర్మీడియట్‌కు ప్రవేశాలు పొందారు. తర్వాత వచ్చిన జీఓతో తమ పరిస్థితి మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికేతరులుగా పరిగణించడంపై ముగ్గురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్లను రాష్ట్రంలో స్థానిక అభ్యర్థులుగా పరిగణించి, వారి దరఖాస్తులు స్వీకరించాలని హైకోర్టు ఆదేశాలివ్వడంతో వారు సాంకేతిక విద్యాశాఖను సంప్రదించారు. ఇలా ఆ ముగ్గురికే సీట్లు కేటాయిస్తే ఇబ్బందులుంటాయని సాంకేతిక విద్యాశాఖ సీట్ల కేటాయింపును తాత్కాలికంగా నిలిపివేసి, హైకోర్టును ఆశ్రయించింది.

'సిందూర్'లో 6 పాక్ విమానాలు కూల్చాం

(మొదటి పేజీ తరువాయి)

పాక్ విమానాలు కూలగొట్టిన విషయాన్ని బహిర్గతం చేయడం ఇదే మొదటిసారి. 16వ ఎయిర్ చీఫ్ మార్షల్ ఎల్.ఎం.కత్రే స్మారకోపన్యాస కార్యక్రమంలో ప్రసంగిస్తూ అమర్ ప్రీత్ సింగ్- పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్‌లో సాధించిన విజయాలు వివరించారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను ఏవిధంగా ధ్వంసం చేసిందీ తెలిపారు.

జాతీయ భద్రతలో వైమానిక శక్తి ప్రాముఖ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు. భారత వాయుసేన, హెచ్‌ఏఎల్, డీఆర్‌డీఓలకు గత ఎయిర్ చీఫ్ మార్షల్ కత్రె చూపించిన మార్గదర్శనం నేడు చక్కని ఫలితాలను అందిస్తోందని తెలిపారు. దేశీయంగా రక్షణ పరికరాల తయారీ, పరిశోధన, అభివృద్ధిలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యం సాధికారికతకు బాటలు వేస్తోందని అన్నారు. విశ్రాంత అధికారులు ఏకే పాత్ర, హెచ్‌బీ రాజారామ్, హెచ్‌ఏఎల్, డీఆర్‌డీఓ అధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

భారత్ ఒక్క విమానాన్నీ కూల్చలేదు

ఇస్లామాబాద్: భారత వాయుసేన ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్థాన్‌కు చెందిన యుద్ధ విమానాలను కూల్చిందన్న ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ వాదనలో నిజం లేదని పాకిస్థాన్ ప్రకటించింది. నాటి సంఘర్షణలో పాకిస్థాన్ ఒక్క విమానాన్నీ కోల్పోలేదని ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇస్లామాబాద్‌లో విలేకరులతో చెప్పారు. మూడు నెలలుగా విమానాల కూల్చివేత విషయాన్ని వెల్లడించలేదని ఎత్తిచూపుతూ.. సమయం మీరిన తర్వాత భారత ఎయిర్ చీఫ్ మార్షల్ చేసిన ప్రకటన నమ్మశక్యంగా లేదని ఆయన అన్నారు.

పేజీల్లో కాదు కేజీల్లో ఇస్తాం!

డిజిటల్ యుగంలోనూ పుస్తకాలు చదవడాన్ని ఓ వ్యాపకంగా మార్చుకునేవారు పెరుగుతున్నారు. అలాంటి పుస్తక ప్రేమికుల కోసం కొందరు నిర్వాహకులు ప్రత్యేకంగా 'పుస్తక సంత'లు ఏర్పాటు చేస్తున్నారు. చెన్నైకి చెందిన ఓ విక్రయదారు విశాఖలోని మద్దిలపాలెంలో ఉన్న ఓ షాపింగ్‌మాల్‌లో కేజీల లెక్కన పుస్తకాలు అమ్ముతున్నారు. 'బయ్ బుక్స్ బై వెయిట్' అనే నినాదంతో పనిచేస్తున్న ఈ కేంద్రాన్ని సందర్శించేవారి సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. శనివారం మాల్‌కు వచ్చిన పిల్లలు ఇక్కడి కథల పుస్తకాలు కావాలనడంతో తల్లిదండ్రులు పెద్దఎత్తున కొనుగోళ్లు జరిపారు. పెద్దలు ఆంగ్ల నవలలను ఎంపిక చేసుకున్నారు. పుస్తకాలను కేజీ రూ.449కి, 5 కేజీలు కొంటే రూ.399కి, 10 కేజీలైతే రూ.349కే విక్రయిస్తున్నారు.

– ఈనాడు, విశాఖపట్నం

పుస్తకాలను తూకం వేస్తూ...

సందర్శకులతో కిటకిటలాడుతున్న పుస్తక సంత

(c) eenadu

ఎయిమ్స్‌లో పడకల సంఖ్య పెంచండి

ఎంపీలు వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ సూచన

సమావేశానికి హాజరైన ఎంపీలు, ఎయిమ్స్ డైరెక్టర్ శాంతాసింగ్, వైద్యాధికారులు

ఈనాడు, అమరావతి: కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు సహా చుట్టుపక్కల జిల్లాల నుంచి మంగళగిరి ఎయిమ్స్‌కు రోగుల రద్దీ విపరీతంగా పెరుగుతుండడంతో దానికి తగ్గట్టుగా పడకలు, వైద్యులు, సిబ్బందిని పెంచాలని ఎంపీలు వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్(చిన్ని) సూచించారు. ఎయిమ్స్ 11వ పాలక మండలి సమావేశం మంగళగిరి ప్రాంగణంలో శనివారం జరిగింది. ముఖ్య అతిథులుగా పాలక మండలి సభ్యుల హోదాలో ఇద్దరు ఎంపీలు పాల్గొన్నారు. ఎయిమ్స్ డైరెక్టర్ శాంతాసింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు సమస్యలు, అభివృద్ధి ప్రణాళికలపై ఎంపీలు తమ సూచనలు, సలహాలు అందించారు.

పామర్రులో శాటిలైట్ కేంద్రాన్ని పెట్టండి.. కృష్ణా జిల్లాలోని పామర్రులో ఎయిమ్స్ ఆధ్వర్యంలో శాటిలైట్ వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి కోరారు. గ్రామీణ ప్రాంతాల రోగులకు ఇది సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కేంద్రం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అన్ని ప్రాంతాల నుంచి రోగులు మంగళగిరి ఎయిమ్స్‌కు రావడానికి వీలుగా దగ్గర లోని రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక హాల్టు ఇవ్వాలని కేంద్ర మంత్రిని కలిసి కోరతానని తెలిపారు. జాతీయ రహదారి 16 పక్కనే ఎయిమ్స్ ఉండడం వల్ల.. అత్యవసర సేవలు అందించే ట్రామాకేర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాద బాధితులకు వెంటనే వైద్య సేవలు అందించేందుకు వీలుంటుందని తెలిపారు.

కిడ్నీ బాధితులకు డయాలసిస్ సేవలు. .కిడ్నీ వ్యాధులతో వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు డయాలసిస్ కేంద్రాలు, ఇతర వైద్య పరికరాలను సరిపడా అందుబాటులో ఉంచాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ సూచించారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఎ.కొండూరు నుంచి అధికంగా కిడ్నీ బాధితులు ఎయిమ్స్‌కే వస్తున్నారని, ఎయిమ్స్‌లో పరికరాల కొరత ఉంటే వెంటనే కొనుగోలు చేసి తెప్పించాలని కోరారు. ఈ ప్రాంతంలో ఉండే రోగులకు మెరుగైన వైద్యం అందించే కేంద్రంగా ఎయిమ్స్ నిలవాలన్నారు.

ప్రకాశం బ్యారేజీకి వరద పోటు

70 గేట్లూ ఎత్తివేత

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : కృష్ణా నది దిగువున, ప్రకాశం బ్యారేజీ వద్ద శనివారం వరద ఉద్ధృతి నెలకొంది. ఈక్రమంలో మొత్తం 70 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎగువ నుంచి 68,598 కూసెక్కులు రాగా, సముద్రంలోకి 50,750 క్యూసెక్కులు విడుదల చేశారు. రాత్రి 8 గంటలకు 68,158 ప్రవాహం రాగా, సముద్రంలోకి 50,750 క్యూసెక్కులు వదిలారు. పంట కాలువలకు 17,848 క్యూసెక్కులు ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 10,342, పశ్చిమ కాలువకు 7,306, గుంటూరు ఛానల్‌కు 200 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు కాలువ నుంచి రైవస్ 5,017, బందరు 1,982, కేఈబీ 1,832, ఏలూరు కాలువలకు 1,511 క్యూసెక్కుల చొప్పున ఇస్తున్నారు. పులిచింతల (వజినేపల్లి) నుంచి 51,207, పాలేరు నుంచి 2,119, కీసర (మునేరు) నుంచి 14,832 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. బుడమేరు నుంచి ప్రవాహం లేదు.

మండలి వెంకట కృష్ణారావు శతజయంత్యుత్సవాల కార్యక్రమంలో శనివారం జ్యోతి వెలిగిస్తున్న జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు. వేదికపై జస్టిస్ కృష్ణమోహన్, మండలి బుద్ధప్రసాద్, దేవినేని ఉమా, నెట్టెం రఘురాం, ఎస్వీ గంగాధరరావు తదితరులు

ఆదివారం ప్రత్యేకం

ప్రకృతి ఒడి.. పరవశించే మది..

ఒత్తిడి నుంచి ఉపశమనానికి నగరవాసుల అడవి బాట

ఈనాడు, అమరావతి
న్యూస్‌టుడే, కొండపల్లి

నిరంతరం వివిధ పనుల్లో ఊపిరిసల పకుండా ఉండే నగర జీవనం నుంచి కాస్తంత ఉపశమనం కోసం యువత ప్రకృతి ఒడిలో సేదదీరుతున్నారు. ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరైన ఈ ప్రాంతానికి వారాంతాలలో ప్రకృతి ప్రేమికులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. కొత్త ఉత్సాహంతో తిరిగి వెళ్తున్నారు. సీతాకోక చిలక పార్కు, నగరవనం ప్రాంతాలతో పాటు అడవిలోకి కుటుంబ సమేతంగా వచ్చి ఆస్వాదిస్తున్నారు. రాజధాని నుంచి కృష్ణా నది మీదుగా మూలపాడు వరకు 5.2 కి.మీ మేర ఏకానిక్ కేబుల్ వంతెన రానుంది. అమరావతికి అత్యంత సమీపంలో ఉండడంతో దీనిని అటవీ శాఖ అభివృద్ధి చేస్తోంది.

అరుదైన జీవవైవిధ్యం: ఇబ్రహీంపట్నం మండలంలోని కొండపల్లి కొండలపై రిజర్వ్ అటవీ ప్రాంతం ఉంది. ఇది జి.కొండూరు మండలం వరకు విస్తరించింది. దట్టమైన ఈ కొండల్లో దాదాపు 30వేల ఎకరాల్లో ఉన్న ఈ అడవిలో పలు వృక్ష జాతులతో పాటు చిరుతలు, నక్కలు, తోడేళ్లు, వంటి పలు జంతువులు కనిపిస్తాయి. ఈ ప్రాంతంలో అరుదైన జీవవైవిధ్యం కనిపిస్తుంది. ★ మూలపాడులోని ఈ ప్రాంతంలోకి వెళ్లగానే మనపై ఒక్కసారిగా లెక్కలేనన్ని సీతాకోకచిలుకలు వాలిపోతాయి. ఇక్కడ వేల సంఖ్యలో కనిపించడానికి ప్రధాన కారణం ఇక్కడి వృక్షాలే. ఇవి స్వచ్ఛమైన గాలి ఉన్న చోటే కనిపిస్తాయి. పురుగు మందులు చల్లిన మొక్కలపై వాలవు. ఇవి తిరిగే చోట ఆరోగ్యకరమైన వాతావరణం ఉన్నట్లు భావిస్తారు.

పెరుగుతున్న సంఖ్య: శని, ఆదివారాల్లో యువత ద్విచక్ర వాహనాలు, కార్లలో ఇక్కడికి ట్రెక్కింగ్ కోసం భారీగా వస్తున్నారు. ఇక్కడి జీవవైవిధ్యం, ప్రకృతి సమతుల్యతకు ఇబ్బంది లేకుండా 2 కి.మీ మేర పార్కు ఏర్పాటు చేశారు. కూర్చోవడానికి బల్లలు ఉన్నాయి. 2 కి.మీ ప్రాంతంలో పూర్తిగా కాలినడకనే తిరగాల్సి ఉంది. సీతాకోకచిలుక ఆకారంలో పెద్ద బోర్డులు పెట్టారు. వీటిపై వివిధ రకాల కీటకాల విశేషాలు వరించారు. ఈ ఏడాది మొదటి మూడు నెలల్లో 8,156 మంది పర్యటకులు సందర్శించారు. ఏప్రిల్‌లో 1,443, మేలో 2,667, జూన్‌లో 3,678, జులైలో 4,517 మంది వచ్చారు. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో 35వేల మంది వరకు వస్తారని అంచనా.

త్వరలో జంగిల్ సఫారీ.. ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా త్వరలో జంగిల్ సఫారీని ప్రారంభించనున్నారు. ప్రత్యేక వాహనాల్లో సందర్శకులు అడవిలో తిరిగి ప్రకృతి అందాలను ఆస్వాదించొచ్చు. ఒక్కో వాహనంలో 13 మంది వెళ్లేందుకు అవకాశం ఉంది. ఆంజనేయస్వామి ఆలయం వరకు సఫారీ అనుమతించనున్నారు. అక్కడి నుంచి 700 మీటర్ల దూరంలో కనువిందు చేసే జలపాతం ఉంటుంది. కాలినడకన వెళ్లేందుకు అవకాశం ఉంది. దీంతో పాటు ఏపీటీడీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు సీఎస్ఆర్ కింద నిధులు సమకూర్చుకుని జిప్‌లైన్, జిప్ సైకిల్, ఆల్ టెరైన్ వెహికల్ రైడ్, గుడిసెలు వేసి వసతి కల్పించేందుకు అటవీ శాఖ ప్రణాళికలు రచిస్తోంది.

Exclusive
SSC
(Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES
and All other Competitive Exams
Batches on 11-8-2025 (5 pm - 8 pm)
Sreedhar's CCE COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

LATEST NOTIFICATIONS
IBPS CSA-XV 10277 VACANCIES PRELIMS in OCT-2025, MAINS in NOV-2025 Last Date : 21-8-2025
SBI CLERK 5180 VACANCIES PRELIMS in SEP-2025, MAINS in NOV-2025 Last Date : 26-8-2025
Batches on 11-8-2025 (6.30 am - 9.30 am)
Sreedhar's CCE COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

నేటితో ముగియనున్న ఆరోగ్య ప్రదర్శన

గన్నవరం గ్రామీణం: డా.పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల, డా.సుధా, నాగేశ్వరరావు దంత వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన ప్రదర్శన ఆదివారంతో ముగియనుంది. ప్రదర్శనను ఆరో రోజైన శనివారం విజయవాడ నగర పరిసర ప్రాంతాల్లోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు 1800 మంది విద్యార్థులు, 1200 మంది సామాన్య ప్రజలు ప్రదర్శనను సందర్శించారు.

విజయవాడలో GNM
నర్సు ట్రైనింగ్ కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి.
ఫీజు నెలకు 1500/- మాత్రమే
98481 29500

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీపీ రాజశేఖరబాబుకు అడ్మిన్ డీసీపీ కె.జి.వి.సరిత రాఖీ కట్టారు. స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అన్నా చెల్లెళ్ల మధ్య అపరిమితమైన ప్రేమకు ప్రతీక.. ఈ రక్షాబంధన్ అని పేర్కొన్నారు.

– విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

దేవాలయాల పాలకవర్గాల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

గవర్నర్‌పేట, మాచవరం, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లాలోని పలు దేవాలయాలకు పాలకవర్గాలను నియమించేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీ ధార్మిక పరిషత్ సభ్య కార్యదర్శి కె.రామచంద్రమోహన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలోని కాశీవిశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానం (గవర్నర్‌పేట), దాసాంజనేయస్వామి దేవస్థానం (మాచవరం), కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం (సత్యనారాయణపురం), చల్లంరాజు వెంకట శేషయ్య సత్రం (వన్‌టౌన్), ప్రత్యేక శనీశ్వరస్వామి దేవస్థానం (సీతమ్మవారి పాదాలు, విజయవాడ), కోటిలింగ హరిహర మహాక్షేత్రం (ముక్త్యాల), సత్యమ్మ అమ్మవారి దేవాలయం (అంబారుపేట, నందిగామ), రామలింగేశ్వరస్వామి దేవస్థానం (నందిగామ), తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం (చంద్రగూడెం, మైలవరం)లకు పాలకవర్గం నియమించేందుకు ఈ నెల 27లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

Join Online / Classroom Coaching for
CAT '25/26
5 T.I.M.E. Vijayawada students into the IIMs in CAT 2023
*Results validated by VSMR and Associates on 25/10/2024 (Includes Test Series and GWPI students)
Batch starting on 13th Aug.
: 7013009677/0866-2488211
T.I.M.E.
Triumphant Institute of Management Education Pvt. Ltd.
40-5/3-10, 1st Right Street, Syam Nagar, Lane beside Manor Food Plaza, Tikkel Road, Venkateswara Puram, Vijayawada
Special Batch for Degree/Engg. Pass Outs

కీ॥శే॥ ఆలూరు కృష్ణకుమారి
DOB : 14-07-1948 DOD : 10-08-2016
9వ వర్ధంతి
మీ జ్ఞాపకాలే మిగిలాయి
నీవులేని చీకటిలో
నీవునడిపిన నడకే
మాకు వెలుగు!
భర్త: Prof. ఆలూరు సుభాష్ బాబు
కుమారులు:
Prof. నారాయణరావు
డా॥ రవి కుమార్ (KIMS)

సుఖీభవకు సాంకేతిక చిక్కులు

జమకాని రైతులు 8,723 మంది

ఈనాడు, అమరావతి

కొందరు రైతులకు అన్ని అర్హతలు ఉన్నా అన్నదాత సుఖీభవ పథకం సొమ్ము జమ కాలేదు. ఉమ్మడి జిల్లాలో వేల మంది రైతులకు సాంకేతిక చిక్కులతో పథకం ఫలాలు అందలేదు. ఈకేవైసీ, బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకపోవడం, ఖాతాలు వాడకంలో లేకపోవడం వంటి కారణాలతో పథకానికి దూరమయ్యారు. వీరికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది. సమస్యలు సవరించుకున్న పత్రాలు సమర్పించిన వారికి అవకాశం కల్పించనున్నారు.

అంశం	ఎన్టీఆర్	కృష్ణా
మొత్తం అర్హులు	1,20,688	1,32,582
బ్యాంకుఖాతా సమస్యలు	1,545	1,350
ఈకేవైసీ కాని వారు	3,168	2,660

అర్హత ఉన్నా లాభం లేదు: ఉమ్మడి జిల్లాలో మొత్తం 5,85,927 మంది రైతులున్నారు. వీరిలో 2,53,270 మంది పథకానికి అర్హత సాధించారు. 2,44,547 మంది ఖాతాల్లో సొమ్ము జమయింది. మిగిలిన 8,723 మంది రైతులకు ఇప్పటి వరకు నగదు పడలేదు. సాధారణంగా రైతులు బ్యాంకు లావాదేవీలు ఎక్కువగా జరపరు. ఖాతా ఉండాలి కాబట్టి తెరుస్తారు. దీంతో ఖాతాలు యాక్టివ్‌గా ఉండవు. పథకం నిబంధనల ప్రకారం ఖాతా యాక్టివ్‌గా లేకుంటే నగదు జమకాదు. ఇలా ఉమ్మడి జిల్లాలో 2,895 మంది రైతులకు పథకం సొమ్ము జమకాలేదు. దీంతోపాటు భూమి రికార్డులకు ఆధార్ అనుసంధానంతో పాటు రైతు ఈకేవైసీ కూడా చేయించుకోవాలి. చాలా మంది రైతులు అవగాహన లేక చేయించుకోలేదు.. కొందరు సిబ్బంది సైతం వారికి సమాచారం ఇవ్వకపోవడంతో పథకం ఫలాలకు దూరమయ్యారు. ఈ తరహాలో 5,828 మంది అనర్హులుగా మిగిలారు.

పరిష్కారానికి ప్రభుత్వం మరో అవకాశం: ఈకేవైసీ, బ్యాంకు ఖాతా సమస్యలతో పాటు, భూయజమానులు మరణించడం, యాజమాన్య హక్కులు కుటుంబ సభ్యులకు బదిలీ కాకపోవడం, భూమి రికార్డులకు ఆధార్ అనుసంధానం కాకపోవడం వంటి కారణాలతో అనర్హులుగా మిగిలిన వారికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. తాము అర్హులమే అని నిర్ధారించే పత్రాలు తీసుకుని సంబంధిత రైతు సేవా కేంద్రాలకు వెళ్లి దరఖాస్తుతో పాటు ఆ పత్రాలు జత చేసి సమర్పించాలి. వీటిని అధికారులు పరిశీలించి అర్హత ఉంటే అర్హుల జాబితాలోకి చేరుస్తారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో జరుగుతోంది. ఇప్పటి వరకు 616 దరఖాస్తులు వచ్చాయి. కొందరు రైతులకు కేంద్రం ఇస్తున్న పీఎం కిసాన్ సొమ్ము జమయినా సుఖీభవ డబ్బులు రాలేదు. వీరు కూడా ఇదే తరహాలో దరఖాస్తు చేసుకోవాలి.

ఇంద్రకీలాద్రిపై కమాండ్ కంట్రోల్ కేంద్రం!

శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటుకు చర్యలు

ఈనాడు, అమరావతి

దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీంతో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఆలయంలో శాశ్వత ప్రాతిపదికన కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు దుర్గ గుడి అధికారులు చర్యలు ప్రారంభించారు. దీని కోసం నగర పోలీసుల తోడ్పాటు తీసుకుంటున్నారు. ఎలా ఏర్పాటు చేయాలి? ఏయే అవసరాలకు వినియోగించుకోవచ్చు? పర్యవేక్షణకు ఉపయోగించే తీరుపై పోలీసులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఇటీవల కలెక్టరేట్‌లో జరిగిన సమన్వయ సమావేశంలో ఆలయ అధికారులు పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబుతో దీనిపై చర్చించారు. ఇటీవల దుర్గ గుడి అధికారులు లబ్బీపేటలోని పోలీసు కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించారు. నగరంలో నలుమూలలా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నుంచి వస్తున్న ఫీడ్‌ను ఆ కేంద్రంలో యాక్సెస్ చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇదే రీతిలో ఆలయంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనికిగాను ప్రణాళికను తయారు చేసి ఇవ్వాలని ఆలయ అధికారులు పోలీసులను కోరారు. సాంకేతిక అంశాలతో కలిపి ప్లాన్‌ను పోలీసులు రూపొందించారు.

మహామండపంలోని నాలుగో అంతస్తులో..

పెద్ద వీడియో వాల్ ఏర్పాటు

దుర్గమ్మ దేవస్థానం, పరిసర ప్రాంతాల్లో దాదాపు 300 వరకు సీసీ కెమెరాలు ఉన్నాయి. ప్రస్తుతం వీటి నుంచి వచ్చే ఫీడ్‌ను ఆలయ ఈవో ఛాంబర్, ఈఈ గది, మరో ప్రాంతంలో ఉంచే టీవీల్లో పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల ఆలయానికి దర్శనానికి వచ్చిన ఓ కుటుంబం.. తమ కారులోని నగలు చోరీకి గురయ్యాయని ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు లేక ఆ కేసు చిక్కుముడి వీడలేదు. దీంతో కెమెరాలను మరిన్ని పెంచడంతో పాటు సమగ్ర పర్యవేక్షణకు దీనిని ఏర్పాటు చేస్తున్నారు. మహామండపంలోని నాలుగో అంతస్తులో పెద్ద వీడియో వాల్‌తో కూడిన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విశాలంగా నిర్మించనున్న ఈ కేంద్రం నుంచే పర్యవేక్షణ చేయనున్నారు. క్యూలైన్ల రద్దీ, ప్రసాదం పోటు, కౌంటర్లు, ఘాట్ రోడ్డు, తదితర ప్రాంతాలను యాక్టివ్ ఎల్‌ఈడీలపై వీక్షించే అవకాశం ఉంది. ఈ కెమెరాల దృశ్యాలను పబ్లిక్ ఐపీ ద్వారా పోలీసు కమాండ్ కంట్రోల్ కేంద్రానికి కూడా అనుసంధానం చేయనున్నారు.

Attn: Intermediate/11th & 12th Std. students
THINK BEYOND ENGINEERING
Join Online / Classroom Coaching for
CLAT 2026/27
Also includes preparation for SLAT (Symbiosis), AILET (NLU Delhi), LSAT & other Law Entrance tests
IPM/BBA 2026/27
(5 Year Integrated Programme in Management from IIM-Indore / Rohtak / Ranchi / Amritsar / Shillong & IIFT Kakinada) also covering JIPMAT (for IIM Bodhgaya & IIM Jammu) & other BBA entrance exams
Batches starting on 11th August
T.I.M.E. Triumphant Institute of Management Education Pvt. Ltd.
Syam Nagar, Tikkel Road, Venkateswara Puram, Vijayawada
7013009677 / 0866-2488211

ఎంబీబీఎస్ యాజమాన్య కోటా సీట్లకు 4960 దరఖాస్తులు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు, మైనారిటీ కళాశాలల్లో ఎంబీబీఎస్/బీడీఎస్ కోర్సుల్లో యాజమాన్య కోటా సీట్ల ప్రవేశాలకు సంబంధించి 4960 దరఖాస్తులు వచ్చాయని విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఇందులో 27 మంది దరఖాస్తు ఫీజులు చెల్లించకపోవడంతో, వారికి సోమవారం (11వ తేదీ) వరకు గడువు ఇచ్చారు. ప్రస్తుతానికి 4933 మంది ధ్రువీకరణ పత్రాలను పరిశీలన చేయనున్నారు. ఈ విద్యా సంవత్సరానికి ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ కోర్సు సెల్ఫ్ ఫైనాన్సింగ్‌లో 240 సీట్లు, ఎన్నారై కోటాలో 101, ప్రైవేటు వైద్య కళాశాలల్లో బి1 కేటగిరిలో 149, బి2 కేటగిరిలో 837, ఎన్నారై కోటాలో 414, తిరుపతి పద్మావతి వైద్య కళాశాలలో ఎన్నారై కోటాలో 23, మైనారిటీ ఫాతిమా కళాశాలలో 50, విజయవాడ నిమ్రా వైద్య కళాశాలలో 75 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

SRI VIVEKANANDA GROUP OF SCHOOLS
VIJAYAWADA
We are seeking passionate individuals to join our team of VIVEKANANDA GROUP OF SCHOOLS in Various Branches in and around Vijayawada.
PRINCIPALS VICE PRINCIPALS
ALL SUBJECT TEACHERS
MOTHER TEACHERS P.E.T's
Relavant Qualification and Experience in the Respective field is must.
9912349756 | ho.accounts@theacss.com

స్మృత్యాంజలి

జననం : 05-09-1950 మరణం : 29-07-2025
కీ॥శే॥ శ్రీ యడ్ల సాంబశివరావు గారు
మమతానురాగాలను మా అందరికి పంచి మా ఉన్నతికి ఎంతగానో పాటుపడి సంఘంలో ఎంతో గౌరవ మర్యాదలను పొంది, అనునిత్యం చిరునవ్వుతో స్పందిస్తూ ఎంతో మంది మన్ననలు పొందిన మా ఆరాధ్యులు, స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శి
శ్రీ యడ్ల సాంబశివరావు గారి
మరణం మాకు ఎంతో తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటూ.. అశ్రునయనాలతో అంజలి ఘటిస్తున్నాం.
భార్య : యడ్ల నాగ మధుర లాలస
కుమార్తె : నీలిమా చౌదరి
మనవరాళ్లు : ప్రణ్వీత చౌదరి, మన్వీత చౌదరి
కుమార్తె : చాగర్లమూడి నిరుపమ చౌదరి
అల్లుడు : చాగర్లమూడి మధుబాబు
మనవరాలు, మనమడు : శశాంక, నయన్ చౌదరి
పెద్దఖర్మ : ది.10-08-2025 ఆదివారం ఉదయం 11 గంటలకు గుంటూరు రింగ్ రోడ్ లోని సూర్యదేవర కళ్యాణ మండపం నందు జరుగును. కావున బంధువులకు, స్నేహితులకు తెలియజేయటమైనది.
KALYANI ADS

(c) eenadu

తీరిన అన్నదాతల వెతలు

సత్వరమే వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల మంజూరు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

మాగల్లు వద్ద ఏర్పాటు చేసిన నియంత్రిక

గత వైకాపా ప్రభుత్వంలో కొత్త వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు(ఏజీఎల్) మంజూరుకు తీవ్ర జాప్యం చేసేవారు. నెలల తరబడి వీటికోసం రైతులు నిరీక్షించాల్సి వచ్చేది. కనీసం అయిదు కనెక్షన్లు ఉంటేనే కొత్తది మంజూరు చేసేవారు. విద్యుత్తు సిబ్బంది రైతుల వద్ద నిర్ణీత రుసుం కంటే ఎక్కువ మొత్తం వసూలు చేసేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు ఇలాంటి సమస్యలు ఎదురుకాకుండా ప్రత్యేక చొరవ తీసుకుంది. విద్యుత్తు కనెక్షన్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసింది.

ఎన్టీఆర్ జిల్లాలో ప్రస్తుతం వ్యవసాయ విద్యుత్తు సర్వీసులు 60,046 ఉన్నాయి. ఇంకా 3200 మంజూరు చేయాల్సి ఉంది. ఒక్కో సర్వీసు కోసం రైతులకు మూడు స్తంభాలు, తీగలు, 25 కేవీ నియంత్రిక ఉచితంగా ఇస్తారు. దీనికి రైతు రూ.6200 డిపాజిట్ చెల్లిస్తే సరిపోతుంది. 180 మీటర్ల కన్నా దూరం ఉంటే అదనపు లైన్ ఛార్జీలు చెల్లించాలి. ఒక్కో నియంత్రిక ఏర్పాటు చేయాలంటే కనీసం రెండు ఏజీఎల్ సర్వీసులు ఉండాలి. ఒక్కో 25కేవీ విద్యుత్తు నియంత్రికపై అయిదు ఏజీఎల్ సర్వీసులు ఇవ్వడానికి అవకాశం ఉంది. బోర్లు ఉన్న రైతులు విద్యుత్తు మోటార్ల ద్వారా పగటిపూట తొమ్మిది గంటల ఉచిత త్రీఫేజ్ విద్యుత్తును సద్వినియోగం చేసుకుంటున్నారు.

సమస్య వస్తే టోల్‌ఫ్రీ నంబరు 1912

నియంత్రికల్లో సాంకేతిక సమస్య ఏర్పడితే కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పనిలేదు. అన్నదాతలు టోల్‌ఫ్రీ నంబరు-1912కు ఫోన్‌చేసి సర్వీసు నంబరు చెబితే సంబంధిత విద్యుత్తు ఉపకేంద్రం ఏడీఈకు సమాచారం చేరుతుంది. 48 గంటల్లో లైన్‌మెన్లు వెళ్లి నియంత్రిక ఏర్పాటు చేస్తారు. మరమ్మతుకు గురైన నియంత్రికను మరమ్మతుల కేంద్రానికి పంపుతారు.

★ **దీనిపై ఎస్ఈ తోట శ్రీనివాసరావు** మాట్లాడుతూ.. రైతులకు ఏజీఎల్ కనెక్షన్లు వెంటనే మంజూరు చేస్తున్నామని చెప్పారు. వీటికి అవసరమైన స్తంభాలు, తీగలు, నియంత్రికలు లాంటి సామగ్రి అందుబాటులో ఉందన్నారు. దరఖాస్తు చేసుకున్న నెల రోజుల్లోనే రైతుల పొలంలో నియంత్రిక ఏర్పాటు చేయిస్తున్నామన్నారు.

దుర్గమ్మ సేవలో ప్రముఖులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లలితకుమారి దంపతులు శనివారం దర్శించుకున్నారు. తొలుత వారికి దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఆలయ ఈవో శీనానాయక్ సాదర స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ లలితకుమారి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వారికి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.

జస్టిస్ లలితకుమారి దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న రామచంద్రమోహన్

ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్..

విజయవాడ వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను రాష్ట్ర ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ మహేష్‌చంద్ర లడ్హా కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. తొలుతగా ఆయనకు ఈవో శీనానాయక్ ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు అమ్మవారి ఆశీర్వచనాన్ని అందజేశారు. పశ్చిమ ఏసీపీ దుర్గారావు, సీఐ గురుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మహేష్‌చంద్ర లడ్హాకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో శీనానాయక్

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ వధూవరులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (10 ఆగస్టు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 80080 01686
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

కదిలారు.. సరిచేశారు

'నగరవనం.. వెళ్లలేరు జనం' శీర్షికన ఆగస్టు 6న 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. కొత్తూరు తాడేపల్లిలోని నగరవనంలో చెట్టుకొమ్మల నిచ్చెన చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. పడవ ఆకారంలో ఉన్న వీక్షణ ప్రదేశంలో మందుబాబులు వదిలేసిన సీసాలను తొలగించారు. అక్కడి పరిసరాలను శుభ్రం చేయించారు.

స్పందనకు వందనం

–ఈనాడు, అమరావతి

ఫొటోగ్రఫీ పోటీలకు స్పందన

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఈ నెల 19న ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రాఫర్లకు నిర్వహించిన పోటీలకు అనూహ్య స్పందన వచ్చింది. నగరంలోని ప్రభుత్వ అతిథి గృహ ఆవరణలోని సమాచార శాఖ కార్యాలయాల సముదాయంలో ప్రదర్శించిన చిత్రాలను శనివారం న్యాయ నిర్ణేతలు పరిశీలించారు. విజేతలను ఎంపిక చేశారు. 19న బహుమతి ప్రదానం చేయనున్నారు. ఎంపిక ప్రక్రియను కలెక్టర్ జి.లక్ష్మీశ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఫొటోగ్రాఫర్లను మరింత ప్రోత్సహించి, వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మొదటి విభాగంలో జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర/ స్వచ్ఛ ఎన్టీఆర్, యోగాంధ్ర అంశాలకు సంబంధించిన ఛాయా చిత్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. రెండో విభాగంలో తల్లికి వందనం/ విద్య, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, దీపం-2 పథకం ఉన్నాయి. మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో ఎంట్రీలను పంపారన్నారు. ఎంట్రీలకు వచ్చిన ప్రతి చిత్రం ఫొటోగ్రాఫర్ల కళాత్మకతను స్పృశిస్తోందన్నారు.

ఛాయాచిత్రాలు పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, సమాచార శాఖ అధికారులు తదితరులు

ఎన్నికల కమిషన్ డిజిటల్ డేటా బహిర్గతం చేయాలి

విజయవాడ సిటీ: ప్రస్తుత కృత్రిమ మేధ(ఏఐ) యుగంలో పూర్తి డిజిటల్ డేటాను ఎన్నికల కమిషన్ బహిర్గతం చేస్తే పారదర్శకత పెరుగుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి పక్షనేత రాహుల్ గాంధీ దేశంలోని కొన్ని నియోజకవర్గాల్లో ఓట్ల దోపిడీని బహిర్గతం చేయడంతో ఆ అంశానికి ప్రాధాన్యం ఏర్పడిందన్నారు. భాజపా ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎన్నికల కమిషన్‌ను 'మన్ కీ బాత్' పెట్టమని డిమాండ్ చేయాలన్నారు. దేశం అంతా తమ ఓటు విలువ తెలుసుకోవాలని కోరుకుంటోందన్నారు. ఓట్ల దోపిడీ జరిగిందని వైకాపా నమ్మితే డేటా సేకరించి పెద్ద ఎత్తున ఉద్యమించాలన్నారు. ఓట్ల తారుమారు వెనుక ఉన్న వారందరికీ ప్రజాస్వామ్య హెచ్చరిక గంట మోగిందని పేర్కొన్నారు. బ్యాలెట్ బాక్స్‌కు మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ డేటాని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఆదివాసీల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: ఆదివాసీల తలసరి ఆదాయం పెంచేందుకు, సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. మండలంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ..50 శాతానికి పైగా గిరిజన జనాభా ఉన్న ప్రాంతాల్లో ఐటీడీఏల ద్వారా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో పీ4 పథకంలో 86వేల బంగారు కుటుంబాలను గుర్తించగా వారిలో 20శాతం కుటుంబాలు గిరిజన ప్రాంతాల్లోనే ఉన్నట్లు వెల్లడించారు. కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతమైన ఎ.కొండూరు మండలానికి జల్‌జీవన్ మిషన్ ద్వారా త్వరలోనే కృష్ణా జలాలు సరఫరా చేస్తామన్నారు. ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడుతూ..ఆదివాసీలు తమ పిల్లలను ఉన్నతంగా చదివించి వెనుక బాటుతనం నుంచి బయటపడాలన్నారు. ప్రభుత్వం గిరిజనుల సంక్షేమంలో భాగంగా విద్యార్థుల చదువుకు ఆశ్రమ, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందన్నారు. ఇటీవల కానిస్టేబుళ్ల ఎంపికలో కూడా గిరిజన యువత ఉండడం అభినందనీయమన్నారు. 22న తిరుపూరులో తన ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ.50 కోట్లతో చేపట్టిన జేజేఎం పనులు కూడా నెలలోజుల్లో పూర్తి చేస్తారని, తదుపరి కిడ్నీ ప్రభావిత తండాలకు శుద్ధ జలం అందిస్తామన్నారు. అప్పటి వరకు ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహానీయులు సేవాలాల్ మహరాజ్, ఏకలవ్యుడు, అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, చెంచులక్ష్మి చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం గిరిజన బాలికలతో కలిసి సంప్రదాయ నృత్యాలు చేస్తూ ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో ఆర్డీవో మాధురి, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, తెదేపా మండల అధ్యక్షుడు బీ.పీక్లానాయక్, జడ్పీటీసీ బి.గన్యా, రెవెన్యూ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బాలికలతో కలిసి గిరిజన సంప్రదాయ నృత్యం చేస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీనివాసరావు, ఆర్డీవో మాధురి

కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు డిమాండ్

మధురానగర్, న్యూస్‌టుడే : రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం బి.ఆర్.టి.ఎస్. రోడ్డులోని నగర కార్యాలయంలో ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రథమ మహాసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగాన్ని సంక్షోభంలో నెట్టాయని విమర్శించారు. కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉరితాడులా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి కె.దుర్గారావు మాట్లాడుతూ.. ఉన్నత చదువులు చదివి స్వయం ఉపాధి పొందుతున్న డ్రైవర్ల సంక్షేమాన్ని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, తిరుపతయ్య, జి.శ్రీనివాసరావు, బాలమురళీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాస్. పక్కన హనుమంతరావు, దుర్గారావు తదితరులు

నూతన కమిటీ నియామకం .. ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా కె.దుర్గారావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్.సి.హెచ్.శ్రీనివాస్, కోశాధికారిగా ఎం.హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా బి.రూబెన్‌కుమార్, సుందర్‌రావు, పరమేశ్వరరావు, కార్యదర్శులుగా శంకర్, ఎస్.కె.కరీముల్లా, ఎన్.డి.కరీముల్లా, మరో 22 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఆటో కార్మికులను ఆదుకోండి

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ ఇఫ్టూ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు ఆచార్య రంగానగర్‌లో శనివారం ప్రదర్శన నిర్వహించారు. నోట్లో ఎండుగడ్డి పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కె.పోలారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసరావు, ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు మునిశంకర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తే.. ఆటో కార్మికుల ఉపాధి సగానికి పైగా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లు జీవో 21ని రద్దు చేసి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఆటో డ్రైవర్‌కు రూ.15వేలు, ఐదు శాతం వడ్డీకి రూ.4 లక్షల వరకు రుణాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు రవీ, అప్పారావు, వలీ, రాజు, కోటి, నాగేశ్వరరావు, దుర్గారావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులు, నాయకుల వినూత్న నిరసన

చలో దిల్లీ జయప్రదానికి పిలుపు

గాంధీనగర్, న్యూస్‌టుడే : ప్రజాస్వామ్య వినాశనానికి, విధ్వంసానికి దారితీస్తున్న ఈవీఎంలు వద్దని, బ్యాలెట్‌తోనే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ నవంబరు 26న తలపెట్టిన చలో దిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక జాతీయ కన్వీనర్ ఎస్.మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈవీఎంల కారణంగా పెద్ద ఎత్తున అవకతవకలు జరిగే అవకాశం ఉందని, గత ఎన్నికల్లో ఇది నిజమైందన్నారు. ఇదే విధానం కొనసాగితే.. భవిష్యత్తులో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో.. ప్రజలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు జైబాబు, కె.వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సమయం కన్నా.. ప్రాణం మిన్న..!

ప్రమాదకరంగా ట్రాకు దాటుతున్న ప్రయాణికులు

బ్రిడ్జి ఉండగా ఈ కష్టాలెందుకు?

నిత్యం వేలాది మంది ప్రయాణికుల రాకపోకలతో రద్దీగా ఉండే విజయవాడ రైల్వేస్టేషన్లో 10 ప్లాట్‌ఫాంలపైకి చేరుకోవడానికి లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఉన్నాయి. త్వరగా గమ్యస్థానాలకు చేరుకోవాలనే ఆత్రుతతో కొంత మంది ట్రాకులపై ప్రమాదకరంగా నడుచుకుంటూ వెళుతున్నారు. రైలు దూసుకొస్తుండగా. ఎదురుగా ట్రాకులు దాటేస్తున్నారు. ఏ మాత్రం అప్రమత్తం లేకున్నా.. ప్రాణాపాయమే. ఇలాంటి వారిపై పోలీసుల పర్యవేక్షణ కొరవడుతోంది. ప్రజలు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరం. **- ఈనాడు, అమరావతి**

'ప్రభుత్వాల వైఖరితో ప్రమాదంలో ఆదివాసీల ఉనికి'

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేట్ల అనుకూల వైఖరితో ఆదివాసీల ఉనికికి పెను ప్రమాదం ఏర్పడిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం విజయవాడ, బాలోత్సవ భవన్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీల సంస్కృతిని నాశనం చేసేందుకు వారిపై ఆధిపత్య సంస్కృతిని రుద్దుతున్నారని విమర్శించారు. కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది అధికమైందని ఆరోపించారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములను బలవంతంగా లాగేసుకుంటున్న ప్రభుత్వాలు.. వారికి కనీస సౌకర్యాలు కల్పించకుండా అటవీ సంపదను దోచుకునేందుకు జాతీయ రహదారులు నిర్మిస్తున్నారని దుయ్యబట్టారు. గ్రామాలను ప్రధాన రహదారులతో కలుపుతూ రోడ్లు, వంతెనలు నిర్మించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. మన్యం జిల్లాలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు పేరుతో గిరిజనులకు చెందిన 7వేల ఎకరాల భూముల్లో.. వారికే తెలియకుండా సర్వే రాళ్లు వేశారని ఆరోపించారు. చట్టాలను అమలు చేయాల్సిన ప్రభుత్వం వాటిని ఉల్లంఘించడం సరికాదన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన, ఆదివాసీల హక్కు అయిన అరకు కాఫీని కార్పొరేట్ బ్రాండ్‌గా లాగేసుకుంటున్న ప్రభుత్వం.. కాఫీని పండిస్తున్న రైతులకు బకాయిలు చెల్లించడం లేదని మండిపడ్డారు. జీవో నంబరు 3కి ఆర్డినెన్స్ తెచ్చి, ఏజెన్సీలో స్థానికులకే ఉద్యోగాలిచ్చి.. భాషా వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ.. భాజపా ప్రభుత్వం అటవీ సంపదను కార్పొరేట్, ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పగించిందని, ఇప్పుడు అడవులను కూడా కట్టబెడుతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, కేవీపీఎస్ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి, గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు ఎ.అశోక్, బాలాజీ నాయక్, బాపట్ల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు. వేదికపై సురేంద్ర, ప్రభాకర్ తదితరులు

వరుస చోరీల కేసు ఛేదన

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: కొండపల్లి పుర పాలిక పరిసరాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను ఇబ్రహీంపట్నం పోలీసులు శనివారం అరెస్టు చూపారు. కొండపల్లి శాంతినగర్‌కు చెందిన ఈ ముఠాను గత వారమే పోలీసులు అదుపులోకి తీసుకొన్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన వివరాలను సీఐ చంద్రశేఖర్ మీడియాకు వివరిస్తూ..జూన్ 26న కొండపల్లి శాంతినగర్‌లోని ఓ ఇంట్లో చోరీ జరిగింది. అలానే మరోచోట ఘటన చోటుచేసుకొంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీసీ కెమెరాలతో పాటు, మరి కొన్ని సాంకేతిక పద్ధతులనుపయోగించి కొందరిపై నిఘా ఉంచాం. ఈ క్రమంలో స్నేహితులైన స్థానికంగా ఉంటున్న తేజ, మణికంఠ సాయి, షేక్‌సుల్తాన్‌లు ఓ ముఠాగా మారి చోరీలకు పాల్పడినట్లు భావించి వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారే దొంగలని తేలింది. వారి నుంచి రూ.12 లక్షల విలువైన బంగారం, కేజీ వెండి, రూ.50వేల నగదు స్వాధీనం చేసుకున్నాం. నిందితులను పట్టుకునేందుకు క్రైమ్ పోలీసులు ఎంతో సహకరించారు. వీరితో పాటు ఇబ్రహీంపట్నంలోని మరో దొంగత నంలో ప్రతాప్‌రెడ్డి అనే యువకుడిని అరెస్టు చేసి అతడి నుంచి 300 గ్రాముల వెండిని స్వాధీనం చేసుకున్నామని సీఐ వెల్లడించారు. నిందితులను కోర్టులో హాజరుపరుస్తామని చెప్పారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ చంద్రశేఖర్, పక్కన ఎస్సైలు సేనాపతి, విజయలక్ష్మి

హత్యకు రెక్కీ.. బైక్, గొలుసుల చోరీ..

సీసీ కెమెరాల సాయంతో దొంగల ముఠా పట్టివేత

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వరుస గొలుసు దొంగతనాల కేసులో నిందితులను జగ్గయ్యపేట పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా.. విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. ఒకరి హత్యకు రెక్కీ నిర్వహించి.. అతడు ఇంట్లో లేకపోవడంతో బైక్ చోరీ చేసి దానిపై గొలుసు దొంగతనాలు చేస్తున్నారని తేలింది. ఎస్ఐ తెలిపిన సమాచారం ప్రకారం.. గతంలో జగ్గయ్యపేట చెరువు బజార్‌లో పూజారిని కొందరు హత్య చేశారు. హత్య కేసులో ఏ1 నిందితుడైన బత్తుల కిశోర్‌ను హత్య చేయాలని పూజారి బావ పెనుగంచిప్రోలు మండలం నవాబుపేటకు చెందిన వేముల తిరుపతిరావు.. జగ్గయ్యపేట ధనంబోర్డులో నివాసం ఉంటున్న గొల్ల గోపీకి చెప్పాడు. గోపి గతంలో గుంటూరు జిల్లా మంగళగిరిలో ఉండేవాడు. పాత మిత్రులైన మంగళగిరిలోని కొత్తపేటకు చెందిన మచ్చ వెంకటేష్, లక్ష్మీనరసింహ కాలనీకి చెందిన పఠాన్ సలీం బాషాలకు చెప్పి అందరూ కలిసి హత్య చేయాలని కుట్ర పన్నారు. ఇటీవల వారు బత్తుల కిశోర్ ఇంటికి రాత్రి సమయంలో వచ్చి రెక్కీ చేశారు. అతడు ఇంట్లో లేకపోవడంతో ద్విచక్ర వాహనం అపహరించారు. అనంతరం వారు హత్య చేయబోమని తిరుపతిరావుకు చెప్పారు. అప్పటి నుంచి అందరూ కలిసి దొంగిలించిన బైక్‌తో గొలుసులు చోరీ చేస్తున్నారు. ఈవిధంగా ఈనెల 1న నందిగామ, జగ్గయ్యపేటల్లో పరుసు చోరీలు చేశారు. నందిగామ ఏసీపీ తిలక్ పర్యవేక్షణలో సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ రాజు సీసీ కెమెరాల సాంకేతికతను ఉపయోగించి నిందితులు వేముల తిరుపతిరావు, మచ్చ వెంకటేష్, పఠాన్ సలీం బాషాలను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకుని విచారించగా పై విషయాలన్నీ వెలుగుచూశాయి. వారి నుంచి బైక్, నందిగామలో అపహరించిన 2 బంగారు గొలుసులు, జగ్గయ్యపేటలో చోరీ చేసిన ఒక గొలుసుతో కలిపి మొత్తం 82 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.6.50 లక్షలు ఉంటుంది. వేముల తిరుపతిరావుపై పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు, మచ్చ వెంకటేష్‌పై చీరాల, తాడేపల్లి స్టేషన్లలో ఏడు కేసులు ఉన్నాయి. అందులో ఒకటి హత్య కేసు కాగా.. పఠాన్ సలీం బాషాపై తాడేపల్లి, ఆత్కూరు స్టేషన్లలో 9 కేసులు ఉన్నాయి. వీరిని జగ్గయ్యపేట కోర్టులో హాజరుపరుస్తామని ఎస్ఐ తెలిపారు. గోపి పరారీలో ఉన్నాడు. ఈ కేసు ఛేదించడానికి క్రైమ్ బ్రాంచి సిబ్బంది హరికృష్ణ, సురేష్, లక్ష్మీనారాయణ సహకారం అందించారు.

నిందితులతో ఎస్ఐ రాజు, సిబ్బంది

ఎస్టీల స్థితిగతులపై కమిషన్ వేయండి

సమావేశంలో వెంకటేశ్వర్లు, వెంకటేష్, బోగారావు తదితరులు

విజయవాడ ఏలూరు రోడ్ విజయ టాకీస్ సెంటర్ ఉస్మాన్ సాహెబ్ వీధిలో తూర్పు ఫేస్ గల 350 S.Ft. Shop అద్దెకు కలదు. Contact: 94414 94442.

విజయవాడ లబ్బీపేట, వెంకటేశ్వర స్వామి గుడి ఎదురు రోడ్డులో, శుద్ధపాటి కుటుంబరావు వీధిలో, 2ఫ్లోర్స్ బిల్డింగ్ 2500 S.Ft., గోడౌన్‌లకు, ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 98490 64623.

విజయవాడ గొల్లపూడి పంచాయతీ ఊర్మిళానగర్ VGS బుక్స్ గోడౌన్ దగ్గర ఒక్కొక్క ఫ్లోరు 5200 S.Ft.తో మొత్తం 5 ఫ్లోర్స్, 26000 S.Ft. విద్యాసంస్థలకు, హాస్టల్స్‌కు, మెడికల్ గోడౌన్స్‌కు, మొ॥ కమర్షియల్స్‌కు అనువైనది అద్దెకు. ✆ 70935 59953.

గుడివాడ - బైపాస్ రోడ్డులో అద్దెకు. నారాయణ కళాశాల & KKR గౌతమ్ స్కూల్ మధ్య 3 పడకలు 1275 చ.అ.లు కింద అంతస్తు + 4వ అంతస్తు 2 పడకలు 1050 చ.అ.లు కార్యాలయాలు, పాఠశాల తల్లిదండ్రులకు ప్రధాన్యత. ✆ 93486 97888.

Surampalli 100 ft. x 200 ft. (40ft road, E/F) Open site with compound wall suitable industries/ corporate godowns for rent. ✆ 94403 13198.

Surampalli 3,600 Sq.yards with 100 Ft. x 35 Ft. Shed (S/F 40 Ft. Road) Office, Labour Quarters with Parking for Rent VJA. ✆ 94403 13198.

బిల్డింగ్ అద్దెకు
ఎనికేపాడు హుండాయ్ షోరూమ్ వెనుక
6000 SFT తూర్పు ఫేస్ గల RCC బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును
✆ 94905 07718

Iron yard Plot No: 45, 3600 S.Ft., 1st Floor for Godown C&F, Corporate Office, Finance Office, etc., for Rent. Bhavanipuram, VJA. ✆ 94403 13198.

Tolet for commercial (Distribution/ Godown) Area: 250 yard building, Address: 4th Cross road, 2nd Line corner, Autonagar, Vijayawada. Ph No: ✆ 98481 10824.

VJA బందర రోడ్డు పెార్చూన్ మురళీ పార్క్ దగ్గర, రాజీవ్ రంగారావు వీధిలో డోర్ నెం. 40-1-73 నుండి 3,500 చ.అ. బిల్డింగ్ ఆఫీసులకు లేదా గెస్ట్‌హౌస్ కొరకు అద్దెకు కలదు. సంప్ర: ✆ 98481 29349

Commercial Space LEASE/RENT
4800 S.Ft. Stilt Parking+3 Floors Office/Banks/Hospitals
Suryaraopeta, VJA
✆ 94416 11420 94414 20420

తెనాలి మారీసుపేట విశాల్‌మార్ట్ ప్రక్కన గ్రౌండ్ ఫ్లోర్ 3000 Sft, ఫస్ట్ ఫ్లోర్ 3000 Sft, 12 కార్లు పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో/కమర్షియల్ స్పేస్ అద్దెకు కలదు. ✆ 92464 64645.

విజయవాడ, గూడవల్లి, ఏలూరు రోడ్డు (నేషనల్ హైవే) పేస్ టూటా మోటార్స్ ఎదురుగా 12 సెంట్ల కమర్షియల్ స్థలము అద్దెకు / లీజుకు ఇవ్వబడును. సంప్ర ✆ 93979 85555.

విజయవాడ, JP నగర్, పిలిం కాలనీలో 3 BHK ఇండిపెండెంట్ హౌస్, గ్రౌండ్ ఫ్లోర్, 2000 S.Ft., E/F, కమర్షియల్/ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 96187 78586.

VJA హనుమాన్‌పేట నందు N/E బిల్డింగ్, ఈస్ట్ పేస్ షట్టర్‌తో ట్రాన్స్‌పోర్ట్, ట్రావెల్స్, గోడౌన్, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. Cont: ✆ 93921 00938.

కానూరు నవత దగ్గర మెయిన్ రోడ్డుకి ర్ప బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్ 1500 S.Ft., గోడౌన్స్‌కి 2100 S.Ft., 1st ఫ్లోర్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 93934 57868.

EENADU eClassifieds

సింగ్‌నగర్ డాబా కొట్లు సెంటర్, రాజరాజేశ్వరిపేట రోడ్‌లో 1500 S.Ft., గ్రౌండ్ ఫ్లోర్ గోడౌన్/ ఆఫీస్/ మెడికల్ & హోలసేల్ షాపులకు అద్దెకు కలదు. ✆ 92481 34449.

విజయవాడ సత్యనారాయణపురం గవర్నమెంట్ ప్రెస్ రోడ్డులో, 1st ఫ్లోర్‌లో 3BHK ఫ్లాట్ ఆఫీసులకు, రెసిడెన్స్‌లకు అద్దెకు కలదు. ✆ 98481 15606.

FOR RENT
నూతన కాంప్లెక్స్ అద్దెకు ఇవ్వబడును. ఇన్నర్ రింగ్ రోడ్ సర్కిల్ వద్ద, అమరావతి రోడ్, మెయిన్ గుంటూరు.
కాంటాక్ట్
94927 68117, 93999 24929

గోడౌన్‌కి అద్దెకు సూరంపల్లి Aleap ఎస్టేట్స్ నందు గోడౌన్స్‌కి అద్దెకు కలదు. ✆ 91333 06253.

WANTED

Wanted Rental Property for Day/ Hostel College use, ready to Occupy @ Vijayawada - in & around Benz Circle. Built Area 20,000 Sq. Feet. Ph: 94900 91700.

JOBS

Wanted Sales & Marketing Engineers (Male) Q: Degree/ MBA/ B.Tech., (Experienced/ Freshers) Age: 25 To 30 Yrs. Good Package. Mehta Hi-Tech Industries Ltd., Vijayawada. ✆ 74660 21935.

Wanted Jr. Marketing Executives - 3 Fresher/ Exp. Imm. Requirement. Email: careers.sdes@gmail.com Contact: 73826 66639.

Wanted Experienced Physics Faculty to teach JEE Mains/ NEET in reputed Tutorial on part time basis in Gudiwada. ✆ 92463 13950.

Wanted Telecaller cum Computer operator ★ Excellent Communication Skills ★ Computer Operations & data entry. Salary + Incentive. ✆ 96858 28477.

Wanted Staff For a Steel Casting Manufacturing Industry in Vijayawada. 1.Electrician, 2.Maintainance, 3.Helpers, 4. HR, 5.Marketing Executives. Contact: 91820 96809.

Required Collection Experienced Male Team Leaders for Field Collections for Banking Agency. Fixed Salary + Incentives + Petrol Allowance. Sal: 20K - 25K. DRA. Preferred. ✆ 80084 65267.

Wanted Good Looking female Branch Manager. Qul: Inter/ Degree. Cont: The Jawed Habib, Gurunanak Colony, VJA. ✆ 77919 99599.

Required Collection Experienced Male Field Executives for Field Collections for Banking Agency. Fixed Salary + Incentives + Petrol Allowance. DRA Preferred. ✆ 80084 65267.

Wanted Female Any Degree Freshers. Age 20 to 25. Work with Miracle Minds. Child behaviour therapy centre. Nakkala Road, VJA-2. ✆ 94914 71946, 93466 77816.

Wanted Experienced Sales Man to Market our Coffee Products All Over South India. ✆ 98481 74636 (11Am To 7 Pm).

Required Collection experienced or Fresher Female Telecallers for Collections for Banking Agency. Fixed Salary + Incentives. DRA Preferred. ✆ 80084 65267.

హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్‌టేకర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, భోజనం, వసతి కలదు. 9866252220

మచిలీపట్నం బైపాస్‌రోడ్‌లోని కృష్ణవేణి ITI కాలేజ్‌లో పనిచేయుటకు B.Tech ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్ చదివినవారు కావలెను. కాలేజ్ ఆవరణలో ఉచిత వసతి కలదు. ✆ 98486 79360.

TATA, LEYLAND 16 టైర్స్ లారీల మోకానికల్ & టైర్లు వర్క్స్ చేయించడానికి వర్క్స్ మేనేజర్ వెంటనే కావలెను. 10 సం॥ అనుభవం, వయసు 35 నుండి 50 గల వారు మాత్రమే. సంప్ర॥ Ph: 8019011178

విజయవాడ ఆఫీస్‌లో మరియు గుంటూరు MRF షోరూమ్‌లలో వర్క్‌చేయుటకు అనుభవం గల ఆకౌంటెంట్ కావలెను. సంప్రదించండి. ✆ 93920 22222.

ప్రముఖ LED, పోర్టబ్ల్ విజయవాడ 1 టౌన్ షోరూం గోడౌన్‌లో పనిచేయుటకు సేల్స్, హెల్పర్స్, యువతీయువకులు విద్యార్హత 10th పైన కావలెను. ✆ 98898 89508.

1. రామేశ్వరం కేఫ్ స్టైల్ 2. గోదావరి స్టైల్ 3. ఆంధ్ర స్టైల్ టిఫిన్స్ చేయుటకు ఆల్రౌండర్ మాస్టర్లు అర్జెంటుగా కావలెను. మంచి జీతం ఇవ్వబడును. విజయవాడ. ✆ 77997 77017.

విజయవాడ రైల్వేస్టేషన్ వాటర్ స్టాల్స్ నందు Day/ Night పనిచేయుటకు ఆసక్తి గల స్త్రీ/ పురుష అభ్యర్థులు సోమవారము ఉదయము 10 గం॥ల

దరఖాస్తు చేశారా?
• ఇంటలిజెన్స్ బ్యూరోలో ఉద్యోగాలు (3,717)
చివరి తేదీ: 10.08.2025
• భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌లో ట్రైనీ ఇంజినీర్ (212)
చివరి తేదీ: 10.08.2025

కరెంట్ అఫైర్స్

■ ఇండస్ ఇండ్ బ్యాంకు కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా ఎవరు నియమితులయ్యారు? జ: రాజీవ్ ఆనంద్

■ భారత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన 2025 ఆగస్టు 5న దిల్లీలో జరిగిన రక్షణ కొనుగోళ్ల మండలి భేటీలో ఎన్ని వేల కోట్ల విలువైన ఆయుధాల కొనుగోలుకు రక్షణ శాఖ ఆమోదం తెలిపింది? జ: 67 వేల కోట్లు

మాదిరి ప్రశ్నలు

■ నీతి ఆయోగ్ ఇండియా ఎలక్ట్రిక్ మొబిలిటీ ఇండెక్స్ పేరుతో విడుదల చేసిన నివేదికలో మొదటి మూడు ర్యాంకులు సాధించినవి?
జ: దిల్లీ, మహారాష్ట్ర, చండీగఢ్, కర్ణాటక

■ ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్‌లో 107వ సభ్య దేశం? జ: మోల్డోవా

■ ఏ ఐఐటీలో 'అగ్ని శోధ' పరిశోధనా విభాగాన్ని ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ప్రారంభించారు? జ: ఐఐటీ మద్రాస్

■ ఎం.ఎస్ స్వామినాథన్: 'ది మెన్ హూ ఫెడ్ ఇండియా' పుస్తక రచయిత? జ: プ్రియంబద జయకుమార్

మరింత సమాచారం

■ మిజోరాం విశ్వవిద్యాలయంలోని జంతుశాస్త్ర విభాగ పరిశోధకులు కనుక్కున్న కొత్త జాతి పాము పేరు? జ: స్మితోఫిస్ లాప్టోఫాసియాటస్

సొంత మత వ్యాప్తికి.. సంపదల దోపిడీకి!

శతాబ్దాల సంస్కృతి, సంప్రదాయాలతో వర్ధిల్లుతున్న భారత్‌లో ఇస్లాం మత విశ్వాసాలను విస్తరించాలనే కాంక్ష, ఇక్కడి సిరిసంపదలపై పెరిగిన ఆశ అరబ్బులను దేశంపైకి దండయాత్రకు ప్రేరేపించాయి. అది ఒక సైనిక పోరాటం మాత్రమే కాదు, రెండు భిన్న సంస్కృతుల మధ్య సాగిన సంఘర్షణ. ఫలితంగా ఈ నేలపై ఇస్లామిక్ పాలన ప్రారంభమైంది. రాజకీయంగా, సాంస్కృతికంగా అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. భారతీయ విజ్ఞానాన్ని అరబ్బులు అనువాదాల రూపంలో తరలించుకెళ్లారు. అప్పటికి ఆ ప్రభావం సింధ్ ప్రాంతాన్ని దాటి ముందుకు వెళ్లనప్పటికీ, అనంతర కాలంలో భారతదేశాన్ని తాకిన తురుష్కుల దాడుల తుపానులకు హెచ్చరికగా నిలిచింది. ఈ పరిణామాలను పోటీ పరీక్షార్థులు తెలుసుకోవాలి. అరబ్బుల దండయాత్రల నేపథ్యం, పర్యవసానాలపై అవగాహన పెంచుకోవాలి.

భారతదేశంపై అరబ్బుల దండయాత్రలు

అరబ్బులు ప్రధానంగా అరేబియా ద్వీపకల్పం, మెసొపొటేమియా ప్రాంతాల్లో జీవనం సాగించే తెగలు. ప్రాచీనకాలం నుంచి భారతీయులతో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించేవారు. వర్తకం కోసం భారత పశ్చిమ తీరానికి వచ్చి వెళుతుండేవారు. వీరు నిర్వహిస్తున్న వాణిజ్యం స్థానిక రాజ్యాలకు కూడా ప్రయోజనకరంగా ఉండటంతో అరబ్ వ్యాపారులను భారతదేశ పాలకులు, ప్రజలు ఆదరించారు.

క్రీ.శ.7వ శతాబ్దంలో అరేబియా ద్వీపకల్పంలో ఇస్లాం మతం ఆవిర్భావం, దాని వ్యాప్తి అనూహ్య మత, రాజకీయ పరిణామాలకు దారితీసింది. ఇస్లాం మత స్థాపకుడు మహమ్మద్ ప్రవక్త బోధనల ప్రభావంతో, ఆ తర్వాత ప్రవక్త ప్రతినిధులైన ఖలీఫాల నాయకత్వం ఫలితంగా వివిధ ప్రాంతీయ ఆచారాలు, సంస్కృతులతో అనేక తెగలుగా ఉన్న అరబ్బులు ఒక సమైక్యజాతిగా రూపొందారు. క్రీ.శ.632లో మహ్మద్ ప్రవక్త మరణంతో 'ఖలీఫా' పదవిని సృష్టించారు. ఖలీఫాను ముస్లింలకు రాజకీయ, మత పెద్దగా గుర్తించారు.

మహమ్మద్ ప్రవక్త ప్రభావంతో ఇస్లాం మతం స్వీకరించిన తర్వాత అరబ్బుల వైఖరిలో ఎంతో మార్పు వచ్చింది. మతపరమైన ఆజ్ఞలకు విధేయులయ్యారు. ఇస్లాం మతప్రచారం, అరబ్ సామ్రాజ్య విస్తరణే లక్ష్యంగా దిగ్విజయ యాత్రలు ప్రారంభించారు. అరబ్బుల ముస్లిం సామ్రాజ్యం క్రమంగా విస్తరించటంతో కావాల్సిన వనరులు సమకూర్చుకోవటానికి, ఇస్లాం మతాన్ని ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చేయటానికి, విగ్రహారాధనను నిర్మూలించాలనే లక్ష్యాలతో వివిధ ప్రాంతాలపై దండయాత్రలు చేశారు. ఆ విధంగా కొద్దికాలంలోనే సిరియా, ఈజిప్ట్, పర్షియా, ఉత్తర ఆఫ్రికా వంటి దేశాలను జయించారు. అప్పటివరకు వాణిజ్యం, లాభార్జన వంటి లక్ష్యాలతోనే భారతదేశానికి వస్తున్న అరబ్బులకు ఇక్కడి రాజ్యాలను జయించి ప్రజలను ఇస్లాంలోకి మార్చాలనే కాంక్ష ప్రారంభమైంది. మూడో ఖలీఫా ఉమర్ (క్రీ.శ.633-44) కాలం నుంచి అరబ్బులు భారతదేశంపై దాడులు ప్రారంభించారు. వీరి దండయాత్రలకు మతపరమైన కారణాలే కాకుండా ఇతర విషయాలూ తోడయ్యాయి.

జనరల్ స్టడీస్ భారతదేశ చరిత్ర

✪ అరబ్బులు ఒక సమైక్య జాతిగా, మత, రాజకీయ శక్తిగా అవతరించిన అనంతరం వారిలో సామ్రాజ్య విస్తరణకాంక్ష పెరిగింది.

✪ నాటి అరబ్బులు సంపన్నులు కారు. అప్పటికే సిరిసంపదలతో వర్ధిల్లుతున్న భారతదేశం, ఇక్కడి సంపద వారిని ఆకర్షించింది.

✪ ఇస్లాం మతాన్ని వ్యాప్తి చేయడం మహమ్మదీయుల కర్తవ్యమని మతం ఆజ్ఞాపించింది. దీంతో అరబ్బులు మతావేశపరులై విగ్రహారాధకుల రాజ్యమైన భారతదేశంలో తమ మతాన్ని వ్యాపింపజేయాలని దండయాత్రలకు సిద్ధమయ్యారు. అరబ్బుల దండయాత్ర కాలం నాటికి దాహిర్ అనే హిందూ రాజు సింధ్ ప్రాంతాన్ని పాలించేవారు. దాహిర్ పాలకుడిగా అసమర్థుడు, పరమత ద్వేషి. బౌద్ధులను చిత్రహింసలకు గురిచేసి వారికి వ్యతిరేకిగా మారాడు. అతడి ప్రజాకంటక పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారు. సరిగ్గా ఇదే సమయంలో భారతదేశంపై దాడికి ఖలీఫా నుంచి ఇరాక్ అరబ్ గవర్నర్ అల్ హిజాజ్ అనుమతి పొందాడు. అల్ హిజాజ్ తన బంధువైన మహమ్మద్ బిన్ ఖాశింను భారత్‌పై దాడికి పంపించాడు. ఈ దాడులు విజయవంతమయ్యాయి. సింధ్ రాజధాని 'అరోర్'పై దాడి చేసినప్పుడు దాహిర్ అడ్డుకున్నాడు. ఖాశింతో జరిగిన రేవారు యుద్ధంలో దాహిర్ మరణించాడు. సింధ్ (క్రీ.శ.712), ముల్తాన్ (క్రీ.శ.713) అరబ్బుల వశమయ్యాయి. దీనికి స్థానిక కారణాలు ఉన్నప్పటికీ అరబ్బుల మత, రాజకీయ అంశాలే ప్రధానంగా ప్రభావం చూపాయి. భారతదేశంపై దండయాత్ర చేసి విజయం సాధించిన మొదటి మహమ్మదీయుడు ఖాశిం. ఆ తర్వాత భారతదేశంలోని ఇతర ప్రాంతాలపై అరబ్బులు సాగించిన దండయాత్రలు ఫలించలేదు. అందుకే వారి రాజకీయ ప్రాబల్యం భారత సరిహద్దుల వరకే పరిమితమైంది. అనంతర రాజకీయ పరిణామాలతో అబ్బాస్ వంశీయులు ఖలీఫా పదవిని కైవశం చేసుకున్నారు. ఈ వంశీయులు ఖలీఫా రాజధానిని దమాస్కస్ నుంచి బాగ్దాద్‌కు మార్చారు. భారతదేశ సరిహద్దుల్లో తాము స్థాపించిన రాజ్యంపై అబ్బాస్ ఖలీఫాలు శ్రద్ధ చూపలేదు. దీంతో సామంతులు స్వతంత్రులై ముల్తాన్, సింధ్‌లో రెండు మహమ్మదీయ రాజ్యాలు ఏర్పడ్డాయి. ఈ రెండింటినీ క్రీ.శ.11వ శతాబ్దంలో గజనీ మహమ్మద్ జయించి ఆక్రమించడంతో ఉపఖండంలో అరబ్బుల పాలన అంతమైంది.

ఫలితాలు

✪ ఇస్లాం మతాన్ని భారతదేశంలో మొదట ప్రవేశపెట్టిన వారు అరబ్బులు. వీరు మొదట విగ్రహారాధకులైన హిందువులను వేధించారు. తర్వాత ఆ విధానానికి స్వస్తి చెప్పి కేవలం ముస్లిమేతరులపై విధించే జిజియా పన్ను వసూలుచేసి హిందువులకు మత స్వాతంత్ర్యం ఇచ్చారు. భారతదేశంలో మొదట జిజియా పన్ను విధించిన వారు అరబ్బులు. ✪ అరబ్బులు భారతదేశ పశ్చిమతీర రేవుల ద్వారా విదేశాలతో, దక్షిణాపథ రాజ్యాలతో, రాష్ట్ర కూటులతో వాణిజ్యం సాగించారు. పోర్చుగీసు వారు మలబారు తీరంలో ప్రవేశించేంత వరకు, అరబ్బులు భారతదేశ సుగంధద్రవ్యాల వ్యాపారంపై గుత్తాధిపత్యం వహించారు. ముల్తాన్, మలబార్ ప్రాంతాలు అరబ్బు సంస్కృతీ కేంద్రాలుగా ఏర్పడ్డాయి. ✪ అప్పటికే భారతీయులు శాస్త్ర విజ్ఞాన రంగాల్లో పరిణతి సాధించారు. భారతీయ గణిత, ఖగోళ, వైద్య, వేదాంత శాస్త్రాలను అరబ్బులు అభ్యసించారు. ఈ వేదాంత ప్రభావం వల్లే మహమ్మదీయుల్లో కర్మ సిద్ధాంతపరమైన 'సూఫీ సిద్ధాంతం' రూపుదాల్చింది. ✪ బ్రహ్మసిద్ధాంతం, చరకసంహిత, పంచతంత్రం మొదలైన భారతీయ గ్రంథాలను అరబ్బులు తమ భాషలోకి అనువాదం చేసుకున్నారు. బాగ్దాద్ ఖలీఫాలు హిందూ పండితులు, శిల్పకళాకారులు, చరిత్రకారులను తమ ఆస్థానంలో పోషించి భారతీయ లలితకళలను అభిమానించారు. అరబ్బులు సంఖ్యా శాస్త్రాన్ని కూడా భారతీయుల నుంచే నేర్చుకుని పాటించారు. వీరి ద్వారా భారతీయ సంస్కృతి/విజ్ఞానం ఐరోపా దేశాలకు వ్యాపించింది.

భారతీయులు మాత్రం అరబ్ దండయాత్రల నుంచి ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదు. క్రీ.శ.750లో ఉమర్ వంశ పతనంతో ఇస్లాం విస్తరణోద్యమం ఆగిపోయింది. తిరిగి తురుష్కులు క్రీ.శ.10వ శతాబ్దం చివర్లో దండయాత్రలు మొదలు పెట్టినప్పుడు కూడా భారతీయులు వారిని ప్రతిఘటించలేకపోయారు. ఈ పరిణామం భారతదేశ చరిత్రలో గొప్ప రాజకీయ మార్పులకు దారి తీసింది.

రచయిత: వి.వి.ఎస్.రామావతారం

అరబ్బుల విజయానికి కారణాలు

◆ హర్షుడి తర్వాత ఉత్తర భారతదేశం రాజకీయంగా చిన్నాభిన్నమైంది. అనేక చిన్నచిన్న రాజ్యాలు వెలిశాయి. వాటి మధ్య రాజకీయ ఐక్యత లోపించి, పరస్పర యుద్ధాల్లో నిమగ్నమయ్యాయి. ◆ నాటి సింధ్ పాలకుడు దాహిర్ పాలనాదక్షత లేని అసమర్థుడు, క్రూరుడు, సైనికంగా బలహీనుడు. పరమత ద్వేషిగా బౌద్ధులను హింసించాడు. ఇతడి పాలనతో విసుగెత్తిన ప్రజలు అరబ్బుల దండయాత్రను ఆహ్వానించారు. ◆ సింధ్ భౌగోళిక పరిస్థితి కూడా దండయాత్రలకు అనుకూలంగా ఉంది. భౌగోళికంగా భారతదేశ అంతర్భాగంగా కాకుండా, దూరంగా ఒక మూలగా ఉండటంతో అరబ్బుల దాడులకు గురైనప్పుడు మిగిలిన ప్రాంతాల నుంచి సహాయం అందలేదు. ◆ అరబ్బులు ఇస్లాం మతం స్వీకరించిన తర్వాత సంఘటిత శక్తిగా రూపొందారు. నూతన ఉత్సాహం/లక్ష్యంతో దండయాత్రలు చేసి విజయం సాధించారు.
◆ రాజకీయంగా, అరబ్బుల దాడి ఎలాంటి సత్ఫలితాలను ఇవ్వలేకపోయింది. అయితే సాంస్కృతికంగా భారతీయులే అరబ్బులను ఎక్కువగా ప్రభావితం చేశారు.

నిండు జీవితానికి రెండే చుక్కలు!

మానవాళితో పాటు ఇతర జంతువులు, పక్షులు, మొక్కలకు సోకే వ్యాధులకు చాలావరకు బ్యాక్టీరియా, శిలీంధ్రాలు, వైరస్‌లు వంటి కంటికి కనిపించని సూక్ష్మజీవులే కారణం. ఆహారపదార్థాల ఉత్పత్తి, వ్యర్థజలాల శుద్ధి, జీవ ఇంధనాల తయారీ తదితరాలకు కూడా అవే ఉపకరిస్తున్నాయి. ఈ విధంగా నష్టాలతోపాటు ప్రయోజనాలనూ అందించే సూక్ష్మజీవులను గుర్తించే విధానం, ఆ దిశగా సాగిన పరిశోధనలు, చేసిన ఆవిష్కరణలపై పోటీ పరీక్షార్థులకు తగిన పరిజ్ఞానం ఉండాలి. వివిధ వైరస్‌లు కలిగించే వ్యాధులు, తెచ్చే తెగుళ్లు, వాటి నివారణకు వాడుతున్న వ్యాక్సిన్లు, మందులు, రకరకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, పలు వ్యాధుల నివారణకు వాడే ఔషధాలు, ప్రసిద్ధ టీకాలు, కనిపెట్టిన శాస్త్రవేత్తల గురించి తెలుసుకోవాలి.

సూక్ష్మ జీవశాస్త్రం

జకారస్ జాన్సన్

1. మొదటి సంయుక్త సూక్ష్మదర్శినిని తయారుచేసినవారు?
1) జకారస్ జాన్సన్ 2) లిన్నేయస్ 3) నాల్, రస్కా 4) లీవెన్ హుక్

2. కింది వాక్యాలను గమనించి సరైన దానిని ఎన్నుకోండి.
ఎ) 1674లో కనుక్కున్న సూక్ష్మజీవులను 'ఎనిమల్ క్యూల్స్' అంటారు.
బి) ఎనిమల్ క్యూల్స్‌కు 'బ్యాక్టీరియా' అని పేరు పెట్టారు.
సి) ఒకే కటకం ఉండే సూక్ష్మదర్శినిని జకారస్ జాన్సన్ కనుక్కున్నారు.
డి) స్పైరులీనా, ఈడోగోనియం, నెరాటియం అనేవి శైవలాలు.
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి 3) సి, డి 4) ఎ, బి, డి

3. కిందివాటిలో భిన్నమైంది.
1) సైక్లాప్స్ 2) స్పైరోగైరా 3) డాప్నియా 4) కనురెప్ప క్రిమి

4. కింది వాక్యాన్ని గమనించి సరైన దానిని ఎన్నుకోండి.
ఎ) ప్రపంచంలో అతిపెద్ద బ్యాక్టీరియా థియో మార్గరీటా నమీబియాన్సిస్
బి) దీని పొడవు 0.75 మి.మీ.
సి) దీన్ని 1999లో హైడ్. ఎన్.షుల్జ్ కనుక్కున్నారు.
డి) ఈ బ్యాక్టీరియాను కంటితో చూడలేం.
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి 3) ఎ, సి 4) ఎ, బి, సి

5. సజీవులకు, నిర్జీవులకు మధ్య వారధిగా పనిచేసేవి?
1) శైవలాలు 2) వైరస్‌లు 3) శిలీంధ్రాలు 4) ప్రొటోజోవా జీవులు

6. సూక్ష్మజీవుల జాబితాలో లేనివి?
1) శైవలాలు 2) శిలీంధ్రాలు 3) వైరస్‌లు 4) ప్రొటోజోవా

7. ప్రొటోజోవా జీవులను గుర్తించేందుకు కణజాల వర్ధనంలో ఎండుగడ్డిని నీటిలో ఎన్ని రోజులు నానబెట్టాలి?
1) ఒకటి 2) మూడు 3) ఐదు 4) ఏడు

8. ఒక ఎకరం భూమి పైపొరలో ఉండే సూక్ష్మజీవుల సంఖ్య?
1) ఒక క్వింటాల్ 2) ఒక టన్ను 3) 1/2 టన్ను 4) 1/4 టన్ను

9. కిణ్వన ప్రక్రియలో పులియబెట్టిన పిండి పరిమాణం పెరగడానికి అవసరమయ్యే వాయువు?
1) CO_2 2) CO 3) N_2 4) O_2

10. కిందివాటిలో కిణ్వన ప్రక్రియ ద్వారా ఉత్పత్తి కానివి?
ఎ) ఎసిటిక్ ఆమ్లం బి) బీర్, వైన్
సి) టార్టారిక్ ఆమ్లం డి) ఆగ్జాలిక్ ఆమ్లం
1) ఎ, సి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

11. కిందివాటిలో సత్య వాక్యాన్ని ఎన్నుకోండి.
ఎ) సెప్టిసీమియాను సూక్ష్మజీవినాశకాల ద్వారా నివారించవచ్చు.
బి) సూక్ష్మ శైవలాలు జరిపే కిరణజన్య సంయోగక్రియ ఫలితంగా వాతావరణంలో మొత్తం ప్రాణవాయువు లభిస్తుంది.
సి) బ్యాక్టీరియా అభిరంజనం కోసం క్రిస్టల్ వైలెట్‌ను ఉపయోగిస్తారు.
డి) పోలియో, స్మైన్‌పూ అనేవి వైరస్ వ్యాధులు.
1) ఎ, బి 2) సి, డి 3) ఎ, బి, డి 4) ఎ, సి, డి

12. కిందివాటిలో ప్రొటోజోవా వ్యాధి కానిది.
1) టైఫాయిడ్ 2) మలేరియా 3) అమీబియాసిస్ 4) ఏదీకాదు

13. కిందివారిలో టెట్రాసైక్లిన్‌ను కనుక్కున్న వ్యక్తి?
1) జోనస్ సాక్ 2) ఎల్లాప్రగడ సుబ్బారావు 3) ఆల్బర్ట్ సాబిన్ 4) పై అందరూ

ఎల్లాప్రగడ సుబ్బారావు

14. 'నిండు జీవితానికి రెండే చుక్కలు' దేని యొక్క నినాదం?
1) ఆంత్రాక్స్ 2) రేబిస్ 3) ఎయిడ్స్ 4) పోలియో

15. 9వ తరగతి చదువుతున్న వెంకట్ అనే విద్యార్థి క్షయ రోగిని గమనించి, అతడికి కింది వాటిలో దేనిని వాడమని సూచించి ఉంటాడు?
1) ఆరియోమైసిస్ 2) టెట్రాసైక్లిన్ 3) మోనోసెప్ 4) 1, 2

16. కిందివారిలో పెన్సిలిన్ కనుక్కున్నందుకు నోబెల్ పొందని వ్యక్తి?
1) అలెగ్జాండర్ ఫ్లెమింగ్ 2) హూవర్డ్ ఫ్లోరీ 3) ఎర్నెస్ట్ హెకెల్ 4) ఎర్నెస్ట్ బి చైన్

17. కింది వాటిని జతపరచండి.

1) పోలియో టీకా	ఎ) వాక్సీనియా
2) పెన్సిలిన్	బి) జోనస్ సాక్
3) పోలియో చుక్కలు	సి) బైజరింక్
4) వైరస్‌కు పేరు పెట్టింది	డి) 1929
	ఇ) 1957
	ఎఫ్) ఐవనోవిస్కి

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-ఇ 2) 1-బి, 2-డి, 3-ఇ, 4-సి
3) 1-బి, 2-డి, 3-సి, 4-ఇ 4) 1-బి, 2-డి, 3-సి, 4-ఎఫ్

18. ప్రపంచంలో మొదటి అద్భుత ఔషధం ఏది?
1) పెన్సిలిన్ 2) అమికాసిన్ 3) సిప్లాక్స్ 4) ఎరిత్రోమైసిన్

19. మశూచికి వాక్సినేషన్ కనుక్కున్నది?
1) లూయిపాశ్చర్ 2) రొనాల్డ్ రాస్ 3) ఎడ్వర్డ్ జెన్నర్ 4) జోనస్ సాక్

20. ప్రపంచంలోనే మొదటిసారిగా మన దేశం పూర్తిగా నిర్మూలించిన వ్యాధి?
1) మలేరియా 2) ఎయిడ్స్ 3) పోలియో 4) మశూచి

21. కింది వాటిలో నత్రజని స్థాపనకు ఉపయోగపడేవి?
1) నాస్టాక్ 2) అనబీనా 3) రైజోబియం 4) పైవన్నీ

22. కింది వాటిలో బయోపెస్టిసైడ్స్‌కు ఉదాహరణ?
1) బి.టి. పత్తి 2) బి.టి. వంగ 3) బి.టి.టమాటో 4) 1, 2

23. మలేరియా దేనివల్ల సంభవిస్తుంది?
1) ప్లాస్మోడియం వైవాక్స్ 2) కొరినే బ్యాక్టీరియా డిప్తీరియా 3) సాల్మోనెల్లా టైఫై 4) విబ్రియో కలరా

24. కింది వాటిలో ట్రిపుల్ యాంటీజెన్?
1) DTP 2) DPT 3) DDT 4) DAP

25. MMR టీకాను ఏ వ్యాధులను నయం చేయడానికి ఉపయోగిస్తారు?
1) తట్టు 2) గవద బిళ్లలు 3) 1, 2 4) డెంగీ

26. DPT ఏ వ్యాధికి పనిచేయదు?
1) డిప్తీరియా 2) కోరింత దగ్గు 3) గవద బిళ్లలు 4) ధనుర్వాతం

27. కింది వాటిలో జంతువులకు, మానవులకు ఇరుపురికీ సోకే వ్యాధి?
1) ఆంత్రాక్స్ 2) బొట్యులిజం 3) టెటనస్ 4) కలరా

28. కింది వారిలో సూక్ష్మజీవుల బ్యాక్టీరియా పితామహుడు?
1) రాబర్ట్ హుక్ 2) హెడెన్ బర్గ్ 3) లూయీ పాశ్చర్ 4) టాటం


లూయీ పాశ్చర్

29. దోమలు ప్లైలేరియాతో పాటు మలేరియాను కూడా వ్యాప్తి చేస్తాయని కనిపెట్టింది?
1) పాట్రిక్ మాన్‌సన్ 2) రొనాల్డ్ రాస్ 3) ఫ్లెమింగ్ 4) లూయీ పాశ్చర్

30. ప్రపంచ మలేరియా దినోత్సవం?
1) ఆగస్టు 8 2) ఆగస్టు 18 3) ఆగస్టు 20 4) ఆగస్టు 16

31. పక్షుల్లో మలేరియాపై పరిశోధన చేసిన వ్యక్తి?
1) లూయీపాశ్చర్ 2) రొనాల్డ్ రాస్ 3) పాట్రిక్ మాన్‌సన్ 4) మహ్మద్ బక్ష్

32. కింది వాటిలో లూయీపాశ్చర్‌కు సంబంధం లేనిది?
1) గట్టేషన్ 2) జెర్మ్ థియరీ 3) పాశ్చరైజేషన్ 4) ఆంత్రాక్స్ వ్యాక్సిన్

33. వాట్ పాశ్చరైజేషన్‌లో పాలను ఏ ఉష్ణోగ్రత వరకు వేడి చేస్తారు?
1) 72°C 2) 70°C 3) 63°C 4) 10°C

34. సెర్కోస్పోరా అరాభిడికోలా ఏ వ్యాధిని కలిగిస్తుంది?
1) వేరుశనగలో తిక్కాతెగులు 2) చెరకులో ఎర్రకుళ్లు తెగులు 3) మొజాయిక్ వ్యాధి 4) వరిలో కాటుక తెగులు

35. కింది వాటిలో కోళ్లకు రాని వ్యాధి?
1) ఫౌల్ పాక్స్ 2) బర్డ్ ఫ్లూ 3) కాక్సిడయాసిస్ 4) రేబిస్

36. కింది వాటిలో వరిలో కాటుక తెగులు కలిగించేది?
1) జాంథోమోనస్ సిట్రి 2) స్పెసిలోథీకా సోర్గై 3) సార్కోస్పోరా 4) పైవన్నీ

37. బి.సి.జి.ని ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) మశూచి 2) పోలియో 3) క్షయ 4) మలేరియా

38. లెగ్యుమినేసి, రైజోబియం బ్యాక్టీరియా మధ్య జరిగే ప్రక్రియ?
1) సహజీవనం 2) సహభోజకత్వం 3) పరాన్నజీవనం 4) పూతికాహార భక్షణ

39. ప్రమాదవశాత్తు సముద్రంలో ఏర్పడిన నూనె తెట్టును తొలగించడానికి ఉపయోగించే బ్యాక్టీరియా?
1) అజటో బ్యాక్టీరియా 2) బ్యాక్టీరియం పుటిడే 3) విబ్రియో 4) 1, 3

40. సూక్ష్మజీవుల నుంచి ఆహార పదార్థాలు చెడిపోకుండా చేసే అత్యుత్తమ పద్ధతి?
1) ఆహార పదార్థాలను అనేకసార్లు వేడి చేయడం.
2) రసాయనాలు వాడటం.
3) ఆహార పదార్థాల్లో నీటి శాతం దాదాపు తగ్గించడం.
4) గాలి తగలకుండా నిల్వ ఉంచడం.

41. కింది వాటిలో అతిపెద్ద వైరస్ ఏది?
1) వాక్సీనియా 2) TMV 3) రిట్రోవైరస్ 4) ఆల్ఫావైరస్

42. కిందివాటిలో రేబిస్‌కు కారణమైన వైరస్ ఏది?

1) ప్లావి వైరస్ 2) ఆల్ఫా వైరస్ 3) రాబ్డో వైరస్ 4) వారిసెల్లా వైరస్

43. కింది వాటిలో రష్యా తయారుచేసిన కరోనా వ్యాక్సిన్ ఏది?
1) కొవాగ్జిన్ 2) స్పుత్నిక్-V 3) కొవిషీల్డ్ 4) జైకోవ్-డి

44. 'జర్మ్ థియరీ ఆఫ్ డిసీజెస్'ను ప్రతిపాదించింది ఎవరు?
1) లూయీ పాశ్చర్ 2) లీవెన్ హుక్ 3) రొనాల్డ్ రాస్ 4) రాబర్ట్ కోచ్

45. బ్యాక్టీరియాలను తినే బ్యాక్టీరియా?
1) థియో మార్గరీటా 2) డెల్లో విబ్రియో 3) పాశ్చరెల్లా 4) 1, 2

రచయిత: వట్టిగౌనళ్ల పద్మనాభం

సమాధానాలు

1-1, 2-4, 3-2, 4-3, 5-2, 6-3, 7-2, 8-3, 9-1, 10-3, 11-4, 12-1, 13-2, 14-4, 15-4, 16-3, 17-2, 18-1, 19-3, 20-1, 21-4, 22-4, 23-1, 24-2, 25-3, 26-3, 27-1, 28-3, 29-1, 30-3, 31-4, 32-1, 33-3, 34-1, 35-4, 36-2, 37-3, 38-1, 39-2, 40-3, 41-1, 42-3, 43-2, 44-4, 45-2.

(c) eenadu

వసుంధర

vasundhara@eenadu.net

వ్యాధినిరోధకశక్తిని పెంచే
పసుపు పాలు!

అసలే పని ఒత్తిడి... మరోపక్క ఎప్పటిక ప్పుడు మారే వాతావరణ పరిస్థితులు... మహిళలకు అనారోగ్యాల ముప్పుని తెచ్చిపెడు తున్నాయి. మరి వీటిని ఎదుర్కోవాలంటే ఒంట్లో వ్యాధినిరోధక శక్తి కావాలిగా. దీనికో సమే రోజూ చిటికెడు పసుపుని గోరువెచ్చని పాలల్లో కలుపుకొని తాగితే మేలంటున్నారు ఆయుర్వేద నివుణులు. భారతీయులు శతాబ్దాలుగా సంప్రదాయ వైద్యంలో వాడు తోన్న ఈ గోల్డెన్ మిల్క్... కొన్నేళ్లుగా ప్రపంచవ్యాప్తంగానూ ప్రాచుర్యం పొందుతోంది. బడా బ్రాండ్‌లు సైతం... ఈ పాలను తమ ప్రత్యేకమంటూ మార్కెటింగ్ చేసుకుంటున్నాయి. పసుపులో ఉండే కర్క్యు మిన్... యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు కలిగి ఉండటమే కాదు... వ్యాధు లతో సమర్థంగా పోరాడే శక్తినిస్తుంది. శ్వాస కోశ సమస్యలను తగ్గిస్తుంది. ఇక, దీనికి కలిపే పాలల్లో ఉండే విటమిన్ డి, ప్రొటీన్లు కూడా ఇమ్యూనిటీని బలోపేతం చేస్తాయి. మెలటోనిన్ ఉత్పత్తిని పెంచి మంచి నిద్రకు సాయం చేస్తాయి.

42సార్లు నో చెప్పినా..!

'నీకోసం ఎంత కాలమైనా వేచి చూస్తా' అని ఏ అబ్బాయైనా అంటే... కరిగిపోని అమ్మాయి ఉంటుందా? సారా కూడా అంతే! అందుకే చివరికి పెళ్లికి ఓకే చెప్పింది. ఇంతకీ తన కోసం లూక్ విన్ ట్రిప్ ఎంతకాలం వేచి చూశాడో తెలుసా? ఏడేళ్లు! సారా, లూక్ విన్‌ట్రిప్‌లది యూకే! సారాని చూడగానే తన జీవిత భాగస్వామి చేసుకోవాలనుకున్నాడు లూక్. నిజానికి సారా తనకంటే రెండేళ్లు పెద్ద. అప్పటికే విడా కులయ్యాయి, ముగ్గురు పిల్లలు కూడా. అయినా ఆమెనే పెళ్లాడాలనుకున్నాడు. ఆరునెలల డేటింగ్ తరవాత ప్రపోజ్ చేస్తే ఆమె పెళ్లికి నో చెప్పింది. అప్పటికే ఓ బంధంలోంచి బయటకు వచ్చిన సారా మరోదానిలోకి వెళ్లడానికి భయపడింది. తనపై ఆధారపడిన పిల్లల గురించీ ఆలోచించింది. ఆమె తిరస్కరణకి బాధ పడ్డాడు లూక్ కానీ... ఆమెను అర్థం చేసుకున్నాడు. తన కోసం ఎంతకాలమైనా వేచి చూస్తానన్నాడు. అలా ఏడేళ్లు ఎదు రుచూశాడు. ఈక్రమంలో ఏకంగా 43సార్లు ప్రపోజ్ చేశాడు. ఏళ్లయినా తనకోసం ఎదురుచూస్తున్న అతని సిన్సియారిటీని కాదనలేకపో యింది సారా. చివరగా గ్రీన్‌విచ్‌లోని ఓ ప్రదేశానికి ఆమెను తీసుకెళ్లాడు లూక్. 'ఇది ప్రపంచానికి కేంద్ర బిందువట. నా ప్రపంచానికి నువ్వే కేంద్ర బిందువు. నన్ను పెళ్లాడతావా' అని అడిగాడట. ఆమె ఓకే చెప్పడంతో ఈ ఏడాది వాళ్లిద్దరూ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 'నిజంగా మనల్ని ఇష్టపడేవారైతే మనకోసం ఎదురుచూస్తారు. తిరస్కరణ లనీ పట్టించుకోరు. అలాంటి వారికోసం ఎదురుచూడండి. బలవంతంగా మాత్రం ఎస్ చెప్పొద్దు. అప్పుడే మీ మిస్టర్ పర్‌ఫెక్ట్ మీకు దొరుకుతారు' అంటోంది సారా. వీళ్ల కథ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. అన్నట్టూ... వీళ్లిద్దరినీ చూస్తోంటే... కాబోయే వాడిని ఎన్నుకోవడంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో... నో చెప్పినా దాని సానుకూలంగా ఎలా తీసుకోవాలో ఈ తరానికి చెబుతున్నట్టు లేదూ?

శోధిత

ఆ విటమిన్‌తో చిన్నారుల్లో తెలివితేటలు!

పుట్టబోయే బిడ్డ గురించి ప్రతి తల్లి ఎన్నో కలలు కంటుంది. ఆరోగ్యంగా తెలివితేటలతో పుట్టాలనీ కోరుకుంటుంది. అందుకోసం ఎన్నో జాగ్రత్తలూ తీసుకుంటుంది. కానీ, కొంతమంది డి-విటమిన్ గురించి పెద్దగా పట్టించుకోరు. అయితే, అది గర్భిణులకు ఎంతో కీలకమట. ముఖ్యంగా గర్భం దాల్చిన తొలినాళ్లలో డి-విటమిన్ ఎంత ఎక్కు వగా ఉంటే అంత మంచిదట. దీనివల్ల పిల్లల్లో తెలివితేటలు ఎక్కువగా ఉండటంతోపాటు కాగ్నిటివ్ స్కిల్స్ కూడా మెరుగ్గా ఉన్నట్లు అమెరికన్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ అధ్యయనంలో తేలింది. అంతేకాదు, ప్రెగ్నెన్సీ సమయంలో విటమిన్-డి తగు మోతాదులో ఉండటం వల్ల ప్రి-ఎక్లాంప్సియా, జెస్టేషనల్ డయాబీటీస్, తక్కువ బరువుతో పుట్టడం, నెలలు నిండకుండానే పుట్టడం... వంటి సమస్యలు తలెత్తవు. ఈ విషయమై కొందరు గర్భం దాల్చిన తల్లుల్ని ఎంపిక చేసుకుని వాళ్లకు పుట్టిన పిల్లలకు పన్నెండేళ్లు వచ్చేవరకూ పరిశీలిస్తూ వచ్చారు. అందులో విటమిన్-డి సమృద్ధిగా ఉన్న తల్లులకు పుట్టిన పిల్లలు... తక్కువగా ఉన్నవాళ్లకు పుట్టిన చిన్నారుల కన్నా చురుకుగానూ తెలివిగానూ ఉన్నట్లు గుర్తించారు. కాబట్టి పిల్లల మెదడు అభివృద్ధికీ అభిజ్ఞా నైపుణ్యాలకీ జెస్టేషనల్ విటమిన్-డి ఎంతో అవసరం అన్నది గ్రహించి తల్లులు జాగ్రత్తపడాల్సిందే మరి!

పంచేంద్రియాల్ని పలకరిస్తున్నారా?

జీవితం ఎంత బిజీగా తయారైందంటే... కనీసం రోజులో ఒక్కసారైనా పంచేంద్రియాలను మనసారా అస్వాదించలేనంతగా. దీనికోసం వేరెక్కడికో వెళ్లనవసరం లేకుండా ఇంట్లో ఉంటూనే ఏం చేయొచ్చంటే...

- కిటికీలకు ఉన్న కర్టెన్ల నుంచి వచ్చే వెలుగుల్నీ, అక్కడే ఉన్న మనీ ప్లాంట్‌ని రోజులో కొద్ది నిమిషాలైనా గమనించండి. వంటగది గట్టుమీద బుట్టలో ఆరెంజ్‌లను పెట్టండి. ఫ్రిజ్‌మీద ఉండే బొమ్మల్ని మార్చండి. ఫ్యామిలీ ఫొటో ఫ్రేమ్‌ని కట్టించి ఉంచండి. ఇంటాబయటా ఉండే తాజా పూలని తనివితీరా చూడండి.
- ఉదయంపూట వెలిగించిన అగరబత్తీలు, సాయంత్రం ధూపం, వంట గదిలో అప్పుడే దంచిన మసాలా దినుసులు, తాజా కొత్తిమీర... అన్నింటా పరిమళాలే! సువాసనలు పంచే కొవ్వొత్తులూ వచ్చాయి. వేయించిన లవంగాలను ఒక ఆరెంజ్‌కి గుచ్చితే... గది మొత్తం సుగంధ పరిమళాలే. దేన్నీ మిస్సవ్వొద్దు.
- స్పర్శలో ఉన్న మహత్తు వేరు. హాయిగా గార్డెన్, టెర్రస్ పైన గడ్డిలో పాదరక్షలు లేకుండా నడవండి. ప్రకృతి నుంచి వచ్చిన పండ్లూ, పూలు, ఆకులు, కొమ్మలు.... వంటివి తాకండి. ఎంతో ఉపశమనం లభిస్తుంది.
- ఉగాది తర్వాత షడ్రుచుల సంగతే మర్చిపోతాం. తీపి, చేదు, పులుపు... ఈ రుచుల్ని ఆస్వాదించి ఎన్నాళ్లైంది. ఈరోజు నుంచి ఏం తింటున్నా... రుచిని గమనించండి.
- పల్లెల్లో ఉంటే జీవజాతులు, చెట్టూచేమ నుంచి... ఎన్నో రకాల శబ్దాలు చెవిన పడతాయి. నగరాల్లో రణగొణధ్వనులు, టీవీ, ఫోన్ల నుంచి వచ్చే శబ్దాలే ఎక్కువ. ఇకనైనా బాల్కనీలో విండ్ ఛైమ్స్ ఏర్పాటుచేసుకోండి. రోజూ గింజలు వేస్తే కొన్ని పక్షులూ వస్తాయి. వినసొంపైన ఆ శబ్దాల కోసం ప్రయత్నించండి.

ప్రతిదీ స్టేటస్ పెట్టాలా...

ఇదివరకు అమ్మాయిలకు బాధొ చ్చినా, కోపమొచ్చినా ఇంట్లో అమ్మానాన్నలకూ, సన్నిహితులకూ చెప్పుకొనే వాళ్లు. కానీ, ఇప్పుడంతా డిజిటల్ మాయాజాలం. సంతోష మైనా, దుఃఖమైనా అదంతా సామా జిక మాధ్యమాల్లో పెడుతున్నారు. దీన్నే 'శాడ్ ఫిషింగ్' అంటున్నారు నిపుణులు. కొంతమందైతే ఇతరుల సానుభూతి కోసమూ ఇలా చేస్తున్నారు. దీనివల్ల ఉపయోగాల మాట అటు ఉంచితే... సమస్యలే ఎక్కువ! అసలివన్నీ బహిరంగంగా చెప్పాలా? అవసరమా? మిమ్మల్ని ట్రాప్ చేసే అవకాశం మీరే ఇస్తున్నారేమో గమనించుకోండి...

రిషిత ఇంజినీరింగ్ చదువుకుంది. మంచి ఉద్యోగం చేస్తోంది. కాలేజీ రోజుల్లోనే తోటి విద్యార్థితో ప్రేమలో పడింది. పరిస్థితులు అనుకూలించక వారిద్దరూ విడిపోయారు. అబ్బాయికి పెళ్లి కుదిరింది. ఈమె బాధను మరిచిపోవడానికి వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాల్లో స్టేటస్ పెట్టడం మొదలుపెట్టింది. తన పరిస్థితికి సరిపోయే కంటెంట్‌ను ఆన్‌లైన్లో వెతుకు తుంది, పోస్టు చేస్తుంది. ఈ మధ్య ఓ వ్యక్తి రిషిత పెట్టే ప్రతి పోస్టుకి లైక్ కొడుతు న్నాడు. చాట్ చేస్తున్నాడు.

రాగిణి ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగి. సహోద్యోగులతో ఏ చిన్న ఇబ్బంది తలెత్తినా తన కోపాన్ని ప్రదర్శించడానికి ఆన్‌లైన్‌ను మాధ్యమంగా ఎంచుకుంటుంది.

రాధ, రవికి పెళ్లై ఏడాదే. ఏ చిన్న గొడ వొచ్చినా... 'మేం విడిపోతున్నాం' అంటూ స్టేటస్‌లు పెడుతున్నారిద్దరూ.

ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే. సమస్య లేకున్నా, ఉన్నట్లు ఇదే తరహా కోట్స్‌ను సోషల్ మీడియాలో పెడుతున్నారు మరికొం దరు. సానుభూతి సంపాదించుకోవాలనీ, అమ్మాయిలతో పరిచయాలు పెంచుకోవాలనీ. రెండూ 'శాడ్ ఫిషింగ్'కి చిహ్నాలే.

సమస్యలే ఎక్కువ...

ఆన్‌లైన్లో మీరు పెట్టే స్టేటస్‌లు మీ బలహీన తను బయటపెట్టే సాధనాలు. వీటిని ఉపయో గించుకుని మీతో మాట కలిపి ధైర్యం చెబుతు న్నట్లే ప్రవర్తిస్తారు మోసగాళ్లు. భారం తగ్గుతుం దని మీరూ అన్ని విషయాలు చెప్పడం మొదలు పెడతారు. అది చాలదన్నట్లు ఫొటోలు, వీడి యోలు షేర్ చేసే అమ్మాయిలూ ఉన్నారు. వినే వాళ్లు మంచివాళ్లైతే పర్వాలేదు. అదే మాటు వేసిన మాయగాళ్లు అయితే... కొన్నాళ్లకి బ్లాక్‌మె యిల్ చేయడం మొదలుపెడతారు. మీకు సంబం ధించిన ప్రతి అప్‌డేట్ తీసుకుని... కొన్నాళ్లకి డబ్బులు డిమాండ్, లైంగిక వేధింపులకు దిగు తారు. ఆఫీస్ విషయాల్లోనూ అంతే... గాసిప్స్, భేదాభిప్రాయాలు ఎక్కువగా తలెత్తేదీ ఇక్కడే. స్టేటస్ పెట్టేసి... ఎవరైనా ఏమైంది అని అడగ గానే విషయమంతా వివరించేస్తుంటారు. తర్వాత నాలుక కరుచుకుంటారు. సంబంధిత వ్యక్తి దగ్గర మన మాటలు చెబుతారేమో అని ఆలోచిస్తూ కూర్చొంటారు. బయటికి కనపడదు కానీ, అది ఎంత ఒత్తిడి.

ఆలోచించండి...

- భావోద్వేగాలు సహజం. ఆడపిల్లలకైతే ఒకింత ఎక్కువే ఉంటాయి. పరిస్థితులకు భయపడి ఎంత తొందరగా కుమిలిపో తామో... దాన్ని ఎదుర్కొని నిలబడాలనీ అంతే తొందరగా నిర్ణయించుకుంటాం. మనం చేసే చిన్న చిన్న తప్పులు మన జీవి తాన్ని శాసించేవిగా ఉండకూడదు. అందుకే బాధలో ఉన్నప్పుడు ఉన్న చోటును మార్చండి. సోలో, గ్రూప్ ట్రిప్పులు ప్లాన్ చేసుకోండి.

- ముఖ్యంగా సోషల్ మీడియా, ఫోన్లకు దూరంగా ఉండండి. రెండూ అద్దం లాంటివే. మనం ఏది చూడాలనుకుంటే అదే చూపిస్తాయి. పదేపదే ఒకేతరహా కొటేషన్లు, పాటలు, నోటిఫికేషన్లు వస్తుంటాయి. మనకు తెలియ కుండానే మనల్ని ఇన్‌ఫ్లుయెన్స్ చేస్తుం టాయి. నచ్చాయని వాటిని స్టేటస్‌లు పెడు తుంటాం. డిప్రెషన్‌కి ఇవీ కారణమే.

- మనసు మళ్లించుకోవడా నికి ప్రయత్నిం చండి. చెప్పి నంత సులభం కాదు ఇది. మీ గతానుభవా లను గుర్తు తెచ్చుకోండి. మీరు ఎదుర్కొని, ఓడించిన ప్రతి సమస్యా మీ విజయానికి సంకేతమే. ఇవన్నీ మీకు భవిష్యత్తు మీద సానుకూల దృక్పథాన్ని ఇస్తాయి. ప్రస్తుతం నుంచి ధ్యాస మళ్లిస్తాయి.

- బయోపిక్‌లు చూడ టానికీ, జీవిత చరిత్రలు చదవడానికీ ప్రయత్నిం చండి. ఎందరో మహాను భావులు... వారందరి జీవితాలు మనకు మంచి పాఠాలు. వాళ్ల బాధలూ ఇబ్బందుల ముందు మనవీ ఒక సమస్యా అనిపిస్తాయి. కొత్త విష యాలు తెలుసుకోవడానికి ఆసక్తి చూపించండి. లక్ష్యాల్ని ఏర్పాటుచేసుకోండి. ఇవన్నీ మనల్ని శాడ్ ఫిషింగ్ ఊబిలో కూరుకుపోకుండా కాపాడేవే... ప్రయత్నిస్తారు కదూ!

వరి సాగులో గురుకుల విద్యార్థినులు!

ఎంతో అనుభవమున్న రైతులు కూడా వ్యవసాయాన్ని వదులుకుంటున్న రోజు లివి. కానీ, పట్టుమని పద్దెనిమిదేళ్లు కూడా లేని ఆ విద్యార్థినులు మాత్రం... మేం పంటలు పండిస్తామంటూ పాలం బాట పట్టారు. కూరగాయలు పండించ డంతోపాటు వరి పంటనూ సాగు చేస్తూ అందరినీ ఔరా అనిపిస్తున్నారు. వీళ్లంతా ఎవరు? ఇదంతా ఎలా సాధ్యమయ్యింది? తెలుసుకోవాలనుకుంటున్నారా?

చేయి చేయి కలిపితే... చేయలేనిదంటూ ఏమీ ఉండదనే' మాటను చేసి చూపిస్తున్న వీరంతా నిజామాబాద్ జిల్లా ఎడపల్లిలో ఉన్న తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు. పక్కనే ఉన్న వసతిగృహంలోనే వీళ్ల నివాసం. మట్టూ ఉన్న ఖాళీ స్థలాల్ని సద్వినియోగం చేసుకోవాలనుకున్నారు. ఉపాధ్యాయుల సహకా రంతో అక్కడ కొన్నేళ్లుగా ఆకుకూరలు, కూరగాయల పండిస్తున్నారు. తోటకూర, గోంగూర, సొరకాయలు, మునగ... వంటివెన్నో ఇందులో ఉన్నాయి. అంతేకాదు, తాము ఏం పండించాం, వాటిని ఏ రోజు వంటల్లో వాడా మనే విషయాల్నీ రికార్డు రాసుకుంటున్నారు. ఈ ప్రయోగం విజయవంతం అవ్వడంతో మరో ఆలోచన చేశారు. ఈసారి వరిని సాగు చేయా లని నిర్ణయించుకున్నారు. అరెకరం పొలాన్ని ఇందుకు సిద్ధం చేశారు. రైతు కుటుంబ నేపథ్యం, సెలవుల్లో ఇంటికెళ్లినప్పుడు వ్యవ సాయ పనులు చేసే అలవాటు ఉండటం వీళ్లకి కలిసొచ్చింది. విద్యార్థినుల ఆసక్తిని గమనించిన వాళ్ల తల్లిదండ్రులూ సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. అలా కొందరు నారు సమకూర్చితే, ఓ విద్యార్థిని తండ్రి దుక్కి దున్నారు. తర్వాత విద్యార్థినులందరూ కలిసి నాట్లు వేశారు. నిత్యం నీళ్లు పెడుతూ పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ఉపాధ్యా యులు, స్థానిక రైతుల సూచనలతో వసతిగృ హంలో మిగిలిన ఆహారపదార్థాలు, ఆకులతో సేంద్రియ ఎరువును తయారు చేసుకుంటు న్నారు. వీటినే పంటకు అందిస్తున్నారు. వరి పంటకు తెగుళ్లు రాకుండా చుట్టూ బంతిపూల మొక్కలు నాటారు. ప్రస్తుతం వరి ఏపుగా పెరి గింది. వచ్చే పంటకాలం నాటికి చిరుధాన్యా లనూ సాగు చేయాలనే ప్రణాళికలు వేసుకుం టున్నారు. పీఎం శ్రీ (ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకంలో భాగంగా ఈ గురుకులం ఎంపికవ్వడంతో చదువుతోపాటు ఇతర కార్యక్రమాల్లోనూ ముందుంటున్నారు. ఈ గురుకుల పాఠశాలలో మొత్తం 645 మంది విద్యార్థులు ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుకుంటున్నారు. వీళ్లలో 9,10, ఇంటర్ విద్యార్థులు 158 మంది రోజూ గంట పాటు ఈ వ్యవసాయ పనులు చేస్తున్నారు.

– చిక్కాల రమేశ్, నిజామాబాద్

"పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. నిర్ణయాధికారంలోనూ స్త్రీలు కీలకపాత్ర పోషిస్తున్నారు. అయితే ఒక్కటి గుర్తుంచుకోవాలి. ఈ డిజిటల్ యుగంలో యువతులు మానవ సంబంధాలమీదా ఎక్కువ దృష్టిని కేంద్రీకరించాలి. కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉండాలన్నా కెరియర్‌లో ఎదగాలన్నా ఇవే కీలకం.

- ప్రభా నరసింహన్, సీఈఓ, కోల్గేట్-పామోలివ్

బంగారం - వెండి

9న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కేజీ)
హైదరాబాద్	1,04,090	94,850	1,17,920
విజయవాడ	1,01,340	94,450	1,18,600
ప్రొద్దుటూరు	1,01,100	93,010	1,17,800
రాజమహేంద్రవరం	1,03,040	94,450	1,27,000
విశాఖపట్నం	1,02,670	94,450	1,25,000
తమిళనాడు	-----	94,450	1,27,000

జుట్టు ఎందుకు రాలుతోంది?

కొన్ని నెలలుగా జుట్టు విపరీతంగా ఊడు తోంది. ఇంట్లో ఎక్కడ చూసినా నా వెంట్రు కలే. చూస్తుంటేనే భయమేస్తోంది. అలాగని ఇటీవల జ్వరం వంటివేవీ రాలేదు. దీన్ని ఆపేదెలా? – ఓ సోదరి

డియర్ వసుంధర

డా. పి.ఎల్.చంద్రావతి
డెర్మటాలజిస్ట్

జుట్టు రాలడానికి అనారోగ్యంతో పాటు అనేక కారణాలు ఉండి ఉండొచ్చు. తినే తిండిలో లోపాలు ఉన్నా అంటే విటమిన్లూ, ప్రొటీన్లూ, ఐరన్, జింక్, సెలీనియం, కాపర్ లాంటి లోహాలు ఒంట్లో తగ్గినా జుట్టు రాలొచ్చు. అలానే వయసు పైబడుతుంటే కురులు రాలిపోవ డంతోపాటు పలుచన అవుతాయి. హార్మోన్ల ప్రభావం... ముఖ్యంగా ఆండ్రోజెనిక్ హార్మోన్లు అధికమైనా, ఈస్ట్రోజన్, ప్రొజెస్ట రాన్ వంటివి సరిగా లేకపోయినా కూడా ఈ ఇబ్బంది తలెత్తుతుంది. పీసీఓఎస్, థైరాయిడ్ వంటివీ ఇందుకు దారితీస్తాయి. అలానే, దురద, చుండ్రు, పొక్కులు ఉన్నా, ఫంగల్ ఇన్ఫెక్షన్లు వచ్చినా కూడా ఇలా జరుగు తుంది. అంతేకాదు, కొందరు షాంపూలూ, నూనెలు వంటివి జుట్టు రాలడాన్ని అరికట్ట డానికే లేదా పెరగడానికి తోడ్పడతాయని అనుకుంటారు. అయితే ఇది అపోహే. ఇవి పైన ఉన్న జుట్టుకి మాత్రమే పోషణ ఇచ్చి, మృదువుగా మారేలా చేయగలవు. కానీ, జుట్టు పెరిగేలా కుదుళ్లకు బలం ఇవ్వలేవు. అలానే నూనె కూడా కిందకి వెళ్లడానికి చాలా సమయం పడుతుంది. ముందు మీరు సరైన పోషకాహారం తీసు కుంటున్నారా లేదా అన్నది చెక్ చేసుకోండి. అయినప్పటికీ జుట్టు రాలుతుంటే... సమస్యకు మూలం తెలుసుకోవడానికి మీకు దగ్గర్లోని చర్మవ్యాధి నిపుణుల్ని సంప్రదించండి. పరి ష్కారాన్ని చూపిస్తారు.

అల్లరీ, వ్యాయామం రెండూ..!

కిడ్స్ కార్నర్

పిల్లలు చేసే అల్లరిని... ఆపడం అమ్మల వల్ల అవుతుందా..! వాళ్ల తుంటరి పనుల మీద పుస్తకాలే రాయొచ్చు. ఎగరడం, దూకడం, గెంతడం వాళ్ల ఉత్సాహమే వేరు. ఇలాంటి వారిని కట్టడి చేయడ మంటే తల్లులకు పెద్ద టాస్క్. ఉదయం లేచిన దగ్గర్నుంచీ సెక్యూరిటీ గార్డుల్లా వాళ్లకి కాపలా కాయాల్సిందే. ఇంత చేసినా... ఎక్కడో చోట దెబ్బలు తగిలిం చుకుంటారు. అలా అని వాళ్ల అల్లరికి సంకెళ్లు వేద్దామా? అంటే... వెయ్యకూడ దనే అంటారు పెద్దలు. ఎందుకంటే... ఎదిగేక్రమంలో ఇదీ ఓ భాగం. పడుతూ లేస్తూనే చిన్నారులు నేర్చుకునేది. ఇవి మనకే కాదు, వాళ్లకీ అనుభవాలే పాఠాలు. అందుకే వాళ్లని భయపెట్టో, బెదిరించో అల్లరిని ఆపొద్దు... కాస్త దారిమళ్లించండి అంతే. ఇంట్లోనే క్లైంబింగ్ వాల్స్, మంకీ బార్స్, ఫోమ్ పిట్స్, స్వింగ్స్... లాంటి గేమ్ జోన్‌లను ఏర్పాటుచేయండి. బయట గోడలు, చెట్లు, కిటికీలు, నిచ్చెన్లు ఎక్కి గడుగ్గాయలు దెబ్బలు తగిలించుకునే కంటే... ఇంట్లో మీ కళ్లముందే ఉంటే కాపాడే అవకాశమూ ఉంటుంది. పైగా కిందపడి దెబ్బలు తగిలించుకుంటారనే ఆలోచనా అక్కర్లేదు. ఈ సెట్‌లతోపాటు కింద బెడ్‌లా వేసుకునే ఫోమ్‌లు ఆన్‌లైన్లో దొరుకుతున్నాయి. అంతేకాదు, ఈ గేమ్‌జో న్లలో చాలావరకూ చెక్కతో చేసినవే... కాబట్టి మైక్రో ప్లాస్టిక్స్ భయమూ లేదు. నచ్చితే మీరూ తెచ్చేసుకోండి మరి!

మీకు తెలుసా?

మగవాళ్లతో పోలిస్తే స్త్రీలు తరచూ తలనొప్పి అంటుం టారు. ఇది చాలావరకూ ఔవన్ వల్లే వస్తుంది. కానీ అరగంటలోపే తగ్గిపోతుంది. అయితే ఈస్ట్రోజన్ హెచ్చుతగ్గుల వల్లా దీని బారిన పడుతుంటారనేది జాన్ హాప్కిన్స్ యూని వర్సిటీ అధ్యయనం. ముఖ్యంగా నెల సరిలో వచ్చే తలనొప్పికి కారణమిదే.

గాడిదపాలతో సౌందర్య ఉత్పత్తులు..!

అప్పుడే డిగ్రీ పూర్తిచేసింది **పూజా కౌల్**. తరవాత ఏంటి అన్న ప్రశ్న ఎదురైంది. పచ్చిన ఉద్యోగం ఆసక్తిగా తోచలేదు. పైచ దువులూ చదవాలనిపించలేదు. ఆ సమయంలో వార్తాపత్రి కలో 'ఆంత్రప్రెన్యూర్' అన్న పదం ఆకర్షించిందామెను. దాని గురించి తెలుసుకున్నాక వ్యాపారవేత్త అయితే తనే ఎంతోమందికి ఉద్యోగం ఇవ్వొచ్చు అనుకుంది. దీనిపై పట్టు సాధించడానికి సోషల్ ఇన్నోవేషన్‌లో పీజీ చేసింది. చదువులో భాగంగా డెయిరీ ఇన్నోవేషన్‌పైన ఓ ప్రాజెక్టు చేసిందీ దిల్లీ అమ్మాయి. అప్పుడే గాడిద పాల గురించి తెలిసిందా మెకు. ఆవు, గేదె పాలు పడని చిన్నారులకీ ఈ పాలు మేలు చేస్తాయని తెలిసి... మరింత రిసెర్చ్ చేసి, ప్రజెంటేషన్ కూడా ఇచ్చింది. దీన్ని వ్యాపారంగా మల చొచ్చుంటే అందరూ 'పిచ్చి ఆలోచన' అన్నా పూజ మాత్రం పట్టు విడవలేదు. గాడిద పాలతో కొత్తగా ఏం చేయొచ్చో వెతికింది. ఈ పాలల్లో చర్మానికి మేలుచేసే విటమిన్లు, ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మానికి లోతైన మాయిశ్చర్‌ని అందిస్తాయి. అలాంటప్పుడు వీటితో సౌందర్య ఉత్పత్తులు చేస్తే ఎలా ఉంటుందని ఆలోచించింది. ముంబయి వెళ్లి సబ్బులు, క్రీముల తయారీ నేర్చుకుంది. ఎన్నో విఫల ప్రయత్నాల తర్వాత విజయం సాధించింది. కానీ పాల సేకరణే కష్టమయ్యేది. దీంతో డాంకీ కమ్యూనిటీలో చేరి సమ స్యను అధిగమించింది. చివరకు 2018లో సబ్బులు, క్రీములు, సీర మ్‌లు, లోషన్లతో 'ఆర్గానికో బ్యూటిఫయింగ్ లైఫ్' అనే స్టార్ట ప్ని ప్రారంభించింది. కొత్త ప్రయత్నం... ఒడుదొడుకులు ఎదురయ్యాయి. అయినా తట్టు కుని నిలబడింది. ఇప్పుడామె ఉత్పత్తులు దేశవ్యాప్తంగా అమ్ము డవుతున్నాయి. గాడిదలు పెంచే వారికే కాదు, మరెందరికో ఉపాధినీ చూపిస్తోంది. ఒకప్పుడు నవ్విన నోళ్లే ఇప్పుడు పూజను అభినందిస్తున్నాయి. 'ప్రతి ఒక్కరి లోనూ ఏదోక ప్రత్యేకత ఉంటుంది. అందుకే ఎవరినీ తక్కువ అంచనా వేయకూడదు' అంటోంది పూజ.

పూజ

(c) eenadu

ప్రజాసేవ వ్యాపారమైంది

- డబ్బులు ఖర్చు చేస్తేనే రాజకీయాల్లో స్థానం
- మండలి వెంకట కృష్ణారావు తెలుగు వైభవ పురస్కార స్వీకారోత్సవ సభలో జస్టిస్ ఎన్.వి.రమణ

ఈనాడు డిజిటల్‌-మచిలీపట్నం, న్యూస్‌టుడే-అవనిగడ్డ: 'ప్రజాసేవ వ్యాపారంగా మారిపోయింది. ఎన్నికల్లో ఎంత ఖర్చుపెడితే.. అధికారంలోకి వచ్చాక అంతకు రెండింతలు సంపాదించుకోవాలన్న ధోరణి పెరిగిపోయింది. ప్రజల్లో నోటుకు ఓటు భావన పోయి సమాజాభివృద్ధికే ఓటు అని చైతన్యవంతులుగా మారితేనే ప్రజాస్వామం నిలబడుతుంది' అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు. మండలి వెంకట కృష్ణారావు తెలుగు వైభవ పురస్కారాన్ని జస్టిస్ ఎన్.వి.రమణకు మండలి వెంకట కృష్ణారావు శతజయంతి సంఘం శనివారం అవనిగడ్డలోని గాంధీక్షేత్రంలో ప్రదానం చేసింది. ఈ సందర్భంగా జస్టిస్ రమణ మాట్లాడుతూ 'యువతను రాజకీయాలకు దూరం చేయడం దేశానికి ప్రమాదకరం. నేటితరం అంతా మనం మన కుటుంబం మాత్రమే అని ఆలోచిస్తున్నారు. ఇంజినీర్లు, డాక్టర్లు అయ్యి, విదేశాలకు పోయి డబ్బు సంపాదనకే పరిమితం అవుతున్నారు. ఎంత సంపాదించినా దాన్ని అనుభవించాలంటే సమాజంలో శాంతిభద్రతలు, సరైన పరిస్థితులు ఉండాలి. అరాచక శక్తులకు అధికారం కట్టబెడితే ప్రశాంత జీవితం గడపడం కష్టమవుతుంది. యువతలో సామాజిక బాధ్యత పెంచి దేశప్రగతి వైపు నడిపించాల్సిన బాధ్యత అందరిపై ఉంది' అని పేర్కొన్నారు.

జస్టిస్ ఎన్.వి.రమణకు పురస్కారం ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్. చిత్రంలో జస్టిస్ ఎన్.వి.రమణ సతీమణి శివమాల, మండలి కుటుంబసభ్యులు

భాషా పరిరక్షణ అందరి బాధ్యత

'మండలి వెంకట కృష్ణారావు చేపట్టిన ప్రతి పదవికే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి. అప్పట్లో ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులకు జీపులు ఉండేవి. కృష్ణారావు మాత్రం ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎక్కడికైనా ఆర్టీసీ బస్సులోనే వెళ్లేవారు. 1973లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయనపై రాళ్లు వేద్దామని సిద్ధంగా ఉన్నాం. అయితే అప్పుడు ఆయన అడిగిన ప్రశ్నలకు మా వద్ద సమాధానాలు లేవు' అని జస్టిస్ ఎన్.వి.రమణ పేర్కొన్నారు. వెంకట కృష్ణారావుతో తన అనుభవాలు.. దివిసీమ ఉప్పెన సమయంలో సేవలు.. ప్రపంచంలోని తెలుగు వారందరినీ ఒకే తాటిపైకి తేవడంలో కృష్ణారావు కృషి గురించి ఆయన కొనియాడారు.

● 'భాషే జాతికి గుర్తింపు.. అది లేకపోతే చరిత్ర, జాతి మనుగడే లేదు. మనం ఎవరని చెప్పేది అదే. తెలుగు భాషను పరిరక్షించాలని కోరుతుంటే కొందరు రాళ్లు వేసే కార్యక్రమాలు చేస్తున్నారు. మాతృభాషను పరిరక్షించుకుంటూనే జీవనం కోసం ఇతర భాషలూ నేర్చుకోవచ్చు. భాషా పరిరక్షణ అందరి బాధ్యత అయితే తెలుగు మరింత పటిష్ఠం అవుతుంది' అని జస్టిస్ రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సి.నారాయణరెడ్డి పద్యాలను ఆలపించారు.

రాజకీయాలు మానేద్దామనుకున్నా

డబ్బులు లేకపోతే పంచాయతీ ఎన్నికల్లో సభ్యుడిగా కూడా ఎన్నికవ్వలేని స్థితికి రాజకీయాలు దిగజారిపోయాయని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేయలేనని రాజకీయాలకు దూరం అవుదామనుకున్నానని గుర్తుచేశారు. ఈ వ్యాఖ్యలకు జస్టిస్ ఎన్.వి.రమణ స్పందిస్తూ 'ఇటీవల ఎన్నికల ముందు బుద్ధప్రసాద్ ఎన్నికల్లో ఖర్చు పెట్టలేనని, తాను రాజకీయాలకు పనికి రానని బాధపడ్డారు. ప్రజాబలం ఉంటే రాజకీయ పార్టీలు వెతుక్కుంటూ వస్తాయని ధైర్యం చెప్పాం. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలవాల్సిన వారే రాజకీయాలను వదిలి వెళ్తామంటే ప్రజాస్వామ్యం చిక్కుల్లో పడుతుందని బుద్ధప్రసాద్ లాంటివారు గుర్తుపెట్టుకోవాలి' అని సూచించారు.

తెలుగులో గొప్ప సాహిత్యం ఉంది

తెలుగులో గొప్ప సాహిత్యం ఉందని.. వేమన, సుమతి, భాస్కర శతకాలు జీవితంలో అనేక విషయాలను నేర్పిస్తాయని మాజీ సీజేఐ జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు. గుంటూరు రూరల్ మండలంలోని ఆర్వీఆర్‌అండ్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డేలో ఆయన మాట్లాడారు. శ్రీశ్రీ మహాప్రస్థానం యువకులకు స్ఫూర్తినిస్తుందని చెబుతూ.. 'మరో ప్రపంచం మరో ప్రపంచం..' కవితను చదివి వినిపించారు. ఎన్టీఆర్ 'నిండు సంసారం' చిత్రంలోని 'ఎవరికీ తలవంచకు..' అనే పాట పాడి యువతలో ఉత్సాహాన్ని నింపారు.

– ఈనాడు, గుంటూరు; న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

ఉడుపి పుత్తిగె మఠంలో నూతనంగా సిద్ధంచేసిన మహా కవ్వాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్

నిర్మలా సీతారామన్‌కు 'భారత లక్ష్మి' ప్రదానం

ఉడుపి, న్యూస్‌టుడే: చారిత్రక ఉడుపి శ్రీకృష్ణ మఠంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు 'భారత లక్ష్మి' పురస్కారాన్ని శనివారం ప్రదానం చేశారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తితో కలిసి శ్రీకృష్ణ మఠంలో వివిధ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. మఠంలోని చంద్రశాలలో కూర్చుని సుధామూర్తి దేవుని సేవకు పూలు కట్టారు. నిర్మలా సీతారామన్ సాధారణ భక్తురాలిగా నైవేద్యపు పాత్రలను శుభ్రం చేశారు. అన్నబ్రహ్మ సన్నిధిలో వంట తయారీలోనూ పాల్గొన్నారు. మహా కవ్వాన్ని ఆవిష్కరించారు. పర్యాయ పుత్తిగె మఠాధిపతి సుగుణేంద్ర తీర్థ స్వామి ఆమెకు 'భారత లక్ష్మి' పురస్కారాన్ని ప్రకటించగా.. అదమారు మఠాధిపతి విశ్వప్రియ తీర్థ స్వామి ఆ పురస్కారాన్ని ఆలయంలో ప్రదానం చేశారు. శ్రీకృష్ణుని సందేశాలను విశ్వవ్యాప్తం చేయడంలో పుత్తిగె మఠం ప్రధాన పాత్ర పోషిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి కొనియాడారు.

'సిందూర్' ఎందుకు ఆపినట్టో?: కాంగ్రెస్

దిల్లీ: పాక్ యుద్ధ విమానాలను కూల్చేశామని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ బెంగళూరులో చేసిన ప్రకటనపై కాంగ్రెస్ స్పందించింది. అంత విజయవంతంగా సాగుతున్న 'ఆపరేషన్ సిందూర్'ను మే 10న ఎందుకు నిలిపివేశారో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వివరణ ఇవ్వాలని డిమాండు చేసింది. ఎయిర్ చీఫ్ మార్షల్ చేసిన ప్రకటన అసలు "ఆపరేషన్ సిందూర్"ను అకస్మాత్తుగా మే 10న ఎందుకు ఆపారా అన్న విస్మయం కలిగిస్తోంది" అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

రోజుకో సూక్తి.. 57 ఏళ్లుగా కొనసాగుతున్న స్ఫూర్తి!

బోర్డుపై సూక్తులు రాస్తున్న శ్రీమన్నారాయణ, కోటేశ్వరరావు

పేర్ల పిచ్చయ్య

పేర్ల పిచ్చయ్య.. ఒంగోలు గాంధీ రోడ్డులో ఆటోమొబైల్ షాపు నిర్వహించేవారు. ఆధ్యాత్మిక చింతన కలిగిన ఆయన సమాజంలో సానుకూల ధోరణి పెంపొందించాలన్న లక్ష్యంతో తన దుకాణం ఎదుట ఓ బోర్డు ఏర్పాటు చేసి దానిపై రోజుకో సూక్తి రాసేవారు. 1968లో ఈ క్రతువు ప్రారంభించారు. రామాయణ, భారత, భాగవతాలు, ఖురాన్, బైబిల్, రామకృష్ణ మిషన్ ప్రచురించే పుస్తకాలతో పాటు.. పత్రికల్లో వచ్చే మంచి మాటలు, నీతివాక్యాలు, సూక్తులను ఓ పుస్తకంలో రాసుకునేవారు. వాటిలో నుంచి రోజుకో దానిని బోర్డుపై రాసేవారు. ఆ సూక్తి ఎక్కడి నుంచి తీసుకున్నారో కూడా దిగువన తెలియజేసేవారు. పిచ్చయ్య 2001లో మృతిచెందారు. అయినప్పటికీ.. ఆయన స్ఫూర్తిని వారి కుమారులు శ్రీమన్నారాయణ, కోటేశ్వరరావు నేటికీ కొనసాగిస్తున్నారు. 57 ఏళ్లుగా నిరాటంకంగా ఈ ప్రక్రియ కొనసాగుతుండటం విశేషం.

– ఈనాడు, ఒంగోలు; న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఆక్వా రంగంపై అమెరికా బాదుడు!

ఈనాడు, అమరావతి: అమెరికా సుంకాల బాదుడుతో ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రంగ భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతోంది. అన్ని సుంకాలు కలిపి గతంలో 16.52% ఉంటే ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యాక ఇప్పటికే 34.73 శాతానికి పెంచేశారు. ఆగస్టు 27 నుంచి మరో 25% పెంచి ఏకంగా 59.73% చేస్తానని ప్రకటించారు. ఇలాగైతే రొయ్యల దిగుమతుల్లో కీలకంగా ఉన్న అమెరికా మార్కెట్‌ను వదులుకోవాల్సి వస్తుందనే ఆందోళన వ్యాపారుల్లో మొదలైంది. కొత్తగా రొయ్య సాగు చేస్తే కొంటారా? లేదా? కొంటే ఏ ధరకు అనే కలవరం రైతుల్ని వెంటాడుతోంది. ప్రస్తుతం ప్రాసెసింగ్ ప్లాంట్ల సామర్థ్యం మేరకు రొయ్యల సరఫరా లేకున్నా ధరల్లో కోత మొదలైంది. నెల కిందటితో పోలిస్తే కిలోకు సగటున రూ.35 నుంచి రూ.50 వరకు తగ్గిందని రైతులు పేర్కొంటున్నారు.

అమెరికా ప్రభావం ఎక్కువే

2023-24లో దేశం నుంచి 7.16 లక్షల టన్నుల రొయ్యలు ఎగుమతి అయితే అందులో 2.98 లక్షల టన్నులు అమెరికాకే వెళ్లాయి. మిగిలిన దేశాలతో పోలిస్తే ధర కూడా ఎక్కువగా (కిలోకు సగటున రూ.650 పైగా) లభిస్తుంది.

● అమెరికాకు మన దేశం ఎగుమతి చేసే రొయ్యల్లో సుమారు 50% ఆంధ్రప్రదేశ్ నుంచే వెళ్తాయి. ఫలితంగా అమెరికా సుంకాల ప్రభావం మన రైతులపైనే అధికంగా ఉంటుంది. మన రాష్ట్రంలో 2.54 లక్షల ఎకరాల్లో రొయ్యల చెరువులున్నాయి. వెనామీ, బ్లాక్‌టైగర్ రకాలు ఉత్పత్తి చేస్తున్నారు.

ఈక్వెడార్ నుంచి అమెరికాకు రికార్డు స్థాయిలో ఎగుమతులు

అమెరికా మార్కెట్లో.. ఆంధ్రప్రదేశ్‌కు ఈక్వెడార్ నుంచి తీవ్ర పోటీ ఎదురవుతోంది. నాలుగేళ్లుగా ఈ పరిస్థితి ఉన్నా.. 2025లో ఈక్వెడార్ నుంచి అమెరికాకు ఎగుమతులు రికార్డు స్థాయికి చేరాయి. జనవరి- జూన్ మధ్య 7.19 లక్షల టన్నుల రొయ్యలు ఎగుమతయ్యాయి. 2024 ప్రథమార్ధంతో పోలిస్తే ఎగుమతుల పరిమాణం 17% పెరిగింది.

ఏ దేశంపై ఎంత సుంకం?

దేశం	యాంటీ డంపింగ్ డ్యూటీ	కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ	సుంకం	మొత్తం
ఈక్వెడార్	0	3.78	10	13.78
ఇండియా(ప్రస్తుతం)	3.96	5.77	25	34.73
ఇండోనేసియా	3.90	3.78	32	35.90
థాయ్‌లాండ్	0	0	36	36.00

ఇదీ అమెరికా సుంకాల బాదుడు

కాలం	యాంటీ డంపింగ్ డ్యూటీ	కౌంటర్ వెయిలింగ్	సుంకం	మొత్తం
ఏప్రిల్ 9 ముందు	2.49	5.77	8.26	16.52
ఏప్రిల్ 9 నుంచి	3.96	5.77	10.00	19.73
ఆగస్టు 7 నుంచి	3.96	5.77	25.00	34.73
ఆగస్టు 27 నుంచి	3.96	5.77	50.00	59.73

● ఈక్వెడార్‌పై అమెరికా సుంకాల భారం తక్కువే. ప్రతీకార సుంకాల ప్రభావమూ లేదు. అమెరికాకు బాగా దగ్గరగా ఉండటంతో రవాణా ఖర్చులూ తక్కువే.

● వియత్నాంపై పన్ను భారం ఎక్కువగా ఉన్నా.. ఆ దేశం అమెరికా నుంచి ప్రత్యామ్నాయ మార్కెట్లు వెతుకుతోంది. అక్కడి నుంచి విలువ ఆధారిత ఉత్పత్తుల ఎగుమతులు అధికం.

భాగస్వాములతో చర్చిస్తున్నాం

– ఆనం వెంకటరమణారెడ్డి, వైస్‌ఛైర్మన్, అప్సడా

అమెరికా సుంకాల ప్రభావం, ఈక్వెడార్ అంశంపై ఎగుమతి వ్యాపారులు, భాగస్వాములతో శనివారం సమావేశం నిర్వహించాం. బుధవారం మరోసారి చర్చించాలని నిర్ణయించాం. ఇప్పటికే దాణా ధర తగ్గింపు దిశగా చర్యలు తీసుకున్నాం. రొయ్యల ధరలు తగ్గకుండా చూస్తున్నాం.

ట్రాలీ.. చక్రాల బాహుబలి!

ఏలూరు జిల్లా ఉంగుటూరు వద్ద జాతీయ రహదారిపై శనివారం కనిపించిన 138 చక్రాల ట్రాలీ ఇది. అంతపెద్ద ట్రాలీని చూసి స్థానికులు, వాహనదారులు ఆశ్చర్యపోయారు. ట్రాలీకి 128, ఇంజిన్‌కు మరో 10 చక్రాలు ఉన్నాయి. హైదరాబాద్ ధర్మల్ సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి కాకినాడలోని కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు డబ్ల్యూహెచ్ ఎక్స్ఛేంజర్ అనే భారీ యంత్ర పరికరాన్ని తరలిస్తోంది. ట్రాలీని రోడ్డు పక్కన నిలిపి ఇంజిన్ పెట్రోలు బంకుకు వెళ్లినప్పుడు తీసిన చిత్రం ఇది.

– ఈనాడు, ఏలూరు; న్యూస్‌టుడే, ఉంగుటూరు

ఈఎన్‌సీ శ్రీనివాస్‌పై ఈ ప్రభుత్వంలోనూ తగ్గని ప్రేమ

గతంలో పట్టుబడిన ఏసీబీ కేసులో క్లీన్‌చిట్

ఈనాడు, అమరావతి: గుత్తేదారు నుంచి రూ.5 కోట్ల లంచం డిమాండ్ చేసి, ఏసీబీ అధికారులకు పట్టుబడిన గిరిజన సంక్షేమశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) సబ్బవరపు శ్రీనివాస్‌పై కూటమి ప్రభుత్వంలోనూ ప్రేమ తగ్గడం లేదు. ఈ నెలాఖరులో ఉద్యోగ విరమణ చేయనున్న ఆయనకు మళ్లీ అదే పోస్టులో కొనసాగింపు ఇచ్చేందుకు అధికారులు తతంగమంతా పూర్తి చేశారు. గతంలో విశాఖ ఎస్ఈ కార్యాలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఉన్నప్పుడు ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని నమోదైన కేసులో క్లీన్‌చిట్ ఇస్తూ ఇటీవల జీవో జారీ చేశారు. ఈ కేసు నుంచి బయటపడిన తర్వాతే శ్రీనివాస్ తన సర్వీస్ కొనసాగింపునకు సంబంధించిన దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది.

ఇంటి వద్దే సర్వీస్ రిజిస్టర్

వైకాపా హయాంలో శ్రీనివాస్ ఓ గుత్తేదారుతో కలిసి అనధికారికంగా పలు కాంట్రాక్ట్ పనులు చేపట్టారనే చర్చ నడుస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దీనికి చెక్ పెట్టేందుకు ప్రయత్నించినా ఉత్తరాంధ్రకు చెందిన ఓ ప్రజాప్రతినిధి అండగా నిలిచారని సమాచారం. సంబంధిత పనుల్ని గుత్తేదారులు సరిగ్గా చేయకపోయినా అక్కడి అధికారులు మిన్నకుండాల్సిందే. ఎవరైనా నోరు తెరిస్తే శ్రీనివాస్ వేధింపులకు పాల్పడేవారు. గతంలో ఏసీబీకి చిక్కిన కేసులో సస్పెన్షన్ కాలానికి సంబంధించిన వివరాలు సర్వీస్ రిజిస్టర్‌లో నమోదు కాకుండా మతలబు చేశారని తెలిసింది. ఇదంతా బయటకు తెలియకుండా కార్యాలయంలో ఉండాల్సిన రిజిస్టర్‌ను ఇంటి వద్దనే పెట్టుకుంటారని శాఖలో చర్చ నడుస్తోంది.

వైకాపా వాళ్లు దళితులపై దాడులు ఆపడం లేదు

తెదేపా ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

ఈనాడు, అమరావతి: అధికారంలో ఉన్నప్పుడు దళితులపై దాడులు చేసిన వైకాపా వాళ్లు.. ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా తీరు మార్చుకోవడంలేదని తెదేపా ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మండిపడ్డారు. తిరుపతిలో దళిత యువకుడు పవన్‌పై వైకాపా నేత భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుల దాడిని తీవ్రంగా ఖండించారు. నిందితుల్ని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

పలు రూట్లలో రైళ్ల రద్దు

గుంటూరు, (పట్నంబజారు), న్యూస్‌టుడే: పెదవడ్లపూడి, దుగ్గిరాల, తెనాలి, చుండూరు మార్గాల్లో మూడోలైను రైల్వే పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేసినట్టు మండల రైల్వే అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10 నుంచి 24 వరకు విజయవాడ నుంచి గుంటూరు వెళ్లే రైలు (67229), గుంటూరు నుంచి రేపల్లె వెళ్లేది (67223), రేపల్లె నుంచి తెనాలి వెళ్లేది (67224), గుంటూరు నుంచి విజయవాడ వెళ్లేది (67230) రద్దయ్యాయి. ఈ నెల 10 నుంచి 19 వరకు రేపల్లె నుంచి గుంటూరు వెళ్లే 67250 నంబరు రైలు రద్దైంది.

విదేశీ వర్సిటీలు వస్తున్నాయ్!

- భారత్‌లో క్యాంపస్‌ల ఏర్పాటుకు ఇప్పటికే 14 విద్యాసంస్థలకు అనుమతి
- ముంబయి, దిల్లీ, అహ్మదాబాద్, బెంగళూరు, గురుగ్రామ్, చెన్నైలలో ఏర్పాటు

ఈనాడు, హైదరాబాద్: దేశంలో క్యాంపస్‌ల ఏర్పాటుకు విదేశీ విశ్వవిద్యాలయాలు పెద్దసంఖ్యలో తరలివస్తున్నాయి. ఇంతవరకు మొత్తం 14 వర్సిటీలకు యూజీసీ పచ్చజెండా ఊపింది. వాటిలో ఐదింటికి ఇటీవలే కేంద్ర విద్యాశాఖ 'లెటర్ ఆఫ్ ఇంటెంట్' జారీచేసింది. వీటిలో 2 వర్సిటీలు గత విద్యాసంవత్సరమే తరగతులను ప్రారంభించగా.. ఈ ఏడాది మరో వర్సిటీ ప్రారంభించనుంది. తొలుత అహ్మదాబాద్ గిఫ్ట్ సిటీకే 2 వర్సిటీలు రాగా.. ఇప్పుడు దేశంలోని పలు నగరాల్లో నెలకొల్పేందుకు మరిన్ని ముందుకొస్తున్నాయి.

విదేశాలకు వెళ్లిపోకుండా..

ఏటా దేశం నుంచి 4.5 లక్షల మంది భారతీయ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా విదేశీవిద్యకు వెళుతున్నారు. ప్రధానంగా అమెరికా, కెనడా, యూకే, ఆస్ట్రేలియా దేశాలకు వెళ్లేందుకు ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు. ఈ సంఖ్య ఏటేటా పెరుగుతోంది. ఇక్కడికే ఆ వర్సిటీలొస్తే తక్కువఖర్చుతో చదువుకోవచ్చని, కొంతవరకు విదేశాలకు తరలిపోకుండా నిరోధించవచ్చని జాతీయ నూతన విద్యావిధానం-2020 సిఫారసు చేసింది. నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాసంస్థల మధ్య పోటీకూడా పెరుగుతుందన్నది ఉద్దేశం. ఈ మేరకు ప్రపంచ ఓవరాల్/ సబ్జెక్ట్ర్యాంకింగ్‌లో 500లో పుఉన్న వర్సిటీలకు లేదా ర్యాంకింగ్‌లో పాల్గొనకుండా ఆ దేశంలో మంచి గుర్తింపు పొందిన, ప్రతిష్ఠాత్మక వర్సిటీలకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించారు.

● 2023 ఫిబ్రవరిలో విదేశీ వర్సిటీల క్యాంపస్‌ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ జారీచేసింది. మరుసటి ఏడాదే ఆస్ట్రేలియాకు చెందిన డైకిన్, వోల్లోంగాంగ్ వర్సిటీలు అహ్మదాబాద్‌లోని గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్ సిటీ(గిఫ్ట్)లో తరగతులు ప్రారంభించాయి.

● ఈ ఏడాది యూకేకు చెందిన సౌతాంప్టన్ వర్సిటీ గురుగ్రామ్‌లో తరగతులను ప్రారంభించనుంది. మరికొన్ని 2026-27, 2027-28ల్లో తరగతులకు శ్రీకారం చుట్టనున్నాయి.

● మొత్తం 14 వర్సిటీల క్యాంపస్‌లకు అనుమతి ఇవ్వగా.. వాటిలో ఒక్క ముంబయిలోనే 6 ఏర్పాటు కానున్నాయి. మరో 3 దిల్లీ చుట్టుపక్కల రానున్నాయి. అహ్మదాబాద్ గిఫ్ట్ సిటీలో ఇప్పటికే 2 ఏర్పాటుకాగా.. బెంగళూరులో 2, చెన్నైలో 1 చొప్పున ఏర్పాటుకు ముందుకొచ్చాయి.

● దేశంలోని ప్రధాన నగరాలకు సంబంధించి ఇంతవరకు కోల్‌కతా, హైదరాబాద్‌లలో ఏర్పాటుకు వర్సిటీలు ముందుకు రాలేదు. 'తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఎక్కువ మంది పీజీ చదివేందుకు విదేశాలకు వెళుతున్నా.. అక్కడే ఉద్యోగాలు చేస్తూ స్థిరపడాలని భావిస్తున్నారు. ఆర్థికంగా స్తోమత ఉన్నవారు అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు దిల్లీ, చెన్నై, బెంగళూరు తదితర నగరాలకు పంపిస్తున్నారు. ఒకవేళ ఇక్కడ నెలకొల్పినా ఇంజినీరింగ్, వైద్య విద్య అయితేనే డిమాండ్ ఉంటుంది. ఇలాంటి ఎన్నో అంశాలను ఆయా సంస్థలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటాయి' అని ఆచార్యులు కొందరు విశ్లేషిస్తున్నారు. మలేసియాకు చెందిన లింకన్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటుకు ఆసక్తిగా ఉందని వార్తలొచ్చినా ఇప్పటివరకు అది కార్యరూపం దాల్చలేదు.

అనుమతి పొందిన విదేశీ వర్సిటీలు, క్యాంపస్‌లు ఏర్పాటుచేసే నగరాలివీ..

విశ్వవిద్యాలయం	దేశం	నగరం
యూనివర్సిటీ ఆఫ్ సౌతాంప్టన్	యూకే	గురుగ్రామ్
యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్	యూకే	బెంగళూరు
యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్	యూకే	ముంబయి
యూనివర్సిటీ ఆఫ్ యార్క్	యూకే	ముంబయి
యూనివర్సిటీ ఆఫ్ అబెర్డీన్	యూకే	ముంబయి
ఐఈడీ డిజైన్ ఇన్‌స్టిట్యూట్	ఇటలీ	ముంబయి
ఇల్లినోయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ	అమెరికా	ముంబయి
లా ట్రోబ్ యూనివర్సిటీ	ఆస్ట్రేలియా	బెంగళూరు
విక్టోరియా యూనివర్సిటీ	ఆస్ట్రేలియా	దిల్లీ (ఎన్‌సీఆర్)
యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్రన్ సిడ్నీ	ఆస్ట్రేలియా	గ్రేటర్ నోయిడా
వెస్ట్రన్ ఆస్ట్రేలియా యూనివర్సిటీ	ఆస్ట్రేలియా	చెన్నై, ముంబయి
డైకిన్, వోల్లోంగాంగ్ వర్సిటీలు	ఆస్ట్రేలియా	గాంధీనగర్ గిఫ్ట్ సిటీ

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుతో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు నది రూపు మారనుందిలా...

ప్రపంచంలోనే ఎత్తయిన ఐకానిక్ టవర్

హైదరాబాద్‌లోని గాంధీ సరోవర్ వద్ద నిర్మాణం

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీని ప్రపంచ స్థాయి ఆధునిక ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. నగరంలో మరో ఆర్థిక చక్రాన్ని సృష్టించేలా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనుంది. ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చేలా నగరానికి 'గేట్ వే ఆఫ్ హైదరాబాద్' పేరిట ముఖద్వారం నిర్మించనుంది. తొలిదశలో హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ (గాంధీ సరోవర్) వరకు 9 కి.మీ. మేర అభివృద్ధి చేయనుంది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఔటర్ రింగు రోడ్డుపైకి వెళ్లే మార్గం వద్ద గేట్ వేను నిర్మించనుంది. కిస్మత్‌పుర నుంచి బాపూఘాట్ వరకు మూసీ నదీ తీరాన్ని అభివృద్ధి చేస్తారు. ఈ మార్గంలో కన్వెన్షన్ సెంటర్లు ఇతరత్రా ప్రాజెక్టులు నెలకొల్పుతారు. దీంతోపాటు గాంధీ సరోవర్ వద్ద ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన 'ఐకానిక్ టవర్' నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టు ప్రణాళికలను వెంటనే పూర్తి చేసి, రెండు నెలల్లో టెండర్లు పిలవాలని పుర పాలక అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

ఓ వైపు ఎకోథీమ్ పార్కు.. మరోవైపు ఐకానిక్ టవర్..

వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా గేట్ వే ఆఫ్ హైదరాబాద్‌ను ప్రభుత్వం నిర్మించనుంది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణకు ఆర్థికశక్తి ఇచ్చేలా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో వివిధ అంశాలు చేర్చుతోంది. ఓఆర్ఆర్‌కు ఒకవైపు ఎకోథీమ్ పార్కు అభివృద్ధి, మరోవైపు బాపూఘాట్ సమీపంలో భారీ ఐకానిక్ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తోంది. వీటి డిజైన్లు సిద్ధం చేస్తోంది. గాంధీ సరోవర్ సమీపంలోని ఎకోథీమ్ పార్కు, ఐకానిక్ టవర్లకు చేరుకునేలా ప్రయాణాల కోసం ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని సీఎం ఇప్పటికే అధికారులకు సూచించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ప్రపంచస్థాయి జోన్‌గా అందరినీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందించాలని నిర్దేశించారు.

భారత్ ఎవరికీ తలవంచదు

- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

ఇంటర్నెట్ డెస్క్: భారత్ ఎవరి ముందూ తల వంచబోదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టంచేశారు. భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాలను గురించి అడిగిన ఓ ప్రశ్నకు సమాధానం చెబుతూ "సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం భారత్‌కు అలవాటే" అని బదులిచ్చారు. దృఢమైన ఆత్మవిశ్వాసంతో, బలమైన ఆర్థిక వ్యవస్థతో భారత్ విజేత కాబోతోందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రపంచ దేశాలు తమ వాణిజ్య మార్గాలను, సహచరులను మార్చుకోవడం కొత్త కాదని పేర్కొన్నారు. భారత్ ఏటా ఆరున్నర శాతం వృద్ధి సాధిస్తోందని, మరింత వేగవంతంగా వృద్ధి చెందడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. దేశం గత సంవత్సరం కంటే ఈ ఏడాది ఎక్కువ ఎగుమతులు చేస్తుందనే నమ్మకం తనకుందని తెలిపారు. మన దేశ ఎగుమతులు, దిగుమతులపై ఎవరూ ప్రభావం చూపలేరని తెలిపారు. దేశ కరెన్సీ, విదేశీ మారక నిల్వలు, స్టాక్ మార్కెట్లు బలంగా ఉన్నా

సంథాలీ తెగలో కట్నమడిగితే వెలే

ఈటీవీ భారత్: ఝార్ఖండ్‌లోని గిరిడీహ్ జిల్లాలో గల సంథాలీ గిరిజన తెగ.. మహిళలను గౌరవించడంలో ఇతర సమాజాలకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఈ తెగలో అబ్బాయి ఎంత ఉన్నతస్థితిలో ఉన్నా వరకట్నం అడిగితే సామాజిక బహిష్కరణ శిక్ష విధిస్తారు. వివాహ సమయంలో వరుడి తరపు నుంచే అమ్మాయి కుటుంబానికి కానుకలు ఇస్తారు. బారాత్, విందుల ఖర్చునూ వరుడే భరించాలి. వధువు సోదరుడికి జత ఎద్దును కానుకగా ఇచ్చే 'తిక్లా - డంగర' సంప్రదాయం కూడా తమ సమాజంలో ఉన్నట్లు సంథాలీ గిరిజన తెగకు చెందిన సికందర్ హెంబ్రామ్ తెలిపారు.

కొత్తదొంగలా ఉన్నాడే!

ఇంటర్నెట్ డెస్క్: బహిరంగ ప్రదేశాల్లో వైన్‌స్నాచింగు వంటి ప్రయత్నాలు విఫలమైతే.. సాధారణంగా దొంగలు ఆ ప్రాంతం నుంచి ఉడాయిస్తారు. థాయిలాండ్‌లో ఓ మహిళ మార్కెట్లో నడిచిపోతుండగా ముఖానికి మాస్కు, హెల్మెటు పెట్టుకొన్న దొంగ ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లడానికి ప్రయత్నించాడు. వెంటనే అప్రమత్తమైన మహిళ తెగిన గొలుసును పట్టుకొని చాకచక్యంగా అతడి నుంచి తప్పించుకొంది. ఏమి జ్ఞానోదయమైందో తెలియదు కానీ.. ఆ దొంగ వెంటనే దగ్గరకు వచ్చి రెండు చేతులు జోడించి ఆమెను క్షమాపణ కోరాడు. షాక్ నుంచి తేరుకొన్న మహిళ.. అతడిపై జూలిపడి బ్యాగులో నుంచి 100 బాట్‌లు (రూ.270) తీసి చేతిలో పెట్టింది.

సింగపూర్ పోలీసుల తలైవా నడక

సింగపూర్: తమిళ అభిమానులు 'తలైవా' అని పిలుచుకొనే ప్రముఖ నటుడు రజనీకాంత్‌కు విదేశాల్లోనూ ఎంతో ఆదరణ ఉంది. తాజాగా సింగపూర్ నేషనల్ డే కవాతు సందర్భంగా అక్కడి పోలీసులు రూపొందించిన ప్రత్యేక వీడియో 'రీలు' ఈ విషయాన్ని మరోసారి చాటిచెప్పింది. త్వరలో విడుదల కానున్న రజనీ తాజా చిత్రంలోని 'పవర్‌హౌస్' పాటకు సింగపూర్ పోలీసులు ఒకరి తర్వాత మరొకరు తలైవా తీరులో స్టైలుగా చకచకా నడుస్తూ పోజులిస్తున్న దృశ్యాల వీడియో వైరల్‌గా మారింది.

దిల్లీ స్కూళ్లలో మూడేళ్లకోసారే ఫీజుల పెంపు

ఈనాడు, దిల్లీ: ప్రైవేటు, ఎయిడెడ్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణ కోసం దిల్లీలోని భాజపా ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొచ్చింది. 'ద దిల్లీ స్కూల్ ఎడ్యుకేషన్ (ట్రాన్స్‌పరెన్సీ ఇన్ ఫిక్సేషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఫీజ్) బిల్లు-2025'కి అసెంబ్లీ తాజాగా ఆమోద ముద్ర వేసింది. దీని ప్రకారం పాఠశాలల యాజమాన్యాలు మూడేళ్లకోసారే ఫీజులను పెంచడానికి వీలుంటుంది. పాఠశాల స్థాయి ఫీజుల నియంత్రణ కమిటీ ఆమోదించినంత మేరకే వాటి పెంపు ఉంటుంది. ఈ చట్టం దిల్లీ పరిధిలోని అన్ని ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలలకు వర్తిస్తుంది. వాటికి గుర్తింపు ఉందా.. లేదా.. అన్న నిబంధనతో సంబంధం లేదు. ప్రభుత్వం ద్వారా రాయితీ ధరల్లో భూములు తీసుకొని ఏర్పాటు చేసిన మైనారిటీ సంస్థలూ దీని పరిధిలోకి వస్తాయి.

పూర్తి వివరాలు www.eenadu.net లో..

భారత్ భయపడదు

- ట్రంప్ బెదిరింపులపై వెంకయ్యనాయుడి వ్యాఖ్య

ఈనాడు, దిల్లీ: మన దేశంపై అమెరికా 50% టారిఫ్‌లు విధించడంతోపాటు, భారత్‌ది 'నిర్జీవ ఆర్థిక వ్యవస్థ'గా అభివర్ణించడాన్ని పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు తీవ్రంగా ఖండించారు. అమెరికా అధ్యక్షుడి ప్రకటనలు పత్రికల్లో పతాక శీర్షికలు (హెడ్ లైన్లు) కావచ్చేమోకానీ అవేమీ మనకు డెడ్‌లైన్‌లు కాబోవని స్పష్టంచేశారు. శనివారం సాయంత్రం భారతరత్న ఎం.ఎస్.స్వామినాథన్ శతజయంతి ఉత్సవాల ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. "అమెరికా అధ్యక్షుడి ప్రకటనకు భిన్నంగా వాస్తవాలు ఉన్నాయి. భారత్ ఇప్పుడు 6.5-7% వార్షిక వృద్ధిరేటుతో పురోగమిస్తోంది. రష్యా నుంచి అమెరికా యురేనియం, ఎరువులను; యూరోపియన్ యూనియన్ దేశాలు ముడిచమురును నిరంతరం దిగుమతి చేసుకుంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారత్‌ను తప్పుబట్టడం అమెరికా వాణిజ్య విధాన నిజాయతీ, నిష్పాక్షికతను ప్రశ్నార్థకంగా మార్చింది. మన ప్రభుత్వం దేశ వ్యూహాత్మక ప్రయోజనాలు, ఇంధన భద్రతకు కట్టుబడి ఉంటుంది. ఎవరి బెదిరింపులకూ భయపడే ప్రశ్నే ఉండదు. బెదిరింపులు భారత్‌పై పనిచేయవు" అని పేర్కొన్నారు.

భారతీయ వ్యవసాయరంగం నిజంగా మారాలనుకుంటే అది కచ్చితంగా స్వామినాథన్ చూపిన దారిలో నడవాలని వెంకయ్యనాయుడు సూచించారు. కార్యక్రమంలో స్వామినాథన్ కుమార్తెలు సౌమ్యా స్వామినాథన్, నిత్యారావు సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

స్వామినాథన్ ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న వెంకయ్యనాయుడు, సౌమ్యా స్వామినాథన్

ప్రధానితో భేటీ

దిల్లీకొచ్చిన వెంకయ్యనాయుడు ప్రధాని మోదీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రధాని అధికార నివాసంలో వీరి సమావేశం జరిగింది. భారత్-అమెరికా సంబంధాలు, ట్రంప్ టారిఫ్‌ల ప్రభావం గురించి వారిమధ్య చర్చ జరిగినట్లు సమాచారం. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, కార్మికశాఖమంత్రి మన్‌సుఖ్ మాండవీయ తదితరులు వెంకయ్యను ఇక్కడి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. భాజపా-ఆరెస్సెస్‌ల సమన్వయకర్త అరుణ్ కుమార్, దిల్లీలోని వివిధ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న పలువురు విద్యార్థినులు ఆయన్ను కలిసి రాఖీలు కట్టారు.

వాడిన ఆవనూనెతో విమాన ఇంధనం!

దిల్లీ: వాడిన ఆవనూనె నుంచి 'సస్టైయినబుల్ ఏవియేషన్ ఫ్యూయెల్' (ఎస్ఏఎఫ్) పేరుతో వైమానిక ఇంధన మిశ్రమాన్ని పానీపత్‌లోని ఇండియన్ ఆయిల్ చమురుశుద్ధి కర్మాగారం తయారు చేసింది. విమానయానంలో కర్బన ఉద్గారాల తగ్గింపునకు ఇది దోహదం చేస్తుందని స్విట్జర్లాండ్‌కు చెందిన 'కొటెక్నా' సంస్థ పేర్కొంది. 2027 నాటికి 1% అంతర్జాతీయ విమానాల ఇంధనంలో ఎస్ఏఎఫ్‌ను మేళవించాలని, 2028 కల్లా దీన్ని 2 శాతానికి పెంచాలని భారత్ కృషిచేస్తోంది.

యాంటీ బయాటిక్ రెసిస్టెన్స్‌కు విరుగుడు!

దేహ్రాదూన్: యాంటీ బయాటిక్ ఔషధాల మితిమీరిన వాడకంతో కలిగే యాంటీ బయాటిక్ రెసిస్టెన్స్ అనే ప్రమాదకర ఆరోగ్య పరిస్థితికి పరిష్కారంగా ఐఐటీ- రూర్కీ పరిశోధకులు కొత్త ఔషధ రసాయనాన్ని కనుగొన్నారు. కాంపౌండ్ 9బీ అనే ఈ ఔషధం మందుల ప్రభావానికి లొంగని వ్యాధికారక బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా పనిచేస్తుందని ఒక ప్రకటన తెలిపింది. ఐఐటీ- రూర్కీకి చెందిన బయోసైన్సెస్, బయో ఇంజనీరింగ్ విభాగం నుంచి రంజనా పతానియా ఈ పరిశోధనకు నేతృత్వం వహించారు. కాంపౌండ్ 9బీని మెరోపెనెమ్ అనే యాంటీ బయాటిక్‌తో కలిపి వాడినప్పుడు ఆ సంయోగం క్లెబ్సియెల్లా న్యూమోనియే అనే బ్యాక్టీరియాపై బలమైన ప్రభావం చూపినట్టు ఈ పరిశోధక బృందం కనుగొంది.

మధుర బంధాలు మాసిపోరాదులే..

60 ఏళ్ల క్రితం విడిపోయి.. రక్షాబంధన్ వేళ కలిశారు

ఈటీవీ భారత్: తొమ్మిదేళ్ల ప్రాయంలో తప్పిపోయిన చిట్టిచెల్లెలు బాలేశ్‌దేవి 69 ఏళ్ల మహిళగా కనిపించడంతో అన్నయ్య జగదీశ్ సింగ్ ఆనందానికి అవధుల్లేవు. రక్షాబంధన్ వేళ భావోద్వేగభరిత వాతావరణంలో అన్న చేతికి ఆమె రాఖీ కట్టి ఆశీర్వాదం అందుకొంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బిజ్నోర్ పట్టణ సమీప కంభోర్ గ్రామం ఈ అపూర్వ కలయికకు వేదికగా నిలిచింది. 60 ఏళ్ల కిందట.. మేలాలో గంగాస్నానానికి కుటుంబంతో కలిసి వెళ్లిన బాలేశ్‌దేవి తప్పిపోయింది. ఓ మహిళ ఆమెను చేరదీసి ఫరూఖాబాద్‌కు తీసుకువెళ్లింది. అక్కడే ఓ వ్యక్తిని పెళ్లాడిన బాలేశ్‌దేవి ఫలానాచోట తన కుటుంబం ఉందని భర్తకు పలుమార్లు చెప్పినా ఆయన పట్టించుకోలేదు. ఆర్మీలో పని చేస్తున్న మనవడు ప్రశాంత్ తన నానమ్మను ఆమె పుట్టినింటివారితో కలిపే బాధ్యత తీసుకున్నాడు. కంభోర్ గ్రామానికి వెళ్లి జగదీశ్‌సింగ్ కుటుంబాన్ని కలుసుకొని, నానమ్మతో వీడియో కాల్ మాట్లాడించాడు. ఇరువైపులా భావోద్వేగాలు ఉప్పొంగాయి. జగదీశ్‌సింగ్ ఫరూఖాబాద్‌కు వెళ్లి, రాఖీ పండుగ కోసం తన చెల్లెలు బాలేశ్‌దేవిని కంభోర్‌కు తీసుకొచ్చారు.

పాక్ జైల్లో తమ్ముడు.. రాఖీ పంపిన సోదరి

మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్‌కు చెందిన సంఘమిత్ర పాకిస్థాన్ జైలులో మగ్గిపోతున్న తన సోదరుడు ప్రసన్నజిత్‌కు రాఖీ కట్టేందుకు 14 ఏళ్లుగా ఎదురుచూస్తోంది. బీఫార్మసీ విద్యార్థి ప్రసన్నజిత్ కొన్నేళ్ల క్రితం ఉన్నపళంగా అదృశ్యమయ్యాడు. కుటుంబం ఎంత వెదికినా జాడ తెలియలేదు. 2021లో పాక్ జైలు నుంచి విడుదలైన ఓ భారత ఖైదీ ద్వారా ప్రసన్నజిత్ లాహోర్ చెరలో ఉన్నట్లు తెలిసింది. పాక్‌లోకి అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నించాడని.. అధికారులు అదుపులోకి తీసుకొన్నట్లు ఆ వ్యక్తి తెలిపాడు. నాటి నుంచీ తన సోదరుడిని విడిపించాలని కోరుతూ సంఘమిత్ర ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతోంది. తమ తండ్రి చనిపోయాడని.. తల్లి అనారోగ్యంతో ఉందని చెబుతున్న ఆమె భారత ప్రభుత్వం జోక్యం చేసుకొని తన సోదరుడిని విడిపించాలని కోరుతోంది. లాహోర్ జైల్లో ఉన్న సోదరుడికి రాఖీ పంపుతున్నట్లు తెలిపింది.

అదే మీ ఏకైక లక్ష్యం కావాలి

మీరు విద్యార్థి అయినా, ఉద్యోగి అయినా, వ్యాపారం చేస్తున్నా, రాజకీయాల్లో ఉన్నా, క్రీడాకారులైనా, మీ రంగమేదైనా.. ఒకే ఒక్క విషయాన్ని మీ ఏకైక లక్ష్యంగా పెట్టుకోండి. అదేంటంటే.. నిన్నటికన్నా ఈరోజు మీరు మెరుగ్గా ఉండేలా చూసుకోవడం. నిరంతరం నేర్చుకోవడంపై దృష్టి పెట్టడమే ఇందుకు మార్గం.

– జేమ్స్ జంగ్, గ్రేట్ స్ట్రాటజిస్ట్

చైనా మాంజాతో బైకర్ మృతి

జమ్ము: ద్విచక్ర వాహనంపై వెళుతున్న రాజిందర్ కుమార్ (25) అనే యువకుడు గాలిపటాలకు వాడే చైనా మాంజా తగిలి గొంతు కోసుకుపోవడంతో మరణించాడు. జమ్మూకశ్మీర్‌లోని ఉధంపుర్ జిల్లాలో శనివారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదుచేసి, నిందితుల కోసం గాలిస్తున్నారు.

ఆర్జీకర్ నిరసనల్లో లాఠీఛార్జి

- మృతురాలి తల్లి పరిస్థితి విషమం!

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లోని ఆర్జీకర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య విద్యార్థిని హత్యాచార దుర్ఘటనకు శనివారంతో సరిగ్గా ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా తమ కుమార్తెకు న్యాయం చేయాలని కోరుతూ బాధితురాలి తల్లిదండ్రులు పిలుపునిచ్చిన నబన్నా చలో అభియాన్ (చలో సచివాలయం) ర్యాలీలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. హెచ్చరిస్తున్నా బ్యారికేడ్లను తోసుకుంటూ నిరసనకారులు ముందుకు సాగడంతో పోలీసులు లాఠీ ఛార్జి జరిపారు. ఈ ఘటనలో గాయపడిన ఆర్జీకర్ బాధితురాలి తల్లిదండ్రులు ఆసుపత్రిలో చేరారు. మృతురాలి తల్లికి నుదురు, చేతులు, వీపుపై తీవ్రంగా గాయాలయ్యాయని వైద్యులు తెలిపారు.

ర్యాలీగా వెళ్తున్నవారిని నిలువరిస్తున్న పోలీసులు

సాంకేతిక విద్యాసంస్థల్లో హాజరు ధ్రువీకరణకు ఆధార్

ఈనాడు, దిల్లీ: ఉన్నత విద్యాసంస్థలు, పాలిటెక్నిక్‌లు, పీజీడీఎం సంస్థల్లో విద్యార్థులు, బోధనా సిబ్బంది హాజరుకు ఆధార్ ధ్రువీకరణను ఉపయోగించాలని కేంద్రం పేర్కొంది. విద్యార్థులు, టీచర్ల హాజరు వాస్తవాన్ని గుర్తించడానికి బయోమెట్రిక్ ఆధారిత ధ్రువీకరణ వ్యవస్థను ఉపయోగించనున్నట్లు తెలిపింది.

సంతకమైనా చేయండి.. క్షమాపణైనా చెప్పండి

- మరోసారి రాహుల్‌ను కోరిన ఈసీ

దిల్లీ: ఓట్ల చోరీపై ఓవైపు కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్న వేళ.. ఎన్నికల సంఘం(ఈసీ) మరోసారి డిక్లరేషన్ సమర్పించాలని రాహుల్ గాంధీని కోరింది. "నిబంధనల ప్రకారం తన వ్యాఖ్యలు వాస్తవమని పేర్కొంటూ రాహుల్ సంతకం చేసి డిక్లరేషన్ సమర్పించాలి. లేదా తాను చేసిన తప్పుడు ఆరోపణలకు క్షమాపణైనా చెప్పాలి" అని ఎన్నికల సంఘంలోని ఓ అధికారి పేర్కొన్నారు. గతేడాది జరిగిన లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని రాహుల్ ఆరోపించిన తర్వాత కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాకు చెందిన ప్రధాన ఎన్నికల కమిషనర్లు.. ఓటర్ల జాబితాల నుంచి తీసివేసిన లేదా మోసపూరితంగా చేర్చిన పేర్ల వివరాలతో పాటు సంతకం చేసిన ఓ డిక్లరేషన్‌ను సమర్పించాలని కాంగ్రెస్ నేతను కోరాయి. పార్లమెంటు సభ్యుడిగా రాజ్యాంగాన్ని కాపాడతానని తానిప్పటికే ప్రమాణం చేశాను కాబట్టి ఎలాంటి డిక్లరేషన్ సమర్పించనని రాహుల్ తెలిపారు. ఈ నేపథ్యంలో మరోసారి ఈసీ.. రాహుల్‌ను డిక్లరేషన్ కోరడం గమనార్హం.

నమ్మకం లేకుంటే రాజీనామా చేయండి: భాజపా

ఎన్నికల సంఘం(ఈసీ)పై నమ్మకం లేకుంటే తన ఎంపీ పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని భాజపా డిమాండ్ చేసింది. ఓట్ల చౌర్యంపై ఆయన చేసిన ఆరోపణలను ఈసీకి లిఖిత పూర్వకంగా ఇవ్వకపోవడంపై తీవ్రంగా దుయ్యబట్టింది.

ఓట్ల దొంగతనంపై ఈసీ దర్యాప్తు చేపట్టాలి: పవార్

ఓట్ల దొంగతనం ఆరోపణలపై ఈసీ దర్యాప్తు చేపట్టాలని ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు శరద్ పవార్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ సరైన ఆధారాలతోనే ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని పరిశీలించి దర్యాప్తు చేయాల్సిన బాధ్యత ఈసీపై ఉందన్నారు.

ప్రధాని మోదీకి రాఖీ కట్టిన చిన్నారులు

ప్రధానికి రాఖీ కడుతున్న చిన్నారులు ★ రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో శనివారం విద్యార్థులకు రాఖీ కడుతున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

దిల్లీ: ప్రధాని అధికారిక నివాసంలో రక్షాబంధన్ సందర్భంగా విద్యార్థులు, ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారి సభ్యులు ప్రధాని మోదీకి శనివారం రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. "సోదర సోదరీమణుల మధ్య అపరిమిత ప్రేమకు ప్రతీక ఈ రక్షా బంధన్. ఈ పండుగ మీ బంధాలను మరింత తీపికరంగా చేయాలని, ఆప్యాయత, సామరస్య భావాలను బలోపేతం చేయాలని, ప్రజలంతా ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా" అంటూ మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

✦ సంస్కృతాన్ని ప్రాచుర్యంలోకి తేవడానికి తమ ప్రభుత్వం గత దశాబ్దంలో ఎన్నో ప్రయత్నాలు చేసిందని శనివారం ప్రధాని మోదీ ప్రపంచ సంస్కృత దినోత్సవం సందర్భంగా అన్నారు. 'ప్రతి రంగంలోనూ సంస్కృత భాష ప్రతిబింబిస్తోంది. దీని ఉన్నతికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు' అని ప్రధాని పేర్కొన్నారు.

✦ క్విట్ ఇండియా ఉద్యమానికి 83 ఏళ్లు నిండిన నేపథ్యంలో ఇందులో పాల్గొన్నవారికి ప్రధాని మోదీ నివాళులర్పించారు. "బాపు స్ఫూర్తిదాయక నాయకత్వంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ మేం కృతజ్ఞతతో గుర్తుంచుకుంటాం. వారి పోరాటం దేశ భక్తి జ్వాలను రగిలించింది. దేశాన్ని ఏకం చేసింది" అని మోదీ 'ఎక్స్'లో రాసుకొచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమకారులకు కాంగ్రెస్ కూడా నివాళులర్పించింది. ఉద్యమ సమయంలో కాంగ్రెస్ అగ్ర నాయకులంతా జైళ్లలో ఉంటే ఆరెస్సెస్ మాత్రం క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకించిందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు.

బలూచిస్థాన్‌లో 47మంది ఉగ్రవాదుల హతం

పెషావర్: అఫ్గానిస్థాన్ సరిహద్దులకు సమీపంలో ఉన్న బలూచిస్థాన్ ప్రావిన్సులో 47 మంది ఉగ్రవాదులను పాక్ సైన్యం మట్టుబెట్టింది. రెండ్రోజుల వ్యవధిలోనే 47 మంది ముష్కరులను హతమార్చినట్లు పాకిస్థాన్ సైన్య మీడియా శనివారం ప్రకటించింది. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత బోజ్ జిల్లాలోని సంభాజాలో భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో 33 మంది, శుక్రవారం అర్ధరాత్రి జరిపిన గాలింపు చర్యల్లో 14 మంది ఉగ్రవాదులు హతమైనట్లు తెలిపింది. 2022 నవంబరులో తెహ్రీక్ ఇ తాలిబాన్ (టీటీపీ)తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని వెనక్కు తీసుకున్నప్పటి నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సుల్లో ఉగ్రవాద దాడులు గణనీయంగా పెరిగాయి.

గాజాపై ఇజ్రాయెల్ జరిపిన విధ్వంసానికి నిదర్శనమే ఈ చిత్రం. ఇజ్రాయెల్ దాడుల కారణంగా గాజాలో ఎటుచూసిన ఇలాంటి ధ్వంసమైన భవనాలు, మొండిగోడలు దర్శనమిస్తున్నాయి

గాజాను ఆక్రమించం

హమాస్ నుంచి విముక్తి ప్రసాదిస్తాం: నెతన్యాహు

జెరూసలెం: గాజాను తాము ఆక్రమించబోమని, అయితే హమాస్ నుంచి ఆ ప్రాంతానికి విముక్తి కలిగిస్తామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్నారు. ఇజ్రాయెల్ భద్రతా క్యాబినెట్ గురువారం గాజా సిటీ స్వాధీనానికి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని ఐక్యరాజ్యసమితి సహా చాలా దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఈ నేపథ్యంలో నెతన్యాహు 'ఎక్స్'లో ఓ పోస్టు పెట్టారు. అందులో "గాజాను మేం ఆక్రమించడం లేదు. హమాస్ నుంచి ఆ ప్రాంతానికి స్వేచ్ఛను కల్పిస్తాం. గాజాను నిస్సైనికీకరణ చేస్తాం. పాలస్తీనా అథారిటీ, హమాస్ సహా మరే ఉగ్రవాద సంస్థ ప్రమేయం లేని శాంతియుత పౌర పాలనను ఏర్పాటు చేస్తాం. దీంతో మా బందీల విడుదలకు మార్గం సుగమం అవుతుంది. భవిష్యత్తులో ఇజ్రాయెల్‌కు గాజా నుంచి ముప్పు కూడా రాకుండా ఉంటుంది" అని పేర్కొన్నారు.

రూ.లక్ష కోట్లు దాటిన రక్షణ ఉత్పత్తులు

ఇంటర్నెట్ డెస్క్: దేశీయంగా రక్షణ ఉత్పత్తుల తయారీలో భారత్ రికార్డు సృష్టిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఈ ఉత్పత్తుల విలువ రూ.1,50,590 కోట్లకు చేరిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. "ఈ ఏడాది రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5లక్షల కోట్లకు చేరుకొని ఆల్‌టైమ్ రికార్డు సాధించింది. గతేడాది 1.27లక్షల కోట్లు ఉండగా.. ప్రస్తుతం 18% వృద్ధి నమోదు చేసుకుంది" అని పేర్కొన్నారు.

అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం

పోలీసు అధికారి మృతి

అట్లాంటా: అమెరికాలో పలుచోట్ల కాల్పులు కలకలం రేపాయి. అట్లాంటాలోని 'సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీఎస్) ప్రధాన కార్యాలయంలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో డేవిడ్ రోజ్ (33) అనే పోలీసు అధికారి మరణించారు. సమీప భవనంలోని రెండవ అంతస్తులో దుండగుడి మృతదేహం లభ్యమైంది. న్యూయార్క్‌లోని ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్‌లో తెల్లవారుజామున జరిగిన కాల్పుల్లో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. ఒకరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాల్పులు జరుగుతున్నప్పుడు ప్రజలు పరుగులు పెడుతున్న వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది.

దిల్లీలో గోడ కూలి ఏడుగురి మృతి

దిల్లీ: దేశరాజధాని దిల్లీలో ఘోరప్రమాదం చోటుచేసుకుంది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఓ ఇంటి గోడ కూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన జైత్‌పుర్‌లోని హరినగర్‌లో శనివారం ఉదయం చోటు చేసుకుంది. మృతులు షబీబుల్(30), రబీబుల్(30), ముత్తు అలీ(45), రుబీనా(25), డాలీ((25), రుఖ్సానా(6), హసీనా(7)గా గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు దిల్లీలో శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న కుంభవృష్టితో పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

గోడ కూలిన ప్రాంతంలో సహాయక చర్యలు

బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ నుంచి చిన్నారుల రక్షణ ఇలా..!

కొత్త టీకాల అభివృద్ధికి వీలు

లండన్: గ్రూప్ ఎ అనే బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్‌కు చిన్నారుల్లో సహజసిద్ధంగా రోగనిరోధక శక్తి అభివృద్ధి చెందుతున్న తీరును శాస్త్రవేత్తలు వెలుగులోకి తెచ్చారు. ఇది టీకా అభివృద్ధిని వేగవంతం చేస్తుందని వారు పేర్కొన్నారు. తద్వారా ఏటా దాదాపు 5 లక్షల మంది ప్రాణాలను కాపాడొచ్చని తెలిపారు. గ్రూప్ ఎను గ్రూప్-ఎ స్ట్రెప్టోకోకస్ అని కూడా పిలుస్తారు. ఈ రకం బ్యాక్టీరియం వల్ల గొంతు నొప్పి, చర్మ ఇన్‌ఫెక్షన్లు తలెత్తుతుంటాయి. కొందరిలో అవి ప్రాణాంతకం కావొచ్చు. అల్ప, మధ్యాదాయ దేశాల్లో ఏటా వేల మంది దీని వల్ల మరణిస్తుంటారు. ఈ నేపథ్యంలో బ్రిటన్ శాస్త్రవేత్తలు దీనిపై అధ్యయనం చేశారు. గాంబియాలో చిన్నారులు ఈ ఇన్‌ఫెక్షన్ నుంచి సహజసిద్ధంగా రక్షణ పొందుతున్న తీరును పరిశీలించారు. తీవ్రస్థాయి ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షించే సామర్థ్యమున్న నిర్దిష్ట యాంటీ బాడీలను వారు గుర్తించారు.

మోస్ట్ వాంటెడ్ సలీమ్ పిస్తోల్ అరెస్టు

ఇంటర్నెట్ డెస్క్: భారత్‌కు అక్రమంగా ఆయుధాలు సరఫరా చేస్తున్న కరుడుగట్టిన నేర స్థుడు సలీమ్ పిస్తోల్‌ను అరెస్టయ్యాడు. భారత 'మోస్ట్ వాంటెడ్'గా ఉన్న అతడిని నేపాల్‌లో అదుపులోకి తీసుకున్నట్లు దిల్లీ పోలీసులు వెల్లడించారు. ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్ నుంచి భారత్‌కు అత్యాధునిక ఆయుధాలను అక్రమంగా సరఫరా చేస్తున్న ఇతడి అసలు పేరు షేక్ సలీమ్. నేర కార్యకలాపాలతో 'సలీమ్ పిస్తోల్'గా పేరు గాంచాడు. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ, దావూద్ ఇబ్రహీం డీ-కంపెనీతోనూ ఇతడికి సంబంధాలున్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. లారెన్స్ బిష్ణోయ్, హసీమ్ బాబా వంటి ఎంతో మంది కీలక గ్యాంగ్‌స్టర్లకు ఇతడే ఆయుధాలు సరఫరా చేస్తుంటాడు. సిద్ధూ మూసేవాలా హత్య కేసులోనూ ఇతడి పేరు వినిపించింది. దిల్లీలోని జఫ్రాబాద్‌కు చెందిన షేక్ సలీమ్ 8వ తరగతి పూర్తిచేశాడు. చదువు మానేసిన తర్వాత కొన్నేళ్ల పాటు డ్రైవర్‌గా పనిచేశాడు. 2000లో దొంగతనాలతో ఇతడి నేర ప్రస్థానం ప్రారంభమైంది. సహచరుడు ముకేశ్ గుప్తా అలియాస్ కాకాతో కలిసి వాహనాలను తస్కరించడం మొదలుపెట్టాడు. 2011లో జఫ్రాబాద్‌లో జరిగిన రూ.20లక్షల దొపిడీ కేసు సహా అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్న అతడు పలు సార్లు పోలీసులకు చిక్కి తప్పించుకున్నాడు. అక్రమ, అసాంఘిక కార్యకలాపాలతో తన నేర సామ్రాజ్యాన్ని మరింత విస్తరించుకున్నాడు. బాబా సిద్దిఖీ హత్య కేసులోనూ ఇతడి పాత్ర ఉన్నట్లు సమాచారం. నేపాల్‌లో తలదాచుకున్నట్లు నిఘా సంస్థలకు ఇటీవల సమాచారం అందడంతో సంయుక్త ఆపరేషన్ చేపట్టి అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

రెండో స్థానంలో అర్జున్

చెన్నై: చెన్నై గ్రాండ్‌మాస్టర్స్ చెస్ టోర్నమెంట్లో అర్జున్ ఇరిగేశి రెండో విజయాన్ని అందుకున్నాడు. శనివారం మూడో రౌండ్లో ఈ తెలంగాణ కుర్రాడు.. రే రాబ్సన్ (అమెరికా)ను ఓడించాడు. నిహాల్ సరీన్‌పై విదిత్ గుజరాతి నెగ్గగా.. అనీష్ గిరి (నెదర్లాండ్స్)తో ప్రణవ్ డ్రా చేసుకున్నాడు. మురళీ కార్తీకేయన్‌ను విన్సెంట్ కీమర్ (జర్మనీ) ఓడించాడు. కీమర్ 3 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అర్జున్ (2.5) రెండో స్థానంలో ఉన్నాడు. ఈ టోర్నీ తొలి రౌండ్లో నెగ్గిన అర్జున్.. రెండో రౌండ్లో డ్రా చేసుకున్నాడు. ఛాలెంజర్స్ విభాగంలో ద్రోణవల్లి హారిక.. అధిబన్‌తో డ్రా చేసుకుంది. హర్షవర్ధన్‌పై అభిమన్యు పౌర్ణిక్, ఇనియన్‌పై పర్ణేష్ గెలిచారు. వైశాలిని ల్యూక్ మెండోంకా ఓడించాడు. దీప్తాయన్ హోష్, ఆర్యన్ చోప్రా మధ్య గేమ్ డ్రా అయింది. అభిమన్యు పౌర్ణిక్ (2.5) అగ్ర స్థానంలో ఉన్నాడు. హారిక (0.5) తొమ్మిదో స్థానంలో కొనసాగుతోంది.

హారిక.. రెండేళ్ల పాపతో

చెన్నై: సాధారణంగా క్రీడాకారిణులు తమ పిల్లలను పోటీలకు తీసుకు రారు. ఏకాగ్రత కోల్పోతామన్న భయంతో ఇంటి దగ్గర ఎవరికైనా అప్పగించి వస్తారు. చెస్ ప్లేయర్లు కూడా ఇందుకు మినహాయింపు కాదు. అయితే గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక తొలిసారి తన రెండేళ్ల పాపతో టోర్నీకి హాజరై అందరి దృష్టిని ఆకర్షించింది. చెన్నై గ్రాండ్‌మాస్టర్స్ టోర్నీకి హారిక.. తన తనయ హన్వికతో కలిసి వచ్చింది. పోటీలు నిర్వహించే గదికి హన్వికను తీసుకొచ్చిన హారిక.. ఆమెను పక్కనే కూర్చోబెట్టుకుని తాను ఎలా ఎత్తులు వేస్తున్నానో చూపించింది. దీన్నంతా వీడియోలో రికార్డు చేసింది. "25 ఏళ్ల నుంచి చెస్ ఆడుతున్నా. నేనేం చేస్తున్నానో చూసేందుకు నా కుమార్తె రావడం చాలా సంతోషంగా అనిపిస్తోంది" అని హారిక చెప్పింది. మరో తెలుగమ్మాయి కోనేరు హంపితోనే తాను పోటీలకు వెళ్లేదాన్నని ఇప్పుడు ఎవరి మార్గంలో వాళ్లు పయనిస్తున్నామని హారిక తెలిపింది. "పిల్లలను ఇంటి దగ్గర వదిలి పోటీలకు వస్తే బాధగానే అనిపిస్తుంది. పాపను అన్ని చోట్లకు తీసుకెళ్లాలని ఉన్నా అది సాధ్యం కాదు. చెన్నై గ్రాండ్‌మాస్టర్స్ టోర్నీలో కుదిరింది. బిడ్డ పుట్టిన తర్వాత కోనేరు హంపి గొప్పగా ఆడుతోంది. గతంలో ఏ టోర్నీకైనా ఇద్దరం కలిసి వెళ్లే వాళ్లం. ఇప్పుడు పెళ్లి అయ్యాక పరిస్థితి మారింది" అని 34 ఏళ్ల హారిక తెలిపింది. భారత్ కాంస్యం గెలిచిన 2022 చెస్ ఒలింపియాడ్‌లో హారిక నిండు గర్భంతోనే ఆడింది.



భారత అథ్లెట్లకు పరీక్ష

నేడే కాంటినెంటల్ మీట్

భువనేశ్వర్: భారత అథ్లెట్లకు పరీక్ష! ఆదివారం భువనేశ్వర్ వేదికగా ప్రపంచ అథ్లెటిక్స్ కాంటినెంటల్ మీట్ జరగనుంది. ఈ స్థాయి పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం భారత్‌కు ఇదే తొలిసారి. 15 దేశాల నుంచి అథ్లెట్లు పోటీపడుతున్నారు. భారత స్టార్లు అన్ను రాణి (జావెలిన్), మురళీ శ్రీశంకర్, శైలి సింగ్ (లాంగ్‌జంప్), అనిమేశ్ కుజుర్ (200 మీటర్లు), సచిన్ యాదవ్ (జావెలిన్ త్రో)లకు పతకాలు సాధించే సత్తా ఉంది. 2023 ఆసియా క్రీడల్లో పసిడి గెలిచిన అన్ను రాణి ఇటీవల ఫామ్‌లో ఉంది. గత నెల పోలెండ్‌లో జరిగిన మీట్‌లో 62.59 మీటర్ల త్రో వేసింది. కాంటినెంటల్ మీట్‌లో సత్తా చాటి.. సెప్టెంబర్‌లో జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌నకు అర్హత సాధించాలని అన్ను భావిస్తోంది. శ్రీశంకర్, శైలి సింగ్, అనిమేశ్‌కు కూడా ఈ మీట్ ఫామ్‌తో పాటు ఫిట్‌నెస్‌కు పరీక్ష పెట్టనుంది. ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌నకు నేరుగా అర్హత సాధించడానికి ఆగస్టు 24 చివరి తేదీ కావడంతో కాంటినెంటల్ మీట్ ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకరోజు జరిగే ఈ పోటీల్లో.. ఉదయం సెషన్లో క్వాలిఫయింగ్, సాయంత్రం ఫైనల్స్ ఉంటాయి.

మెరిసిన షహీన్, నవాజ్

విండీస్‌తో తొలి వన్డేలో పాక్ విజయం



తరౌబా: వెస్టిండీస్‌తో మూడు టీ20ల సిరీస్‌ను 2-1తో గెలుచుకున్న పాకిస్థాన్.. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లోనూ శుభారంభం చేసింది. తొలి వన్డేలో ఆ జట్టు 5 వికెట్ల తేడాతో నెగ్గింది. మొదట ఎవిన్ లూయిస్ (60; 62 బంతుల్లో 5×4, 3×6), షై హోప్ (55; 77 బంతుల్లో 4×4), రోస్టన్ చేజ్ (53; 54 బంతుల్లో 4×4, 2×6) రాణించడంతో విండీస్ 49 ఓవర్లలో 280 పరుగులు చేసి ఆలౌటైంది. షహీన్ షా అఫ్రిది (4/51), నసీమ్ షా (3/55) ప్రత్యర్థిని కట్టడి చేశారు. అనంతరం హసన్ నవాజ్ (63 నాటౌట్; 54 బంతుల్లో 5×4, 3×6)తో పాటు మహ్మద్ రిజ్వాన్ (53), బాబర్ అజామ్ (47), హుసేన్ తలత్ (41 నాటౌట్) సత్తా చాటడంతో పాక్ 48.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విండీస్ బౌలర్లలో షమర్ జోసెఫ్ 2 వికెట్లు తీశాడు. రెండో వన్డే ఆదివారం జరుగుతుంది.

బెంగళూరులో రూ.1650 కోట్లతో కొత్త స్టేడియం

న్యూటౌడే, మల్లేశ్వరం (బెంగళూరు): దక్షిణాదిన క్రికెట్‌కు అమితమైన ఆదరణ ఉన్న నగరాల్లో బెంగళూరు ఒకటి. ఇక్కడ ఇప్పటికే ప్రఖ్యాత చిన్నస్వామి స్టేడియం ఉంది. ఇప్పుడు ఆ నగరంలో మరో భారీ క్రికెట్ మైదానం నిర్మితం కాబోతోంది. రూ.1,650 కోట్లతో ఆ స్టేడియాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించనున్నారు. బొమ్మసంద్రలోని సూర్య సిటీలోని మెగా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ స్టేడియం నిర్మాణానికి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆమోదం తెలిపారు. ఈ మైదానం సామర్థ్యం 80 వేలు కావడం విశేషం. ఇది పూర్తయితే అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం (1.32 లక్షలు) తర్వాత దేశంలో రెండో పెద్ద క్రికెట్ మైదానంగా నిలుస్తుంది. ఈ ఏడాది ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయానంతరం చిన్నస్వామి స్టేడియం ముంగిట జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు వదిలిన సంగతి తెలిసిందే. ట్రాఫిక్, ఇతర సమస్యల దృష్ట్యా చిన్నస్వామిలో మ్యాచ్‌ల నిర్వహణ కష్టంగా మారుతున్న నేపథ్యంలో నగరంలో మరో స్టేడియం అవసరమన్న ఉద్దేశంతో ఈ మైదానం నిర్మాణానికి పూనుకుంటున్నట్లు తెలుస్తోంది.

బాంబినియన్

రిషబ్‌కు కాంస్యం

చెంగ్డూ (చైనా): వరల్డ్ గేమ్స్‌లో ఆర్చరీ కాంపౌండ్ విభాగంలో భారత్‌కు ఓ కాంస్య పతకం దక్కింది. పురుషుల సింగిల్స్ కంచు పోరులో పదో సీడ్ రిషబ్ యాదవ్ 149-147తో భారత్‌కే చెందిన అభిషేక్ వర్మను ఓడించాడు. అంతకుముందు సెమీఫైనల్లో రిషబ్ 145-147తో కర్టిస్ లీ (అమెరికా) చేతిలో ఓడగా.. అభిషేక్ 145-148తో మైక్ స్కోసెర్ (నెదర్లాండ్స్)కు తలొంచాడు. మహిళల్లో భారత్ కథ క్వార్టర్‌ఫైనల్లోనే ముగిసింది. పన్నెండో సీడ్ పర్ణీత్ కౌర్ 140-145తో అలెగ్జాండ్రా అజ్‌క్వియానో (కొలంబియా) చేతిలో పరాజయం చవిచూసింది. మధుర 145-149తో లిసెల్ జాట్మా (ఇస్తోనియా)కు తలొంచింది. మిక్స్‌డ్ విభాగంలో ఓటమి మరింత నిరాశపరిచింది. క్వాలిఫికేషన్లో అగ్రస్థానంలో నిలిచిన అభిషేక్ వర్మ-మధుర జోడీ.. ప్రధాన ఈవెంట్ తొలి రౌండ్లోనే ఇంటి ముఖం పట్టింది. అభిషేక్ ద్వయం 151-154తో మూన్ యాయున్-లీ ఇన్‌హో (దక్షిణ కొరియా) జోడీ చేతిలో ఓడింది.

రాజస్థాన్ రాయల్స్ నా ప్రపంచం

దిల్లీ: రాజస్థాన్ రాయల్స్ జట్టును వీడబోతున్నట్లు ప్రచారం జరుగుతున్న సమయంలో ఆ జట్టు కెప్టెన్ సంజు శాంసన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రాయల్స్ ఫ్రాంఛైజీ, ఆ జట్టు చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ మీద ప్రశంసల జల్లు కురిపించాడు. మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌తో యూట్యూబ్ షోలో జరిగిన చర్చా కార్యక్రమంలో అతను రాయల్స్ ఫ్రాంఛైజీతో తన అనుబంధం గురించి మాట్లాడాడు. "రాజస్థాన్ రాయల్స్ నా ప్రపంచం. కేరళలోని ఒక పల్లెటూరి నుంచి వచ్చిన చిన్న కుర్రాడు తన ప్రతిభను చాటాలనుకున్నాడు. ఆ సమయంలో రాహుల్ ద్రవిడ్ సర్, మనోజ్ బదాలే (రాయల్స్ యజమాని) నాకొక వేదికను ఇచ్చి ప్రపంచానికి నువ్వేంటో చాటిచెప్పు అన్నారు. నాకు ఎప్పుడూ ఈ ఫ్రాంఛైజీ అండగా నిలిచింది. రాయల్స్‌తో నా ప్రయాణం ఎప్పుడూ గొప్పగా సాగింది. ఆ ఫ్రాంఛైజీకి ఎప్పటికీ రుణపడి ఉంటాను" అని సంజు తెలిపాడు. అయితే తాను రాయల్స్‌ను వీడుతున్నట్లు కానీ, ఆ జట్టుతోనే కొనసాగుతానని కానీ అతను వ్యాఖ్యానించలేదు.

జింబాబ్వే ఇన్నింగ్స్ 359 పరుగులతో..

కివీస్ చేతిలో చిత్తు చిత్తు

బులవాయో: లాంఛనం ముగిసింది. న్యూజిలాండ్ చేతిలో రెండో టెస్టులోనూ జింబాబ్వే చిత్తుగా ఓడింది. మూడు రోజుల్లోపే ముగిసిన ఈ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 359 పరుగుల తేడాతో నెగ్గిన కివీస్.. తమ టెస్టు చరిత్రలోనే అతి పెద్ద విజయాన్ని నమోదు చేసింది. ఓవర్‌నైట్ స్కోరు 601/3 వద్దే మూడో రోజు ఉదయం తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన కివీస్.. రెండో ఇన్నింగ్స్‌లో జింబాబ్వేను 117 పరుగులకే కుప్పకూల్చింది. జకారీ ఫోక్స్ (5/37) ఆ జట్టు పతనాన్ని శాసించాడు. హెన్రీ (2/16), డఫీ (2/28), ఫిషర్ (1/22) కూడా సత్తా చాటారు. నిక్ వెల్చ్ (47) మినహా ఎవ్వరూ చెప్పుకోదగ్గ స్కోరు చేయలేదు. తొలి ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 125 పరుగులకే ఆలౌటైంది. తొలి టెస్టులో కివీస్ 9 వికెట్ల తేడాతో నెగ్గిన కివీస్.. సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది.

ఆసియా సర్ఫింగ్ ఫైనల్లో రమేశ్

చెన్నై: ఆసియా సర్ఫింగ్ ఛాంపియన్‌షిప్‌లో రమేశ్ బుదిహాల్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. శనివారం సెమీఫైనల్లో అతడు 11.43 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి ముందంజ వేశాడు. పజార్ అరియానా (ఇండోనేషియా, 13.83) అగ్ర స్థానాన్ని దక్కించుకున్నాడు. మరో భారత ఆటగాడు కిశోర్ కుమార్ సెమీఫైనల్లో నిష్క్రమించాడు. అతడు 8.03 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచాడు. ఇంకో భారత ప్లేయర్ శ్రీకాంత్ క్వార్టర్స్‌లో ఇంటిముఖం పట్టాడు. అండర్-18 విభాగంలో భారత్ కథ ముగిసింది. హరీష్, ఆద్యసింగ్, దమయంతి శ్రీరామ్ క్వార్టర్‌ఫైనల్లోనే ఓడిపోయారు.

ప్రపంచకప్‌లో హెడ్ జతగా..

డార్విన్ (ఆస్ట్రేలియా): వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్‌లో ట్రావిస్ హెడ్‌కు జతగా కెప్టెన్ మిచెల్ మార్ష్ ఓపెనర్‌గా దిగడం దాదాపు ఖాయం. ఈ విషయాన్ని మార్ష్ స్వయంగా వెల్లడించాడు. ఆదివారం దక్షిణాఫ్రికాతో మూడు టీ20ల సిరీస్ ఆరంభం కానున్న నేపథ్యంలో అతడీ వ్యాఖ్యలు చేశాడు. "భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఇకపై హెడ్, నేను ఓపెనింగ్‌లో ఆడతాం. గతంలో చాలా మ్యాచ్‌లు కలిసి ఆడాం. ఇద్దరి మధ్య మంచి అనుబంధం ఉంది. టీ20 ప్రపంచకప్ రాబోతున్న నేపథ్యంలో ఏ ఆటగాడైనా ఏ స్థానంలోనైనా దిగేందుకు సిద్ధంగా ఉండాలి" అని మార్ష్ తెలిపాడు. 2021 టీ20 ప్రపంచకప్‌లో మార్ష్‌ను మూడో స్థానంలో పంపించడం ఆసీస్‌కు కలిసొచ్చింది. ఫైనల్లో మెరుపులు మెరిపించిన ఈ ఆల్‌రౌండర్.. జట్టును గెలిపించి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ అనంతరం డేవిడ్ వార్నర్ రిటైర్ అయిన తర్వాత ఆస్ట్రేలియా చాలామంది ఓపెనర్లను ప్రయత్నించింది. వీరిలో మాథ్యూ షార్ట్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, జేక్ ఫ్రేజర్ ఉన్నారు. కానీ ఎవరూ నిలదొక్కుకోలేకపోయారు. టీ20ల్లో మిచెల్-హెడ్ ఇప్పటిదాకా ఓపెనింగ్ చేయలేదు. వన్డేల్లో 5 మ్యాచ్‌ల్లో ఓపెనర్లుగా దిగి 70పైన సగటుతో 282 పరుగులు సాధించారు.

గంభీర్ మెరుగైన భాష వాడాల్సింది



మెల్‌బోర్న్: భారత్-ఇంగ్లాండ్ అయిదో టెస్టుకు వేదికగా నిలిచిన ఓవల్ మైదానంలో క్యురేటర్ లీ ఫోర్టిస్‌తో గొడవ పడ్డ సమయంలో టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ మెరుగైన భాష వాడాల్సిందని ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ మాథ్యూ హేడెన్ అభిప్రాయపడ్డాడు. మ్యాచ్ ముంగిట పిచ్‌ను పరిశీలించేందుకు వెళ్లిన గంభీర్ బృందానికి మైదాన సిబ్బంది ఆంక్షలు విధించడంతో వాగ్వాదం జరిగిన సంగతి తెలిసిందే. "మేమేం చేయాలో నువ్వు చెప్పక్కర్లేదు. నువ్వు గ్రౌండ్స్‌మెన్‌లో ఒకడివి. అంతే" అంటూ ఫోర్టిస్‌ను గంభీర్ హెచ్చరించడం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ వివాదంపై హేడెన్ మాట్లాడుతూ.. "క్యురేటర్లు పిచ్‌ల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తారు. ఆ సమయంలో గంభీర్ ఇంకాస్త మెరుగైన భాషను వాడాల్సింది. వాస్తవం ఏంటంటే.. అత్యంత కీలకమైన మ్యాచ్ ముంగిట తన జట్టు అక్కడ సాధన చేయాలనుకుంది. పిచ్‌ను పరిశీలించానుకుంది" అని పేర్కొన్నాడు.

ఆసీస్-ఎ చేతిలో భారత్-ఎ చిత్తు

మెకే (ఆస్ట్రేలియా): ఆస్ట్రేలియా-ఎతో తొలి అనధికార టీ20లో పోరాడి ఓడిన భారత్-ఎ.. రెండో మ్యాచ్‌లో మాత్రం చేతులెత్తేసింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో.. రాధ యాదవ్ నేతృత్వంలోని జట్టు ఏకంగా 114 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. మొదట అలీసా హీలీ (70; 44 బంతుల్లో 12×4), తాలియా విల్సన్ (43; 35 బంతుల్లో 6×4), అనికా లియరాడ్ (35; 21 బంతుల్లో 5×4) మెరుపులతో ఆసీస్-ఎ 4 వికెట్లకు 187 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారత బౌలర్లలో రాధ (2/35), ప్రేమ రావత్ (1/26) ఆకట్టుకున్నారు. అనంతరం కిమ్ గార్త్ (4/7), ఎమీ ఎడ్గర్ (2/17), టెస్ ఫ్లింటాఫ్ (2/23)ల ధాటికి భారత్-ఎ 15.1 ఓవర్లలో 73 పరుగులకే కుప్పకూలింది. 21 పరుగులు చేసిన దినేశ్ వృంద టాప్‌స్కోరర్. సిరీస్‌లో చివరి మ్యాచ్ ఆదివారం జరుగుతుంది.

గిల్ జెర్సీకి 5.41 లక్షలు!

లండన్: ఇంగ్లాండ్‌తో అయిదు టెస్టుల సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. ఆ సిరీస్‌లో పోటీపడిన ఆట గాళ్లకు సంబంధించిన జెర్సీల వేలంలోనూ అగ్రస్థానంలో నిలిచాడు. అతడి జెర్సీ రూ.5 లక్షల 41 వేలకు అమ్ముడుపోయింది. ఈ సిరీస్‌లో భారత్, ఇంగ్లాండ్ ఆటగాళ్లు ధరించిన జెర్సీలు, టోపీలను రెడ్‌రూత్ స్పెషల్ టైమ్డ్ వేలంలో గిల్ జెర్సీ అందరికంటే ఎక్కువ ధర పలకగా.. రవీంద్ర జడేజా, బుమ్రా జెర్సీలకు రూ.4.94 లక్షల చొప్పున లభించాయి. తర్వాత కేఎల్ రాహుల్ (రూ.4.70 లక్షలు) ఉన్నాడు. రిషబ్ పంత్ జెర్సీ రూ.4 లక్షలు పలికింది. ఇంగ్లాండ్ ప్లేయర్లలో జో రూట్ (రూ. 4.47 లక్షలు), బెన్ స్టోక్స్ (రూ.4 లక్షలు) జెర్సీలకు మంచి ధర దక్కింది. వేలం ద్వారా లభించిన మొత్తాన్ని రూత్‌స్ట్రాస్ ఫౌండేషన్‌కు అందజేస్తారు. 2-2తో డ్రాగా ముగిసిన 5 టెస్టుల సిరీస్‌లో శుభ్‌మన్ ఒక ద్విశతకం, 3 సెంచరీలతో 754 పరుగులు సాధించాడు.

సిరాజ్.. పోరాట యోధుడు

వసీమ్ అక్రమ్

దిల్లీ: మహ్మద్ సిరాజ్ పోరాట యోధుడని.. అతడిని ఇకపై కేవలం మద్దతు ఇచ్చే బౌలర్‌గా ఏమాత్రం పరిగణించకూడదని పాకిస్థాన్ దిగ్గజ బౌలర్ వసీమ్ అక్రమ్ అన్నాడు. "సిరాజ్‌కు ఆట పట్ల ఎంతో ప్రేమ ఉంది. వికెట్లు తీయాలనే కసి ఉంది. ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో అతడు గొప్పగా బౌలింగ్ చేశాడు. అయిదు టెస్టుల సిరీస్‌లో 180పైన ఓవర్లు వేయడమే కాదు.. ఆఖరి టెస్టు చివరి రోజు కూడా అదే జోరు ప్రదర్శించాడు. బ్రూక్ క్యాచ్ చేజార్చినా ఏకాగ్రత కోల్పోలేదు. ఇది అతడి బలానికి, స్థైర్యానికి నిదర్శనం. సిరాజ్‌ను ఇకపై కేవలం మద్దతు ఇచ్చే బౌలర్‌గా ఏమాత్రం పరిగణించకూడదు" అని అక్రమ్ పేర్కొన్నాడు. అయిదో టెస్టు చివరి రోజు కీలక సమయంలో వికెట్లు తీసి భారత్ విజయాన్ని సొంతం చేసుకుందని.. సిరాజ్ ప్రత్యర్థిని దెబ్బ కొట్టాడని అక్రమ్ అన్నాడు.

క్రికెటర్ల రాఖీ సంబరం

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ఆప్యాయత, అనురాగాలకు గుర్తుగా జరుపుకునే రాఖీ వేడుకల్లో భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ భాగమయ్యాడు. దిగ్గజ గాయని ఆశా భోస్లే మనవరాలు జనాయ్ బోస్లే.. శనివారం సిరాజ్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు చెప్పింది. ఈ వీడియోను సిరాజ్, జనాయ్ సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. మరో టీమ్‌ఇండియా స్టార్ సూర్యకుమార్ యాదవ్ కూడా తన సోదరి దినాల్ యాదవ్‌తో రాఖీ వేడుక దృశ్యాలను ఇన్‌స్టాలో పోస్టు చేశాడు.

(c) eenadu

మీ పిల్లలకు సర్వీస్ ప్రొవైడర్లలా మిగిలిపోకండి

మీ పిల్లలకు కావల్సినవన్నీ సమకూర్చినంత మాత్రాన మీరు మంచి సర్వీస్ ప్రొవైడర్లు అవుతారేమో కానీ ఉత్తమ తల్లిదండ్రులు అనిపించుకోలేరు. వారిని బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దేలా విలువలతో పెంచినప్పుడే మీరు ఉత్తమ తల్లిదండ్రులు అవుతారు. మీరు బాధ్యతాయుతంగా జీవిస్తూ మీ పిల్లలకు ఆదర్శంగా నిలిచినప్పుడే అది సాధ్యమవుతుంది.

– బ్రాండన్ మూర్, రిలేషన్‌షిప్ కోచ్

శ్రీవారి ఆలయం ఎదుట కుటుంబసభ్యులతో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ★ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు, కుటుంబసభ్యులు

శ్రీవారిని దర్శించుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ తుహిన్‌కుమార్ గేదెల, జస్టిస్ వి.గోపాలకృష్ణారావు శనివారం దర్శించుకున్నారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని వారు కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు.

అధునాతన సాంకేతికతతోనే విద్యార్థులకు భవిష్యత్తు

- ఎన్‌ఐటీ స్నాతకోత్సవంలో టీసీఎస్ ప్రెసిడెంట్ వి.రాజన్న

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువ ఇంజినీర్లేనని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్) ప్రెసిడెంట్ వి.రాజన్న అన్నారు. విద్యార్థులు ఏ రంగాన్ని ఎంచుకున్నా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని.. అధునాతన సాంకేతికతపై పట్టు సాధిస్తేనే లక్ష్యాన్ని చేరుకోవడం సులువవుతుందని స్పష్టం చేశారు. తాడేపల్లిగూడెంలోని ఆంధ్రప్రదేశ్ ఎన్‌ఐటీ ఏడో స్నాతకోత్సవంలో శనివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏటా 100 బిలియన్లకు పైగా డిజిటల్ లావాదేవీలతో ఈ రంగంలో భారత్ ప్రపంచ అగ్రగామిగా ఉందన్నారు. డిజిటల్ టెక్నాలజీపై దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందనడానికి ఇదో నిదర్శనమని

మాట్లాడుతున్న వి.రాజన్న

చెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎన్‌ఐటీ ఇన్‌చార్జి డైరెక్టర్ ఎన్.వి. రమణారావు మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో ఎప్పటికప్పుడు కొత్త సాంకేతికతలు ఆవిష్కృతమవుతున్నాయన్నారు. దేశం గర్వించే రీతిలో విద్యార్థులు వినూత్న పరిశోధనలు, ఆవిష్కరణలు చేపట్టాలని ఆకాంక్షించారు. 2021-25 బ్యాచ్‌లో ఇంజినీరింగ్ పూర్తి చేసిన 667 మంది విద్యార్థులకు డిగ్రీలు, 29 మంది పరిశోధన విద్యార్థులకు డాక్టరేట్ పట్టాలు ప్రదానం చేశారు. కలిదిండి పవన్ తేజ సత్య వర్మ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో 9.70 గ్రేడ్ పాయింట్లతో బ్యాచ్ టాపర్‌గా నిలిచారు. రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్‌రెడ్డి, డీన్లు జి.రవికిరణ్ శాస్త్రి, వి.సందీప్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఐటీలో నిషేధాజ్ఞలేంటి: ఎంపీ పాకా ఆగ్రహం

స్నాతకోత్సవానికి ముఖ్య వక్తగా హాజరైన రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ ఎన్‌ఐటీ అధికారులపై మండిపడ్డారు. ఏడేళ్ల కిందట ఇక్కడి ప్రజలు పోరాడి నిట్‌ను సాధించుకున్నారని, అలాంటి సంస్థలో మూడేళ్లుగా నిషేధాజ్ఞలు ఏమిటని ప్రశ్నించారు. ప్రముఖ విద్యా సంస్థల్లో లేని ఆంక్షలు ఇక్కడే ఎందుకున్నాయని అధికారులను నిలదీశారు. దీనిపై మానవ వనరుల మంత్రిత్వ శాఖ అధికారులతో విచారణ జరిపించాలని అడుగుతామన్నారు.

లంకమల అటవీ ప్రాంతంలో వంతెన కూలడంతో చిక్కుకుపోయిన ప్రజలు

కడప-బద్వేలు ప్రధాన మార్గంలో కూలిన వంతెన

అట్లూరు, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా అట్లూరు - సిద్ధవటం మధ్య లంకమల అభయారణ్యంలో సాఫ్‌బావి సమీపాన కడప - బద్వేలు ప్రధాన రహదారిలో వంకపై నిర్మించిన వంతెన శనివారం కూలిపోయింది. ఈ వంతెనపై రోడ్డు గుంతలు పడి ప్రమాదకరంగా ఉన్నా అధికారులు పట్టించుకోలేదు. ఉన్నట్టుండి వంతెన కూలడంతో కడప - బద్వేలు మార్గంలో వెళ్లే వాహనదారులు ఎటు వెళ్లాలో దిక్కుతోచక ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ డీఎం చైతన్య నిరంజన్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బస్సులు.. చిల్లకనుమ, జాజీపేట మీదుగా కడపకు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. సిద్ధవటం పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. శనివారం కావడంతో గోపాలస్వామి కొండకు వెళ్లి వస్తున్న భక్తులు వంతెన కూలడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

వధువు కావలెను

Reddy Groom 30/5'10"/ Fair/ 15 Cr/ B.Tech, MS- USA, H1. Seeks Bride USA/ India. Cont: P.P.Reddy ✆ 9391198332 (A)

కాపు, డైవర్సీ, 34, 5'10", B.Tech, Sr. SWE, Amazon, 28 Lacs P/A వరునికి కాపు/ కమ్మ/ రెడ్డి/ విశ్వబ్రాహ్మణ/ పద్మశాలి/ ముదిరాజ్ వధువు కావలెను. ✆ 9866464906 (A)

కాపు: 29/5'10"/ MBBS, MD పిడియాట్రిక్స్ గల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9704490217 (A)

మాల, 28 Yrs, Gazetted Officer, Height 5'9" only Son వరుడికి తగిన వధువు కావలెను. No Brokers ✆ 9493285326 (A)

SC మాదిగ కట్నప్రసక్తి లేదు 29/5'10" M.Tech (IIT) AEE, MES, C.Govt. UPSC, 30 Lakhs P/A వెల్ సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. ✆ 9059470587 (A)

గౌడ/ B.Tech, MBA/ C.Govt. ఇండియన్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫీసర్/ 1,20,000/- PM, 5'10" ఎత్తు/ 28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9515942275 (A)

'పెళ్ళిపందిరి' ప్రకటనలు పాఠకులకు అనుకూలంగా వర్గీకరించి ప్రచురింపబడతాయి. ఈ విషయంలో ఎట్టి కంప్లయింట్లకు ఆస్కారం లేదు.

వడ్డెర/ B.Tech/ C.Govt. ఎలక్ట్రికల్ ఇంజినీర్/ రైల్వే/ 80,000/- PM/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ✆ 8341650195 (A)

Balija/ Kapu 37 Yrs, 5'6" Asst. Professor, C.Govt. Regular seeks Girl upto 37 Yrs. UG/PG. Contact: 6360516128 (A)

వరుడు కావలెను

బ్రాహ్మణ/ 36Y/ డిగ్రీ/ లేట్ మ్యాచ్ ★ 25Y/ ఇంటర్ ★ 48Y/ 2nd మ్యాచ్, Govt. ఎంప్లాయి వధువులకు వరులు కావలెను. (జాబ్, పురోహితం & కట్నం ఆశించని OK) ✆ 6309407091 (A)

బ్రాహ్మణ/ 28/5'4"/ 1st మ్యారేజ్, Q: ఇంటర్, తల్లి/ తండ్రి లేదీ (గార్డియన్ బాధ్యత), పౌరోహిత్యం also OK. 2nd మ్యారేజ్ also OK. వరుడు కావలెను. ✆ 9550685714 (A)

బ్రాహ్మణ 35Y, 1st మ్యారేజ్, Q: 10th క్లాస్, 2nd మ్యారేజ్ also OK. పౌరోహిత్యం also OK. బ్రాహ్మణ వరుడు కావలెను. ✆ 8978808244 (A)

బ్రాహ్మణ: ★ 33 Yrs/ 5'2"/ ఇంటర్ ★ 29 Yrs/ 5'4"/ డిగ్రీ ★ 25 Yrs/ 5'2"/ MBA. వధువులకు వరులు కావలెను. రిక్రూట్‌మెంట్ Pvt/ Govt. జాబ్ & పురోహితం అయినా OK ✆ 9959725419 (A)

కమ్మ/ కులపట్టింపులేదు/ 47/5'4"/ విదేశ్ బ్యాంకు చీఫ్ మేనేజర్/ సొంత ఇల్లు/ 15 ఎకరాల పొలం గల/ వెల్ సెటిల్ వధువుకు వరుడు కావలెను. ✆ 7386269380 (A)

పద్మశాలి: 26/5'4"/ MBBS, MS గైనిక్ గల వధువుకి తగిన వరుడు కావలెను. కులపట్టింపులేదు. only OC, BC వాళ్లు మాత్రమే. ✆ 8179331523 (A)

క్రిస్టియన్ మాల/ 25/5'4"/ B.Tech/ C.Govt. Asst. మేనేజర్/ కెనరా బ్యాంక్/ 60,000/- PM/ అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9963150162 (A)

SC మాల హిందూ/ B.Tech/ 25Y/ 5'4"/ సాఫ్ట్‌వేర్/ ఇన్ఫోసిస్ (Hyd) 60K per Month/ చాలా అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9705960270 (A)

Madiga 26/5'4" MBA, V.Fair, C-Govt. Officer, well settled Seeks only IAS/ IPS/ UPSC Groom. Parents WhatsApp: 8867710950 (A)

కులపట్టింపులేదు/ రెండోపెళ్లి 54 Yrs నెలకు ఆదాయం 50,000/- పిల్లలు లేని అందమైన వధువుకు కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. ✆ 8919296923 (A)

★ ★ ★

కుమ్మరి అమ్మాయి డాక్టర్ అనస్థీషియాగా NRI లో చేస్తుంది. వయస్సు 29 సం॥ ఎత్తు 5 అ॥ వరుడు డాక్టర్ అయ్యి ఉండవలెను. Ph: 93941 11461 (I)

వివాహ వేదిక

కమ్మ, కాపు, రెడ్డి & అన్ని కులాల దేశ, విదేశ, డాక్టర్, సాఫ్ట్‌వేర్ & హై రిచ్, 1వ, 2వ, లేటు వధూవరుల కోసం సంప్ర॥ గడ్డిపాటి ప్రభాకరరావు, BE. హైదరాబాద్. ✆ 7893841949 (A)

టన్నీ కమ్మాస్ (15 వేల ప్రొఫైల్స్) డాక్టర్స్, సాఫ్ట్‌వేర్స్, బిజినెస్ & హైరిచెస్ 1వ, 2వ లేట్ దేశ/ విదేశ సంబంధాలు ఫాస్ట్‌గా కుదుర్చబడును. ✆ 9866619191 (A)

పద్మశాలి పెళ్లిసంబంధాలకై సంప్ర॥ Verified Profiles & నమ్మకమైన సంస్థ ★ Shyam ✆ 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd., (A)

గమనిక

పెళ్ళిపందిరి ప్రకటనలకు ప్రతిస్పందించేముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. వధువు/వరుడి హోదా, వయస్సు, ఆదాయం గురించిన వివరాలకు సంబంధించి ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మరియు మీరు చేసుకునే ఆర్థిక లావాదేవీలతో (వధువు/వరుడు పూర్తి వివరాలు లేదా రిజిస్ట్రేషన్ కోసం డబ్బు డిపాజిట్ చేయడం/ట్రాన్స్‌ఫర్ చేయడం వగైరా) ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధంలేదు. "భవిష్యత్‌లో కలగబోయే సంతానానికి ఎలాంటి జన్యుపరమైన వైకల్యాలు లేకుండా నివారించుకునేందుకు జీవిత భాగస్వామిని ఎంచుకునేముందు ఆరోగ్య పరీక్ష చేయించవలసినదిగా కూడా సూచించడమైనది". పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మాల, మాదిగ స్పెషల్ IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 (A)

మాదిగ- మాల పెళ్లిసంబంధాలకై సంప్ర॥ Verified ప్రొఫైల్స్ & నమ్మకమైన సంస్థ ★ Srinivas ✆ 7093016945/ Blue Trend Matrimonial (P) Ltd., (A)

కేవలం యాదవ/ కుర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మశాయాదవ్, www.gokulmarriage.com Hyd: 9440831748, GNT/ VIZ: 9440759945, BGL: 8332926034. (A)

స్పెషల్టీ డాక్టర్స్ (15 వేల ప్రొఫైల్స్) MBBS, MD, MS, DM, MCH, MDS & డాక్టర్స్‌కి మాత్రమే. 1వ, 2వ, లేటు, దేశ, విదేశీ సంబంధాలు అన్ని కులములకు కుదుర్చబడును. ✆ 9866411588 (A)

డైవోర్స్ & విడోస్ పెళ్లి సంబంధాలకై సంప్ర॥ Verified Profiles & నమ్మకమైన సంస్థ. ★ Nikhil ✆ 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd., (A)

డాక్టర్స్: డాక్టర్స్ All Caste MBBS/ MD/ DM/ MCH/ BDS & All మెడికల్స్. ఇండియా & అబ్రాడ్ సంబంధాలు కలవు. సంప్ర॥ 9966808059. (A)

నేటి నుంచి తిరంగా యాత్రలు

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

ఈనాడు, అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా.. మండల, జిల్లా స్థాయిల్లో ఆదివారం నుంచి తిరంగా యాత్రలు నిర్వహించాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భాజపా నేతలతో శనివారం ఆయన టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. 'ఈ నెల 10 నుంచి 14 వరకు తిరంగా యాత్రల్లో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుభ్రం చేయాలి. సమరయోధుల కుటుంబాలతో కలిసి చిత్రపటాలకు పూలమాలలు వేసి, అంజలి ఘటించాలి. వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలను పరామర్శించి, నివాళులు అర్పించాలి. దేశ విభజన జరిగిన సమయంలో ఏర్పడిన పరిస్థితులపై జిల్లాస్థాయిలో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలి. ఆదేరోజు సాయంత్రం కొవ్వొత్తులు లేదా కాగడాలతో మౌన ప్రదర్శన చేసి.. ప్రజలను ఉద్దేశించి మాట్లాడాలి. ఈ నెల 13 నుంచి 15 వరకు భాజపా శ్రేణులు తమ ఇళ్లపై కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ జెండా ఎగరవేసి సెల్ఫీలు తీసుకోవాలి. పార్టీ కార్యాలయాలతో పాటు బహిరంగ ప్రదేశాల్లో పతాక ఆవిష్కరణల్లో స్థానికులను భాగస్వామ్యం చేసి ఆగస్టు 15 వేడుకలు నిర్వహించాలి' అని సూచించారు.

పులివెందుల జడ్పీటీసీ

ఉప ఎన్నికపై ఎస్ఈసీకి వైకాపా ఫిర్యాదు

ఈనాడు, అమరావతి: 'రాష్ట్ర మాజీ ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనాలా కాదు.. మాజీ సీఈసీ టీఎన్ శేషన్ స్ఫూర్తితో పనిచేయాలని కోరుతూ శేషన్ ఫొటోలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయంలో పంచిపెట్టాం' అని వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని పేర్కొన్నారు. 'రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) సీట్లో కూర్చున్న వారు నిద్రపోతుంటే అరచో, తట్టో వైకాపా లేపగలదు. కానీ, వారు నిద్రిస్తున్నట్లు నటిస్తుంటే చేయగలిగింది ఏముంటుంది' అని వ్యాఖ్యానించారు. 'రాష్ట్ర ఎన్నికల కమిషన్, వైఎస్సార్ కడప జిల్లా రెవెన్యూ, పోలీసు వ్యవస్థలు ఒక్క జడ్పీటీసీ కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడాన్ని ఖండిస్తున్నాం' అని పేర్కొన్నారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక పరిస్థితులపై వైకాపా ప్రతినిధుల బృందం ఎస్ఈసీ కార్యాలయంలో శనివారం ఫిర్యాదు చేసింది. తర్వాత పేర్ని నాని సహా ఇతర నేతలు విలేకర్లతో మాట్లాడారు. 'ఓటర్లకు పోలీస్ స్టేషన్లను దూరం చేస్తుంటే.. అందుకు ఎస్ఈసీ ఆమోదముద్ర వేస్తున్నారు' అని ఆరోపించారు. అంతకు ముందు వైకాపా నేతలు ఎస్ఈసీని కలిసేందుకు వెళుతుండగా.. అందరినీ ఒకేసారి లోపలికి పంపడం కుదరదని భద్రతా సిబ్బంది ఆపడంతో వారు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు.

విద్యార్థుల హక్కులను హరించే ఉత్తర్వులు రద్దు చేయాలి

విద్యార్థి సంఘాలు

ఈనాడు, అమరావతి: పాఠశాలల ఆవరణల్లోకి విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిరాకరిస్తూ పాఠశాల విద్యా శాఖ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. విజయవాడలో శనివారం నిర్వహించిన విద్యార్థి సంఘాల సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల హక్కులను కాలరాసే విధంగా ఉత్తర్వులు ఉన్నాయని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలకు, విద్యార్థి సంఘాలకు వ్యత్యాసం ఉందన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ.. విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహించే విధంగా ఉత్తర్వులు ఉన్నాయని విమర్శించారు. విద్యార్థి సంఘాల గొంతునొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని పీడీఎస్ఓ నాయకురాలు భాను ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, పీడీఎస్ఓ, ఏఐడీఎస్ఓలు పాల్గొన్నాయి.

దొడ్డ మనసులు!

30 మంది వృద్ధులకు రెండు పూటలా భోజనం

క్యారేజీలతో భోజనం సిద్ధం చేస్తున్న శీలం పద్మ

ఏడగనాడు కొత్తబట్టలు వేసుకుని గుడికి వెళ్తుంటే.. వీధి మలుపులో ఓ గుడిసెలోంచి ఎవరిదో మూలుగు వినిపిస్తూ ఉంటుంది.. ఆగి.. లోపలకు తొంగిచూస్తే నా అన్నవారు లేని ఓ అభాగ్యుడు కనిపిస్తాడు.. కానీ చాలా మందికి ఆగి చూసే ఓపిక.. అలాంటివాళ్లను ఆదుకోవాలనే యోచన ఉండవు. పల్నాడు జిల్లా ఈపూరు మండలం ముప్పాళ్లకు చెందిన నలుగురు సామాన్యులు మాత్రం ఇలాంటి వాళ్లను ఆదుకోడానికి నడుం బిగించారు.

వారంతా ఊళ్లో 'పెద్దమనుషులేం' కాదు.. 'పెద్ద మనసున్న మనుషులు' అంతే!

వారిలో ఒకామె శుభకార్యాలకు వంటలు చేసే మహిళ. ఒకరు రైతు.. మరో ఇద్దరు చిరువ్యాపారులు. ఈ నలుగురూ కలిసి గట్టిమేలు తలపెట్టారు.

ఊళ్లో పనిచేయలేని స్థితిలో ఉన్న వృద్ధులు.. కుటుంబ ఆదరణకు నోచుకోనివారు.. మంచానపడ్డ వారు.. ఇలాంటి 30 మందికి రెండుపూటలా భోజనం అందిస్తున్నారు. నిర్వాహకుల్లో ఒకరైన ఊట్ల రామారావు సన్నకారు రైతు. సూరే అప్పారావు, షేక్ ఆదాం షాలు టెంట్‌హౌస్ నడుపుతారు. శీలం పద్మ గ్రామంలో జరిగే వేడుకల్లో వంటలు చేసి జీవనం సాగిస్తుంటారు. అభాగ్యులకు తమకు చేతనైన సాయం చేసే ఉద్దేశంతో 2024 డిసెంబరు 27న వీరు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఊళ్లోని 30 మందికి రెండుపూటలా భోజనం అందిస్తున్నారు. వీరిలో ముగ్గురు సరకుల సమీకరణకు, దాతల సహకారానికి ప్రయత్నిస్తుంటారు. పద్మ వంటచేసి క్యారేజీలు సిద్ధం చేస్తుంటారు.

వీరు చేస్తున్న మంచిపని గురించి తెలిసిన పాలడుగు వెంకటేశ్వర్లు తన పింఛను సొమ్ము నుంచి ప్రతినెలా రూ.30 వేలు కేటాయిస్తున్నారు. ఈ నలుగురి ఔదార్యానికి ముచ్చటపడిన గ్రామస్థులు తమ ఇళ్లలో శుభకార్యాలు, పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి వేడుకల వేళ లబ్ధిదారులకు భోజనం సమకూర్చి సాయపడుతుంటారు. ఇక మాటసాయం చేసేవారు కొందరైతే.. వేళకు వచ్చి క్యారేజీలు తీసుకుని ఆపన్నులకు అందజేసి వచ్చేవారు మరికొందరు.

నా జీవితాంతం సాయం చేస్తా

నేను 1999లో ఉద్యోగ విరమణ చేశా. స్వగ్రామానికి ఏదైనా మంచి పనిచేయాలని ఉండేది. పింఛను సొమ్ము నుంచి ప్రతినెలా రూ.30 వేలు ఇస్తున్నా. జీవితాంతం ఇలా సాయం చేస్తా. నా తదనంతరం దీన్ని కొనసాగించాలని మా అల్లుడికి సూచించగా ఆయన సంతోషంగా అంగీకరించారు.

– పాలడుగు వెంకటేశ్వర్లు, దాత, విశ్రాంత ఉద్యోగి

ఎవరూ పస్తులు ఉండకూడదనే..

గ్రామంలో అనాథలైన వృద్ధులు, అనారోగ్యంతో నిరాదరణకు గురైన వారు పస్తులుంటున్నారని తెలిసి బాధపడ్డాం. వారి కోసం ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం మొదలుపెట్టాం. గ్రామస్థులు మాకు ఎంతగానో సహకరిస్తున్నారు.

– నిర్వాహకులు శీలం పద్మ, నూరే అప్పారావు, ఊట్ల రామారావు

- న్యూస్‌టుడే, ఈపూరు

రాఖీలు కట్టేందుకు వచ్చిన మహిళలతో మంత్రి లోకేశ్

మంగళగిరి మహిళలే నాకు అక్కాచెల్లెళ్లు: మంత్రి లోకేశ్

తాడేపల్లి, న్యూస్‌టుడే: 'నాకు సొంత అక్కాచెల్లెళ్లు లేరు. మంగళగిరి మహిళలే నాకు ఆడపడుచులు. వారి ఆదరణకు ఎప్పుడూ రుణపడి ఉంటా' అని మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం ఉండవల్లిలోని నివాసంలో ఆయనకు స్థానిక మహిళలు, విద్యార్థినులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నానని అన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ భూముల్లో నివసించే దాదాపు 3 వేల మందికి.. రూ.1,000 కోట్ల విలువైన శాశ్వత ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని చెప్పారు. కూటమి అధికారం చేపట్టిన తర్వాత 200 అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. వాటిలో ప్రధానమైన భూగర్భ డ్రైనేజీ, విద్యుత్, గ్యాస్ పైప్‌లైన్ల ఏర్పాటు, 100 పడకల ఆసుపత్రి, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, రహదారుల పనులు ముమ్మరంగా సాగుతున్నాయని లోకేశ్ తెలిపారు.

ఖైదీలకు రాఖీలు కట్టిన హోం మంత్రి

విశాఖ కారాగారంలో ఖైదీకి రాఖీ కడుతున్న హోంమంత్రి అనిత ★ కానిస్టేబుల్ కొర్లయ్యకు రాఖీ కడుతూ..

విశాఖపట్నం(విశాలాక్షినగర, మద్దిలపాలెం), న్యూస్‌టుడే: రక్షా బంధన్ సందర్భంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శనివారం విశాఖ కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గంజాయి కేసులో శిక్ష పడిన ఖైదీలతో మాట్లాడారు. ఈ దుస్థితికి ప్రవర్తనే కారణమని గుర్తు చేశారు. పలువురు ఖైదీలు మాట్లాడుతూ గంజాయి విక్రయిస్తున్నట్లు తెలియక పలువురికి ఆశ్రయం ఇచ్చి ఇరుక్కు పోయామని, వేరేవాళ్లకి లగేజి ఇవ్వాలని తెలిసిన వారు కోరగా దాన్ని తీసుకెళ్తూ పోలీసులకు పట్టుబడినట్లు చెప్పారు. కారాగారం నుంచి బయటకు వచ్చాక ఆటువంటి వాటికి దూరంగా ఉండాలని హోంమంత్రి సూచించారు. అనంతరం ఖైదీలకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు అనారోగ్యంతో బాధపడుతున్న విశాఖ ఉషోదయ కూడలికి చెందిన కానిస్టేబుల్ కొర్లయ్యను హోంమంత్రి పరామర్శించి రాఖీ కట్టారు. కొర్లయ్య కోలుకోవడానికి అన్ని విధాలా చేయూత ఇస్తామన్నారు. తర్వాత ఆటోలో ప్రయాణించి డ్రైవర్ గిరీష్ యోగక్షేమాలు తెలుసుకొని, రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

అల్లర్లు సృష్టించేందుకు వైకాపా ఎత్తులు

- 'పులివెందుల'లో ఊరూరా సాక్షి రిపోర్టర్లు
- సమావేశంలో తెదేపా నేత బీటెక్ రవి విమర్శలు

ఈనాడు, కడప: పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా వైకాపా నేతలు తమపై నిందలు మోపేలా ప్రణాళిక రూపొందించుకున్నారని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు బీటెక్ రవి విమర్శించారు. పులివెందులలో ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర నలుమూలల నుంచి సాక్షి రిపోర్టర్లను వాహనాలతో ఇక్కడికి రప్పించి ఊరూరా పెట్టారన్నారు. వారిలో కొందరు గొడవలు సృష్టించడానికి ఎత్తులు వేస్తున్నట్లు సమాచారం అందిందని చెప్పారు. ఈ విషయాన్ని పోలీసులు, ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణకు సహకరిస్తామని, వైకాపా అరాచకాలను ఈసీ, పోలీసులు కట్టడి చేయాలని కోరారు. జగన్

ర్యాలీలో మాట్లాడుతున్న బీటెక్ రవి. చిత్రంలో మంత్రి సవిత, ఎంపీ సీఎం రమేష్, తెదేపా నేతలు

తన స్వార్థానికి ఏమైనా చేస్తారని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఆరోపించారు. పులివెందుల త్వరలోనే తెదేపా కంచుకోట కాబోతోందని వ్యాఖ్యానించారు. అనంతరం పులివెందుల మండలంలో తెదేపా ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో మంత్రులు సవిత, కొలుసు పార్థసారథి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, మాధవిరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి ఆర్టీఈ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

అదనపు నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం

ఈనాడు, అమరావతి: విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ) కింద ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రవేశాలకు అదనపు నోటిఫికేషన్ జారీ చేసినట్లు సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాస రావు శనివారం తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 12 నుంచి 20 వరకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. "2025-26 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25% సీట్లు పేద, బలహీనవర్గాలకు ఉంటాయి. ఈ సీట్లలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. నివాసం నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలోని పాఠశాలల్లో మాత్రమే ప్రవేశాలు ఉంటాయి. ఇప్పటికే ఆయా పాఠశాలల్లో తోబుట్టువులు చదువుతూ ఉంటే అలాంటి వారికి ప్రాధాన

అప్‌డేట్ అన్నారో.. అలర్ట్!

కేవైసీ అప్‌డేషన్ పేరుతో వచ్చే ఓ ఫోన్ కాల్, లింక్, ఓ సందేశం.. మనల్ని ముంచేయొచ్చు! మన వివరాలను అనధికారికంగా ఉపయోగించి, నేరాలకూ పాల్పడవచ్చు..! మరి బయటపడేదెలా?

ఈ డిజిటల్ యుగంలో బ్యాంకింగ్ సేవలు సులభంగా అందుతున్నాయి. కానీ అదే సమయంలో, మోసాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. కేవైసీ మోసం ఇదే జాబితాలోకి వస్తుంది. బ్యాంకు ఖాతాలు, మొబైల్ నంబర్లు... బీమా... ఇలా కీలకమైన ప్రతి అంశంలోనూ కేవైసీ చేసుకోవడం తప్పనిసరి. కేవైసీ అప్‌డేట్ కాకుంటే తాత్కాలికంగా మనం పొందే సేవలకూ అంతరాయం ఏర్పడుతుంది. బ్యాంకు ఖాతాలు, బీమా, ఫోన్‌లు ఇలా అనేక సేవలతో ఇది ముడిపడి ఉంది. ఈ క్రమంలోనే సైబర్, ఆర్థిక నేరగాళ్లు విజృంభిస్తున్నారు. బ్యాంకు ఖాతాలకు సంబంధించి కేవైసీ పేరుతో అడ్డగోలు లింకులు పంపుతున్నారు. వాటిని క్లిక్ చేస్తే ఖాతాను ఖాళీ చేస్తున్నారు. కొంత జాగ్రత్త, అవగాహన ఉంటే వీటి నుంచి తప్పించుకోవచ్చు.

అక్రమాలు ఎలా జరుగుతాయంటే?

ఫోన్ కాల్స్

బ్యాంక్ లేదా ఇతర సంస్థ ప్రతినిధిగా చెప్పుకుంటూ మోసగాళ్లు ఫోన్‌చేసి, 'కేవైసీ వివరాలను వెంటనే అప్‌డేట్ చేయకపోతే ఖాతా లావాదేవీలు నిలిచిపోతాయనో, ఖాతా స్తంభిస్తుంది' అనో భయపెడతారు. ఆధార్, పాన్ నంబరు వంటి వివరాలు తీసుకుని వాటి ద్వారా వన్-టైమ్ పాస్‌వర్డ్ (ఓటీపీ) వంటి సున్నితమైన సమాచారాన్ని మన వద్ద నుంచి సేకరిస్తారు. వీటి ఆధారంగా మన ఖాతాను వారి అధీనంలోకి తెచ్చుకుని ఖాతాలో సొమ్మును విత్‌డ్రా చేసుకుంటారు.

ఫేక్ లింక్స్

ఎస్ఎంఎస్ లేదా వాట్సాప్ ద్వారా ఫేక్ వెబ్‌సైట్ లింకులు పంపించి, కేవైసీ అప్‌డేట్ చేయమంటారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆ లింక్ ఓపెన్ చేస్తే మీ బ్యాంక్ ఖాతాకు కన్నం పడినట్లే! మెయిల్ ద్వారా ఫిషింగ్ లింక్‌లను పంపుతారు. ఈ లింక్‌లపై క్లిక్ చేసి మన వివరాలను నమోదు చేసినప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తారు.

ఫేక్ ఐడెంటిటీ

మనల్ని తప్పుదోవ పట్టించేలా ఫిషింగ్ లింక్‌లు, అధికారిక వెబ్‌సైట్‌ల మాదిరిగా నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టిస్తారు. వీటిలో వివరాలు నమోదుచేస్తే.. మన కేవైసీ డాక్యుమెంట్లు ఉపయోగించి, లోన్లు, క్రెడిట్ కార్డులు తీసుకుంటారు.

రిమోట్ యాక్సెస్ యాప్‌లు

ఒక ప్రత్యేకమైన, ప్రమాదకర పద్ధతిలో ఆర్థిక మోసాలకు పాల్పడే సైబర్ నేరగాళ్లు ఫోన్ లేదా కంప్యూటర్‌లో రిమోట్-యాక్సెస్ అప్లికేషన్‌ను (టీమ్ వ్యూయర్ లేదా ఎనీడెస్క్ వంటివి) డౌన్‌లోడ్ చేయమని ఒప్పిస్తారు. వాటిని ఒక సారి ఇన్‌స్టాల్ చేసిన తర్వాత, మన పిన్, పాస్‌వర్డ్‌ల వంటి డేటాను నమోదు చేస్తున్నప్పుడు వారు మన స్క్రీన్‌ను చూస్తూ వాటిని కాపీ చేసుకుంటారు. వీటి ద్వారా మన ఖాతాలను ఖాళీ చేయడంతోపాటు మనకు నష్టంకలిగిస్తారు. కృత్రిమమేధ (ఏఐ) సాంకేతికతను ఉపయోగించుకుని మరింత ఎక్కువ మోసాలకు పాల్పడుతున్నారు.

- ఈనాడు, హైదరాబాద్

ఎలా ఎదుర్కోవాలి?

- అపరిచిత సంస్థలు, వ్యక్తులనుంచి వచ్చే మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌ని విశ్వసించకూడదు.
- కేవైసీ వివరాలను అప్‌డేట్ చేయమని అడిగితే వారు మనకు సంబంధించిన బ్యాంకులేదా ఇతర సంస్థకు చెందినవారా? అని ధ్రువీకరించుకోవాలి.
- తక్షణమే కేవైసీ చేయకుంటే సేవలు నిలిచిపోతాయని ఒత్తిడి చేస్తూ తొందరపెడుతుంటే వెంటనే జాగ్రత్తపడాలి.
- బ్యాంకు వేళలు ముగిసిన తర్వాత, రాత్రి పూట, సెలవు రోజుల్లో ఫోన్‌లు చేసి లేదా మెసేజ్ ద్వారా లింక్‌లు, నంబర్లు పంపి కేవైసీ చేయమని అడిగితే అనుమానించాల్సిందే!

గుర్తుంచుకోండి...

- బ్యాంకులు ఎప్పుడూ ఓటీపీలు అడగవు
- ధ్రువీకరించని లింకులు క్లిక్ చేయొద్దు
- అనవసరమైన యాప్‌లను డౌన్‌లోడ్ చేయొద్దు
- మీ ఆధార్/పాన్ వివరాలను పబ్లిక్‌గా షేర్ చేయొద్దు
- ఫోన్‌లో బ్యాంకు వివరాలు చెప్పొద్దు

మోసపోతే ఏం చేయాలి?

- వెంటనే మీ బ్యాంకును సంప్రదించండి
- నేరుగా సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేయండి
- పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి.

జాగ్రత్తలతోనే మన ఖాతాలు సురక్షితం

– సల్లమోతు శ్రీధర్, సైబర్ సెక్యూరిటీ నిపుణులు

కేవైసీ అప్‌డేట్ చేయమని వచ్చిన లింక్‌లు, మెసేజ్‌లు అనుమానాస్పదంగా ఉంటే ఎట్టి పరిస్థితుల్లో డాక్యుమెంట్ పంపకూడదు. ఎప్పుడూ బ్యాంకులు మన పాన్‌కార్డు లేదా ఆధార్ నంబర్లు పిన్ నంబర్లు, క్రెడిట్‌కార్డువివరాలు, సీవీవీ నంబర్లను అడగవు. కేవైసీని అత్యంత విలువైన డాక్యుమెంట్‌గా ఎంతో గోప్యత కలిగిన కీలక సమాచారంగా గుర్తించాలి. ల్యాప్‌టాప్ నుంచి వివరాలు నమోదు చేయడం ఉత్తమం.

నాలుగు ముఖాల నమశ్శివాయ..

శివలింగం ఆకృతి ఎలా ఉంటుందో భక్తులందరికీ తెలుసు. కానీ ఈ శివలింగాన్ని చూడండి.. దీనికి నలువైపులా పరమేశ్వరుడి ముఖాకృతులు చెక్కి ఉంటాయి. నేపాల్ పశుపతినాథ్ ఆలయంలోని శివలింగాన్ని పోలి ఉంటుంది. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ కోటలోని స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ఈ చతుర్ముఖ లింగాన్ని దర్శించుకోవచ్చు. సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష రూపాలతో ఈ లింగాన్ని ప్రతిష్ఠించారు. 12వ శతాబ్దంలో కాకతీయులు నిర్మించిన ఈ ఆలయంలో ఆనాటి రాజులు, ప్రజలు ఈ చతుర్ముఖ శివలింగానికి పూజలు చేసేవారని వివిధ శాసనాల ద్వారా తెలుస్తోంది. – ఈనాడు, హనుమకొండ, న్యూస్‌టుడే, ఖిలా వరంగల్



అస్సాం సర్కారు అక్షరయజ్ఞం

అద్దె భత్యం.. కరవు భత్యంలా అస్సాం ప్రభుత్వం తమ ఉద్యోగులకు 'పుస్తక భత్యం' ఇవ్వనుంది. అయితే అది ఒక నెల మాత్రమే. ఆ రాష్ట్ర ప్రభుత్వం 2025ని 'పుస్తకాల సంవత్సరం'గా ప్రకటించింది. ఉద్యోగుల్లో పఠనీయతను పెంపొందించే దిశగా పుస్తకాలు కొనుక్కోవడానికి నవంబరు జీతంలో రూ.వెయ్యి చొప్పున భత్యం ఇవ్వనుంది. ఇలా సుమారు నాలుగు లక్షల మంది ఉద్యోగులకు రూ.40 కోట్లు ఇస్తామని సీఎం హిమంత బిశ్వశర్మ ప్రకటించారు. వెయ్యిమంది యువ రచయితలకు రూ.25,000 చొప్పున ఆర్థిక సాయం కూడా అందించనున్నారు. ఇకపై ప్రభుత్వ కార్యక్రమాల్లో పుస్తకాలనే బహూకరిస్తారట. – న్యూస్‌టుడే, గువాహటి

పుచ్చకాయ.. ఎంతో మేలయా!

పుచ్చకాయలో శరీరానికి అవసరమైన పోషకాలు, ఎలక్ట్రోలైట్లు సమృద్ధిగా ఉంటాయి. వీటితోపాటు రక్తప్రసరణను మెరుగుపర్చే ఎల్-సిట్రులిన్ దీన్నుంచి అందుతుంది. కేలరీలు తక్కువగా ఉండటంతోపాటు త్వరగా కడుపు నిండిన భావన కలుగుతుంది. కొవ్వును తగ్గించుకోవడానికి, శక్తిని పెంచుకోవడానికి పుచ్చకాయ ఎక్కువగా తినండి.

– అబ్రిన్ బాబ్కిజ్, హెల్త్ కోచ్

పతాక.. సందేశం!

కాకినాడలోని జేఎన్‌టీయూ ఆవరణలో 194 దేశాల జాతీయ జెండాలు రెపరెపలాడుతూ ఆకట్టుకుంటున్నాయి. జెండా స్తంభాలకు ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి.. పూర్తి సమాచారం తెలుసుకోవచ్చు. వీటిని చూసేందుకు విద్యార్థులు, పర్యాటకులు వర్సిటీని సందర్శించి, ఫొటోలూ దిగుతున్నారు. వర్సిటీ పూర్వ విద్యార్థి బాదం సుందర్‌రావు ప్రపంచ ఐక్యతను కాంక్షిస్తూ.. 'వాక్ విత్ నేషన్స్' పేరుతో వర్సిటీ పరిపాలనా కార్యాలయం వద్ద 2024 డిసెంబరులో వీటిని ఏర్పాటు చేశారు. – ఈనాడు, కాకినాడ

జెండా స్తంభానికి ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్

'పులులు' రాఖీ కడతాయి!

మధ్యప్రదేశ్‌లోని పెంచ్ పులుల అభయారణ్యం చుట్టుపక్కల గ్రామాల్లో ఏటా పులుల రక్షాబంధన్ జరుపుకొంటారు. అటవీశాఖ సిబ్బంది పులుల మాస్కులు ధరించి గ్రామాల్లో ప్రజలకు రాఖీ కడతారు. పులులు, ఇతర వన్యప్రాణులను రక్షిస్తామని వారి నుంచి హామీ తీసుకుంటారు. ఈ ఏడాది పులుల బొమ్మలతో దాదాపు 15 వేల రాఖీలు, 15 వేల మాస్కులను పంచినట్లు పెంచ్ టైగర్ రిజర్వ్ డిప్యూటీ డైరెక్టరు రజనీశ్ కుమార్ సింగ్ తెలిపారు. – ఈటీవీ భారత్

ఊరంతా కదిలింది బిడ్డల కష్టం తీరింది

ఆ గ్రామంలో ఉన్న ఒక్క పాఠశాల కొంతకాలం క్రితం మూతపడింది. మళ్లీ బడి తెరిచినా భవనాలు శిథిలమై కూలిపోయాయి. విద్యార్థులు జోసీ డిపోలో, పూరి పాకలో, చివరికి చెట్ల కింద చదువుకునేవారు.

తమ బిడ్డలు పడుతున్న ఇబ్బందులను తల్లిదండ్రులు.. ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా పరిష్కారం కాకపోవడంతో గ్రామస్థులే ఏకమయ్యారు. ప్రతి ఇంటి నుంచి చందాలు వేసుకొని షెడ్లు నిర్మించారు. తాత్కాలికంగా అందులోనే పాఠశాల నిర్వహిస్తున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం తోణాం పంచాయతీలోని మెట్టవలస గ్రామంలో ఆర్‌సీఎం పాఠశాల ఉండేది. ఇక్కడ పాడైన గదుల్లో విద్యార్థులకు పాఠాలు బోధించేవారు. వైకాపా హయాంలో 2021-22 మధ్య ఎయిడెడ్ పాఠశాలలను మూసేయడంతో సుమారు 40 మంది చిన్నారులు రెండు కిలోమీటర్ల దూరంలోని తోణాం, గంగన్నదొరవలస, మామిడిపల్లి పాఠశాలలకు వెళ్లేవారు. 2022-23లో మళ్లీ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేశారు. అప్పటికే పాత భవనాలు కూలిపోవడంతో జోసీ డిపోలో చదువు సాగించారు. పిల్లల కష్టాలు చూడలేక గ్రామంలోని 240 కుటుంబాలు ఈ ఏడాది వేసవిలో షెడ్లు నిర్మించాలని తీర్మానించారు. ప్రతి ఇంటి నుంచి రూ.500 ఇవ్వగా.. ఉద్యోగులు, వ్యాపారుల మరికొంత అదనంగా సాయం చేశారు. మొత్తం రూ.3 లక్షలతో నిర్మాణాలు పూర్తి చేసి జూన్‌లో ప్రారంభించారు. ప్రస్తుతం ఇక్కడ 49 మంది చదువుతున్నారు. శాశ్వత భవనాల కోసం కూటమి ప్రభుత్వం రూ.16 లక్షలు మంజూరు చేసిందని, టెండర్ పూర్తయిందని ఐటీడీఏ ఏఈ సత్యనారాయణ తెలిపారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

నా చేతలే నీకు రక్ష

సోదర, సోదరీమణుల ప్రేమకు వైకల్యం అడ్డు కాదని నిరూపిస్తున్నారు వీరు. సంగారెడ్డి జిల్లా మనిపల్లె మండలం కంకోల్ గ్రామానికి చెందిన మధు (15) ఆరేళ్ల వయసులో డాబా మీద ఆడుకుంటుండగా హైటెన్షన్ తీగలు తాకడంతో.. రెండు చేతులు, కాళ్లూ కోల్పోయాడు. రక్షాబంధన దినోత్సవ వేళ.. అతడి అక్క రాజేశ్వరి తమ్ముడి మోకాలికి రాఖీ కట్టారు. సమీపంలోని హుస్నాబాద్‌కు చెందిన కల్పన, దుర్గయ్యల కుమార్తె తనుశ్రీ (8) మూడో తరగతి చదువుతోంది. పుట్టుకతోనే రెండు చేతులు లేవు. తన కాళ్లతోనే అన్న ప్రణీత్ కుమార్ చేతికి రాఖీ కట్టింది. అతడి నుదుటిపై బొట్టు కూడా పెట్టిందిలా..

సంగారెడ్డి జిల్లా న్యాలకల్ మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన రైతు హనుమ గొండ (36)కి పుట్టుకతోనే చేతులు లేవు. భార్య రేణుక సహాయంతో మూడెకరాల భూమిని సాగు చేస్తూ ఇద్దరు కుమారులను చదివిస్తున్నారు. ఆయన చొక్కా జేబుకు చెల్లెలు ప్రియాంక రాఖీ కట్టారు.

– ఈనాడు, హైదరాబాద్

ఊరంతా ఒకే గోత్రం

ఒక గ్రామంలో ఒకే గోత్రం ఉన్న కుటుంబాలు 10 లేక 15 ఉంటాయి. కానీ, గ్రామం మొత్తం ఒకే గోత్రం ఉన్న ఊరు శ్రీసత్యసాయి జిల్లాలో ఉంది. అదే చెన్నేకొత్తపల్లి మండలం యర్రజిన్నన్నగారిపల్లి. రెండు శతాబ్దాల క్రితం కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా చూలేపల్లి నుంచి యర్ర జిన్నన్న భార్యతో కలిసి చెన్నేకొత్తపల్లికి వచ్చారు. వారికి కలిగిన సంతానం మరణిస్తుండటంతో గ్రామానికి దూరంగా కొండ కిందకు చేరుకొని ఆవాసం ఏర్పాటు చేసుకున్నారు. అక్కడే లక్ష్మీనరసింహస్వామి ఆలయం నిర్మించారు. తర్వాత దంపతులకు ఐదుగురు సంతానం కలిగారు. అప్పటి నుంచి ఈ గ్రామంలో యర్ర జిన్నన్న వారసత్వమే ఉంటూ వస్తోంది. ఆ గ్రామానికే యర్రజిన్నన్నగారిపల్లి అని పేరొచ్చింది. ప్రస్తుతం 150 కుటుంబాలు ఇక్కడున్నాయి. యర్ర జిన్నన్న గోత్రం బొగ్గు. వీరి ఇంటిదైవం లక్ష్మీనరసింహస్వామి. గ్రామస్థులంతా సమీపంలోని కొండపై ఆలయ నిర్మాణం చేశారు. ఏటా తొలి ఏకాదశికి స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా చేస్తారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని ఏకశిలా కొండపైన ఉన్న బండపై భోజనం చేస్తారు. – న్యూస్‌టుడే చెన్నేకొత్తపల్లి

రండి.. మనసారా ఏడవండి!

"బాధ, డబ్బు రెండూ ఒక్కటే. దాచుకుంటే పెరుగుతాయి. పంచుకుంటే తగ్గుతాయి"... ఓ సినిమాలోని ఈ డైలాగ్ జీవితానికే వర్తిస్తుంది. మన కష్టాలు, బాధలు సన్నిహితులతో పంచుకుంటే మనసుకు సాంత్వన దక్కుతుంది. ఇదే ఇతివృత్తంతో హైదరాబాద్‌లో 'ది క్రై క్లబ్ ఎంబ్రేస్ యువర్ ఎమోషన్స్' పేరుతో కొందరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పరిచయం లేకపోయినా.. అందరూ ఒక్కచోట చేరి తమ బాధలు, ఆవేదనను పంచుకుని ఉపశమనం పొందుతున్నారు. విదేశాల్లో మొదలైన ఈ పోకడ.. మన దేశంలోనూ విస్తరిస్తోంది. లాఫ్టర్ థెరపిస్ట్ కమలేష్ గుజరాత్‌లోని సూరత్‌లో 2017లో తొలిసారిగా 'హెల్తీ క్రైయింగ్ క్లబ్'ను ఏర్పాటు చేశారు. క్రమేణా ముంబయి, బెంగళూరు, చెన్నై తదితర నగరాల్లో ఇవి విస్తరించాయి. ఇటీవల హైదరాబాద్‌లోనూ ఈ క్రైయింగ్ క్లబ్‌లను నిర్వహిస్తున్నారు. దీనికి హాజరు కావాలంటే కొంత మొత్తం ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. నిత్యజీవితంలో ఒత్తిళ్లు, సవాళ్లను ఎదుర్కొంటున్నవారు ఈ కార్యక్రమంపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఇందులో పాల్గొనే వారు తమ బాధలను, జీవితంలో ఎదురైన సంఘటనలను గుర్తు చేసుకుంటారు. గైడెడ్ మెడిటేషన్ ద్వారా గుండెలవిసేలా రోదిస్తారు. 'ఏడుపు వల్ల మెదడు నుంచి ఎండార్ఫిన్ హార్మోన్ విడుదలై బాధను, ఒత్తిడిని తగ్గిస్తుంది. గతం తాలూకు గాయాలను మాన్పించడానికి, సామాజిక బంధాలను బలోపేతం చేసుకోవడానికి ఇలాంటివి ఉపయోగపడతాయి" అని మానసిక వైద్యురాలు డా.కృష్ణసాహితి తెలిపారు. – ఈనాడు, హైదరాబాద్

మీటతో మాట వినే ఏనుగు!

కేరళలోని ఓ దేవాలయం ఇది. ముంగిట ఉన్న ఈ ఏనుగును ఆలయ వేడుకల్లో అంబారీకి వినియోగిస్తారు. ఈ ఏనుగు చెవులు ఆడిస్తుంది. తల పైకెత్తుతుంది. కళ్లు తిప్పుతుంది. తొండంతో నీళ్లు చిమ్ముతుంది. ఇదంతా తెలిసిందేగా.. కొత్తేం ఉంది అనుకుంటున్నారా.. అయితే చదవండి.. ఇది ఏనుగు కాని ఏనుగు. కేవలం బొమ్మ. చక్రాలు అమర్చిన చెక్క స్టాండుపై దీన్ని బిగించి ఊరేగింపుల్లో వినియోగిస్తారు. విద్యుత్ మోటారు సాయంతో.. మీట నొక్కితే ఎలా కావాలంటే అలా విన్యాసం చేస్తుంది. దేవాలయ ఉత్సవాలు, ఊరేగింపులు.. ఇతర మతపరమైన ఊరేగింపుల్లో ఏనుగుల వినియోగం వల్ల వాటి ఆరోగ్యానికి భంగం కలుగుతోందని.. ఒక్కోసారి అవి జనంపై దాడి చేస్తున్నాయని జంతుపరిరక్షణ కోసం పోరాడుతున్న పెటా వంటి సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వీటికి బదులు 'యంత్ర' ఏనుగులను ఉపయోగించుకోవాలని ప్రభుత్వాలను అభ్యర్థిస్తున్నాయి. పెటా ప్రచారం ఫలితంగా.. తమిళ, కన్నడ, మలయాళ నటీమణులు త్రిష, సంయుక్త హెగ్డే, పార్వతి నాయర్‌లు తమ రాష్ట్రాల్లోని ఆలయాలకు యంత్ర ఏనుగులను విరాళంగా అందించారు. వీటిని కూడా అచ్చం అసలు ఏనుగులా ఉండేటట్లు కళాకారులు రూపొందిస్తున్నారు. రబ్బరు, ఫైబర్ అద్దాలు, స్టీల్, సహజమైన చర్మంలా కనిపించే మెష్, ఫోమ్‌ను వాడుతున్నారు. – ఈనాడు, హైదరాబాద్

అర టన్ను సొర.. రూ.34 వేల ధర

అనకాపల్లి జిల్లా పూడిమడక తీరం నుంచి చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుల గాలానికి శనివారం భారీ సొర చేప చిక్కింది. దాన్ని చూసి తొలుత భయపడిన మత్స్యకారులు 5 గంటలపాటు కష్టపడి తీరానికి లాక్కొచ్చారు. ముందుగా సొరను దగ్గరికి లాగి బల్లేలతో పొడిచారు. పడవలోకి చేర్చలేక అలాగే తాడుతో కట్టి.. లాక్కొచ్చారు. 15 అడుగుల పొడవు, 500 కిలోల బరువైన సొరను పూడిమడక తీరంలో ఇప్పటి వరకూ చూడలేదని స్థానికులు తెలిపారు. దీన్ని తింటారని, వేలం వేయగా రూ.34 వేలకు ఓ వ్యాపారి కొనుగోలు చేసినట్లు మత్స్యకారుడు మడ్డు నూకరాజు వివరించారు. – న్యూస్‌టుడే, అమ్మతాపురం

చినుకమ్మకు చిన్న గూడు.. చింతలన్నీ తీరెను చూడు..

20 రోజుల్లో 7 వేలకు పైగా ఇంకుడుగుంతల నిర్మాణం

మూడు అడుగుల జాగా అడిగి.. తన పరాక్రమాన్ని ప్రదర్శించిన వామనుడి కథ విన్నాం.. అదే మూడు అడుగుల స్థలంతో ఓ అధికారి.. పాతాళ గంగను పైకి తెచ్చే పనికి సంకల్పించారు. కరవు ప్రాంతమైన తెలంగాణలోని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక కృషి ఫలితంగా ఆ జిల్లాలో కేవలం 20 రోజుల్లో 7175 ఇంకుడుగుంతలు సమకూరాయి. 'మన ఊరు-మన నీరు' పేరిట ఉద్యమస్థాయిలో చేపట్టిన ఈ పథకం ఉత్సాహంగా కొనసాగుతోంది. సాధారణంగా ఇంకుడుగుంతలు 2-3 మీటర్ల పొడవు, అంతే వెడల్పు, లోతుతో తవ్వాల్సి ఉంటుంది. ఉపాధి హామీ పథకం కింద వీటికి రూ. 6500 చొప్పున నిధులు మంజూరు చేస్తున్నారు. ఇంతకంటే సులభతరంగా ఇంకుడుగుంతల తవ్వకంపై కలెక్టర్ దృష్టి సారించారు. కేంద్ర జలశక్తిశాఖ, జలసంఘం అధికారులతో చర్చించారు. మీటర్ (సుమారు మూడు అడుగులు) పరిమాణంతోనూ ఇంకుడుగుంతలను నిర్మించినా ప్రయోజనకరమేనని వారు మౌఖిక ఆమోదం తెలిపారు. దీంతో కలెక్టర్ కార్యాచరణ మొదలుపెట్టారు. జూన్ 24 నుంచి జులై 15 వరకు తొలివిడత కార్యక్రమం చేపట్టి.. వర్షాకాలం అనంతరం ఇంటింటికీ విస్తరించే యోచనలో ఉన్నారు.

కలెక్టరేట్ నుంచే శ్రీకారం

తొలుత కలెక్టరేట్, తన క్యాంపు కార్యాలయంలో వాటిని నిర్మించారు. కలెక్టరే స్వయంగా పలుగు, పార చేతబట్టి తవ్వారు. తర్వాత జిల్లాలోని అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుని.. జిల్లా అంతటా ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో ఇంకుడుగుంతల తవ్వకం ప్రారంభించారు. ఇంకుడుగుంతల్లో నింపేందుకు స్థానికంగా అందుబాటులో ఉన్న రాళ్లు, భవన నిర్మాణాల వద్ద ఉండే వృథా సామగ్రిని వినియోగించారు. పంచాయతీల సిబ్బందితో పాటు విద్యార్థులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు నిర్మాణంలో పాల్గొన్నారు. జనగామ జిల్లాలో విశేషస్థాయిలో ఇంకుడుగుంతలు నిర్మించినందుకు జిల్లా కలెక్టర్‌కు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి అర్చనవర్మ అభినందనలు తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులూ ప్రశంసించారు. "జనగామకు కరవు నుంచి శాశ్వత విముక్తి కలిగించేందుకే ఈ పథకాన్ని చేపట్టాం. దీనికి ప్రభుత్వ పథకాల నిధులేవీ వాడలేదు. అధికారులు, ఉద్యోగులు సంపూర్ణంగా సహకరించారు. మహిళా సంఘాలకు దీనిపై శిక్షణ ఇవ్వగా.. వారు స్వచ్ఛందంగా ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకుంటున్నారు" అని కలెక్టర్ రిజ్వాన్ బాషా వివరించారు.

– ఈనాడు, హైదరాబాద్

ఇంకుడుగుంత తవ్వకంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా, అధికారులు

EENADU Vol: 52, Issue: 1
Printed and Published by M Nageswara Rao on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Pvt Ltd. Printed and Published at Ushodaya Publications, Eenadu Press, Survey No. 239/3, 240/3B & 240/4, Gudavalli Village, Vijayawada Rural Mandal, NTR District - 521 104, Andhra Pradesh. Editor: M Nageswara Rao. Phones: 0866-2494900, 2862111. Regd. No. VJ/013/2024-26. RNI No.32238/1978. Air Surcharge Extra. Mumbai, Kolkata, Goa. Re. 1.00, Portblair Rs. 10.00.
Founder Ramoji Rao

(c) eenadu

ఈనాడు సినిమా

నవంబరులో ముహూర్తం



మహేశ్‌బాబు - ఎస్.ఎస్.రాజమౌళి కలయికలో రూపొందుతున్న సినిమాపై ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్లో ఆసక్తి వ్యక్తం అవుతోంది. శనివారం మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ఓ కీలకమైన విషయాన్ని పంచుకున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని నవంబరులో విడుదల చేయనున్నట్టు ఆయన ఎక్స్ ద్వారా వెల్లడించారు. చాలా రోజుల కిందటే మొదలైన ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి విషయాలు బయటికి రాలేదు. మహేశ్ అభిమానులు, ప్రేక్షకులు సామాజిక మాధ్యమాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ గురించి ఆరా తీస్తూనే ఉన్నారు. వాళ్లందరిలోనూ సంతోషాన్ని నింపేలా శనివారం ఓ ప్రీ లుక్‌ని పంచుకుంటూ, నవంబరులో ఇదివరకెప్పుడూ చూడని విధంగా లుక్‌ని విడుదల చేస్తామని రాజమౌళి తెలిపారు. ప్రీ లుక్‌లో మెడలో వేలాడుతున్న త్రిశూలంతోపాటు, శివుడి ఇతర చిహ్నాలున్న దండ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "మేం చిత్రీకరణ ప్రారంభించి కొంతకాలం అయ్యింది. ఈ చిత్రం గురించి తెలుసుకోవాలని ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు, మహేశ్‌బాబు అభిమానులు ఆసక్తి కనబరుస్తున్నారు. అందుకు ఎంతో ఆనందంగా ఉంది. అయితే ఈ చిత్ర కథ, దాని పరిధి ఎంతో విస్తృతమైనది. విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి, కొన్ని చిత్రాల్ని పంచుకున్నంత మాత్రాన న్యాయం జరగదని నేను భావిస్తున్నా. ఈ సినిమా ప్రపంచాన్ని, దాని లోతైన భావాన్ని సృష్టించే ప్రయత్నంలోనే ప్రస్తుతం మేమంతా ఉన్నాం. ఆ ప్రపంచాన్ని నవంబరులో ఆవిష్కరిస్తాం. అది ఇదివరకెప్పుడూ చూడని విధంగా ఉంటుంది. మీ అందరి ఓపికకి నా కృతజ్ఞతలు" అంటూ రాజమౌళి ఎక్స్‌లో పంచుకున్న పోస్ట్‌లో వెల్లడించారు. గ్లోబ్ ట్రాటర్... అనే ఉపశీర్షికతో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రపంచాన్ని చుట్టేసే ఓ సాహసికుడిగా మహేశ్‌బాబు ఇందులో కనిపించనున్నట్టు తెలుస్తోంది. ఆయన సరసన ప్రియాంక చోప్రా నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. కె.ఎల్. నారాయణ నిర్మిస్తున్నారు. ఎం.ఎం.కీరవాణి స్వరాలు సమకూరుస్తున్నారు.

ఫిల్మ్ ఛాంబర్‌దే ఆ బాధ్యత – చిరంజీవి

సినీ కార్మికుల వేతనాల పెంపు విషయంలో తాను హామీ ఇచ్చినట్టుగా జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని తెలిపారు అగ్ర కథానాయకుడు చిరంజీవి. ఫిల్మ్ ఫెడరేషన్‌కి సంబంధించి తాను ఎవ్వరినీ కలవలేదని ఆయన స్పష్టతనిచ్చారు. సినీ కార్మికుల వేతనాల్ని 30 శాతం పెంచాలన్న కార్మిక సమాఖ్య డిమాండ్ కారణంగా గత కొన్ని రోజులుగా చిత్రీకరణలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కార్మిక సంఘాలకీ, నిర్మాతలకీ మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా చిరంజీవి సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. చిత్ర పరిశ్రమలో ఫిల్మ్ ఛాంబరే అగ్ర సంస్థ అని, సమస్యలేవైనా అన్ని వర్గాలతో చర్చలు జరిపి న్యాయ సమ్మతమైన పరిష్కారాన్ని సూచిస్తుందని, నాతో సహా ఏ వ్యక్తి కూడా సమస్యల పరిష్కారం కోసం ఏకపక్షంగా హామీలు ఇవ్వలేరని ఎక్స్‌లో పంచుకున్న ఓ పోస్ట్‌లో పేర్కొన్నారు.

సినీ కార్మికుల వేతనాలపై కొలిక్కిరాని చర్చలు

సినీ కార్మికుల వేతనాలకు సంబంధించిన అంశం మరింత జఠిలంగా మారింది. శనివారం నిర్మాతలు, కార్మిక సంఘాలకీ మధ్య జరిగిన చర్చలు ఫలితాల్ని ఇవ్వలేదు. నిర్మాతలు మూడు రకాలుగా విభజించి, కార్మికుల వేతనాల్ని పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఆ నిర్ణయంపై కార్మిక సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఆదివారం నుంచి తమ ఆందోళనని మరింత ఉధృతం చేస్తామని ప్రకటించాయి. వేతనాల సమస్యని పరిష్కరించేందుకు ఏర్పాటైన కో ఆర్డినేషన్ కమిటీ నేతృత్వంలో శనివారం ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో నిర్మాతలు, కార్మిక సంఘాలకీ మధ్య సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. నిర్మాతలు కొన్ని షరతులతో వేతనాల పెంపుపై తమ ప్రతిపాదనల్ని ప్రకటించారు. రోజుకి రూ.2 వేల కన్నా తక్కువ తీసుకుంటున్న కార్మికులకి తొలి ఏడాది 15 శాతం, రెండో ఏడాది 5 శాతం, మూడో ఏడాది 5 శాతం పెంచుతామని... రూ. వెయ్యి కంటే తక్కువ వేతనం ఉన్నవాళ్లకు తక్షణమే 20 శాతం, రెండో ఏడాది ఎలాంటి పెంపూ ఉండదని, మూడో ఏడాది 5 శాతం పెంచుతామని నిర్మాతలు తెలిపారు. బడ్జెట్ పరంగా చిన్న సినిమాలకి మాత్రం పాత వేతనాలే కొనసాగాలనేది తమ నిర్ణయంగా ప్రకటించారు. "అర్హత కలిగిన కార్మికులకు తగిన వేతనం ఇవ్వాలన్నదే మా అభిప్రాయం. ప్రస్తుతం రోజుకి రూ. నాలుగైదు వేలు తీసుకుంటున్న వారికి వేతనాలు పెంచమనడం సరికాదు. మేం కార్మిక సంఘాల ముందు నాలుగు ప్రతిపాదనలు పెట్టాం. వాటిని ఒప్పుకుంటే వెంటనే పెంపు అమలవుతుంది. చిన్న సినిమా అంటే ఎంత బడ్జెట్ అనేదానిపై పూర్తి వివరాల్ని త్వరలోనే ప్రకటిస్తామ"ని ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి కె.ఎల్.దామోదర్ ప్రసాద్ తెలిపారు. అయితే నిర్మాతల ప్రతిపాదనలపై కార్మిక సమాఖ్య నాయకులు పెదవి విరిచారు. వేతనాల పెంపు విషయంలో నిర్మాతలు తీసుకున్న నిర్ణయాలు కార్మికుల్ని విభజించేలా ఉన్నాయన్నారు సినీ కార్మిక సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనిల్. రోజువారీ వేతనాలు తీసుకునే 13 సంఘాలకి ఒకే విధంగా పెంచాలని, నిర్మాతలు విధించిన షరతుల్ని అంగీకరించే ప్రసక్తే లేదన్నారు.

జోడీ కుదిరిందా?

పూజా హెగ్డే ప్రస్తుతం తమిళంలో వరుస సినిమాలతో జోరు చూపిస్తున్నప్పటికీ తెలుగు నుంచి ఇంకా కొత్త కబురేదీ వినిపించలేదు. దుల్కర్ సల్మాన్ - రవి నేలకుదిటి కలయికలో రూపొందుతున్న చిత్రంలో నాయికగా కనిపించనున్నట్లు తెలుస్తున్నా.. అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే ఇప్పుడు పూజ పేరు మరో తెలుగు సినిమా విషయంలోనూ బలంగా వినిపిస్తోంది. నితిన్ కథానాయకుడిగా విక్రమ్ కె.కుమార్ దర్శకత్వంలో ఓ చిత్రం పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. ఇందులో కథానాయికగా పూజా హెగ్డే పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై ఆమెతో సంప్రదింపులు మొదలైనట్లు తెలిసింది. క్రీడా నేపథ్య కథాంశంతో రూపొందనున్న ఈ సినిమాలో నితిన్ హాకీ ప్లేయర్‌గా కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది. దీనికోసం గుర్రపు స్వారీలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రానికి 'స్వారీ' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా ఏడాది చివర్లో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.

స్ఫూర్తిదాయక 'పరదా'

రామ్, అనుపమ పరమేశ్వరన్

"పరదా' చిత్రం చాలా స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. దీంట్లో అనుపమ నట విశ్వరూపం చూస్తారు" అన్నారు హీరో రామ్ పోతినేని. అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రధారిగా ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన చిత్రమే 'పరదా'. విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పేవీ, శ్రీధర్ మక్కువ నిర్మించారు. దర్శన రాజేంద్రన్, సంగీత ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 22న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర ట్రైలర్‌ను హీరో రామ్ పోతినేని శనివారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఈ కథ నాకు తెలుసు. ఇలాంటి వైవిధ్యభరితమైన కథలతో మరిన్ని నాయికా ప్రాధాన్య చిత్రాలు రావాలి. తప్పకుండా ఇలాంటి సినిమాల్ని అందరూ ప్రోత్సహించాలి" అన్నారు. "బలమైన కథ ఉన్న కమర్షియల్ చిత్రమిది. దీంట్లో అనుపమను ఓ కొత్త కోణంలో చూస్తారు. రివ్యూలు చూసి బాగుందని చెప్తేనే మా సినిమాకి వెళ్లండి" అన్నారు దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల. నటి అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. "ట్రైలర్ అందరికీ నచ్చిందనుకుంటున్నా. తప్పకుండా ప్రతిఒక్కరూ థియేటర్లలోనే సినిమా చూస్తారని నమ్ముతున్నా" అంది. "ఈ సినిమాతో అనుపమ 2.ఓ ని చూడనున్నారు" అన్నారు నిర్మాత విజయ్ డొంకాడ. ఈ కార్యక్రమంలో శ్రీధర్, ధర్మేంద్ర, పూజిత, కృష్ణ ప్రత్యూష, సృజన తదితరులు పాల్గొన్నారు.

శివ.. సరికొత్త హంగులతో!



భారతీయ సినీ రంగాన్ని మలుపు తిప్పిన చిత్రం...'శివ'. ఆ సినిమా స్ఫూర్తితోనే చిత్ర పరిశ్రమలోకి వచ్చామని చెప్పే నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంతోమంది కనిపిస్తుంటారు. ముప్పయ్యేళ్ల కిందట విడుదలై సంచలనాల్ని సృష్టించిన ఈ సినిమా సరికొత్త హంగులతో రీరిలీజ్‌కి సిద్ధమైంది. 4కే విజువల్స్‌తో, డాల్బీ అట్మాస్‌తో ఈ చిత్రం సరికొత్తగా ముస్తాబై త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా రీరిలీజ్ టీజర్‌ని ఆగస్టు 14న 'కూలీ'తోపాటు విడుదల చేస్తున్నారు. నాగార్జున కథానాయకుడిగా... రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ నిర్మించింది. 'శివ' రీరిలీజ్ గురించి కథానాయకుడు నాగార్జున మాట్లాడుతూ "నన్నొక ఐకానిక్ హీరోగా నిలబెట్టిన సినిమా ఇది. నా పాత్రని ఎప్పటికీ మరిచిపోలేని స్థాయిలో ఆవిష్కరించింది. ఇన్నేళ్ల తర్వాత కూడా ఈ సినిమా గురించి మాట్లాడుకోవడం చూసి చిత్ర నిర్మాత అయిన మా అన్నయ్య వెంకట్ అక్కినేని, నేను కలిసి దీన్ని ఘనంగా రీరిలీజ్ చేయాలని నిర్ణయించాం. యూ ట్యూబ్‌లో చూసిన కొత్త తరానికీ థియేటర్ అనుభవాన్ని అందించాలని భావించాం. అందుకే రామ్‌గోపాల్ వర్మతో కలిసి మేం డాల్బీ అట్మాస్ సౌండ్‌తో, 4కే విజువల్స్‌తో సినిమాని సరికొత్తగా సిద్ధం చేయించాం" అన్నారు. దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ "అన్నపూర్ణ స్టూడియోస్ ఈ సినిమాని రీరిలీజ్ చేయాలని నిర్ణయించడం నాకు థ్రిల్‌ని ఇచ్చింది. కథానాయకుడు నాగార్జునతోపాటు, నిర్మాతలు నాపై పెట్టిన నమ్మకమే ఈ సినిమా. ఈరోజుకీ చాలామంది ప్రతి పాత్రనీ, ప్రతి సన్నివేశాన్ని గుర్తు పెట్టుకోవడం నాకు అద్భుతంగా అనిపిస్తోంద"న్నారు.

నవ్వులు పంచే ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు

'పెళ్లి', 'మనసిచ్చి చూడు' లాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించిన హీరో వడ్డే నవీన్ దాదాపు పదేళ్ల విరామం తర్వాత తిరిగి తెరపై అడుగు పెట్టనున్నారు. ఇప్పుడాయన హీరోగా నటిస్తూ.. స్వయంగా నిర్మిస్తున్న చిత్రం 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'. కమల్ తేజ నార్ల దర్శకత్వం వహిస్తున్నారు. రాశి సింగ్ కథానాయిక. శనివారం రక్షాబంధన్ సందర్భంగా ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. అందులో కానిస్టేబుల్ త్రిమూర్తులుగా నవీన్ చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. ఇది వినోద ప్రధానంగా సాగే కథతో రూపొందుతున్న చిత్రం. దీనికి దర్శకుడితో కలిసి వడ్డే నవీన్ స్వయంగా కథ స్క్రీన్‌ప్లేను అందించడం విశేషం. ఈ ఏడాది మేలో చిత్రీకరణ ప్రారంభించుకున్న ఈ సినిమా ఇప్పటికే 80శాతం పూర్తయింది. త్వరలోనే మిగిలిన పనిని పూర్తి చేసి విడుదల తేదీని ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: కల్యాణ్ నాయక్, ఛాయాగ్రహణం: కార్తిక్ సుజాత సాయికుమార్, సమర్పణ: వడ్డే జిష్ణు.

విడుదల ఖరారు

'కిష్కింధపురి'తో ప్రేక్షకుల్ని భయపెడుతూ థ్రిల్ చేసేందుకు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ సిద్ధమవుతున్నారు. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని కౌశిక్ పెగల్లపాటి తెరకెక్కించారు. సాహు గారపాటి నిర్మించారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయిక. ఈ సినిమాని సెప్టెంబరు 12న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం శనివారం ప్రకటించింది. "బలమైన భావోద్వేగాలతో నిండిన హారర్ - మిస్టరీ కథతో రూపొందిన చిత్రమిది. యాక్షన్‌కు ప్రాధాన్యముంది. విజువల్‌గా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని అందిస్తుంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి సంగీతం: సామ్ సీఎస్, ఛాయాగ్రహణం: చిన్మయ్ సలాస్కర్.

నీకే ట్యాగ్ అయ్యానే మలయాళీ పిల్లా!

"ఇన్‌స్టా ఆపేశానే.. ట్విటర్ మానేశానే.. నీకే ట్యాగ్ అయ్యానే మలయాళీ పిల్లా" అంటూ తన మనసు దోచిన మలయాళ సోయగం కోసం ప్రేమ గీతాలు ఆలపిస్తున్నారు కిరణ్ అబ్బవరం. ఇప్పుడాయన.. యుక్తి తరేజా జంటగా నటిస్తున్న చిత్రం 'కె-ర్యాంప్'. జైన్స్ నాని తెరకెక్కిస్తున్న ఈ సినిమాని రాజేశ్ దండా, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నరేశ్, సాయికుమార్, వెన్నెల కిశోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం దీపావళి సందర్భంగా అక్టోబరు 18న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం ఈ సినిమా నుంచి "ఓనమ్' ' గీతాన్ని విడుదల చేశారు. దీనికి చేతన్ భరద్వాజ్ స్వరాలు సమకూర్చడమే గాక సాహితీ చాగంటితో కలిసి స్వయంగా ఆలపించారు. సురేంద్ర కృష్ణ సాహిత్యమందించారు. ఈ పాటలో కిరణ్ - యుక్తిల కెమిస్ట్రీ, వాళ్లిద్దరు వేసిన స్టెప్పులు ఆకర్షణగా నిలిచాయి. ఈ సినిమాకి కూర్పు: ఛోటా కె ప్రసాద్, ఛాయాగ్రహణం: సతీశ్ రెడ్డి మాసం.

'మరొక్కసారి' ప్రేమలో

సంజన, నరేశ్

గురుడోంగ్మార్ లేక్‌లో చిత్రీకరణ చేసుకొన్న ఏకైక భారతీయ సినిమాగా 'మరొక్కసారి' నిలుస్తుందని చెప్పారు నితిన్ లింగుట్ల. ఆయన దర్శకత్వంలో... నరేశ్ అగస్త్య, సంజనా సారథి ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రమిది. సి.కె. ఫిల్మ్స్ మేకర్స్ పతాకంపై బి.చంద్ర కాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని చిత్రబృందం విడుదల చేసింది. "ఆహ్లాదకరంగా సాగే అందమైన ప్రేమకథా చిత్రమిది. 5430 మీటర్ల ఎత్తులో ఉండే సిక్కింలోని గురుడోంగ్మార్ లేక్‌లో చిత్రీకరణ చేశాం. ఆ సన్నివేశాలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ... మరొక్కసారి ప్రేమ జ్ఞాపకాల్లో మునిగితేలుతారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరాయి. త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామ"ని చిత్రవర్గాలు తెలిపాయి. బ్రహ్మాజీ, సుదర్శన్, వెంకట్, వెంకట్ కాకుమాను, దివ్య వాణి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: భరత్ మాచిరాజు, కూర్పు: ఛోటా కె.ప్రసాద్, ఛాయాగ్రహణం: రోహిత్ బచ్చు, ప్రొడక్షన్ డిజైన్: రవికుమార్ చలమటికారి.

ప్రతి పోరాటం శివ తాండవమే

విజయ్ సేతుపతి తనయుడు సూర్య సేతుపతి హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'ఫీనిక్స్'. స్టంట్ మాస్టర్ అనల్ అరసు తెరకెక్కించారు. ఏకే బ్రేవ్‌మ్యాన్ పిక్చర్స్ సంస్థ నిర్మించింది. వర్ష కథానాయిక. ఈ సినిమా త్వరలో తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో సూర్య సేతుపతి మాట్లాడుతూ.. "ఈ చిత్రంలో భారీ యాక్షన్‌తో పాటు అద్భుతమైన ఎమోషన్ ఉంది. తప్పకుండా దీన్ని అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా" అన్నారు. "యాక్షన్‌లోనూ ఓ కొత్తదనం ఉండాలనే ప్రయత్నంతో ఈ చిత్రం చేశాం. దీనికి సూర్యనే హీరోగా ఎందుకు తీసుకున్నామో సినిమా చూశాక మీకే అర్థమవుతుంది" అన్నారు దర్శకుడు అనల్ అరసు. "ఈ చిత్రంలో ప్రతి యాక్షన్ సీక్వెన్స్ ఒక శివ తాండవంలా ఉంటుంది" అన్నారు రచయిత భాష్యశ్రీ. ఈ కార్యక్రమంలో వర్ష, ధనంజయన్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తీరంలో కాగితం పడవలు

అంజనప్ప

నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో తెరకెక్కుతున్న చిత్రం 'కాగితం పడవలు'. ఎంజీఆర్ తుకారాం దర్శకత్వం వహిస్తున్నారు. కీర్తన నరేశ్, టి.ఆర్.ప్రసాద్‌రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప నిర్మాతలు. శనివారం ఈ సినిమా ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. ఓ జంట ప్రేమకథకి సముద్ర తీరం ఎలా సాక్ష్యంగా నిలిచిందో, ఆ జంట ప్రయాణం ఎక్కడిదాకా సాగిందో ఇందులో చూస్తారని సినీ వర్గాలు తెలిపాయి. త్వరలోనే సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాల్ని ప్రకటించనున్నారు.

యువతరం మెచ్చే 'జిగ్రీస్'

సందీప్ రెడ్డి వంగా

కృష్ణ బురుగుల, ధీరజ్ అథేర్య, మణి వక్కా, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో హరీశ్ రెడ్డి ఉప్పుల తెరకెక్కించిన చిత్రం 'జిగ్రీస్'. కృష్ణ వోడపల్లి నిర్మించారు. ఈ చిత్ర టీజర్‌ను దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఇటీవల విడుదల చేశారు. "ఇది స్నేహం ప్రధానంగా సాగే రోడ్ ట్రిప్ ఎంటర్‌టైనర్. ఆద్యంతం వినోదాత్మకంగా ఉంటుంది. యువతరానికి బాగా కనెక్ట్ అవుతుంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: కమ్రాన్, ఛాయాగ్రహణం: ఈశ్వరాదిత్య.

పసి మనసే.. వినదసలే..

భాగ్యశ్రీ బోర్సే, దుల్కర్ సల్మాన్

'లక్కీ భాస్కర్' విజయం తర్వాత దుల్కర్ సల్మాన్ నుంచి వస్తున్న కొత్త చిత్రం 'కాంత'. ఆయన హీరోగా నటించిన ఈ సినిమాని సెల్వమణి సెల్వరాజ్ తెరకెక్కించారు. దుల్కర్‌తో కలిసి రానా నిర్మించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ఈ చిత్రం సెప్టెంబరు 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర తొలి గీతాన్ని శనివారం విడుదల చేశారు. "పసి మనసే.. వినదసలే.. మహిమిది నీదే నీదా" అంటూ సాగుతున్న ఈ మెలోడీ పాటకు జాను చంతర్ స్వరాలు సమకూర్చగా.. కృష్ణకాంత్ సాహిత్యమందించారు. ప్రదీప్ కుమార్, ప్రియాంక ఎన్‌కే ఆలపించారు. ఈ పాటలో రెట్రో లుక్‌లో దుల్కర్, భాగ్యశ్రీ కనిపించిన తీరు.. వాళ్లిద్దరి కెమిస్ట్రీ, వేసిన స్టెప్పులు ఆకర్షణగా నిలిచాయి. ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్ ఓ స్టార్ హీరో పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ చిత్రానికి కూర్పు: లెవెలిన్ ఆంథోని, డాని సాంచెజ్ లోపెజ్.

(c) eenadu

ఈనాడు బిజినెస్ వారాంతం

విక్రమ్-1 ప్రయోగానికి సిద్ధమవుతున్న
స్కైరూట్ ఏరోస్పేస్

స్టేజ్ 1 స్టాటిక్ పరీక్ష విజయవంతం

ఈనాడు, హైదరాబాద్: స్కైరూట్ ఏరోస్పేస్ వచ్చే కొన్ని నెలల్లో తన తొలి కక్ష్య ప్రయోగాన్ని విక్రమ్-1 రాకెట్‌తో చేపట్టనుంది. ఈ రాకెట్‌కు సంబంధించిన అన్ని ముఖ్యమైన ప్రొపల్షన్ వ్యవస్థల పరీక్షలను ఇప్పటికే పూర్తి చేశారు. ఇందులో కీలకమైన స్టేజ్ 1 కార్బన్ కాంపోజిట్ ఘన ఇంధన బూస్టర్ దశ స్టాటిక్ (నేల మీద చేసే) పరీక్షను తాజాగా శ్రీహరికోటలోని ఇస్రో కేంద్రంలో నిర్వహించారు. దీనికి కలామ్-1200 అనే పేరు పెట్టారు. దాదాపు 110 సెకన్ల పాటు కొనసాగిన ఈ పరీక్షలో అనుకున్న ఫలితాలు సాధించినట్లు స్కైరూట్ ఏరోస్పేస్ వెల్లడించింది. ఇది మనదేశంలో ప్రైవేటు అంతరిక్ష రంగం అభివృద్ధి చేసిన అతి పెద్ద ఘన రాకెట్ మోటార్ కావడం ప్రత్యేకత. దాదాపు 11 మీటర్ల పొడవు ఉన్న ఈ రాకెట్ 1200 కేఎన్ పీక్ వాల్యూమ్ థ్రస్ట్‌ను సాధించింది. ఇది బోయింగ్ 737 మ్యాక్స్ ఇంజిన్ కంటే 10 రెట్లు ఎక్కువ. ఈ పరీక్షలో బాలిస్టిక్ పెర్ఫార్మెన్స్, ప్రజ్వలన రేటు, మోటార్ ఉష్ణ కవచ వ్యవస్థ, ఫ్లెక్స్ నాజిల్ వ్యవస్థ... తదితర అంశాలను విశ్లేషించారు. విక్రమ్-1ను లాంచ్‌ప్యాడ్ నుంచి 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ ఎత్తుకు కలామ్-1200 తీసుకువెళ్లగలుగుతుంది. ఎంతో ముఖ్యమైన స్టాటిక్ పరీక్ష విజయవంతం అయినందున ఇక విక్రమ్-1 ప్రయోగంపై దృష్టి సారించనున్నట్లు స్కైరూట్ ఏరోస్పేస్ వ్యవస్థాపకులు పవన్ కుమార్ చందన, నాగ భరత్ వివరించారు.

ఎస్ఎంఎస్ ఫార్మాస్యూటికల్స్
త్రైమాసిక లాభం రూ.20.40 కోట్లు

ఈనాడు, హైదరాబాద్: ఎస్ఎంఎస్ ఫార్మాస్యూటికల్స్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం రూ.196.64 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. నికరలాభం రూ.20.40 కోట్లు, ఈపీఎస్ రూ.2.31 నమోదయ్యాయి. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.165.81 కోట్లు, నికరలాభం రూ.16.46 కోట్లు, ఈపీఎస్ రూ.1.95 ఉన్నాయి. దీంతో పోల్చితే ఈ మొదటి త్రైమాసికానికి మెరుగైన ఫలితాలు సాధించినట్లు స్పష్టమవుతోంది. కన్సాలిడేటెడ్ ఫలితాల్లో ఎస్ఎంఎస్ పెష్టైడ్స్ (అనుబంధ సంస్థ), వీకేటీ ఫార్మా (అసోసియేట్ సంస్థ); కెమో ఎస్ఎంఎస్ ఎంటర్‌ప్రైజెస్ (సంయుక్త సంస్థ) గణాంకాలు కలిసి ఉన్నాయి.

హెచ్‌బీఎల్ ఇంజినీరింగ్
లాభం రూ.188 కోట్లు

హైదరాబాద్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో హెచ్‌బీఎల్ ఇంజినీరింగ్ (అంతక్రితం హెబీఎల్ పవర్ సిస్టమ్స్) స్టాండలోన్ పద్ధతిన రూ.6,073.27 కోట్ల ఆదాయంపై రూ.1,881.26 కోట్ల లాభం ఆర్జించింది. క్రితం ఏడాది ఏప్రిల్-జూన్‌లో ఆదాయం రూ.5,167.69 కోట్లు, లాభం రూ.1,010.59 కోట్లుగా ఉన్నాయి. కంపెనీ సీఎండీగా ఆలూరు జగదీశ్ ప్రసాద్‌ను అక్టోబరు 1, 2025 నుంచి అయిదేళ్ల పాటు కొనసాగిస్తూ శనివారం జరిగిన బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు రాబోయే వార్షిక సాధారణ సమావేశంలో ప్రత్యేక తీర్మానం ద్వారా ఆమోదం లభించాల్సి ఉంటుంది.

ట్రంప్ టారిఫ్ ప్రభావం పరిమితమే

- పరిశీలనలో రెండు అనుబంధ కంపెనీల ఐపీఓలు
- ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి

ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ శాఖల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ బ్యాంక్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ సత్యవ్రత మొహపాత్ర, ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం ఎస్.రాధాకృష్ణన్, డిప్యూటీ ఎండీ రాజీవ్ కుమార్, చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ నవీన్ చంద్ర ఝా, ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ సీజీఎం రాజేష్ కుమార్ పబేల్

ఈనాడు, హైదరాబాద్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మనదేశంపై విధించిన సుంకాల ప్రభావం పరిమితంగానే ఉంటుందని ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి అభిప్రాయపడ్డారు. మన దేశం నుంచి ఎగుమతులు ఏదో ఒక దేశానికో లేక ఒకట్రెండు ఉత్పత్తులకో పరిమితం కాకుండా ఎన్నో దేశాలకు మరెన్నో ఉత్పత్తులు వెళ్తున్నాయని ఆయన వివరించారు. యూఎస్‌కు మనదేశం నుంచి అధికంగా ఎగుమతి అయ్యే మందులు, ఆభరణాలు, ఆక్వా ఉత్పత్తులు, మరికొన్ని ఇతర వస్తువులపై టారిఫ్ ప్రభావం ఉంటుందన్నారు. ఫార్మాపై టారిఫ్‌లను ప్రస్తుతానికి మినహాయించిన విషయాన్ని గుర్తు చేశారు. మొత్తం మీద చూస్తే అంతగా ప్రభావం ఉండదనిపిస్తోందని, కానీ వేచి చూడాల్సి ఉందని తెలిపారు. అమెరికా విధిస్తున్న సుంకాల వల్ల ఇబ్బంది పడే పరిశ్రమలకు అండగా నిలవాలనే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి ఉన్నట్లు, ఇందులో బ్యాంకులు కూడా భాగస్వాములు అవుతాయన్నారు.

ఐపీఓలపై తుది నిర్ణయానికి రాలేదు

ఎస్‌బీఐ గ్రూపులోని రెండు అనుబంధ కంపెనీలను పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కు తీసుకువెళ్లే విషయమై ఆలోచిస్తున్నట్లు, ఇంకా తుది నిర్ణయానికి రాలేదని శ్రీనివాసులు శెట్టి తెలిపారు. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఇందులో ఉన్నాయి. ఎస్‌బీఐ కున్న 19 బ్యాంకింగేతర అనుబంధ కంపెనీలపై రూ.6,500 కోట్లు పెట్టుబడి పెడితే, ఇప్పుడు ఆ పెట్టుబడుల విలువ రూ.4 లక్షల కోట్లు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. విలువ పెరగడమే కాకుండా ఈ సంస్థలు అత్యున్నతమైన సేవలు అందిస్తున్నాయని తెలిపారు. అనుబంధ కంపెనీలు అన్నీ ఆయా రంగాల్లో టాప్-3 స్థానంలో ఉండాలని ఆశిస్తున్నామన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో 30 ఆరోగ్య బీమా శాఖలు

ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ తెలుగు రాష్ట్రాల్లో ఒకేసారి 30 ఆరోగ్య బీమా శాఖలను ఏర్పాటు చేసింది. ఈ హబ్ స్థాయి 'డిజిటల్' శాఖలను శ్రీనివాసులు శెట్టి శనివారం హైదరాబాద్ నుంచి ఆన్‌లైన్లో ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని భువనగిరి, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మిర్యాలగూడ, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వనపర్తి, జహీరాబాద్‌లలో ఈ శాఖలు ఏర్పాటయ్యాయి. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి, అనంతపురం, భీమవరం, ఏలూరు, జంగారెడ్డిగూడెం, కడప, కాకినాడ, నెల్లూరు, ఒంగోలు, పాలకొల్లు, రాజాం, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, తెనాలి, విజయనగరంలలో కొత్త శాఖలను నెలకొల్పారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ ఛైర్మన్ మాట్లాడుతూ, కేవలం మెట్రో నగరాలకే పరిమితం కాకుండా, ద్వితీయ శ్రేణి నగరాలు, చిన్న పట్టణాల్లోని ప్రజలకు సైతం ఆరోగ్య బీమా సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. సరైన పాలసీలను మాత్రమే విక్రయించాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నట్లు, వినియోగదార్లకు ప్రయోజనం లేని పాలసీలను విక్రయించడం లేదని (మిస్‌సెల్లింగ్) ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా అత్యధిక సంఖ్యలో ఆస్పత్రులతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో 2,185 ఆస్పత్రులు, దేశవ్యాప్తంగా 17,000 ఆస్పత్రులతో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌కు టై-అప్‌లు ఉన్నట్లు వెల్లడించారు. క్లెయిముల పరిష్కారంలో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ అగ్రగామిగా ఉన్నట్లు తెలిపారు. వినియోగదార్లకు అనువైన పాలసీలను ఆవిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు, త్వరలో తమకు ఎటువంటి 'కవర్' కావాలో ఎంచుకునేందుకు అవకాశం ఉన్న ఆరోగ్య బీమా పాలసీని తీసుకురానున్నట్లు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ నవీన్ చంద్ర ఝా వివరించారు.

టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ పబ్లిక్ ఇష్యూ
సెబీకి ముసాయిదా పత్రాలు దాఖలు

దిల్లీ: వ్యర్థజలాల శుద్ధి పరిష్కారాలు అందజేస్తున్న టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు రాబోతోంది. దీనికి సంబంధించిన అనుమతుల కోసం మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వద్ద ముసాయిదా పత్రాలు దాఖలు చేసింది. ఈ ఐపీఓ ద్వారా 95.05 లక్షల వరకు తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయనుంది. అలాగే ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో 23.76 లక్షల షేర్లను ప్రమోటరు కార్తికేయ్ కన్‌స్ట్రక్షన్స్ విక్రయించనుంది. తాజా షేర్ల ద్వారా సేకరించబోయే మొత్తంలో రూ.138 కోట్లను వర్కింగ్ కేపిటల్ అవసరాలకు, మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు పత్రాల్లో టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ పేర్కొంది. ఓఎఫ్ఎస్ ద్వారా విక్రయించిన షేర్ల మొత్తం ప్రమోటర్‌కు వెళుతుందన్న విషయం తెలిసిందే.

టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ 1998లో ప్రారంభమైంది. 2025 జూన్ 30 నాటికి రూ.685.83 కోట్ల ప్రాజెక్టులు చేతిలో ఉన్నాయి. జాయింట్ల వెంచర్ల ద్వారా రూ.383.86 కోట్ల 4 ప్రాజెక్టులను చేపట్టింది. డెంటా వాటర్, వా టెక్ వాబాగ్, ఈఎంఎస్ లిమిటెడ్, ఎన్విరో ఇన్‌ఫ్రా ఇంజినీర్స్ వంటి సంస్థలతో టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ విపణిలో పోటీ పడుతోంది. 2024-25లో రూ.279.56 కోట్ల కార్యకలాపాల ఆదాయంపై రూ.28.20 కోట్ల లాభాన్ని ఆర్జించింది. ఈ ఐపీఓకు ఖంబట్ట సెక్యూరిటీస్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా, బిగ్‌షేర్ సర్వీసెస్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్నాయి. షేర్లు బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో నమోదు కానున్నాయి.

ఎగుమతిదార్లకు త్వరలోనే
రూ.2,250 కోట్ల ప్రోత్సాహక పథకం!

దిల్లీ: ప్రతిపాదిత రూ.2,250 కోట్ల ఎగుమతుల ప్రోత్సాహక పథకం కింద ఎగుమతిదార్లకు త్వరలోనే సహకారాన్ని అందించే చర్యలను ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌లతో ఏర్పడే అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితుల ప్రభావం నుంచి పరిశ్రమను కాపాడే ఉద్దేశంతో ఈ దిశగా ప్రభుత్వం యోచన చేస్తోందని ఓ అధికారి తెలిపారు. 'ఎగుమతిదార్లకు ఏవిధంగా సహకారం అందించాలనే విషయంపై ప్రస్తుతం వారితో చర్చలు జరుపుతున్నాం. దేశీయ వినియోగాన్ని పెంచడంపైనా యోచన చేస్తున్నాం. కొత్త సరఫరా వ్యవస్థలు, కొత్త విపణులు, కొత్త ఉత్పత్తుల పైన కూడా దృష్టి సారిస్తున్నామ'ని ఆ అధికారి వెల్లడించారు. ఎంఎస్ఎమ్ఈ, ఇ-కామర్స్ ఎగుమతిదార్లకు సులభతర రుణ లభ్యత పథకాలు, విదేశీ గిడ్డంగులు, అంతర్జాతీయంగా బ్రాండింగ్‌కు వీలు కల్పించే చర్యలు లాంటివి ఎగుమతుల ప్రోత్సాహక పథకంలో భాగంగా ఉండనున్నాయి. రూ.2,250 కోట్ల కేటాయింపుతో ఫిబ్రవరి 1న ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రకటించింది. ఎగుమతి ప్రోత్సాహక మండలి ప్రతినిధులు, ఇతర సంబంధిత వాటాదార్లకు ఈ పథకంపై ఒక ప్రజంటేషన్‌ను కూడా ఏప్రిల్ 30న డైరెక్ట రేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(డీజీఎఫ్‌టీ) ఇచ్చింది.

2-3 నెలల్లోపే భారత్-ఒమన్ ఎఫ్‌టీఏ

దిల్లీ: భారత్-ఒమన్‌ల మధ్య ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) ముగింపు, సంతకాలు పూర్తయి, త్వరలోనే ప్రకటన విడుదలయ్యే అవకాశం ఉందని ఒక అధికారి వెల్లడించారు. ఒప్పంద పత్రాల్లోని సమాచారాన్ని ఒమన్‌లో అరబిక్‌లోకి తర్జుమా చేసిన తర్వాత రెండు దేశాల కేబినెట్లు ఒప్పందానికి ఆమోదం తెలుపుతాయని పేర్కొన్నారు. ఒప్పందం ముగింపు ప్రకటన చేయడంతో పాటు సంతకాలు కలిసి చేయడానికి సూత్రప్రాయంగా రెండు దేశాలు నిర్ణయించాయని తెలిపారు. 2-3 నెలల్లోపే ఈ ప్రకటన వచ్చే అవకాశం ఉందని వివరించారు. 2023 నవంబరులో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సీఈపీఏ) పేరుతో అధికారికంగా చర్చలు ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. రెండు దేశాల మధ్య వీలైనన్ని ఎక్కువ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు తగ్గించుకోవడానికి లేదా పూర్తిగా తొలగించడానికి రెండు వాణిజ్య భాగస్వాములు ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉంది.

స్పోర్ట్స్ షూస్ విభాగంలోకి
రెడ్ చీఫ్

హైదరాబాద్: ప్రీమియం లెదర్ పాదరక్షల బ్రాండ్ రెడ్ చీఫ్, స్పోర్ట్స్ షూస్ విభాగంలోకి అడుగు పెట్టింది. పురుషుల కోసం స్పోర్ట్స్ షూస్ తెచ్చామని రెడ్ చీఫ్ వెల్లడించింది. ఇకపై ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ విభాగాలపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపింది. 'స్టైల్, కంఫర్ట్, సౌకర్యవంత స్పోర్ట్స్ షూస్‌కు గిరాకీ ఉందని గుర్తించాం. రన్నింగ్, వాకింగ్, హైకింగ్, ట్రెక్కింగ్ షూస్, లైఫ్‌స్టైల్ స్నీకర్స్ శ్రేణిలో స్పోర్ట్స్ షూస్ అందిస్తున్నాం. త్వరలోనే మహిళలకూ తీసుకువస్తాం. కొత్త విభాగంతో యువతకు మరింత చేరువవుతాం' అని ఈ షూస్ తయారీ సంస్థ లీయాన్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ జ్ఞాన్‌చందానీ పేర్కొన్నారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మింత్రా, అజియో వంటి ప్రముఖ ఇ-కామర్స్ సంస్థలతో పాటు సంప్రదాయ విక్రయశాలల్లోనూ రెడ్ చీఫ్ ఉత్పత్తులు లభిస్తాయని సంస్థ వెల్లడించింది.

కోడి గుడ్లు

10న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్)
(100కు రూపాయలలో)

హైదరాబాద్	460
వరంగల్	462
విజయవాడ	505
గోదావరి	500
విశాఖపట్నం	505
చిత్తూరు	523

భోజన తయారీ ఖర్చు తగ్గింది

దిల్లీ: జులైలో శాకాహార, మాంసాహార భోజన తయారీ ఖర్చు కిందటేడాది ఇదే నెలతో పోలిస్తే తగ్గింది. కూరగాయల ధరలు చౌక కావడమే ఇందుకు కారణమని క్రిసిల్ నివేదిక తెలిపింది. జులైలో శాకాహార భోజనం ప్లేటు తయారీ వ్యయం రూ.28.10 కాగా.. కిందటేడాది ఇదే నెలలోని రూ.32.60తో పోలిస్తే 14 శాతం తగ్గింది. అయితే ఈ ఏడాది మేలోని రూ.27.10తో పోలిస్తే శాకాహార భోజనం ధర 4 శాతం పెరిగిందని నివేదిక తెలిపింది. జులైలో మాంసాహార భోజన తయారీ వ్యయం గతేడాది జులైతో పోలిస్తే 13%, ఈ ఏడాది జూన్‌తో పోలిస్తే 2 శాతం తగ్గి రూ.53.50కు దిగివచ్చింది. 'ఏడాది ప్రాతిపదికన పోలిస్తే మున్ముందు భోజనం ధరలు మరింతగా తగ్గే అవకాశం ఉంది. అప్పటి కంటే ఇప్పుడు టమాటా ధర దిగిరావడమే ఇందుకు కారణంగా తెలిపింది. పప్పు ధాన్యాల ఉత్పత్తి పెరగనుండటం కూడా భోజన వ్యయం తగ్గడానికి దోహదం చేస్తుంద'ని పుషన్ శర్మ తెలిపారు. అయితే బంగాళాదుంపలు, ఉల్లిపాయల ధరలు పెరిగే అవకాశం ఉండటంతో భోజనం ఖర్చు తగ్గడం పరిమితంగానే ఉండొచ్చని వెల్లడించారు.

బ్లూకాలర్ ఉద్యోగాల కోసం
యువత నుంచే అధిక దరఖాస్తులు
వర్క్‌ఇండియా నివేదిక

దిల్లీ: శారీరక శ్రమతో కూడుకున్న బ్లూకాలర్ ఉద్యోగాల కోసం వస్తున్న దరఖాస్తుల్లో జెన్ జెడ్ (30 ఏళ్ల లోపు), మిలీనియల్స్ (30 నుంచి 45 ఏళ్ల లోపు వాళ్లు) నుంచే అధికంగా ఉంటున్నాయని ఓ నివేదిక తెలిపింది. మొత్తం దరఖాస్తుల్లో వీళ్లవే 65 శాతమని పేర్కొంది. ముఖ్యంగా ఈ తరహా ఉద్యోగాల కోసం 20- 23 వయసున్న వాళ్ల నుంచి దరఖాస్తులు ఏడాదిక్రితంతో పోలిస్తే 50.7 శాతం పెరిగాయని వెల్లడించింది. వర్క్‌ఇండియా రూపొందించిన ఈ నివేదిక ప్రకారం.. తాజాగా పట్టభద్రులైన వాళ్ల నుంచి దరఖాస్తులు 85.5 శాతానికి పెరిగాయి. చాలా మందిలో తక్కువ వయసులోనే ఉద్యోగాల్లోకి అడుగుపెట్టాలనే ఆసక్తి పెరుగుతోందడానికి ఇది సంకేతమని తెలిపింది. అంతేకాకుండా 10వ తరగతి లోపే చదువుకున్న వారి నుంచి కూడా దరఖాస్తులు 37.4 శాతం పెరిగాయని నివేదిక తెలిపింది. చదువుతో సంబంధం లేకుండా ఉద్యోగాలు చేసేందుకు సన్నద్ధంగా ఉన్న వారి సంఖ్య అధికంగానే ఉందనడానికి ఇది నిదర్శనమని నివేదిక వివరించింది. 2024 జనవరి నుంచి 2025 జులై మధ్య వర్క్‌ఇండియా ప్లాట్‌ఫామ్‌పై వచ్చిన 11.17 కోట్ల ఉద్యోగ దరఖాస్తులను విశ్లేషించి పై నివేదికను రూపొందించారు. పురుషులు, మహిళలు అనే సంబంధం లేకుండా యువతలో చాలా మంది తక్కువ వయసులో ఉన్నప్పుడే ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకుంటుండటం పెరిగిందని నివేదిక వివరించింది. 27-29 ఏళ్ల విభాగంలో మహిళల దరఖాస్తుల్లో పెరుగుదల పెద్దగా లేనప్పటికీ.. పురుషుల నుంచి దరఖాస్తులు పెరగడం కొనసాగుతోంది. ఉద్యోగాల కోసం వేరే ప్రాంతాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్న వారి సంఖ్య కూడా అధికంగానే ఉందని తెలిపింది. టైపిస్ట్, డేటా ఎంట్రీ, సేల్స్, హెచ్ఆర్, తయారీ విభాగాల్లో ఉద్యోగాల కోసం ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయని వివరించింది.

భారత్‌కు భారీ ఎగుమతి అవకాశాలు

- 875 బి.డాలర్ల ఐరోపా మార్కెట్‌లో
- ఎఫ్‌టీఏ వల్ల ఇదీ ప్రయోజనం: బీసీజీ
- బ్రిటన్ ఎఫ్‌టీఏతో మరింత వాణిజ్యం

దిల్లీ: ఐరోపా సమాఖ్య(ఈయూ)తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదిరితే, 875 బిలియన్ డాలర్ల (సుమారు రూ.76.12 లక్షల కోట్ల) స్థాయిలో ఉన్న ఆ మార్కెట్‌లో చైనా వాటాలో కొంతమేర భారత్ అందిపుచ్చుకోగలదని బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) ఇండియా హెడ్ రాహుల్ జైన్ అంటున్నారు. గత నెలలో బ్రిటన్‌తో మనదేశం ఎఫ్‌టీఏ కుదుర్చుకోవడంతో ద్వైపాక్షిక వాణిజ్యం ఏటా 34 బి. డాలర్ల (సుమారు రూ.2.96 లక్షల కోట్ల) మేర పెరగనుంది. 99% భారత ఎగుమతులకు టారిఫ్ నుంచి మినహాయింపు లభించడం ఇందుకు నేపథ్యం.

ఆర్థిక జాతీయవాదానికి ప్రాధాన్యత

'అంతర్జాతీయ వాణిజ్య వాతావరణం ఒక నిర్మాణాత్మక మార్పునకు గురవుతోంది. భౌగోళిక, రాజకీయ, ఆర్థిక జాతీయవాదానికి ప్రాధాన్యత పెరుగుతోంద'ని జైన్ అంటున్నారు. 'కరోనా పరిణామాల్లో బయటపడిన సరఫరా బలహీనతలు, ప్రస్తుత భౌగోళిక - రాజకీయ ఉద్రిక్తతల మధ్య భారత్‌కు మంచి అవకాశాలు లభిస్తున్నాయి. వ్యూహాత్మక ప్రాంతం కావడంతో పాటు భారీ దేశీయ వినియోగం, సానుకూల కార్మిక శక్తి, తయారీ - సాంకేతికత ఆధారిత వృద్ధికి విధానాలు భారత్‌కు కలిసొస్తున్నాయ'ని వివరించారు.

అమెరికా రక్షణాత్మక ధోరణి వేళ..

అమెరికా రక్షణాత్మక ధోరణి పెరుగుతున్న వేళ. . బ్రిటన్ మార్కెట్ భారత్‌కు అందుబాటులోకి రావడం, ఈయూలో సరికొత్త మార్కెట్లను చేరే అవకాశం రావడం కలిసొచ్చే అంశాలు. చైనా+1 వ్యూహంపై ప్రపంచ దేశాల ఆసక్తి కూడా భారత్‌కు గొప్ప అవకాశాన్ని ఇవ్వనుంది. సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, అరుదైన భూ ఖనిజాల వంటి రంగాల్లో చైనా, ఆసియాన్ దేశాలకు పోటీ ఇవ్వొచ్చు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి కీలక ముడిపదార్థాలను పెంచుకోవడం, అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా దేశీయ సామర్థ్యాన్ని బలోపేతం చేసుకోవడం, ఎఫ్‌టీఏలను విస్తృతపరచడం వంటివి భారత్ చేయాలని బీసీజీ సూచిస్తోంది.

ఎఫ్‌టీఏలతో ఇదీ లాభం..

ప్రస్తుతం చైనా నుంచి 98 బి. డాలర్ల మేర, ఆసియాన్ నుంచి 33 బి. డాలర్ల ఉత్పత్తులు బ్రిటన్‌కు చేరుతున్నాయి. ఈయూకు చైనా నుంచి 570 బి. డాలర్లు, ఆసియాన్ నుంచి 175 బి. డాలర్ల ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. బ్రిటన్‌తో ఎఫ్‌టీఏ, ఈయూతో ప్రతిపాదిత ఎఫ్‌టీఏ వల్ల భారత్ తన మార్కెట్‌ను పెంచుకోవడమే కాక, చైనా నుంచి కొంత వాటాను అందిపుచ్చుకోగలదని నివేదిక విశ్లేషించింది.

మూడింతల ఉత్పత్తి సామర్థ్యమే లక్ష్యం
జేఎస్‌డబ్ల్యూ సిమెంట్

దిల్లీ: రాబోయే కొన్నేళ్లలో తమ వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని మూడింతలు పెంచుకొని 60 మిలియన్ టన్నులకు చేర్చాలని జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ ప్రణాళికగా పెట్టుకుంది. సొంతంగానే ఈ లక్ష్యాన్ని సాధించాలని అనుకుంటున్నామని కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు పార్థ్ జిందాల్ తెలిపారు. అదే సమయంలో ఇతర సంస్థలను కొనుగోలు చేసే అవకాశాల పైనా దృష్టి సారిస్తామని అన్నారు. ప్రస్తుతం కంపెనీ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 20 మి.టన్నులుగా ఉంది. విస్తరణ కార్యక్రమాల ద్వారా దేశంలోని అగ్రగామి ఐదు సిమెంట్ తయారీ సంస్థల్లో ఒకటిగా జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ కూడా ఉంటుందని జిందాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. 'ప్రస్తుతం మేం పదో స్థానంలో ఉన్నాం. అగ్రగామి ఐదు సంస్థల జాబితాలో చేరేందుకు మాకు స్పష్టమైన ప్రణాళిక ఉంది. అందుకే ఐపీఓ ద్వారా నిధుల సమీకరణకు ఇదే సరైన సమయమని మేం అనుకున్నామ'ని ఆయన అన్నారు. అంతేకాకుండా 60 మి.టన్నుల వార్షిక ఉత్పత్త సామర్థ్యాన్ని సాధించేందుకు తమ వద్ద తగినన్ని గనులు, ఆస్తులు, స్థలాలు ఉన్నాయని తెలిపారు.

ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు
47% పెరిగాయ్: ఐసీఈఏ

దిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (ఏప్రిల్- జూన్)లో మనదేశం నుంచి ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ఎగుమతులు 47% పెరిగి 12.4 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.10 లక్షల కోట్ల)కు చేరాయి. 2024 ఏప్రిల్- జూన్‌లో మన ఎలక్ట్రానిక్స్ ఎగుమతుల విలువ 8.43 బిలియన్ డాలర్ల (సుమారు రూ.75,000 కోట్లు) కావడం గమనార్హం. ఈసారి విలువ గణనీయంగా పెరగడంలో మొబైల్ ఫోన్ల విభాగమే ముఖ్య పాత్ర పోషించిందని ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) తెలిపింది. మొబైల్ ఫోన్ల ఎగుమతులు 4.9 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.40,000 కోట్ల) నుంచి 55% పెరిగి 7.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ.67,000 కోట్ల)కు చేరాయి. ఇతరత్రా ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల (సౌర మాడ్యూళ్లు, స్విచ్చింగ్-రూటింగ్ పరికరాలు, ఛార్జర్ ఎడాప్టర్లు లాంటివి కలిపి) ఎగుమతులు 4.8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఏడాది క్రితం ఇదే సమయం నాటి 3.53 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఇవి 37% పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తంమీద ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 46-50 బిలియన్ డాలర్లకు చేరొచ్చని ఐసీఈఏ అంచనా వేస్తోంది. 2023-24లో 29.1 బిలియన్ డాలర్లు, 2024-25లో 38.6 బిలియన్ డాలర్లుగా ఇవి నమోదయ్యాయి.

జీఎస్‌టీఏటీ పూర్తి స్థాయి
కార్యకలాపాలు త్వరలోనే

సాంకేతిక, జ్యుడీషియల్ సభ్యుల నియామకం

దిల్లీ: జీఎస్‌టీ అప్పిలేట్ ట్రైబ్యునల్ (జీఎస్‌టీఏటీ) పూర్తి స్థాయి కార్యకలాపాలు అతి త్వరలో ప్రారంభం కానున్నాయి. వివిధ ధర్మాసనాలకు (బెంచ్‌లు) సాంకేతిక (టెక్నికల్), జ్యుడీషియల్ సభ్యులను నియమించడం ద్వారా ప్రభుత్వం ఈ ప్రక్రియను వేగవంతం చేసింది. జీఎస్‌టీఏటీ ప్రధాన ధర్మాసనం ప్రెసిడెంట్‌గా జస్టిస్ (రిటైర్డ్) సంజయ్ కుమార్ మిశ్రాను 2024 మేలో ప్రభు

aha@eenadu.in

ఆహా! ..ఏమి రుచి

సువాసనల రుచులు

గులాబీని చూస్తే మనసు కరిగిపోతుంది. అదే గులాబీతో చేసిన రుచులు చూస్తే నోరు ఊరిపోతుంది. అందుకే ఈరోజు రోజ్‌పెటల్స్‌తో చేసిన ఓ స్వదేశీ, ఓ విదేశీ వంటకం సంగతి తెలుసుకుందాం.

గ్రానోలా

కావాల్సినవి: ఓట్స్-కప్పు, ఎండిన గులాబీరేకులు - కప్పు, మాపుల్ సిరప్ - చెంచా, తేనె-పావుకప్పు, చక్కెర- 2 చెంచాలు, నెయ్యి- పావుకప్పు, బాదం, వాల్‌నట్స్, పొద్దుతిరుగుడు గింజలు- అరకప్పు, యాలకుల పొడి, దాల్చినచెక్క పొడి, ఉప్పు- చిటికెడు, వెన్న- 2 చెంచాలు, నెయ్యి- చెంచా, డ్రై ఫ్రూట్స్-పావుకప్పు.

తయారీ: ఒక పెద్దపాత్రలో ఓట్స్, వాల్‌నట్స్, బాదం, గింజలు, ఎండిన గులాబీ రేకులు, ఉప్పు, దాల్చినచెక్క పొడి, యాలకుల పొడి అన్నీ వేసి మొత్తం కలిసేలా కలిపి పక్కకు పెట్టుకోవాలి. మరో పాత్రలో తేనె, వెన్న, చక్కెర, నెయ్యి, మాపుల్‌సిరప్ వేసి ముందుగా తయారు చేసుకున్న మిశ్రమాన్ని వేసి బాగా కలపాలి. మొత్తం మిశ్రమాన్ని షీట్ పైన పలుచగా పరిచి 150-160 డిగ్రీల వద్ద ఓవన్‌లో 15 నిమిషాల వరకు బేక్ చేయాలి. కొద్దిసేపు చల్లారాక ఎండిన గులాబీ రేకులతో అలంకరిస్తే ఎంతో తియ్యనైన గ్రానోలా సిద్ధం.

పప్పు

కావాల్సినవి: తాజా గులాబీ రేకులు-అరకప్పు, ఎండిన గులాబీ రేకులు-పావు కప్పు, ఎర్రపప్పు - అరకప్పు, జీలకర్ర- చెంచా, ఉల్లిపాయలు - 2, నూనె- 2 చెంచాలు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి- 3, టమాటా - 1, కరివేపాకు రెబ్బలు-2, కొత్తిమీర-అరకప్పు, పసుపు - చిటికెడు, ఉప్పు, కారం - తగినంత.

తయారీ: గులాబీ రేకులను శుభ్రంగా కడిగి ఆరబెట్టాలి. ఒక బౌల్‌లో నీళ్లు పోసి పప్పును కాసేపు నానబెట్టాలి. కడాయిలో నూనె పోసి వేడయ్యాక జీలకర్ర, ఉల్లిపాయల ముక్కలు, పచ్చిమిర్చి, కరివేపాకు, టమాటా ముక్కలు వేసి కలపాలి. కాసేపయ్యాక పసుపు వేయాలి. తరవాత నానబెట్టిన పప్పు, గులాబీ రేకులు, ఉప్పు వేసి సన్ననిసెగ మీద మూతపెట్టుకొని ఉడికించాలి. మధ్యమధ్యలో కలుపుతూ కొద్దిగా నీళ్లు పోస్తూ ఉండాలి. తరవాత కారం వేసి కలపాలి. కాసేపయ్యాక కొత్తిమీర చల్లుకుని దించేయ్యాలి. అంతే వేడి వేడి రోజ్ దాల్ రెడీ. ఇది అన్నంలోకీ, చపాతీలోకీ చాలా బాగుంటుంది. పెసరపప్పు వేసి కూడా చేసుకోవచ్చు.

ఉప్మా సందేశం

నేను వ్యక్తిత్వ వికాస పాఠాలు చెప్పేందుకు పప్పన్నంలో ఆవకాయంత సరిగ్గా సరిపోతాను! కాదని ఎవరైనా అంటే వాళ్లింట్లో వరసగా వారం రోజులు కాకరకాయ కూరే వండుతారు జాగ్రత్త! అయినా నాకంటే వివక్ష, చిన్నచూపు, వెనుకబాటు తట్టుకుని నిలబడ్డ మరో వంటకం వంటవాళ్లి (మీరైతే మానవాళి) చరిత్రలోనే లేదు! 'అబ్బా మళ్లీ ఉప్మానా...' అన్న మాటను మళ్లీ మళ్లీ వింటున్నా, ప్రతి ఇంట్లోనూ పగలూరాత్రీ తిట్టవేసే నా ధీరోదాత్తతను కొలిచే సత్తా ఎవరికుంది?

అయినా నాలో ఎన్ని అతిగొప్ప మేలిమి సుగుణాలున్నాయని?! వాటిని ఆదర్శంగా తీసుకుంటే మీ అల్ప మానవ మాత్రులకు బియ్యండబ్బా కూడా పట్టలేనంత మేలు జరుగుతుంది. పావుగంటలో రెడీ అయిపోయే నన్ను చూసి నేర్చుకుంటే... భార్యలు లేటు చేస్తున్నారని వెయింటింగులో మాసాలు మరిచిపోయి మీసాలు నెరిసిపోయే బడుగు భర్తల బాధలకు చెల్లుచీటీ గ్యారెంటీ. నచ్చకపోయినా సున్నితంగా గొంతులోకి జారిపోయే నా తత్వాన్ని ఒంటపట్టించుకుంటే ఆఫీసులో బాసు పెట్టే చీవాట్లు పుల్లట్లులా మింగేయగలరు. హేట్రెడ్‌ను తట్టుకుంటూ గుమ్మటంలా నిలబడటంలో పీహెచ్‌డీ చేసిన నాలాగే మీరూ ఉంటే ట్రోలింగులో ఎన్ని కామెంట్లు వచ్చినా.. నాలో కరివేపాకుని తీసిపడేసినట్టు పడేస్తారు! గోధుమ, బియ్యం, బన్సీరవ్వ, అటుకులు... ఇలా లెక్కలేనన్ని రకాలు నాలోని సృజనాత్మకతకు మచ్చతునకలు! ఎలా అయినా సర్దుకుపోవాల్సిన లక్షణానికి గూగుల్‌మ్యాప్ లాంటి సూచికలు. అందుకే ఇకనైనా ఉప్మాని 'అబ్బా, అమ్మో' అనకుండా ఆవురావురంటూ ఆరగించండి. నా జీవితసారాన్ని కాచివడబోసి చెప్పిన ఈ చిట్కాలు పాటించండి!

– ఉప్మా ది లైఫ్‌గురూ

ఓ ప్లేట్ సుషీ ఫాస్ట్‌గా!

హైదరాబాద్, ముంబయి, బెంగళూరు వంటి నగరాల్లోనే కాదు, టైర్‌టూ పట్టణాల్లోనూ ఈ వంటలకు డిమాండ్ పెరుగుతోంది. విశాఖ నగరంలో ఈటరీ, కైరెస్టారెంట్, బీమిలి నోవాటెల్, మిసకి, మెకాంగ్, మాయ ది స్పాట్ రెస్టారెంట్లలో జపనీస్ వంటకాలు ఎంతో ప్రత్యేకం. ఆఖరికి స్ట్రీట్‌ఫుడ్‌లోనూ రామెన్, కాన్‌డాగ్, సుషీ, టెండర్స్ దొరికేస్తున్నాయి.

ఎలా చేస్తారు..

సుషీ అంటే వెనిగర్‌తో బ్రౌన్, వైట్ రైస్ ముద్ద కలిపి, అందులో రా ఫిష్ (సాల్మన్, ట్యూనా వంటి పచ్చి చేప ముక్కలు, రొయ్యలు) సోయా బీన్స్, అవకాడో, జపనీస్ సంప్రదాయ దినుసులు వాసాబి, ఊరగాయ అల్లం వంటివి పెట్టి నోరీషీట్ (సముద్ర నాచు-సీవీడ్)తో చుట్టిన రోల్స్. వీటిని సోయా సాస్‌లో ముంచి తింటారు. ఈ సుషీలోనూ టెమాకీ, ఉరమాకీ, మాకి సుషీ, నిగిరి సుషీ అనే రకాలున్నాయి. ఒకప్పుడు సుషీ అంటే పచ్చి చేప ముక్కలుంటాయని కొందరు ఇష్టపడేవారు కాదు. ఇప్పుడు ఇనారీ సుషీ, పనీర్, అవకాడో, చిల్లీ వంటి వెజిటేరియన్ ఆప్షన్లు అందుబాటులోకి రావడంతో తినేవారి సంఖ్య పెరిగింది.

● రామెన్ ఓ టోస్టే సూప్. గోధుమలతో తయారు చేసిన నూడిల్స్, మిసో పేస్ట్, పచ్చి ఉల్లిపాయలు, ఉడికించిన గుడ్లు, చికెన్, బ్రకొలీ, సీవీడ్‌ల మిశ్రమంతో ఉంటుంది.

ఆరోగ్యానికీ..: సుషీలో కెలొరీలు తక్కువ. ఒమెగా-3 ఫ్యాటీయాసిడ్లు గుండెకు మేలు చేస్తాయి. సీవీడ్, అవకాడోలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి మేలు చేస్తాయి. ఘాటుగా ఉండే రామెన్‌లో మిసో పేస్ట్ (పులియబెట్టిన సోయాబీన్స్, బార్లీ, బియ్యం నుంచి తయారు చేసే) వల్ల కొవ్వు శాతం తగ్గే వీలుంటుందని ఆహార నిపుణులు చెబుతున్నారు.

ఏ పాత్ర ఎన్నాళ్లు?

వంట గదిలో గిన్నెలు.. మనకో ఎమోషన్! 'ఇది మా పుట్టింటి వారు సారెలో ఇచ్చిన ప్యాన్... అది పక్కింటి పిన్నిగారి గృహప్రవేశం గిఫ్ట్..' అంటూ ఏళ్లకేళ్లు వాడేస్తుంటాం. కానీ తెలుసా.. వంటింటి గిన్నెలకు కూడా ఎక్స్‌పైరీ డేట్ ఉందని? కొన్నాళ్లు వాడాక పక్కన పెట్టేయాలని? లేదంటే వ్యాధులకు కారణం కాగలవని?.. అందుకే ఇది చదవండి.

ఏ పాత్రలు అయినా సరే మొదటి ఏడాది మాత్రమే పూర్తిస్థాయిలో వాడాలి. సంవత్సరం గడిచాక వాడకం తగ్గించేయాలి.

▼ నాన్‌స్టిక్ వాటిల్లో అడుగు అంటకుండా వంట అయిపోతుందని ఎక్కువగా ఉపయోగిస్తుంటాం. కానీ వీటిని మరీ ఎక్కువగా వాడటం అంత మంచిది కాదు. ముఖ్యంగా గీతలుపడ్డ గిన్నెలను ఉపయోగిస్తే పీఎఫ్ఓఏ, ఇతర హానికారక రసాయనాలు విడుదల చేస్తాయి. దీని ద్వారా హార్మోన్ల అసమతుల్యత ఏర్పడే అవకాశం ఉంటుంది.

▼ అల్యూమినియం పాత్రలు వాడేకొద్దీ బరువు తగ్గుతాయి. కొన్నాళ్లకు పక్కన పెట్టేయాలి. ముఖ్యంగా టమాటా, చింతపండు, నిమ్మకాయ వంటి ఆమ్ల పదార్థాలు వండినప్పుడు మెటల్ కరిగి ఆహారం ద్వారా శరీరంలో చేరుతుంది. ఇలా ఎక్కువకాలం జరిగితే నాడీ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. ఇప్పటికే డైరాయిడ్ లక్షణాలు ఉన్న వారికి అస్సలు మంచిది కాదు.

▼ సిరామిక్ పూతతో కూడిన ప్యాన్‌ల కింద అల్యూమినియం బేస్ ఉంటుంది. ఇవి వాడేకొద్దీ పొర అరిగిపోవచ్చు. ఇది అల్యూమినియం లీచింగ్‌కి దారితీస్తుంది. అందుకే కొన్నాళ్లకు మార్చేయాలి.

▼ తక్కువ నాణ్యత గల స్టెయిన్‌లెస్ స్టీల్‌లో నికెల్ లోహం ఉంటుంది. ఇది మన ఆహారంలో కలిస్తే అలెర్జీ సమస్యలు వచ్చే ప్రమాదముంది. కొనేటప్పుడే నాణ్యమైనవి తీసుకుంటే కొన్నాళ్లపాటు వాడుకోవచ్చు.

▼ మట్టిపాత్రలు వాడటంలో ఎటువంటి ఇబ్బంది లేదు. అంచులు వంటివి విరిగితే మాత్రం మార్చేయాలి.

▼ మొత్తంగా నాణ్యమైన మెటీరియల్‌తో చేసిన వాటిని కొని, కొన్నాళ్లపాటు జాగ్రత్తగా వాడుకున్నాక మార్చేయాలి.

– కస్తూరి కృష్ణవేణి, న్యూట్రిషనిస్ట్

▼ రాగి, ఇత్తడి పాత్రలు వంటకు అనుకూలం కాదు. ముఖ్యంగా పుల్లటి పదార్థాలతో రసాయన చర్య జరిపే వీలుంటుంది కాబట్టి వీలైనంత తక్కువ వాడాలి. నేరుగా పొయ్యి మీద పెట్టకపోవడం ఉత్తమం.

సర్వపిండి అంటేనే

సంబురం

వాతావరణం చల్లగా ఉన్నప్పుడు.. వేడి వేడిగా సర్వపిండి నములుతుంటే వచ్చే మజానే వేరు. తరతరాలుగా తెలంగాణ ఇళ్లల్లో రుచిని, ఆరోగ్యాన్నీ అందిస్తోందీ వంటకం. మామూలుగా బియ్యం పిండితో చేసినా, కొందరు సొరకాయతోనూ చేస్తారు. చికెన్ సూప్‌లో నంజుకుంటూ తినడం ఇంకా బాగుంటుంది. నువ్వులు, పల్లీలతో శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తూ... పెద్దాచిన్నలకు ఆరోగ్యకరమైన స్నాక్‌గా మారిందిది. ఈ మధ్యకాలంలో కొన్నిచోట్ల ప్రత్యేకంగా సర్వపిండి సెంటర్లు సైతం వెలిశాయి!

తెలంగాణ స్పెషల్

● ఇక్కడ ఎంతో ప్రత్యేకమైన సర్వపిండిని ఎక్కడివారైనా సులభంగా చేయొచ్చు. రెండు కప్పుల బియ్యం పిండిలో పచ్చి శనగపప్పు పావుకప్పు, కరివేపాకు నాలుగు రెబ్బలు, చెంచా జీలకర్ర, ఒక కప్పు సన్నగా తరిగిన ఉల్లిపాయలు లేదా ఉల్లికాడలు, నువ్వులు పావుకప్పు, అల్లంవెల్లుల్లి పేస్ట్ చెంచా, సన్నగా తరిగిన రెండు పచ్చిమిర్చి, కారం-ఉప్పు తగినంత, సన్నగా తరిగిన పుదీనా, కొత్తిమీర... అన్నీ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని తగినన్ని నీళ్లు పోసి పూరీపిండిలా కలపాలి. మందమైన మూకుడులో ఒక చెంచా నూనె వేసి పిండిలోంచి ఒక ముద్దను తీసి మందంగా పరుచుకోవాలి. చపాతీలా చేసిన దానిలో అక్కడక్కడా రంధ్రాలు చేసి వాటిలో కొంచెం నూనె వేయాలి. సన్నని మంటపై 10 నుంచి 12 నిమిషాలు కాలిస్తే వేడివేడి సర్వపిండి సిద్ధమైనట్లే! దీనికి పల్లిచట్నీ గొప్ప కాంబినేషన్.

అన్నం వండినప్పుడు, బిర్యానీలు వంటివి చేసినప్పుడు... ఒక్కోసారి మెతుకు అతుక్కుపోతూ ఉంటుంది. అలా కాకుండా బియ్యం, నీళ్లు పాయ్యి మీద పెట్టేటప్పుడు రెండు చుక్కల నూనె కానీ, నిమ్మరసం కానీ వేసి చూడండి. గింజ విడివిడిగా ఉడుకుతుంది. అలాగే పులావ్, ఇతర రైస్ రెసిపీలు చేసినప్పుడు... బియ్యంలో చెంచాడు నెయ్యి వేసి మొత్తం గింజలకు పట్టేలా కలిపి కాసేపు పక్కన ఉంచితే బియ్యం అతుక్కోకుండా ఉంటుంది. అలాగే వండిన తర్వాత గింజ ఘుమఘుమలాడుతూ రుచి బాగుంటుంది.

తడకనపల్లి కోవా..

తయారుచేద్దాం రావా..

కర్నూలు చుట్టుపక్కల తడకనపల్లి పాలకోవా తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. స్వచ్ఛమైన పాలతో కమ్మనైన కోవా ఇక్కడ భలే ఫేమస్. అలా అని ఇదేమంత కష్టమైన తయారీ కాదు. ఎవ్వరైనా చాలా సులభంగా చేసేయొచ్చు.

● కావాల్సిన పరిమాణంలో పాలను తీసుకుని సన్ననిమంట మీద మరిగిస్తారు. పొంగు వచ్చాక ఎంత తీపి కావాలో అంత మేరకు పంచదార లేదా బెల్లం వేసి 40 నిమిషాలపాటు నెమ్మదిగా మరగనిస్తారు. ద్రవపదార్థం కాస్తా చిక్కపడి కోవాలా మారుతుంది. అంతే! ఇక ఇందులో ఏ సీక్రెట్ లేదు. దీన్ని ఫ్రిడ్జ్‌లో పెట్టకపోయినా 15 రోజుల వరకూ నిల్వ ఉంటుంది.

● పంచదార, బెల్లం ఏమీ వేయకుండా కూడా కోవా తయారు చేస్తారు. దీన్ని పచ్చికోవా లేదా పిక్కకోవా అంటారు. గులాబ్‌జామ్, కోవా కజ్జికాయ, డబుల్ కా మీఠా వంటి స్వీట్ల తయారీలో దీన్ని వాడతారు. ఈ కోవాల తయారీలో పేరుపొందిన జుబేదా 'ఆహా' పాఠకుల కోసం ఈ రెసిపీని ప్రత్యేకంగా అందించారు.

యమ్మీ యమ్మీ థాయ్ రెడ్‌కర్రీ

వెజ్ - నాన్‌వెజ్... రెండు విధాలుగానూ చేయగలిగే థాయ్ వంటకం రెడ్ కర్రీ. రైస్ వెరైటీలు, నాన్, రోటీ, పరోటా దేనికైనా చక్కగా జతకలిసిపోయే ఈ కర్రీను షెఫ్ మనకు నేర్పిస్తున్నారు.

కావాల్సినవి : క్యారెట్, బీన్స్, కాలీఫ్లవర్, పీస్, థాయ్ జింజర్ (బన్‌గన్), మష్రూమ్, క్యాప్సికమ్‌లను క్యూబ్స్‌గా కట్ చేసుకోవాలి. కొబ్బరిపాలు తీసి పక్కన ఉంచుకోవాలి.

రెడ్ పేస్ట్ కోసం : రెండు ఇంచుల అల్లం ముక్క, చిన్న ఉల్లిపాయలు - 6, కొంచెం లెమన్ గ్రాస్, కశ్మీరీ రెడ్ చిల్లీస్ - 5, వెల్లుల్లి రెబ్బలు - 5, ఒక పెద్ద నిమ్మకాయ, కొత్తిమీర, థాయ్ బేసిల్ లీవ్స్... అన్నీ కలిపి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి.

చెఫ్ గిఫ్ట్

కర్రీ తయారీ : ఒక ప్యాన్ తీసుకుని మూడు స్పూన్ల ఆయిల్ వేసి కాగనివ్వాలి. కాసింత లెమన్ గ్రాస్, రెండు స్పూన్ల థాయ్ రెడ్ పేస్ట్ వేసి నెమ్మదిగా వేయించాలి. ఆపైన 200 మిల్లీలీటర్ల కొబ్బరి పాలను పోయాలి. నెమ్మదిగా కలుపుతూ అవసరమైనప్పుడు కొన్ని నీళ్లు పోసుకోవాలి. కొంచెం పంచదార, సోయాసాస్‌ను కలపాలి. అన్నీ కలిశాక ముందు తరిగిపెట్టుకున్న కూరగాయ ముక్కలు వేసి, రుచికి సరిపడా ఉప్పు వేసి నెమ్మదిగా ఉడికించాలి. ఇదే పద్ధతిలో కూరగాయ ముక్కలకు బదులు చికెన్ వేసి థాయ్ రెడ్‌చికెన్ కర్రీ చేసుకోవచ్చు.

– రాజు, ఎగ్జిక్యూటివ్ షెఫ్

మీ ఆయిల్ బాగుందా?

పిల్ల గడుగ్గాయిలది ఇంట్లో ప్రత్యేకమైన మెనూ. ఏం చేసినా ఏదో ఒక వంక పెట్టి తినడం వాయిదా వేస్తుంటారు. అందుకే వారికి ఇష్టమైన రూపాల్లో ఈ హెల్దీ రెసిపీలను చేసి చూడండి. మారు మాట్లాడకుండా లాగించేస్తారు!

పంటనూనెలు వాడేటప్పుడు అప్పుడప్పుడూ సందేహం వస్తుంటుంది. మనం వాడుతున్న నూనె స్వచ్ఛంగానే ఉందా అని! అలాంటప్పుడు ఈ పరీక్షలు చేసి చూడండి.

● ఒక చిన్న గిన్నెలో నూనెను కాసింత వేసి ఫ్రిడ్జ్‌లో పెట్టండి, స్వచ్ఛమైనది ఒకే రూపులో గడ్డకడుతుంది. కల్తీ ఉంటే లిక్విడ్‌లా ఉండిపోతుంది, లేదంటే లేయర్లు మాదిరి ఫ్రీజ్ అవుతుంది.

● ఒక తెల్ల కాగితం మీద చుక్క నూనె పోసి ఉంచండి. మంచి నూనె గుండ్రంగా మచ్చలా మారుతుంది. కల్తీ అయితే ఆ చుక్క చుట్టూ గ్రీజ్‌లా ఏర్పడుతుంది.

● నూనెను పెనం మీద వేసిన కాసేపటికే కాగి పొగ ఎక్కువగా వచ్చేస్తుంటే.. అందులో కల్తీ ఉందని భావించవచ్చు.

● కొనేటప్పుడు లేబుల్ మీద 100శాతం మనం కొనే నూనె రకమే ఉన్నది తీసుకోవాలి. వేరే వేరే పదార్థాలు కలిసినవి స్వచ్ఛత కోల్పోయేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది.

● రంగు సహజంగా కంటే భిన్నంగా ఉన్నా, గాఢమైన వాసనలు వస్తున్నా... అనుమానించాల్సిందే!

జంక్ లాంటివి.. కానీ కాదు

రాగి చాకోస్



ఒక పాత్రలో రాగిపిండి, కోకోపౌడర్, బొంబాయి రవ్వ, బెల్లం పౌడర్ వేసి తగినంత నీళ్లు పోస్తూ చపాతీపిండిలా కలపాలి. ఆఖర్లో కొద్దిగా నెయ్యి, చిటికెడు బేకింగ్ సోడా వేసి కలిపి పదిహేను నిమిషాలు పక్కకు పెట్టాలి. కాసేపయ్యాక పిండిని తీసుకుని చాకోస్ ఆకారంలో కట్ చేసుకోవాలి. స్టవ్ మీద ఒక కడాయిలో కాసిన్ని నీళ్లు పోసి.. ఒక స్టాండ్ మీద కట్ చేసుకున్న చాకోస్‌ను ప్లేట్‌లో సర్ది సన్నని మంట మీద ఉడికించుకోవాలి. వీటిని పాలల్లో వేసి బ్రేక్‌ఫాస్ట్‌గా ఇవ్వొచ్చు.

చిన్నారి పాట్టకోసం

క్యాబేజీ పఫ్

ఒక గిన్నెలో చిన్నచిన్నగా తరిగి ఉడికించిన క్యారెట్, పచ్చిబఠాణీలు, మొక్కజొన్న గింజలు, గ్రీన్, రెడ్, ఎల్లో క్యాప్సికమ్, బీన్స్ ముక్కలను కొంచెం ఉప్పు, కారం, చాట్ మసాలా వేసి మొత్తం కలిసేలా కలిపి పక్కకు పెట్టుకోవాలి.

ఒక కడాయిలో నీళ్లు పోసి మరిగించి క్యాబేజీ బుట్టను అలాగే వేసి కాసింత ఉప్పు జతచేసి ఆకులు మెత్తపడే వరకు ఉడికించాలి. చల్లారాక లేయర్స్‌ని వేరు చేయాలి. ఒక్కొక్క ఆకులో పూతరేకు సర్దినట్టుగా ముందుగా కలిపి పెట్టుకున్న కూరగాయల మిశ్రమాన్ని వేసుకొని పఫ్ ఆకారంలో మడతపెట్టాలి. రోల్ చేసిన వాటిని కాసేపు అటూఇటూ బంగారు రంగు వచ్చేవరకు కాలిస్తే నోటికి రుచి, ఒంటికి ఆరోగ్యం!



అ-అపోహ.. ఆ-ఆహారం

ఆహారానికి సంబంధించి మనలో కొన్ని నిశ్చితమైన అభిప్రాయాలున్నాయి. కానీ వాటిలో అధికశాతం వాస్తవానికి దూరంగా ఉండేవే! కొన్ని అపోహలు, నిజాలు చూద్దామా..

● కేవలం బియ్యం తినడం వల్ల బరువు పెరుగుతారని చాలామంది అనుకుంటారు. అందుకే రాత్రుళ్లు అన్నం బదులు చపాతీ తింటుంటారు. వాస్తవానికి ఆ చపాతీలోనూ దాదాపుగా అన్నానికి సమానమైన కెలొరీలు, శక్తి ఉంటాయి.

● అల్పాహారం తినకపోవడం వల్ల బరువు తగ్గుతారనేది కేవలం అపోహ.. నిజానికి అలా చేస్తే శరీరంలో జీవక్రియ వేగం తగ్గిపోతుంది. టిఫిన్‌ను అస్సలు ఆశ్రద్ధ చేయకూడదు.

● వాస్తవానికి మిల్లెట్స్‌లో ఫైబర్ ఎక్కువ ఉంటుంది కాబట్టి అవి తీసుకుంటే జీర్ణక్రియ కాస్త ఆలస్యమవుతుంది. ఆకలి మందగించి తక్కువ తినాలి అనిపిస్తుంది. అంతేతప్ప మిల్లెట్స్ తింటే బరువు తగ్గడం గ్యారెంటీ అని ఏం లేదు.

● పెరుగు, నెయ్యి వంటి పదార్థాలు శరీరానికి మంచి శక్తినిస్తాయి. కానీ పెరుగు తింటే బరువు పెరుగుతారని చాలామంది అనుకుంటారు. వాస్తవానికి పెరుగు తింటే బరువు తగ్గుతారు ఎందుకంటే అందులో కెలొరీలు చాలా తక్కువగా ఉంటాయి.



● నిమ్మరసం తాగితే కొవ్వు కరిగిపోతుందనేది చాలా పెద్ద అపోహ. అసలు నిమ్మ రసానికి కొవ్వుకి సంబంధం లేదు.

(c) eenadu

ఈనాడు ప్రతిభ
e-mail: pratibhadesk@eenadu.net
22
ఆదివారం ఆగస్టు 10, 2025

ఆర్. వెంకటరమణి

సంజయ్ మూర్తి

కేంద్ర ప్రభుత్వ అత్యున్నత న్యాయ సలహాదారుగా భారత అటార్నీ జనరల్ పనిచేస్తారు. చట్టపరమైన అంశాలపై కేంద్రానికి సలహాలిస్తారు. రాజ్యాంగపరమైన విధులను నిర్వహిస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖర్చులు, ఖాతాలు తనిఖీ చేసే బాధ్యత - కాగ్‌ది. భారతదేశ ప్రజాధనానికి కాపలాదారుగా వ్యవహరిస్తారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి కళ్లు, చెవులుగా కాగ్‌ను అభివర్ణిస్తారు. పోటీపరీక్షార్థులు కాగ్, అటార్నీ జనరల్, వారి నియామకం, అధికారాలు-విధులు, తొలగింపు పద్ధతి తదితరాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

ప్రజాధనానికి కాపలా ఈ రాజ్యాంగబద్ధ అధికారి

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

రాజ్యాంగంలోని 5వ భాగంలో 148 నుంచి 151 వరకు ఉన్న ప్రకరణలు కాగ్ నిర్మాణం, విధుల గురించి తెలియజేస్తాయి. భారత ప్రభుత్వ చట్టం - 1919ను అనుసరించి కంప్ట్రోలర్ అకౌంటెంట్ అండ్ ఆడిటర్ జనరల్ (CAAG) అనే పదవిని ఏర్పాటు చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత 1976లో అకౌంటింగ్‌ను వేరుచేసి, కాగ్ (CAG)గా మార్చారు. కాగ్ రాజ్యాంగబద్ధ అధికారి. రాజ్యాంగం సృష్టించిన పదవుల్లో అత్యంత ముఖ్యమైన అధికారి కాగ్ అని డా. బి.ఆర్.అంబేడ్కర్ అభివర్ణించారు.

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖర్చులు, ఖాతాలను తనిఖీ చేసి కేంద్రానికి సంబంధించిన రిపోర్టును రాష్ట్రపతికి, రాష్ట్రాలకు సంబంధించిన నివేదికను ఆయా రాష్ట్రాల గవర్నర్లకు కాగ్ సమర్పిస్తారు.
- భారతదేశ ప్రజాధనం, ప్రభుత్వ సొమ్ముకు కాపలాదారు - కాగ్.

నియామకం - జీతభత్యాలు

కాగ్‌ను రాష్ట్రపతి నియమిస్తారు. రాష్ట్రపతి లేదా ఆయన సూచించిన అధికారి సమక్షంలో ప్రమాణస్వీకారం చేస్తారు. ఈయన పదవీకాలం ఆరేళ్లు లేదా 65 ఏళ్ల వయసు వచ్చే వరకు ఉంటుంది. (ఏది ముందుగా పూర్తయితే అదే వర్తిస్తుంది).

- కాగ్ వేతనాన్ని పార్లమెంట్ చట్టం ద్వారా నిర్ణయిస్తారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి వేతనానికి సమానంగా ఉంటుంది. అయితే కాగ్‌గా నియమితులయ్యే నాటికి వారు గతంలో పొందే వేతనం కంటే తక్కువగా ఉండకూడదు. కాగ్ వేతనంపై ఎలాంటి ఓటింగ్‌ను పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టకూడదు.
- కాగ్‌గా నియమితులయ్యే వారికి అకౌంటెంట్ విషయాల్లో పదేళ్లకు పైగా అనుభవం ఉండాలి.
- అసమర్థత, దుష్ప్రవర్తన లాంటి ఆరోపణలపై కాగ్‌ను పదవి నుంచి తొలగించాలంటే సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను తొలగించే పద్ధతిని అనుసరిస్తారు.
- పదవిలో ఉన్నవారి జీతభత్యాలను, పదవీ విరమణ పొందిన వారి పెన్షన్‌లను కేంద్ర సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు.
- కాగ్‌గా పదవీ విరమణ పొందిన అనంతరం వారు కేంద్రంలో లేదా రాష్ట్రంలో ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు చేయకూడదు.

భారత అటార్నీ జనరల్

రాజ్యాంగంలోని 5వ భాగంలోని 76వ అధికరణ భారత అటార్నీ జనరల్ పదవికి అవకాశం కల్పిస్తుంది.

- భారత ప్రభుత్వానికి ప్రధాన న్యాయవాదిగా అటార్నీ జనరల్ ఉంటారు.
- ఈయన కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత న్యాయ సలహాదారుగా వ్యవహరిస్తారు.
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేందుకు అవసరమైన అర్హతలు అటార్నీ జనరల్‌కు ఉండాలి.
- భారత అటార్నీ జనరల్‌ను రాష్ట్రపతి నియమిస్తారు.
- ఆయన సంతృప్తి పొందినంత కాలం పదవిలో కొనసాగుతారు. సాధారణంగా వీరి పదవీకాలం 6 సంవత్సరాలు లేదా 65 సంవత్సరాలు వచ్చేవరకు అని పేర్కొన్నప్పటికీ మధ్యలోనే రాష్ట్రపతి తొలగించవచ్చు.
- పార్లమెంట్ సభ్యుడికి ఉండే ప్రత్యేక హక్కులు, రక్షణ పొందడానికి అటార్నీ జనరల్ అర్హుడు. పార్లమెంట్ సమావేశాలకు హాజరైనప్పుడు ప్రభుత్వం కేటాయించిన స్థానాల్లో కూర్చుంటారు. చర్చలు, సమావేశాల్లో పాల్గొనవచ్చు, మాట్లాడవచ్చు. కానీ తీర్మానాలపై ఓటువేసే హక్కు లేదు.
- అటార్నీ జనరల్‌గా పదవీ విరమణ చేసిన తర్వాత ఎలాంటి ఉద్యోగాలు చేయకూడదు.
- పదవీ విరమణ అనంతరం ఇతర కమిషన్లకు ఛైర్మన్‌గా వ్యవహరించవచ్చు.
- ప్రతి రాష్ట్రంలో ఒక అడ్వకేట్ జనరల్ ఉంటారు. వీరిని 165 అధికరణ ప్రకారం నియమిస్తారు. ఈయన భారత అటార్నీ జనరల్ విధులనే కలిగి ఉంటారు.

అధికారాలు - విధులు

148వ ప్రకరణ ప్రకారం కాగ్‌కు స్వతంత్ర ప్రతిపత్తి అధికారి స్థాయిని కల్పించారు. 1971లో రూపొందించిన కాగ్ అధికారాలు, విధులు, సర్వీసు నిబంధనల చట్టం ఆధారంగా విధులను నిర్వర్తిస్తారు. 149వ అధికరణ కాగ్ విధులను తెలియజేస్తుంది. కాగ్ భారత అకౌంట్స్ అండ్ ఆడిట్ శాఖ తరపున విధులు నిర్వహిస్తారు. భారత సంఘటిత నిధి, అన్ని రాష్ట్రాల సంఘటిత నిధి, విధానసభ కలిగిన కేంద్రపాలిత ప్రాంతాల సంఘటిత నిధుల నుంచి చేసిన ఖర్చులను తనిఖీ చేస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆర్థిక సహాయం పొందుతున్న అధికార సంస్థలు, ప్రభుత్వ కంపెనీలు, ఇతర కార్పొరేషన్ సంస్థల లెక్కలు తనిఖీ చేస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయ వ్యయాల ఆడిటింగ్ నిర్వహిస్తారు. రాష్ట్రపతి లేదా గవర్నర్ కోరినప్పుడు ఏ అధికార సంస్థ అకౌంట్లనైనా ఆడిట్ చేయవచ్చు. కాగ్ తన నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తే, ఆయన పార్లమెంట్ ముందుంచుతారు. ఈ నివేదికను పార్లమెంట్ ప్రభుత్వ ఖాతాల సంఘానికి అప్పగిస్తుంది. 150వ అధికరణ ప్రకరణ ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జమా ఖర్చులు ఎలా ఉండాలో రాష్ట్రపతి సూచిస్తారు. కాగ్‌కు సంబంధించిన బాధ్యతలు, విధుల విషయంలో పార్లమెంట్ చట్టాలను రూపొందిస్తుంది. కేంద్ర, రాష్ట్రాల ఖాతాలను కాగ్ తనిఖీ చేస్తారు. 151 (1)వ ఆర్టికల్ ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఖర్చులు, ఖాతాల తనిఖీ నివేదికలను రాష్ట్రపతికి సమర్పిస్తారు. ఈ నివేదికను రాష్ట్రపతి పార్లమెంట్ ఉభయసభల్లో ప్రవేశ పెడతారు. 151 (2) నిబంధన ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ జమా ఖర్చులకు సంబంధించిన ఆడిట్ రిపోర్టును గవర్నర్‌కు పంపిస్తారు. గవర్నర్ దాన్ని రాష్ట్ర శాసనసభలో ప్రవేశ పెడతారు. ప్రస్తుత కాగ్ - సంజయ్ మూర్తి.

జీతభత్యాలు

అటార్నీ జనరల్ జీతభత్యాలను రాజ్యాంగం నిర్ణయించలేదు. రాష్ట్రపతి నిర్ణయించిన పారితోషికం మాత్రం చెల్లిస్తారు. ఈ పారితోషికం సుప్రీంకోర్టు న్యాయమూర్తుల జీతాలతో సమానంగా ఉంటుంది. దీన్ని కేంద్ర సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు.

తొలగింపు: సుప్రీంకోర్టు న్యాయమూర్తులను తొలగించే విధానమే వీరికీ వర్తిస్తుంది. రాష్ట్రపతికి రాజీనామా లేఖను సమర్పించి తమ పదవి నుంచి వైదొలగవచ్చు.

అర్హతలు

భారతీయ పౌరుడై ఉండాలి

- హైకోర్టు న్యాయమూర్తిగా నిరంతరాయంగా కనీసం అయిదేళ్లు పనిచేసి ఉండాలి.
- హైకోర్టు న్యాయవాదిగా నిరంతరాయంగా కనీసం పదేళ్లు పనిచేసి ఉండాలి.
- రాష్ట్రపతి దృష్టిలో న్యాయకోవిదుడై ఉండాలి.
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ఉండే అర్హతలు కలిగి ఉండాలి.

అధికారాలు - విధులు

- రాష్ట్రపతి పరిశీలనకు పంపిన చట్టపరమైన అంశాలపై అటార్నీ జనరల్ కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇస్తారు.
- రాష్ట్రపతి సుప్రీంకోర్టు పరిశీలనకు పంపిన ఏ అంశంలోనైనా కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరిస్తారు.
- భారత రాజ్యాంగం, చట్టం తనకు నిర్దేశించిన విధులను నిర్వర్తిస్తారు.
- కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని కేసుల్లో ప్రభుత్వం తరపున న్యాయస్థానాల్లో హాజరవుతారు.

అటార్నీ జనరల్ పరిమితులు

- భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా సలహాలు ఇవ్వకూడదు.
- నేరాభియోగం ఉన్న నిందితుల్ని సమర్థించకూడదు.
- ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ కంపెనీకి డైరెక్టర్‌గా వ్యవహరించకూడదు.
- అటార్నీ జనరల్‌కు సహాయ, సహకారాలు అందించడానికి ప్రభుత్వం సొలిసిటర్ జనరల్, అదనపు సొలిసిటర్ జనరల్‌ను నియమించవచ్చు.
- భారతదేశ మొట్టమొదటి అటార్నీ జనరల్ - **ఎం.సి. సీతల్వాడ్**
- ప్రస్తుత అటార్నీ జనరల్ - **ఆర్. వెంకటరమణి**

రచయిత
డా. వి.కుమారస్వామి
విషయ నిపుణులు

Word of the Day

737

Scarcely

Telugu meaning: ఎప్పుడో ఒకసారి, అరుదుగా

English meaning: The word scarcely (స్కేర్స్లీ) is an adverb that describes something happening only just, rarely, or barely to any extent.

Synonyms: Barely, Hardly

Antonyms: Frequently, Abundantly

Usage: **1.** She had scarcely entered the room when the announcement was made.

2. In some remote areas, clean drinking water is scarcely available throughout the year.

జనరల్ స్టడీస్ - రసాయనశాస్త్రం

పాలిమర్లు



ఒకే పదార్థం లేదా రెండు, మూడు పదార్థాలకు చెందిన అల్ప అణుభారం, సరళ అణునిర్మాణం కలిగిన అణువులు ఒకదానితో మరొకటి పుంఖానుపుంఖాలుగా కలిసి ఏర్పర్చే అత్యధిక అణుభారమున్న అణువులే పాలిమర్లు. పాలిమరీకరణ చర్యలో అనేక అణువుల కలయిక వల్ల పాలిమర్ అణువులు ఏర్పడతాయి.

- పాలిమర్ అంటే అనేక చిన్న భాగాలు లేదా అణువులను కలిగిన బృహదణువు. గ్రీకు భాషలో పాలి (poly) అంటే అనేకం, మెర్ (mer) అంటే భాగం అని అర్థం.

పాలిమరీకరణం

- మోనోమర్ నుంచి పాలిమర్ ఏర్పడే విధానాన్ని పాలిమరీకరణం అంటారు. అనేక అణువుల కలయికతో పాలిమర్లు ఏర్పడతాయి.

పాలిమర్ల వర్గీకరణ

- మూలాల ఆధారంగా వర్గీకరణ
- పాలిమర్ గొలుసుల్లోని ప్రధాన మూలకాల ఆధారంగా వర్గీకరణ
- నిర్మాణం ఆధారంగా వర్గీకరణ
- అంతరణుక బలాల ఆధారంగా వర్గీకరణ
- ఉష్ణ స్పందన ఆధారంగా వర్గీకరణ

పాలిమరీకరణం రకాలు

- అనువైన, తగిన ఉష్ణోగ్రత, పీడనం, ఉత్ప్రేరకం, ద్రావణి, ఇతర కారకాల సమక్షంలో మోనోమర్ అణువులు చర్య జరిపి పాలిమర్లను ఏర్పరుస్తాయి.

పాలిమరీకరణ అవధి, పాలిమరీకరణం – సాంకేతిక పద్ధతుల్లోని అనుకూలతలు, ప్రతికూలతలు మొదలైన అంశాలతో సహా పూర్తి సమాచారం ఈనాడు ఈప్రతిభ వెబ్‌సైట్‌లో 'జనరల్ స్టడీస్ ఈ-బుక్స్' కోర్సులో ఈ-బుక్ రూపంలో అందుబాటులో ఉంది. మరిన్ని వివరాలకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం

ఆగస్టు 9
చరిత్రలో ఈనాడు

జీవ ఇంధనాల ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా ఆగస్టు 10న 'ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం'గా (World Biofuel Day) నిర్వహిస్తారు. మొక్కలు, వ్యవసాయ, గృహ, పారిశ్రామిక జీవ వ్యర్థాల నుంచి తక్కువ వ్యవధిలో ఉత్పత్తి చేయగలిగే, మండే స్వభావం ఉన్న పదార్థాలను బయోఫ్యూయల్స్ అంటారు. కిణ్వన ప్రక్రియ, పైరోలైసిస్, గ్యాసిఫికేషన్, ట్రాన్స్‌ఎస్టరిఫికేషన్ అనే వివిధ రకాల ప్రక్రియల ద్వారా వీటిని తయారు చేస్తారు. పెట్రోలియం లాంటి శిలాజ ఇంధనాలు సహజ ప్రక్రియలో ఏర్పడేందుకు చాలా సమయం కావాలి. వీటి వాడకంతో గ్రీన్‌హౌస్ ఉద్గారాలతోపాటు అనేక కాలుష్య కారకాలు వాతావరణంలోకి వెలువడుతున్నాయి. దీన్ని నియంత్రించేందుకు జీవ ఇంధనాల వాడకం తప్పనిసరి. అంతరించిపోతున్న సహజ వనరులకు ప్రత్యామ్నాయంగా వీటిని వాడటం వల్ల మంచి ఫలితాలు పొందొచ్చు. బయోఫ్యూయల్స్ పర్యావరణ హితమే కాక, అత్యంత తక్కువ ఖర్చుతో లభ్యమయ్యే పునరుత్పాదక శక్తి వనరు కూడా. జీవ ఇంధనాల వాడకాన్ని ప్రోత్సహించేలా ప్రజలను చైతన్యపరచడంతోపాటు దాని వల్ల కలిగే లాభాల గురించి తెలియజేయడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం.

- ప్రపంచవ్యాప్తంగా చమురు దిగుమతిలో భారత్ రెండో స్థానంలో ఉండగా, వినియోగంలో మూడో ర్యాంకులో ఉంది. ప్రస్తుతం మొత్తం ఇంధన అవసరాల్లో 85% దిగుమతులే ఆధారం. అందుకే జీవ ఇంధనాల ఉత్పత్తిని పెంచేందుకు భారత ప్రభుత్వం 2018లో జాతీయ జీవ ఇంధన విధానాన్ని తీసుకొచ్చింది. 2022లో దీనికి కొన్ని సవరణలు చేశారు.

- ప్రపంచ దేశాలన్నీ జీవ ఇంధనాల ప్రాముఖ్యతను గుర్తించి, శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా వీటిని వాడాలని భారత్ జీ-20 వేదికగా 2023, సెప్టెంబరు 10న గ్లోబల్ బయోఫ్యూయల్స్ ఎలెన్స్ (జీబీఏ) కూటమిని ప్రారంభించింది. ఇందులో మన దేశంతోపాటు అమెరికా, బ్రెజిల్ వ్యవస్థాపక దేశాలుగా ఉంటాయి. జీ-20లోని అన్ని దేశాలు దీనికి మద్దతు తెలిపాయి.

చారిత్రక నేపథ్యం:

- జర్మనీకి చెందిన సర్ రుడాల్ఫ్ డీజిల్ అనే ఇంజినీర్ 1893, ఆగస్టు 10న వేరుశెనగ నుంచి తీసిన నూనెతో విజయవంతంగా ఒక ఇంజిన్‌ను నడిపించారు. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాన్ని ఉపయోగించవచ్చని ఆయన నిరూపించారు. రుడాల్ఫ్ డీజిల్ ఇంజిన్ సృష్టికర్త కూడా. ఆయన చేసిన ప్రయోగానికి గుర్తుగా ఏటా ఆ తేదీన ప్రపంచ 'జీవ ఇంధన దినోత్సవం'గా నిర్వహిస్తున్నారు. మన దేశంలో 2015 నుంచి ప్రతి సంవత్సరం దీన్ని జరుపుతున్నారు.

Current Affairs



The government has extended the validity of the Rs.10,900-crore PM E-DRIVE Scheme by two years till March 2028 for certain categories of vehicles including electric buses, e-ambulances and e-trucks on 8 August 2025. The provisions of the scheme will now be in effect till March 2028 instead of March 2026. However, the terminal date for registered e-2W (electric two-wheeler), registered e-rickshaws & e-cart and registered e-3W (L5) shall be 31st March 2026.

The Indian Space Research Organisation (ISRO) on 8 August 2025 announced that Skyroot Aerospace has successfully carried out the first static test of its powerful KALAM 1200 solid rocket motor, the first stage of the Vikram-1 launch vehicle, at the SDSC, Sriharikota.

Moldova has become the 107th member of the International Solar Alliance, the Ministry of External Affairs (MEA) said. The International Solar Alliance is a global initiative launched in 2015 by India and France at COP21 in Paris. It has 124 Member and Signatory Countries.

For more Current Affairs: Scan QR code

నోటిఫికేషన్స్

మేనేజర్ ఉద్యోగాలు

గుజరాత్, వడోదరలోని బ్యాంక్ ఆఫ్ బరోడా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఒప్పంద ప్రాతిపదికన మేనేజర్, సీనియర్ మేనేజర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం పోస్టుల సంఖ్య 125. దరఖాస్తు ఫీజు రూ.850. అర్హులైన అభ్యర్థులు 2025, ఆగస్టు 30లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

సీనియర్ రెసిడెంట్ ఉద్యోగాలు

నాగ్‌పూర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాల్లో సీనియర్ రెసిడెంట్ నాన్-అకడమిక్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం పోస్టుల సంఖ్య 108. దరఖాస్తు ఫీజు రూ.500. ఆన్‌లైన్ దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ 2025 ఆగస్టు 19.

ప్రొఫెసర్ పోస్టులు

కర్ణాటక, కలబురిగిలోని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. మొత్తం పోస్టుల సంఖ్య 20. అర్హులైన అభ్యర్థులు 2025, ఆగస్టు 20, 21 తేదీల్లో ఇంటర్వ్యూకు హాజరుకావొచ్చు.

దరఖాస్తు చేశారా..?
కింది ఉద్యోగాలకు నేడే (ఆగస్టు 10) చివరి తేదీ

- నార్త్ వెస్టర్న్ రైల్వేలో 54 ఉద్యోగాలు. డిగ్రీ, ఇంటర్, పదో తరగతి, ఐటీఐలో ఉత్తీర్ణులు అర్హులు.

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

Statements & Inferences

1. Statements: A city's municipal corporation announced that all households segregating waste into wet and dry categories will get a 15% rebate on their monthly garbage collection fee.

Which of the following may NOT be a valid reason why many residents did not avail of the rebate?

A) Many residents are unaware of the rebate scheme as it was announced only on the corporation's website.

B) Segregating waste requires extra effort and residents are unwilling to spend time on it.

C) Most residents do not care about the rebate because the fee is already low.

A) Only B B) Only A and C

C) Only C D) Only B and C

2. Statements: A mobile service provider introduced a plan that offers 25% extra internet data if customers recharge online through the company's app.

Which of the following may NOT be a valid reason why many customers did not benefit from this offer?

A) Many customers in rural areas have poor internet connectivity, making it hard for them to use the app for recharging.

Railway Exams

Reasoning

B) Customers are used to recharging through local shops and are hesitant to switch to online methods.

C) Customers think online recharges are risky and they prefer paying extra for security.

A) Only B B) Only A and C

C) Only C D) Only B and C

3. Statements: A city's metro corporation introduced a special weekend pass that allows unlimited travel at half the regular fare.

Which of the following may NOT be a valid reason why only a small percentage of people purchased the weekend pass?

A) Many residents prefer using their own vehicles during weekends for flexibility.

B) The pass is available only at select metro stations, making it inconvenient for some commuters.

C) People are unaware of the scheme because the announcement was made only on the metro's official website.

A) Only B B) Only C

C) Only A and B D) Only A



4. Statements: A large bookstore introduced a "Buy 2 Get 1 Free" scheme for all fiction books, but sales did not increase significantly.

Which of the following may NOT be a valid reason for the poor response?

A) Most customers prefer e-books over printed books.

B) The scheme was launched during the annual examination period when students were busy.

C) The offer was limited to books published before 2015.

A) Only C B) Only A

C) Only B and C D) Only A and B

5. Statements: An online clothing store announced a 50% discount on all winter wear, but customer engagement was unexpectedly low.

Which of the following may NOT be a valid reason for the low engagement?

A) The sale was launched at the beginning of summer in most regions.

B) The website experienced frequent server downtime during the sale period.

C) Customers believed the quality of winter wear had dropped compared to last year.

A) Only B B) Only C

C) Only A and C D) Only A

6. Statements: A smartphone brand introduced a "Trade-in old phone and get Rs.5,000 off" scheme, but very few customers availed the offer.

Which of the following may NOT be a valid reason for the poor response?

A) The valuation of old phones was much lower than market resale value.

B) Most customers preferred selling old phones directly to second-hand buyers.

C) The scheme was available in select cities only.

A) Only A B) Only B

C) Only C D) None

Scan the QR code for Key

These model questions were prepared by subject experts

(c) eenadu

సీఎంకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు

చంద్రబాబుకు రాఖీలు కట్టిన మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు

ఈనాడు, అమరావతి: రాఖీ పౌర్ణమి సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఉండవల్లిలోని ఆయన నివాసంలో పలువురు మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టి, రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీలు కట్టిన వారిలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మాజీ మంత్రి పీతల సుజాత, మహిళా నేతలు గద్దె అనురాధ, ఆచంట సునీత ఉన్నారు.

సత్వర న్యాయం అందించడంలో మొదటి స్థానమే లక్ష్యం

ముఖ్యమంత్రి చంద్రబాబు

ఈనాడు, అమరావతి: ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025 ప్రకారం బాధితులకు సత్వర న్యాయం అందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రెండో స్థానంలో ఉండడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. 'రెండో స్థానంతో సరిపోదు. రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలుపుదాం. ఇందుకోసం పూర్తి నిబద్ధతతో పనిచేద్దాం. కచ్చితంగా ఈ లక్ష్యాన్ని సాధిస్తాం' అని ప్రజలకు చంద్రబాబు హామీ ఇచ్చారు.

రాహుల్ నివాసంలో ఉద్ధవ్‌కు చివరి సీటా!: ఫడణవీస్

- తిప్పికొట్టిన శివసేన (యూబీటీ) నేతలు

ఇంటర్నెట్ డెస్క్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఇండియా' కూటమి నేతలకు ఇటీవల తన నివాసంలో ఇచ్చిన విందు సందర్భంగా 'ఓట్ల చోరీ'పై జరిగిన ప్రజెంటేషనులో శివసేన (యూబీటీ) నేతలు చివరి వరుసలో కూర్చోవడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై మహారాష్ట్ర పాలకపక్షం, శివసేన (యూబీటీ)ల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. రాహుల్ కార్యక్రమంలో ఉద్ధవ్ ఠాక్రేను చివరి వరుసలో కూర్చోబెట్టడం ఆయన్ను అవమానించడమే అవుతుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పేర్కొన్నారు. ఎన్డీయేతో కలిసి ఉన్నప్పుడు ఆయన ఎప్పుడూ మొదటి వరుసలోనే కూర్చొనేవారన్నారు. ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే మాట్లాడుతూ.. ఆత్మ గౌరవాన్ని, బాల్‌ఠాక్రే ఆదర్శాలను వదిలేసినవారు ఇలాంటి అవమానాలను పట్టించుకోరంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ విమర్శలను శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ తిప్పికొట్టారు. ఉద్ధవ్‌ను ముందు వరసలోనే కూర్చోమన్నారని, టీవీ తెర బాగా కనిపించాలని తామే చివరి వరుసలో కూర్చొన్నట్లు తెలిపారు. ఉద్ధవ్ తనయుడు ఆదిత్య ఠాక్రే దీనిపై స్పందిస్తూ.. సమావేశంలో ఎక్కడ కూర్చోవాలనేది తమ సొంత నిర్ణయమంటూ ఫడణవీస్, శిందేలపై విరుచుకుపడ్డారు. వారికి చిరాకు పెట్టేది తమ సీటు కాదని, అక్కడ చర్చించిన అంశమన్నారు.

అమెరికా రక్షణ మంత్రి క్రైస్తవ మత ప్రచారం!

వాషింగ్టన్: మహిళలను ఓటు వెయ్యనివ్వరాదని కొందరు క్రైస్తవ ఉపదేశకుల ఉపన్యాసాలున్న వీడియోను అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ గురువారం రాత్రి ఎక్స్‌లో రీపోస్ట్ చేశారు. కమ్యూనియన్ ఆఫ్ రిఫార్మ్‌డ్ ఎవాంజెలికల్ చర్చెస్ (క్రెక్) సహ వ్యవస్థాపకుడు డగ్ విల్సన్‌పై ఓ వార్తా సంస్థ ఇటీవల ఏడు నిమిషాల వీడియో ప్రసారం చేసింది. అందులో చర్చి పాస్టర్ ఒకరు తన ప్రసంగంలో రాజ్యాంగం నుంచి మహిళల ఓటు హక్కును తొలగించాలని డిమాండ్ చేయడం కనిపించింది. మరొక పాస్టర్ కుటుంబాలు ఏకమొత్తంగా ఓటు చేసే పద్ధతి రావాలన్నారు. ఓ ఉజ్జీవ సభలో ఒక మహిళ తాను భర్త మాట జవదాటనని చెప్పడం కనిపించింది. రక్షణ మంత్రి హెగ్సెత్ ఈ వీడియోను ఎక్స్‌లో తిరిగి పోస్ట్ చేస్తూ 'జీవితాంతం క్రీస్తుతోనే' అనే వ్యాఖ్యను జోడించారు. దీనికి ఎక్స్‌లో 12,000 లైక్‌లు, 2000 షేర్‌లు లభించాయి. క్రెక్‌లో హెగ్సెత్ సభ్యుడనీ, డగ్ విల్సన్ బోధనలను, రచనలను ఆయన అనుసరిస్తారని రక్షణ శాఖ ప్రతినిధి షాన్ పర్నెల్ తెలిపారు. రక్షణ శాఖ కార్యాలయ పనివేళ్లో హెగ్సెత్ క్రైస్తవ మత ప్రచార సభలను నిర్వహిస్తున్నారు కూడా.

బంగ్లాదేశ్‌లో ఫిబ్రవరిలో ఎన్నికలు

- ధ్రువీకరించిన సీఈసీ

ఢాకా: వచ్చే సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారంలో దేశంలో సాధారణ ఎన్నికలు నిర్వహించనున్నట్లు బంగ్లాదేశ్ ఎన్నికల సంఘం శనివారం అధికారికంగా ప్రకటించింది. అయితే స్వేచ్ఛగా, సజావుగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడం అతిపెద్ద సవాలు కానుందని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎ. ఎం. ఎం. నసీరుద్దీన్ పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహించే కచ్చితమైన తేదీని షెడ్యూలు ప్రకటనకు రెండు నెలల ముందు వెల్లడిస్తామని ఆయన తెలిపారు. 'ప్రజలు ఎన్నికల వ్యవస్థపై నమ్మకం కోల్పోయారు. ఎన్నికల కమిషన్‌ది, ఎన్నికలు నిర్వహించే పరిపాలనా యంత్రాంగానిదీ అదే పరిస్థితి అని నసీరుద్దీన్ పేర్కొన్నారు. కోల్పోయిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన ఆవామీలీగ్ కార్యకలాపాలను తాత్కాలిక ప్రభుత్వం రద్దుచేసిన నేపథ్యంలో మరో మాజీ ప్రధాని ఖాలీదా జియాకు చెందిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బీఎన్‌పీ)దే పైచేయి కానుందని పరిశీలకులు పేర్కొంటున్నారు. ఫిబ్రవరిలో జరగనున్న ఎన్నికల్లో తాము పాల్గొంటామని బీఎన్‌పీ తాత్కాలిక అధ్యక్షుడు, ఖాలీదా కుమారుడు తారెఖ్ రెహ్మాన్ వెల్లడించారు. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహిస్తామని కొన్ని రోజుల క్రితం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మొహమ్మద్ యూనస్ ప్రకటించిన అనంతరం అదే విషయాన్ని తాజాగా ఎన్నికల సంఘం ధ్రువీకరించడం గమనార్హం.

'హ్యూస్టన్.. ఇక సెలవు'!

అపోలో-13 వ్యోమగామి జిమ్ లోవెల్ కన్నుమూత

చందమామపై కాలుమోపడానికి వెళుతూ.. ప్రమాదానికి లోనైన అపోలో-13 వ్యోమనౌకను సురక్షితంగా భూమికి చేర్చిన ప్రఖ్యాత వ్యోమగామి జిమ్ లోవెల్ (97) కన్నుమూశారు. ఇల్లినోయీ రాష్ట్రంలోని లేక్ ఫారెస్ట్ నగరంలో ఆయన తుదిశ్వాస విడిచినట్లు అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా) ఒక ప్రకటనలో తెలిపింది.

మానవసహిత అంతరిక్షయాత్రల్లో లోవెల్ ఒక దిగ్గజం. నాలుగుసార్లు రోదసియాత్రలు చేపట్టిన తొలి వ్యోమగామిగా ఆయన గుర్తింపు పొందారు. మొత్తం 715 గంటలపాటు అంతరిక్షంలో ఉన్నారు. జెమినీ-7, జెమినీ-12, అపోలో-8, అపోలో-13 మిషన్ల ద్వారా రోదసిలోకి వెళ్లి వచ్చారు. అపోలో-8లో చందమామను చుట్టివచ్చారు. ఆ తర్వాత అపోలో-13 ద్వారా చంద్రుడి వద్దకు ఒకసారి వెళ్లి వచ్చారు. తద్వారా చంద్రుడిని రెండుసార్లు అత్యంత దగ్గర నుంచి చూసిన తొలి వ్యక్తిగా కూడా గుర్తింపు పొందారు.

✦ 1968లో అపోలో-8 మిషన్‌లో తొలిసారి భూ కక్ష్యను దాటేసి, చందమామ కక్ష్యలోకి ప్రవేశించిన వ్యోమగాములుగా లోవెల్, ఫ్రాంక్ బోర్మన్, విలియం ఆండర్స్‌లు గుర్తింపు పొందారు. జాబిల్లి ఆవలి నుంచి చూస్తున్నప్పుడు భూమి ఉదయిస్తున్న ఫొటోను ఈ బృందం తొలిసారి క్లిక్‌మనిపించింది.

అపూర్వ సాహసం.. అపోలో-13

1970లో లోవెల్ కమాండర్‌గా వ్యవహరించిన అపోలో-13 యాత్ర.. ప్రపంచాన్ని ఉత్కంఠకు గురిచేసింది. జాన్ స్విగెర్ట్, ఫ్రెడ్ హెయిస్‌లు ఈ మిషన్‌లో సభ్యులుగా ఉన్నారు. చంద మామపై దిగడం ఈ యాత్ర ఉద్దేశం.

✦ భూమికి దాదాపు 3లక్షల కిలోమీటర్ల దూరం చేరుకున్నాక.. వ్యోమనౌకలోని సర్వీసు మాడ్యూల్‌లో ఒక ఆక్సిజన్ ట్యాంకు పేలిపోయింది. దీంతో వ్యోమగాములు కూర్చున్న కమాండ్ మాడ్యూల్‌లోని విద్యుత్, జీవనాధార వ్యవస్థలకు ఇబ్బంది తలెత్తింది. దీన్ని హ్యూస్టన్‌లోని నాసా మిషన్ కంట్రోల్‌కు తెలియజేస్తూ.. "హ్యూస్టన్, వియ్ హ్యావ్ హ్యాడ్ ఏ ప్రాబ్లం" అని లోవెల్ అన్నారు. ఈ మాటలు బాగా ప్రాచుర్యం పొందాయి.

✦ పేలుడు నేపథ్యంలో చందమామపై దిగే యోచనను వ్యోమగాములు విరమించుకున్నారు. ప్రమాదంలో దెబ్బతినని లూనార్ మాడ్యూల్‌ను లైఫ్ బోట్‌గా ఉపయోగించుకొని భూమికి తిరిగిరావాలని నిర్ణయించారు.

✦ నిజానికి జాబిల్లి కక్ష్యలోకి చేరాక ఈ మాడ్యూల్‌ను.. మిగతా వ్యోమనౌక నుంచి విడదీసి లోవెల్, స్విగెర్ట్‌లను చంద మామ ఉపరితలంపైకి చేర్చడం కోసం రూపొందించారు. అందులో ఆక్సిజన్, విద్యుత్ సరఫరా వ్యవస్థలు ఉన్నాయి.

✦ ఇద్దరు వ్యోమగాములతో గరిష్ఠంగా రెండు రోజులు మాత్రమే లూనార్ మాడ్యూల్ ప్రయాణించగలదు. అయినా ముగ్గురు వ్యోమగాములు అందులోకి చేరిపోయారు. విద్యుత్‌ను ఆదా చేయడానికి లైట్లు, హీటర్లను ఆపేశారు.

✦ ఈ వ్యోమనౌకను తక్షణమే భూమి దిశగా మళ్లించడం ప్రమాదకరం. అందువల్ల లోవెల్ బృందం.. చందమామను చుట్టి, పుడమి వైపునకు మళ్లింది. ఈ క్రమంలో చంద్రుడి గురుత్వాకర్షణ శక్తిని ఉపయోగించుకొని వడిసెలా పుడమి వైపునకు దూసుకెళ్లింది.

✦ హీటర్లను ఆపేసిన నేపథ్యంలో చలి నుంచి రక్షణకు వినూత్న విధానాలను వ్యోమగాములు అవలంబించారు. సాక్స్, టేపు వంటివి యుక్తిగా ఉపయోగించుకొని యాత్రకు అవసరమైన సర్దుబాట్లు చేసుకున్నారు.

✦ పుడమికి దగ్గరగా వచ్చాక వ్యోమగాములు తిరిగి కమాండ్ మాడ్యూల్‌లోకి వెళ్లిపోయారు. భూవాతావరణంలోకి ప్రవేశించాక తలెత్తే రాపిడి వల్ల ఉత్పన్నమయ్యే వేడి నుంచి రక్షించే సామర్థ్యం ఈ వ్యోమనౌకకే ఉండటం ఇందుకు కారణం.

✦ ఆ తర్వాత వ్యోమగాములు సర్వీసు మాడ్యూల్, లూనార్ మాడ్యూల్‌ను కక్ష్యలోనే వదిలేశారు. కమాండ్ మాడ్యూల్‌లో ఉన్న చిట్టచివరి బ్యాటరీ శక్తి, రిజర్వు ఆక్సిజన్‌ను ఉపయోగించి పసిఫిక్ మహాసముద్రంలో దాన్ని సురక్షితంగా దించారు. మిషన్ కమాండర్‌గా లోవెల్ ఈ బాధ్యతలను అద్భుతంగా నిర్వహించారు.

చిన్ననాటి నుంచే..

1928 మార్చి 25న క్లీవ్‌లాండ్‌లో జన్మించిన లోవెల్‌కు చిన్ననాటి నుంచే అంతరిక్షయాత్ర పట్ల మక్కువ ఎక్కువ. టీనేజర్‌గా ఉన్నప్పుడు ఆయన తన స్నేహితుడితో కలిసి గన్‌పౌడర్‌తో ఒక రాకెట్‌ను నిర్మించారు. అది గాల్లో కొంతదూరం ప్రయాణించి పేలిపోయింది. అంతరిక్షాన్ని చేరుకోవాలన్న లోవెల్ లక్ష్యాన్ని ఇది బలోపేతం చేసింది. చదువు తర్వాత అమెరికా నౌకాదళంలో పైలట్‌గా చేరిన ఆయన.. తర్వాత వ్యోమగామి అయ్యారు.

- ఈనాడు ప్రత్యేక విభాగం

ఆహారం వద్దు- మా పిల్లల్ని రక్షించి తీసుకురండి

- ధరాలీ బాధితుల ఆవేదన

ఉత్తరకాశీ: "మాకు ఆహారం వద్దు మా పిల్లల్ని సురక్షితంగా తీసుకురండి. మా పిల్లలు ఇంకా అక్కడే ఉన్నారు. వారు సురక్షితంగా ఉన్నారో లేదో చెప్పండి".. ఇవి ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో ఆకస్మిక వరదల నుంచి బయటకు పడిన బాధితుల మాటలు. సహాయక శిబిరాలను సమీక్షించిన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామికి వారు ఈ మేరకు విన్నవించారు. రాష్ట్రం ప్రభుత్వంతో పాటు కేంద్రం కూడా ప్రజలకు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అయితే తమకు సాయం వద్దని తమ కుటుంబ సభ్యులను సురక్షితంగా తీసుకురావాలని సీఎంకు బాధితులు విజ్ఞప్తి చేశారు. ఓ గుజరాత్ పర్యటకురాలు తనను రక్షించినందుకు కృతజ్ఞతగా తన దుపట్టాలోని ఒక భాగాన్ని చిపి ధామి చేతికి రాఖీ కట్టింది. ఈ విపత్తులో ప్రాణాలు, బంధువులు, ఇళ్లను కోల్పోయిన బాధితులకు ధామీ రూ. 5 లక్షల తక్షణ సహాయం ప్రకటించారు. పునరావాసం, పునరుద్ధరణ, గ్రామస్థుల జీవనోపాధిని బలోపేతం చేయడం వంటి పలు అంశాల పరిశీలన కోసం త్రిసభ్య కమిటీని ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించారు.

ఉత్తరాఖండ్‌లో వరదల కారణంగా ధ్వంసమైన ధరాలీ గ్రామం వద్ద సైనికుల సహాయక చర్యలు

ముమ్మరంగా సహాయక చర్యలు

ఉత్తరకాశీలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు శనివారం నాలుగు హెలికాప్టర్లను రంగంలోకి దించారు. ధరాలీ సహా మరికొన్ని ప్రాంతాల నుంచి వెయ్యి మందికి పైగా బాధితులను సురక్షిత ప్రదేశాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ విపత్తు కారణంగా మొత్తం నలుగురు మరణించారు. 49 మంది గల్లంతయ్యారు. ధరాలీ ప్రాంతంలో చిక్కుకున్న మహారాష్ట్రకు చెందిన 171 మందిని రక్షించారు. ఓ మహిళా ఆచూకీ లభించలేదు. వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఐఏఎఫ్ చినూక్ హెలికాప్టర్‌లో జనరేటర్‌ను సహాయ శిబిరం వద్దకు తరలిస్తున్నారు. ఖీర్‌గంగాలో వరద ఉద్ధృతి కారణంగా క్షణాల్లోనే ఒక టవర్ నేలమట్టమైంది. అదే సమయంలో ఓ ఇల్లు గడ్డివాములా నదిలో కొట్టుకుపోయింది.

బాంకే బిహారీ ఆలయ నిర్వహణకు సుప్రీం కమిటీ

దిల్లీ: మథురలోని బృందావన బాంకే బిహారీ ఆలయ నిర్వహణకు సుప్రీంకోర్టు శనివారం ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. ఈ కమిటీకి అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అశోక్ కుమార్ నాయకత్వం వహిస్తారు. బాంకే బిహారీ ఆలయ నిర్వహణకు సంబంధించి యూపీ ప్రభుత్వం వెలువరించిన ఆర్డినెన్స్‌పై హైకోర్టు తుది తీర్పు వెలువరించే వరకూ కమిటీ ఆలయ దైనందిన కార్యకలాపాలను నిర్వహిస్తుందని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ప్రభుత్వ ఆర్డినెన్స్‌ను సవాలుచేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అలహాబాద్ హైకోర్టు వెలువరించిన ఆదేశాలను సుప్రీంకోర్టు ఇటీవల తప్పుపట్టిన విషయం తెలిసిందే. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వంపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలపై కూడా సుప్రీంకోర్టు ఆక్షేపణ తెలిపింది. తాము నియమించిన కమిటీ చారిత్రకమైన బాంకే బిహారీ ఆలయాన్ని, దాని పరసరాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడుకున్న ధర్మాసనం పేర్కొంది.

క్లిష్ట సమయంలో మీరిచ్చిన మద్దతు మర్చిపోలేను

- సినీరంగంలో 50 ఏళ్ల పూర్తి సందర్భంగా రజనీకాంత్‌కు లోకేశ్ అభినందనలు

ఈనాడు, అమరావతి: అత్యంత క్లిష్ట సమయంలో తమ కుటుంబానికి అగ్రనటుడు రజనీకాంత్ అందించిన మద్దతును ఎప్పటికీ మర్చిపోలేనని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రజనీకాంత్ సినీరంగ ప్రవేశం చేసి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఎక్స్ వేదికగా శనివారం అభినందనలు తెలిపారు.

భారత గగనతలం మూసివేతతో పాక్‌కు నష్టం రూ.126 కోట్లు

ఇంటర్నెట్‌డెస్క్: పహల్గాం ఉగ్రదాడి తర్వాత గగనతలాన్ని మూసివేయాలన్న భారత్ నిర్ణయంతో పాక్ ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ భారీ నష్టాన్ని ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. పాక్ రక్షణ మంత్రిత్వశాఖ తమ దేశ చట్టసభకు సమర్పించిన నివేదికలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయని పలు మీడియా కథనాలు వెలువడుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 24 నుంచి జూన్ 20 వరకు భారత్ గగనతలాన్ని మూసివేయడంతో రూ. 4.10 బిలియన్ల(దాదాపు రూ.126 కోట్లు) నష్టం వాటిల్లిందని ఆ నివేదిక పేర్కొంది. భారత ఆంక్షలతో రోజుకు 100-150 విమానాలపై ప్రభావం పడిందని, దీని కారణంగా రాకపోకలు 20 శాతం తగ్గిపోయాయని వెల్లడించింది. దీంతో ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపించినట్లు వివరించింది. పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత చోటుచేసుకున్న దౌత్యపరమైన ఉద్రిక్తతల్లో భారత్ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో పాటు, గగనతలాన్ని మూసివేసిన విషయాన్ని గుర్తుచేసింది. పాకిస్తాన్ విమానాలకు భారత్ తన గగనతలం మూసివేతను ఆగస్టు 24 వరకు పొడిగించిన సంగతి తెలిసిందే.



కెనడా కార్చిచ్చుపై నాసా ఎర్త్ అబ్జర్వేటరీ ఉపగ్రహ చిత్రం

కెనడాలోని మానటోబాలో విస్తరిస్తున్న మంటలు

కెనడాలో కార్చిచ్చు... ఐరోపాపై కారుమబ్బు

- 5వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించిన పొగ, ధూళి
- పలు ప్రాంతాల్లో వాతావరణ కాలుష్యం

కెనడాలో విస్తరిస్తోన్న కార్చిచ్చు దుష్ప్రభావం ఐరోపా దేశాలనూ చుట్టుముట్టింది. ఖండాలను దాటి విస్తరిస్తోన్న పొగ, ధూళితో కూడిన కాలుష్యం అంతర్జాతీయంగా సవాల్ విసురుతోంది. ఉత్తర, మధ్య కెనడాలోని మానటోబా, సస్కాట్చెవన్, వాయవ్య కెనడాలో కొనసాగుతున్న కార్చిచ్చు నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ ఈ నెల 5-8 తేదీల మధ్య సుమారు 5వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి పశ్చిమ ఐరోపా దేశాలను తాకింది. కెనడా బడబాగ్ని ఈ ఏడాదిలో ఇప్పటికే 66 లక్షల హెక్టార్లలోని పచ్చని చెట్లను హరించివేసింది. దీని నుంచి వెలువడుతున్న వేడి గాలులు అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా ప్రయాణిస్తూ వాతావరణ మార్పులకు కారణమవుతున్నాయి. పొగతో మిళిత వాతావరణం తమ గగనతలంలో విస్తరించిందని బ్రిటన్ వాతావరణ శాఖ వెల్లడించింది. గాలిలో ధూళి రేణువులు కమ్ముకోవడంతో దృగ్గోచరత తగ్గిపోతోంది. సూర్యోదయాలు, సూర్యాస్తమయాల్లో ఆకాశం మసకమసకగా కనిపిస్తోంది. భూఉపరితలంలో వాయు నాణ్యత తగ్గిపోతోందని పలు ఐరోపా నగరాల నుంచి సమాచారం అందుతోంది. ఈ ఏడాది జూన్‌లో, 2023లో ఏర్పడిన కార్చిచ్చుల వల్ల వెలువడిన కాలుష్యం కన్నా ప్రస్తుత పరిస్థితి తీవ్రంగా ఉందని తెలుస్తోంది. పౌరులకు శ్వాస సంబంధ సమస్యలు తలెత్తవచ్చన్న హెచ్చరికలు బ్రిటన్, స్పెయిన్, పోర్చుగల్ దేశాల్లో జారీ అయ్యాయి.

✦ కెనడా పొరుగునున్న అమెరికాలో ఆ దేశ వాతావరణ సేవల సంస్థ 9 రాష్ట్రాల్లో వాయు నాణ్యత తగ్గడంపై అప్రమత్తం చేస్తూ హెచ్చరికలు జారీ చేసింది.

✦ పొగ వల్ల కళ్ల మండటం, సూక్ష్మ ధూళి రేణువులు ముక్కు, గొంతు భాగాల్లోకి చేరడం వల్ల శ్వాససంబంధ సమస్యలు తలెత్తుతాయని తెలిపింది. ఇప్పటికే ఆరోగ్యపరమైన సమస్యలున్న వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురుకావచ్చని పేర్కొంది.

✦ భూతాపం పెరిగిపోతున్న పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణ అన్ని దేశాల తక్షణ కర్తవ్యమని కెనడా కార్చిచ్చు గుర్తుచేస్తోంది.

- ఈనాడు ప్రత్యేక విభాగం

ఝార్ఖండ్‌లోని సరైకెలా-ఖర్సవాన్‌లో గూడ్సు రైలు పట్టాలు తప్పిన అనంతరం చెల్లాచెదురుగా పడిన వ్యాగన్లు

ఝార్ఖండ్‌లో పట్టాలు తప్పిన గూడ్స్ రైళ్లు

జంషెడ్‌పూర్/కోల్‌కతా: ఝార్ఖండ్‌లోని సరైకెలా-ఖర్సవాన్ జిల్లాలో ఆద్రా డివిజన్ పరిధిలోని రెండు గూడ్స్ రైళ్లు శనివారం పట్టాలు తప్పాయి. దీంతో అనేక ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లు రద్దయ్యాయి. కొన్నింటిని దారి మళ్లించాల్సి వచ్చింది. చాండిల్, నిమ్డీహా రైల్వేస్టేషన్ల మధ్య డబుల్ లైన్ ట్రాక్‌లో ఎదురెదురుగా ప్రయాణిస్తున్న రెండు గూడ్స్ రైళ్లలోని ఒక దాంట్లో బోగీలు పట్టాలు తప్పి.. ఎదురుగా వస్తున్న గూడ్స్ రైలు మధ్యభాగాన్ని తాకాయి. దీంతో ఆ రైలులోని బోగీలు కూడా పట్టాలు తప్పాయి. ఎవరికీ గాయాలు కాలేదు.

భారత్- పాక్ ఉద్రిక్తతల్ని

నేనే పరిష్కరించా

- మరోసారి పునరుద్ఘాటించిన ట్రంప్

న్యూయార్క్: భారత్-పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల్ని పరిష్కరించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి పునరుద్ఘాటించారు. తాను అలా చేయకుంటే ఇరుదేశాల సైనిక సంఘర్షణ అణుయుద్ధంగా మారేదని ఆయన వ్యాఖ్యానించారు. శ్వేతసౌధంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఈ ఉద్రిక్తతల్లో 5, 6 విమానాలు కూలిపోయాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఏదైనా ఒక దేశమే యుద్ధ విమానాలను కోల్పోయిందా? లేదా ఇరువైపులా నష్టం జరిగిందా? అన్న విషయాన్ని ట్రంప్ స్పష్టంచేయలేదు. అగ్రరాజ్యం జోక్యం లేకుండా ద్వైపాక్షిక చర్చల తర్వాతే ఇరుదేశాల మధ్య సైనిక చర్యలను నిలిపివేశామని భారత్ వాదిస్తోంది. అమెరికా మధ్యవర్తిత్వంతో ద్వైపాక్షిక చర్చల అనంతరం శాంతి ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హమ్ అలియెవ్, ఆర్మేనియా ప్రధాన మంత్రి నికోల్ పాశిన్యాన్ సమక్షంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "అధ్యక్షుడిగా ప్రపంచానికి శాంతి, స్థిరత్వాన్ని తీసుకురావడమే నా అత్యున్నత ఆకాంక్ష. వివాదాల నిర్మూలనే నేను వాణిజ్యంతోనే పరిష్కరిస్తాను. తమను తాము నాశనం చేసుకుంటూ ప్రపంచాన్ని నాశనం చేయాలనుకునే అణ్వాయుధ దేశాలతో నేనే వ్యవహరించానుకోవడం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల్ని వాణిజ్య ఒప్పందంలో పరిష్కరించానని ట్రంప్ పునరుద్ఘాటించడం ఇది 35వ సారి.

ఓపికతో ఉండండి..

ట్రంప్ సుంకాల పేకమేడ కూలిపోతుంది

- భారత్‌కు అమెరికా ప్రొఫెసర్ సూచన!

ఇంటర్నెట్‌డెస్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వివిధ దేశాలపై విధిస్తున్న సుంకాలపై స్వదేశంలోనూ వ్యతిరేకత ఎదురవుతోంది. వీటి వల్ల అమెరికా ప్రజలకే ఎక్కువ నష్టం వాటిల్లనుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా అమెరికా ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టీవ్ హాంకే కూడా ఇదేవిధమైన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. సుంకాల పేరుతో ట్రంప్ కడుతున్న పేక మేడ త్వరలోనే కూలిపోతుందని దుయ్యబట్టారు. అప్పటివరకు భారత్ ఆయన జోలికి వెళ్లకపోవడమే మంచిదని సూచించారు. ఓ జాతీయమీడియా సంస్థతో మాట్లాడిన స్టీవ్ హాంకే.. భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాల అంశాన్ని ప్రస్తావించారు. "సుంకాలపై ట్రంప్ నిర్ణయాలు పూర్తిగా అర్థరహితం. ఇక్కడో విషయం చెప్పాలి. 'తనను తాను నాశనం చేసుకునే శత్రువు జోలికి వెళ్లకపోవడమే మంచిద'నేది నెపోలియన్ మాట. ఇప్పుడు ట్రంప్ కూడా ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధాలు చేస్తూ తనను తానే నాశనం చేసుకుంటున్నారని అనిపిస్తోంది. భారత్ విషయానికొస్తే.. ప్రస్తుతం ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ కొంత కాలం ఓపిక పట్టి ఎదురుచూడాలి. ఎందుకంటే ట్రంప్ పేకమేడ త్వరలోనే కూలిపోతుంది" అని ఆ ప్రొఫెసర్ అభిప్రాయపడ్డారు. అమెరికన్లపై వినిమయ ఖర్చులు పెరిగితే తమ దేశ ద్రవ్యలోటు ఎక్కువవుతుందని హాంకే అంచనా వేశారు. సుంకాలపై ట్రంప్ విధానాల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకే నష్టం చేకూరే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు.

భారత్‌తో ఎడబాటు అమెరికాకే చేటు

- ట్రంప్ చాలా పెద్ద తప్పు చేస్తున్నారు
- అమెరికా జాతీయ భద్రత మాజీ సలహాదారు జాన్ బోల్టన్

ఇంటర్నెట్‌డెస్క్: సుంకాలపై సుంకాలు విధిస్తూ భారత్‌తో కఠిన వైఖరి అనుసరిస్తోన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చాలా పెద్ద తప్పు చేస్తున్నారని ఆ దేశ జాతీయ భద్రత మాజీ సలహాదారు జాన్ బోల్టన్ అభిప్రాయపడ్డారు. రష్యా, చైనా నుంచి భారత్‌ను దూరం చేసేందుకు దశాబ్దాలుగా అమెరికా చేస్తున్న ప్రయత్నాలకు ట్రంప్ విఘాతం కలిస్తున్నారని తెలిపారు. మాస్కో నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తోన్న చైనా పట్ల ఉదారంగా వ్యవహరిస్తూ, భారత్‌పై విరుచుకుపడుతున్న ట్రంప్ పక్షపాత వైఖరి భవిష్యత్తులో అమెరికాకు నష్టం కలిగించే అవకాశం ఉందని జాన్ బోల్టన్ పేర్కొన్నారు. 50 శాతం సుంకాల కారణంగా చైనా, రష్యాలతో భారత్ జట్టు కట్టి అమెరికాకు వ్యతిరేకంగా పనిచేసే ప్రమాదం ఉందని అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. చైనా పట్ల ట్రంప్ సానుకూలంగా వ్యవహరించడం అమెరికా వ్యూహాత్మక ప్రయోజనాలను తాకట్టు పెట్టడమేనని హెచ్చరించారు.

**ఆర్మేనియా - అజర్‌బైజాన్